తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం, fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-1-2019 ఆదివారం సంపుటి : 24 సంచిక : 345 పేజీలు :16 వెల : 8.00

అమెరికా షట్‌డౌన్ 22వ రోజు

వాషింగ్టన్, జనవరి 12: మెక్సికో సరిహద్దు గోడకు నిధుల మంజూరుపై రిపబ్లికన్లు, డెమొక్రాట్లమధ్య నెలకొన్న వివాదంతో ఏర్పడిన అమెరికా షట్‌టౌన్ నేటికి 22రోజులు పూర్తి చేసుకుంది. మరికొంతకాలం కొనసాగేటట్లుగానే ఈ రెండుపార్టీలమధ్య ప్రతినిధులపట్టింపులు స్పష్టం చేస్తున్నాయి. మెక్సికో సరిహద్దుగోడ నిర్మాణానికి 5.7 బిలియన్ డాలర్లను మంజూరుకు ప్రవేశపెట్టిన ట్రంప్‌ప్రతిపాదనలను డెమొక్రాట్లు తిరస్కరించిన సంగతి తెలిసిందే. దీనితో అత్యవసరంగా షట్‌డౌన్‌కు దారితీయడంలో అమెరికాలో ఇపుడు ఎనిమిది లక్షలమందికిపైగా ఫెడరల్ ఉద్యోగులకు జీతాలు చెల్లించ లేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం మెక్సికో సరిహద్దు గోడ నిర్మాణం ఇప్పుడు ట్రంప్‌ను మరింత మంకుపట్టు దిశగా నడిపిస్తుండటంతో ఈ ≫2

తెలుగు రాష్ట్రాలపై మంచు దుప్పటి



- జాతీయ రహదారిపై 50 వాహనాలు ఢీ
- పలు ప్రాంతాల్లో ప్రమాదాలు
- మరో రెండు, మూడు రోజులు తప్పని మంచు

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలపై మంచుదుప్పటి పరిచింది. గత రెండు రోజులుగా రెండు రాష్ట్రాల్లోనూ మంచు దట్టంగా కురుస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. వివిధప్రాంతాలు మంచుతో కమ్మేస్తున్నాయి. ఉదయం 10 గంటల వరకూ పొగమంచు పరుచుకోవడంతో రహదారులు పూర్తిగా మంచుతో నిండిపోయాయి. పక్కపక్కనే ఉన్న ఇళ్లుసైతం కనిపించని రీతిలో పొగమంచు పేరుకుపోయింది. ప్రధానంగా మంచుతో వాహనదారులు పడరానిపాట్లు పడుతున్నారు. దట్టమైన పొగమంచుతో వాహనాల రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడు ≫2




ఆయిల్ ట్యాంకర్ పేలి 12 మంది సజీవ దహనం

లాగోస్, జనవరి 12: నైజీరియాలో బోల్తాపడిన ఆయిల్ ట్యాంకర్ నుంచి లీక్ అవుతున్న చమురును తీసుకెళ్లేందుకు డజన్లకొద్దీ జనం అక్కడికి వచ్చినప్పుడు ఆ ఆయిల్ ట్యాంకర్ పేలిపోవడంతో చాలామంది మృత్యువాత ≫2

'కోటా'కు రాష్ట్రపతి ముద్ర

- 10 శాతం రిజర్వేషన్‌పై రాష్ట్రపతి సంతకం
- చట్టం చరిత్రాత్మకం: ప్రధాని మోడీ
- వారంలో చట్టమైన బిల్లు
- పార్లమెంటులో 8 గంటలు చర్చ



న్యూఢిల్లీ, జనవరి 12: పార్లమెంటు ఉభయసభలు ఆమోదించిన అగ్రవర్ణ పేదలకోటా 10శాతం రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ శనివారం ఆమోద్రముద్రవేసారు. దీనితో ఈ బిల్లు చట్టరూపంలోనికి వచ్చేందుకు వీలు కలుగుతోంది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు జనరల్‌కోటాలో ఉన్న అగ్రవర్ణ పేదలకు ఈ బిల్లుద్వారా రిజర్వేషన్ సౌకర్యం కలుగుతున్నది. ఉన్నత విద్యాలకాశాల్లోను, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఈ బిల్లుద్వారా రిజర్వేషన్ అమలవుతున్నట్లు వెల్లడించారు. బుధవారం రాజ్యసభలో ఈ బిల్లుకు 165 మంది సభ్యులు ఆమోదించిన సంగతి తెలిసిందే. కేవలం ఏడుగురుమాత్రమే వ్యతిరేకించారు. బిల్లు కేబినెట్ ఆమోదించిన మూడురోజుల్లోనే ఎగువసభ, దిగువసభల్లో బిల్లు ఆమోదం పొంది చకచకా రాష్ట్రపతి ఆమోదంకోసం పంపించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ బిల్లు ఆమోదం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి విజయమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి తావర్‌చంద్ గెహ్లాట్ ఉభయసభల్లో ఈబిల్లును ప్రదేశపెట్టారు. లోక్‌సభ,రాజ్యసభల్లో సుమారు ఎనిమిది గంటలకుపైగా చర్చజరిగిన తర్వాత ఈ బిల్లును ఆమోదించారు. బిల్లుకు వ్యతిరేకించకపోయినా ప్రతిపక్షాలు రాజ్యసభనుఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఒకరోజు పొడిగించడాన్ని మాత్రమే నిలదీసాయి. అయితే ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ మాట్లాడుతూ సభలు తరచూ ప్రతిరోజూ నిరసనల కారణంగా వాయిదా పడిన సంగతిని గుర్తుచేసారు. ఇపుడు చట్టరూపంలోనికివస్తున్న బిల్లుప్రకారంచూస్తే ఐదెకరాల భూమిలోపు ఉన్నవారు, సాలీనా ఎనిమిది లక్షల ఆదాయపరిమితికి లోబడి ఉన్న కుటుంబాలు, అలాగే పట్టణాల్లో వెయ్యిచదరపు అడుగుల స్థలంలోపు ఉన్నవారు మాత్రమే ఈ రిజర్వేషన్లకు అర్హులుగా ప్రభుత్వం ముందుగానే నిర్దేశించింది.

పకడ్బందీగా బడ్జెట్

వచ్చే ఐదేళ్లలో ఇరిగేషన్‌శాఖకోసం రూ.2 లక్షల కోట్లు: సిఎం కెసిఆర్

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని మరింత బలోపేతం చేసేదిశగా బడ్జెట్ ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సూచించారు. తెలంగాణ ఒక రాష్ట్రంగా తన అభివృద్ధిని పెంచుకోవడానికి ప్రగతిమార్గంలో పయనించడానికి, అవలంభించాల్సిన మార్గదర్శకాలేమిటి? తెలంగాణ రాష్ట్రంగా మన ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్న అంశాలేమిటి? అనే అంశాలను పరిగణలోకి తీసుకుని బడ్జెట్‌ను రూపొందించాలని ఆయన సంబందిత అధికారులను ఆదేశించారు. భారత ఆర్థిక వ్యవస్థను గుణాత్మక దిశగా నడిపించేందుకు ఆర్థిక సంఘం నడుంబిగించాల్సి ఉందని, మూసపద్ధతిలో కాకుండా తన పాత్రను వినూత్నంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని సిఎం అభిప్రాయపడ్డారు. కొద్దిరోజుల్లో 15వ ఫైనాన్స్ కమిషన్ బృందం రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆర్థికశాఖ, ఇతర సీనియర్ అధికారులతో శనివారం కీలక సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నడుస్తున్న సాగునీటి వనరులతో సహా ఇతర శాఖలను సోదాహరణలుగా తీసుకొన్న సిఎం, ఆ దిశగా బడ్జెట్ ప్రపోజల్స్‌ను రూపొందించాలని కెసిఆర్ సూచించారు. సాగునీటి ప్రాజెక్టులకోసం బడ్జెట్‌ను రూపొందించే క్రమంలో ముందుగా గత నాలుగేళ్ల కాలంలో ఎంతఖర్చుచేసిందో రాబోయే ఐదేళ్ల కాలంలో ఎంతఖర్చు చేయనున్నది.. అనే అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఆయన కోరారు. నడుస్తున ఆర్థిక సంవత్సరంసహా రానున్న ఐదేళ్ల కాలానికి మొత్తం కలిపి ఇరిగేషన్ శాఖకోసం రూ.2 లక్షల ఖర్చు కానునున్నట్లు సిఎం స్పష్టం చేశారు. కేంద్రంనుంచి అన్ని సాగునీటి ప్రాజెక్టుల అన్నిరకాల అనుమతులను సాధించడం గొప్ప కార్యమని అది బడ్జెట్‌లో ప్రతిఫలించాలన్నారు. గొర్రెల పంపిణీకి సంబంధించిన ఉదాహరణను ≫2

మహాకూటమి విఫలం

బిజెపి జాతీయ మండలిలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, జనవరి 12: బిజెపి వ్యతిరేక కూటమి ఒక విఫల ప్రయోగమని, ఆ పార్టీలు అన్నీ బలహీన ప్రభుత్వం ఏర్పాటుచేసి బంధుప్రీతి, అవినీతిని ప్రోత్సహించే కుట్రలుచేస్తుంటే తమ పార్టీ మాత్రం అన్నిరంగాల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. రామ్ మందిర్‌వివాదంపై ప్రధాని కాంగ్రెస్‌పార్టీపై ధ్వజమెత్తారు. అయోధ్యవివాదానికి పరిష్కారం కోరుకోవడం లేదని, తమ న్యాయవాదులద్వారా అడ్డంకులు సృష్టిస్తోందని అన్నారు. భారతీయ జనతాపార్టీ జాతీయ మండలి సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ఎవరైతే కాంగ్రెస్ పార్టీని ఆ పార్టీ సంస్కృతిని విమర్శించి ధ్వజమెత్తారో ఇపుడు ఆ పార్టీలే కాంగ్రెస్‌తో చేతులు కలుపుతున్నాయని అన్నారు. పటిష్టమైన సుస్థిర ప్రభుత్వం మనకు కావాలనితద్వారానే అవినీతికి చరమగీతం పాడగలుగుతామని మోడీ వెల్లడించారు. ఈరోజుల్లో దేశంలో ఒక మహాకూటమిపేరిట విఫలయత్నం జరుగుతున్నదని ఎద్దేవా చేసారు. వారంతా ఒక్కటిగా వచ్చి ఒక బలహీన ప్రభుత్వాన్ని మాత్రమే ఏర్పాటుచేయగలుగుతారని, వారికి పటిష్టమైన ప్రభుత్వం అవసరం లేదని, అలా అయితే వారి షాపులు మూసేసుకోవాల్సిన ≫2

పాతికేళ్ల తర్వాత మళ్లీ షేక్‌హ్యాండ్

- ఖరారైన ఎస్పీ-బిఎస్పీ పొత్తు - ఎస్పీకి 38, బిఎస్పీకి 38
- ప్రధాని మోడీ, అమిత్‌షాలకు నిద్రలేని రాత్రులే: మాయావతి

లక్నో, జనవరి 12, ప్రభాతవార్త: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేయాలని నిర్ణయించుకున్నట్లు సమాజ్ వాద్ పార్టీ (ఎస్‌పి), బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అధినేతలు, మాజీ సిఎంలు మాయావతి, అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్‌లో పట్టుసాధించేందుకు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి), బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) కలిసి పోటీ చేసేందుకు సిద్ధమయ్యాయి. ఇందులో భాగంగా ఎస్‌పి అధినేత అఖిలేశ్ యాదవ్, బిఎస్‌పి అధినేత్రి మాయావతి శనివారం సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. పొత్తు, సీట్ల పంపకాల గురించి ప్రకటన చేశారు. మాయావతి మాట్లాడుతూ...రానున్న లోక్‌సభ ఎన్నికల్ల రెండు పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. బిజెపిని ఓడించాలనే ఏకైక లక్ష్యం, ప్రజలకు మేలు చేయాలనే తలంపుతోనే చరిత్రాత్మక పొత్తుకు సిద్ధపడినట్లు వెల్లడించారు.ఇది దేశ రాజకీయాల్లో సరికొత్త విప్లవానికి దారి తీస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. యూపిలో మొత్తం 80 లోక్‌సభ స్థానాలుండగా బిఎస్‌పి 38 స్థానాల్లో, ఎస్‌పి 38 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. మిగతా నాలుగు సీట్లను ఇతర పార్టీలకు వదిలినట్లు ఆమె తెలిపారు. అమేథి, రాయ్‌బరేలి స్థానాలను కాంగ్రెస్ కోసం విడిచిపెట్టినట్లు చెప్పారు. దేశ ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకుంటున్నాం. ఈ పొత్తు రెండు పార్టీల ప్రయోజనాలకోసం కాదు. భాజపాకు సమాధానం చెప్పేందుకు ఇదొక చారిత్రక సమావేశం. కోట్లాదిమంది ప్రజలు కేంద్రంలోని బిజెపిపై అసంతృప్తిగా ఉన్నారు. రైతులు, నిరుద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. బిజెపి, కాంగ్రెస్ పార్టీల ప్రత్యామ్నాయం కోసం యూపి ప్రజలు ఎదురుచూస్తున్నారనీ, అందుకే బిఎస్‌పి-ఎస్‌పి చరిత్రాత్మక పొత్తుకు సిద్ధపడ్డారని మాయావతి అన్నారు. రెండు జాతీయ పార్టీలు యూపి ప్రజలను మోసం చేశాయని పేర్కొన్నారు. అందుకే కొత్త రాజకీయ విప్లవానికి తాము నాంది పలికామని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమం కోసం తమ పార్టీలు కృషి చేస్తాయన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పాలనతో దేశ ప్రజలంతా విసుగు చెందారన్నారు.వీరంతా మోడీకి బుద్ధిచెబుతారన్నారు. ఇకపై మోడీ, అమిత్‌షాలు నిద్రలేని రాత్రులు గడపాల్సి ఉంటుందని మాయావతి వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికల స్ఫూర్తితో గెలుపు సాధించి తీరతామని ధీమావ్యక్తం చేశారు. సమాజంలో కోట్ల మందిని కాపాడేందుకు ఈ పొత్తు. 1993లో బిఎస్‌పి చీఫ్ కాన్షీరామ్, ములాయం సింగ్ యాదవ్ కలిసి యూపి ఎన్నికల్ల పోటీ చేసి ఘన విజయం సాధించారు. ఇప్పుడు మేం కూడా అదే స్ఫూర్తితో కలిసి పోటీచేయాలని నిర్ణయించుకున్నాం. ఎస్‌పి-బిఎస్‌పి పొత్తు పేదలు, కార్మికులు, యువత మహిళలు, వెనుకబడిన వర్గాలు దళితులు, మైనార్టీలకోసమే అని మాయావతి స్పష్టం చేశారు. గతంలో గతంలో కాంగ్రెస్ బోఫోర్స్ కుంభకోణం వల్ల అధికారాన్ని కోల్పోతే....ప్రస్తుతం బిజెపి రఫెల్ వల్ల అధికారాన్ని కోల్పోయే పరిస్థితి తెచ్చుకుంది. ఒకప్పుడు కాంగ్రెస్ హయాంలో అత్యవసర పరిస్థితి ప్రకటిస్తే...ప్రస్తుతం బిజెపి పాలనలో అధికారికంగా ప్రకటించకపోయినా అటువంటి పరిస్థితులే నెలకొన్నాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడానికి గత కారణాలను మాయావతి వివరించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ కోసం అమేథీ, రాయ్‌బరేలీ స్థానాల్లో పోటీచేయబోమని, అయితే వారితో పొత్తు పెట్టుకునే ఆలోచన మాత్రం లేదని స్పష్టం చేశారు. తమ పార్టీతో పొత్తుకు అంగీకరించినందుకు బిఎస్‌పి అధినేత మాయావతికి అఖిలేశ్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి బలంలేదని, అందుకే పొత్తు విషయమై వారితో చర్చించ లేదని వ్యాఖ్యానించారు.



పాతికేళ్ల తర్వాత మళ్లీ కలిసిన దోస్తీ

బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి), సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) మళ్లీ పాతికేళ్ల తర్వాత కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. నాడు అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీచేస్తే...నేడు లోక్ సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు పొత్తు కుదుర్చుకున్నారు. 1993లో కాన్షీరామ్, ములాయంసింగ్‌లు సంయుక్తంగా ఎన్నికలో పోటీచేశారు. 1993 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్‌పి, బిఎస్‌పి కలిసి పోటీ చేయగా 176సీట్లు వచ్చాయి. భారతీయ జనతా పార్టీ 177 స్థానాలు వచ్చాయి. అయితే మెజార్టీకి 213 సీట్లు (ఉత్తరాఖండ్ ఏర్పాటుకు ముందు మొత్తం 424 సీట్లు) అవసరం కాగా జనతాదళ్ 27, కాంగ్రెస్ 28, వామపక్షాలకు వచ్చిన 4 సీట్లతో ఎస్‌పి, బిఎస్‌పిలు కలిసి ములాయం సింగ్ యాదవ్ నేతృత్వంలో తొలి, చివరి సంకీర్ణ సర్కార్‌ను ఏర్పాటు చేశాయి. అయితే మాయావతి, ములాయం మధ్య ఏర్పడిన విబేధాలతో ఈ ప్రభుత్వం 1995 జూన్‌లో (ఏడాదిన్నరకే) కూలిపోయింది. ఇక 1996 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన అనంతరం ≫2

తీరుమారని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు

పదవుల వెంట పరుగులు

కోనేటి రంగయ్య/హైదరాబాద్



తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో పదవుల ఆరాటం పెరిగింది. పార్టీ ప్రతిష్ఠ, ఇతర పార్టీల ముందు అభాసుపాలవుతామనే తలంపు లేకుండా ఉన్న మూడు పదవులకోసమే పెద్ద తలకాయలుగా చలామణి అవుతున్న వారందరూ పరుగులు తీస్తున్నారు. ఇటీవలి అసెంబ్లీ ముందస్తు ఎన్నికల్లో పార్టీ చతికలపడి.. చచ్చీచెడి 19 సీట్లుమాత్రం గెలుచుకున్న కాంగ్రెస్‌లో పార్టీపరంగా లభించే ప్రతిపక్ష నేత, పిఎసి ఛైర్మన్‌తోపాటు చివరికి పిసిసి అధ్యక్షపదవి ఖాళీ అయితే దాని కోసం పోటాపోటీగా పైరవీలు సాగిస్తున్నారు. అసెంబ్లీకి గెలుపొందినవారు ఈ మూడు పదవుల విషయంలో ఆసక్తి పెంచుకోగా.. శాసనసభా స్థానానికి పోటీపడ్డ టిఆర్ఎస్ చేతిలో ఓడిపోయిన అభ్యర్థులు మరో ప్రయత్నంలో ఉన్నారు. మరో మూడు నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకుగానూ పరాజయం పాలైన ప్రముఖులు దాదాపు అందరూ పార్టీటికెట్ దక్కించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. అసెంబ్లీకి అదృష్టం కలిసిరాకపోయినా.. లోక్‌సభలో అయినా అడుగుపెట్టాలనే లక్ష్యంతో అసెంబ్లీ పరాజితులు హస్తిన స్థాయిలో పావులు కదుపుతూ గెలుపోటములు ఎలా ఉన్నప్పటికీ పార్టీ టికెట్ అయినా దక్కించుకోవాలనే ప్రయత్నంలో తమతమ గాడ్ ఫాదర్స్‌ను ఆశ్రయిస్తున్నారు. రాజకీయాలంటేనే పదవులకోసం ఆశలు అధికంగా ఉంటుండగా కాంగ్రెస్‌లోమాత్రం పదవుల లాలస మరింత అధికమని దీనికి పార్టీ క్రమశిక్షణ, ఇతరత్రా నిబంధనలేవీ పాటించకుండా బహిరంగంగానే విమర్శల దాడిలో పాలుపంచుకోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటే. తెలంగాణ ఇచ్చిన పార్టీగా రెండోసారికూడా అసెంబ్లీ ఎన్నికల్లోకూడా ప్రతికూల ఫలితాలతో ఢీలాపడిన కాంగ్రెస్ నేతలకు మరో పరీక్షగా లోక్‌సభ ఎన్నికలు ముందుకు వచ్చాయి. అయితే జాతీయస్థాయిలో కాంగ్రెస్ ఇమేజి-మహా సంఘటన ప్రయత్నాలవల్ల లేదా ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజాభిమానంతగ్గితే లభించే అనుకూల పరిస్థితులవల్ల తెలం ≫2



2030నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్

న్యూఢిల్లీ, జనవరి 12: భారత్ ప్రపంచదేశాల్లో అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా నమోదవుతోంది. 2030 నాటికి ప్రపంచం ≫2

ఉపసంహారణకు నేడే ఆఖరు

- గ్రామాల్లో బుజ్జగింపులు
- రంగంలోకి ఎమ్మెల్యేలు

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొదటి నామినేషన్ల ఉపసంహరణకు సమయం తక్కువగా ఉండడంతో బుజ్జగింపులపర్వం మొదలైంది. నామినేషన్లకు సంబంధించిన ఉపసంహరణ ఆదివారంతో ముగియనుంది. దీంతో నామినేషన్లు వేసిన వారిని బరిలోనుంచి తప్పించేందుకుప్రయత్నాలు ముమ్మరంచేశారు. ఇప్పటికే పలు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మరికొన్ని చోట్ల తక్కువగా నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలో నామినేషన్లు తక్కువగా అయిన ప్రాంతాలలో ఏకగ్రీవం చేసుకునేందుకు తీవ్రస్థాయిలో కసరత్తుచేస్తున్నారు. గ్రామ పంచాయతీలను ఏకగ్రీవం చేసే విషయంపై ఎమ్మెల్యేలు ప్రత్యేకదృష్టి సారించారు. పంచాయతీలలో తమ అనుచరులకే దక్కేలా తెరవెనుక మంత్రాంగం నడిపిస్తున్నారు. అవసరమైతే వచ్చే సహకార ఎన్నికల్లో అవకాశం ఇస్తామంటూ వల వేస్తున్నారు. సహకారం సంఘం డైరక్టర్ స్థానానికి మద్దతు ఇస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి స్థానానికి అవకాశాలు కల్పిస్తామంటూ బుజ్జగింపులు చేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాలలో డబ్బులుసైతం ఆశ చూపిస్తున్నారు. ఏకగ్రీవం చేసుకునేందుకు తీవ్రప్రయత్నాలు కొనసాగుతూన్నాయి. మొదటి విడతలో 4479 సర్పంచ్ అభ్యర్థులకు, 39,822 వార్డు సభ్యులకు సంబంధించి భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. 4,479 సర్పంచ్ స్థానాలకు 27,940 అభ్యర్థులు పోటీపడుతున్నారు. 39,822 వార్డు సభ్యులకు సంబంధించి 97,690 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. నామినేషన్ల పరిశీలన బుధవారం పూర్తికాగా పలునామినేషన్లను తిరస్కరించారు. ఇక నామినేషన్లలో కీలక ఘట్టమైన నామినేషన్ల ఉపసంహారణకు ఈ నెల 13న మధ్యాహ్నం 3 గంటల వరకూ గడు ≫2

తీరుమారని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు

≫ గాణలోనూ కొన్ని సీట్లు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశాలుంటే ఈ సీట్లు తమదే కావచ్చనే ఆశతో అసెంబ్లీలో ఓడిపోయినప్పటికీ లోక్‌సభ సీటుకోసం పోటీపడాలనే అభిప్రాయంతో కొందరు ముందుకు వస్తున్నారు. పైగా ఒకే లోక్‌సభ సీటుకు ఇద్దరు, ముగ్గురు పోటీ పడుతున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణలోని 17 లోక్‌సభ సీట్లకు అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎలాంటి పంథాను అవలంభిస్తుందో వేచి చూడాలి. అంగ బలం, అర్థ బలం అధికంగా ఉన్న వారే లోక్‌సభ నియోజక వర్గంలో విజయం సాధించే అవకాశం ఉంటుందని, ఈమేరకు మాజీ మంత్రులు లేదా అసెంబ్లీకి పోటీపడి ఓడిన వారికి కూడా అవకాశాలు వస్తాయనే ప్రచారం ఉంది. అయితే ఓడిపోయిన వారి కంటే కొత్త అభ్యర్థులను బరిలోకి దించడానికి కాంగ్రెస్ జాతీయ నేతలు ఆలోచనలు చేస్తే అధిక వ్యయం చేయగలిగే సామర్థ్యం ఉన్న కొత్తవారికి అవకాశాలు రావచ్చు. వ్యాపారవేత్తలు, ఇతరత్రా ఆర్థిక స్తోమత అధికంగా ఉన్న పలువురు కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నందున వారిలో కొందరికి అవకాశం లభించవచ్చు. కాంగ్రెస్ పార్టీలో కోశాధికారిగా కీలకపాత్ర వహిస్తున్న గూడూరు నారాయణరెడ్డివంటి వారు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఖమ్మం, భువనగిరి లోక్‌సభ సీట్ల విషయంలో కొత్త వారు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అయితే భువనగిరికి గూడూరు ప్రయత్నిస్తుండగా నిజామాబాద్ మాజీ ఎంపి,ఎఐసిసి కార్యదర్శిగా కూడా ఉన్న మధుయాష్కీ కోరుకుంటున్నారు. కాగా అసెంబ్లీ బరిలో ఓడిపోయిన సీనియర్ నేతలు, మాజీ మంత్రులు కూడా అయిన కె.జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు నల్లగొండ సీటు కోసం ఆరాటపడుతున్నారు. ఇక మహబూబాబాద్-ఎస్టీ రిజర్వు నియోజకవర్గంకోసం ఎంఎల్‌సి రాములు నాయక్ ప్రయత్నిస్తున్నారు. పార్టీ ఫిరాయింపుల కింద రాములుపై చర్యలు తీసుకుంటే అది ఆయనకు కాంగ్రెస్‌లో చేరడం వల్ల నష్టం కాబట్టి, లోక్‌సభ టికెట్‌తో సర్దుబాటు చేయాలని కోరే అవకాశం ఉండగా, ఇదే సీటు కోసం కేంద్రమాజీ మంత్రి బలరాం నాయక్ కూడా పట్టుబడుతున్నారు. ఖమ్మం సీటు విషయంలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని ప్రతిపాదిస్తే ఈ సీటు కోరుతున్న వ్యాపారవేత్త రాజాకు అవకాశం రావచ్చు, కానీ కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి కూడా ఇదే సీటును కోరుతున్నారు. ముందస్తు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన డికె అరుణ, రేవంత్ రెడ్డిలు కూడా లోక్‌సభలో తమ రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకోవాలనుకుంటున్నారనే ప్రచారం ఉంది. అయితే పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఏదోఒక కారణంతో ఆ పదవి నుంచి వైదొలగాల్సి వస్తే ఈ సీటు కోసం డికె అరుణతోపాటు పలువురు బరిలో ఉన్నారు. కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా పిసిసిని ఆశిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి నైతిక బాధ్యతగా ఉత్తమ్ ను తప్పించాలని భావిస్తే ఆయనకు కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా అవకాశం ఇవ్వవచ్చని భావిస్తున్నారు. అయితే సిఎల్‌పి నేత పదవి వల్ల క్యాబినెట్ ర్యాంక్ లభిస్తున్నందున పలువురు సీనియర్ ఎంఎల్‌ఎలు కూడా ఈ పోస్టు కోసం ఆరాటపడుతున్నారు. అయితే సిఎల్‌పి నేతగా వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క పేరును పరిశీలిస్తున్నారని భావిస్తున్నప్పటికీ భట్టీతోపాటు శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి, గండ్ర వెంకటరమణా రెడ్డిలు కూడా పోటీపడుతున్నారు.కాంగ్రెస్‌కు లభించే మరో పదవి ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ కోసం కూడా పోటీ అధికంగానే ఉంది. సిఎల్‌పికోసం ఆరాటపడే వారితోపాటు మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డికూడా పిఎసికి పోటీలో ఉన్నారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మాదిరిగానే కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత ఎంపిక విషయంలోనూ తీవ్ర జాప్యమే జరుగుతున్నది. అయితే ఈ నెల 17 నుంచి ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానుండటంతో 16 న సిఎల్‌పి మీటింగ్ నిర్వహించి నేత ఎంపికకు తేదీ నిర్ణయించారు. అదే రోజు సిఎల్‌పితోపాటు పిఎసి ఛైర్మన్ పదవికి పేర్లు నిర్ణయించడానికి హస్తిన నుంచి పరిశీలకునిగా వేణుగోపాల్ వ్యవహరిస్తారు. కాంగ్రెస్ శాసనసభ్యులుగా ఎన్నికైన వారిలో ఎక్కువమంది సీనియర్లు ఉండటంతో పోటీ అధికంగా ఉంటున్నప్పటికీ అధిష్టానం ఎవరి పేరు నిర్ణయించినా అందరూ తలూపకతప్పదు. అయితే తర్వాతి దశలో అందరిమధ్య సమన్వయం కొనసాగించేలా కొత్త నేత ప్రయత్నించుకోవాల్సివుంటుంది. ఇక లోక్‌సభ ఎన్నికలుమాత్రం నెలలకే ఉన్నందున కొత్తగా ఎవరినైనా పిసిసికి నియమిస్తే తిరిగి తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ల మధ్య ఈ పదవికి కూడా పోటీ అధికంగా ఉన్నందున తిరిగి అసంతృప్తి పెరిగే అవకాశాలుంటాయి. ఇప్పటికే కొందరు టిఆర్‌ఎస్‌లోకి జంప్ అవుతారని ప్రచారం అధికంగా ఉండటంతో ఏ పదవికి ఎవరిని ఎంపిక చేసినా నేతల మధ్య పరస్పర సహకారం ఎంతవరకు లభిస్తుందో వేచిచూడాలి. లేదా టిఆర్‌ఎస్ ఆకర్షణలో ఎందరు పడుతారో, ఫిరాయింపుల పర్వం ఏ మేరకు ఉంటుందనేది చర్చనీయాంశమవుతున్నది.

తెలుగు రాష్ట్రాలపై మంచు దుప్పటి



≫ తోంది. హైదరాబాద్ నగంలోని వివిధ ప్రాంతాల్లో పొగమంచు కమ్ముకుంటోంది. సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు పయనమైన ప్రయాణికుల వాహనాలు దట్టంగా కమ్ముకున్న మంచు కారణంగా నెమ్మదిగా కదులుతున్నాయి. తాజాగా హైదరాబాద్ సమీపంలోని షాద్‌నగర్-కొత్తూరు జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుఝామున మంచు కారణంగా ప్రమాదం చోటుచేసుకుంది. శీతాకాలం కావడంతో పొగ మంచు తీవ్ర స్థాయిలో అలముకుంది. ప్రమాదాన్ని ఊహించే వాహనదారులు తమ వాహనాలను నింపాదిగా పోనిచ్చారు. కానీ ముందు వాహనాలు కదులుతున్నాయో, ఆగి ఉన్నాయో గమనించ లేని పరిస్థితి. పది అడుగుల దూరంలో కూడా ఏముందో కనిపించనంతగా పొగ మంచు దుప్పటిలా కప్పేసింది. దట్టమైన పొగ మంచు అల్లుకుపోవడంతో రహదారి కనిపించకపోవడంతో పలు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ సంఘటనలో 50 కిపై వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో 3 ఆర్టీసీ బస్సులు, రెండు ప్రైవేటు బస్సులు, రెండు లారీలు, ఆటో, కారు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో కొన్ని వాహనాలు నుజ్జునుజ్జు అయ్యాయి. అద్దాలు, సీట్లు ధ్వంసం అయ్యాయి. డోర్లు ఊడొచ్చేశాయి. స్టీరింగ దగ్గర సీన్‌చూస్తే డ్రైవర్ ప్రాణాలతో ఉండరనే అనుకున్నారు. కానీ అదృష్టవశాత్తూ ఎవరికీ ప్రాణాపాయం కాలేదు. ఇద్దరికి తీవ్ర గాయాలుకాగా, పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం నేపథ్యంలో 6 కిలోమీటర్లమేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. అలాగే మంచు కారణంగా రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలో ఉన్న జాతీయ రహదారిపై మరో రోడ్డు ప్రమాదం సంభవించింది. ఔటర్ రింగ్‌రోడ్‌పై మరో ప్రమాదం చోటు చేసుకుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్‌వైపు వెళుతున్న వాహనాలను పొగమంచు అడ్డుకుంది. మంచుతో దారి కనిపించక వరుసగా మూడు కార్లు ఒకదాన్ని మరొకటి ఢీకొన్నాయి. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్ముకుంది. మంగపేట మండలం కమాలాపురం దగ్గర రహదారి కనిపించకపోవడంతో ఆర్టీసీ బస్సు డివైడర్‌ను ఢీకొట్టింది. పొగమంచుతో ఖమ్మం-వైరా ప్రధాన రహదారిలో శనివారం ఉదయం రెండు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. దట్టంగా రహదార్లపై అల్లుకున్న పొగమంచు కారణంగా నూతన కలెక్టరు కార్యాలయం సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు, కారు, రెండు సిమెంటు ట్యాంకర్లు, లారీ ప్రమాదానికి గురయ్యాయి. పొగ మంచుతో చారిత్రాత్మక నగరి-వరంగల్ తెల్లని ముసుగు ధరించినట్లు నయనానందాన్ని కలిగించాయి. వరంగల్‌లోని కాకతీయు కోటలోని అద్భుత శిల్ప కళాఖండాలను పొగమంచు కప్పేస్తోంది. దీంతో నింగి, నేల ఒకటైనట్లుగా తెల్లని మంచుపొరల మధ్యన ఆకాశంలో తేలియాడుతున్నట్లు కనిపించే వారసత్వ సంపదను ప్రకృతిప్రియులు చూసి పరవశిస్తున్నారు. మరోపక్క ఆంధ్రలోని కోస్తాప్రాంతంలో ఉదయం 10 గంటలవరకూ అనేకచోట్ల దట్టంగా మంచు కురిసింది. శివారు, ఏజెన్సీప్రాంతాల్లో ఈ మంచు మరింత ఎక్కువగా ఉంది. దీంతో జాతీయ రహదారిపై పలు ప్రాంతాల్లో గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై చిలకలూరిపేట నుండి ఏలూరు వరకూ పలుప్రాంతాల్లో వాహనాలు మంచుతో ఎక్కడివక్కడే నిలిచిపోతున్నాయి. కృష్ణా జిల్లా జగ్గయ్యపేట ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. ఇందువల్ల రహదారి కనిపించకపోవడంతో వాహనదారుల పరిస్థితి దారుణంగా తయారైంది. పొగమంచువల్ల పెడన-గుడివాడ హైవేపై ఒక లారీ అదుపుతప్పి బోల్తాపడింది. సముద్రం నుంచి తేమ గాలులు వీస్తుండడం, ఇంకా ఉత్తరాది నుండి చల్లని గాలులు కొనసాగడం, ఈ సీజన్‌లో రాత్రి వాతావరణం చల్లబడడంతో మంచు విపరీతంగా కురుస్తోందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మరో రెండు, మూడు రోజుల వరకూ మంచు కొనసాగుతోందని పేర్కొంటున్నారు.

పకడ్బందీగా బడ్జెట్

≫ ప్రస్తావిస్తూ సిఎం ఆది ఎంతగొప్పగా ప్రజాదరణ పొందిందో తెలిపారు. దాంతోపాటు చేపల పెంపకం చేనేత రంగం, రాష్ట్రంలో పురోగతిని సాధిస్తున్నట్లుగా చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర చేనేత ఉత్పత్తులకు ఆదరణ లభిస్తున్న



నేపథ్యంలో చేనేత కారి ్మకుల కళను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. దాంతోపాటు విద్యుత్ సగటు వినియోగంలో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రతిపాదనలను రూపకల్పనకు ముందు ఈ అంశాలన్నింటిని పరిగణలోకి తీసకోవాలన్నారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీ..దేశంలని 7 పెద్దనగరాల్లో హైదరాబాద్ ఒకటి అని కేసిఆర్ పేర్కొన్నారు. 100 పార్కుల అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌ను రక్షించడానికి రేపటి భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ తయారు చేయాలన్నారు. అందులో ఒక్కపేరాను మార్చాలంటే క్యాబినెట్ నిర్ణయం తీసుకునేంత స్థిరంగా నియమావళి రూపొందించాలన్నారు. రాబోయే ఐదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన గ్లోబల్ సిటీగా రూపొందించే దిశగా, ఎంతఖర్చు చేయాల్సి ఉన్నదో బడ్జెట్ ప్రతిపాదనలను ప్రతిఫలించాలన్నారు. తెలంగాణ ఆర్ ్ధిక వ్యవస్థకు హైదరాబాద్ వెన్నెముక లాంటిదని సిఎం తెలిపారు. క్యాబినెట్ ఏర్పాటు తర్వాత వెంటనే మొత్తం మంత్రులకు ఆయా శాఖల కార్యదర్శులకు వారి విధుల బాధ్యతల మీద అడ్మినిస్ట్రేటీవ్ స్టాఫ్‌కాలేజీ ఆధ్వర్యంలో సునిశిత శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సిఎం సూచించారు. రాష్ట్రంతో సహా దేశ ఆర్థిక వ్యవహారాలను, సచివాలయ విధి విధానాలు, బడ్జెట్ రూపకల్పన నిబంధనలు వాటి పరిమితులు, ప్రాధాన్యతలక అనుగుణంగా ఆయా మంత్రిత్వ శాఖల్లో చేపట్టే కార్యక్రమాలన్నీ సంబంధిత మంత్రులకు తెలిసేలా శిక్షణ ఉండాలని సిఎం కేసిఆర్ సూచించారు. సిఎంగా తనను ప్రజలు ఎన్నుకున్నప్పుడు తాను వారికి ఎంతగొప్పగా సేవలందించగలనో అలోచన చేయాలనీ సిఎం కేసిఆర్ కోరారు. ఆదరాబాదరగా కాకుండా ముందుగా ఒక సమగ్ర అవగాహనకు వచ్చిన తర్వాతనే బడ్జెట్‌ను రూపొందించడానికి పూనుకోవాలని, అటువంటి కీలక బడ్జెట్‌ను రూపొందించడానికి పూనుకన్న వ్యక్తులు అధికారులు ఆదిశగా తమ దృక్పథాన్ని ఏర్పర్చుకోవాలన్నారు. మనకున్న బలాలేమిటి, బలహీనతలేమిటి, మంచిచెడులను బేరీజు వేసుకున్న అనంతరమే పని ప్రారంభించాలన్నారు. రాబోయే ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి ఎంత డబ్బు ఖర్చు కాబోతున్నదో అనే ఒక సమగ్ర అంచనా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టును మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా, భక్తికేంద్రంగా తీర్చిదిద్ ్ందుకు ఎటువంటి విధానాలను అనుసరించాలో బడ్జెట్ రూపొందించే క్రమంలో సూతనప్రాయంగా తగు సూచనలు చేస్తే బాగుంటుందన్నారు. అక్కడి త్రివేణి సంగమం అద్భుతమైన పర్యాటక కేంద్రంగా మారబోతుందన్నారు. పర్యాటక ప్రయోజనాల మీద బడ్జెట్ దృష్టి కేంద్రీకరించాలన్నారు. యూనివర్సిటీ పరిశోధనలతో పాటుగా వ్యవసాయాన్ని ఆధునికరించే అంశాలపై అధికారులు విధి విధానాలు రూపొందించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏవిధంగా ముందుకు తీసుకునిపోవాలో ఆ అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. వైద్య, విద్య రంగాలను ప్రస్తావించిన సిఎం ప్రైవేటు యూనివర్సిటీల వల్ల కలిగే ప్రయోజనాలను పరిశీలించాలన్నారు. ఇతర రాష్ట్రాలకు వలస పోకుండా రాష్ట్రంలో విద్యావ్యవస్థను ఆకర్షణీయంగా రూపొందించే దిశగా అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించే దిశగా విధానాలు రూపొందించాలన్నారు. ఆరోగ్య తెలంగాణ దిశగా మానవీయకోణంలో బడ్జెట్ విధానాలను రూపొందించాలని సిఎం అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శుద్ధిచేసిన పరిశుభ్రమైన తాగునీరు లభిస్తున్నదని..అది రాష్ట్రానికి సూచకగా సిఎం పేర్కొన్నారు. పారిశ్రామిక అవసరాలను, మౌలిక సదుపాయాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ అంచనాలను రూపొందించాలన్నారు. స్వాతంత్ర్య కాలం నుంచి రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక పార్టీల ప్రభుత్వాలు వచ్చాయి..పోయాయి..కానీ ఎటువంటి గుణాత్మక మార్పును తీసుకురాలేకపోయిన నేపథ్యంలో తిరిగి లోతైన విశ్లేషణ, ఆత్మవలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో నిరసన వ్యక్తం చేస్తుండటం విచారకరమన్నారు. దీనికి కాంగ్రెస్, బిజెపి అనే రెండు రాజకీయ వ్యవస్థలో మూల కారణమని సిఎం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చీఫ్ అడ్వయిజర్ రాజీవ్‌శర్మ, చీఫ్ సెక్రెటరీ ఎస్‌కె. జోషి, ఆర్థిక శాఖ సలహాదారు జిఆర్ రెడ్డి, సిఎంఓ అధికారులు నర్సింగ్‌రావు, స్మితా సబర్వాల్, సందీప్ సుల్తానియా, మానిక్ రాజ్, స్పెషల్ సిఎస్ రాజేశ్వరి తివారి, ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణారావు, పంచాయతీరాజ్ సెక్రెటరీ వికాస్‌రాజ్, కమిషనర్ నీతూ ప్రసాద్, ఐటి సెక్రెటరి జిటిసి రావు, తదితరులు పాల్గొన్నారు.

2030నాటికి ప్రపంచంలో

≫ లోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని ప్రపంచ నివేదికలు వెల్లడించాయి. ఆర్థికవేత్తలు భారత్ ఆర్థికవృద్ధిని 2020 నాటికి 7.8శాతానికిపెరుగుతుంద,ఇ అదే సమయంలో చైనా వృద్ధి 2030 నాటికి ఐదుశాతంగా మాత్రమే ఉంటుందని అంచనావేసారు. జిడిపి వృద్ధిపరంగాకూడాప్రపంచదేశాలతో భారత్ పోటీపడుతోంది. అలాగే తలసరి జిడిపి ఆదాయంలోకూడా భారత్‌ముందువరుసలో ఉంటున్నదని అంచనా. స్టాండర్డ్ చార్టర్డ్ అంచనా ప్రకారంచూస్తే ప్రపంచంలోని పది అగ్రదేశాల్లో భారత్ సైతం నిలుస్తుందని అంచనావేసింది. వర్ధమాన దేశాలపరంగా సంస్కరణలు అమలు ఎక్కువ ఉన్న దేశాల్లో ఆర్థికవృద్ధిపెరుగుతుందని, 2020 నాటికి మధ్యతరగతి ఆదాయవర్గాలు మరింతపెరుగుతాయని, వారి ఆదాయవనరులు సైతం పెరుగుతాయని అంచనావేసింది. చైనాలో పెరుగుతున్న వయోవృద్ధుల జనాభా సంరక్షణ కొంతమేర కీలకంగా నిలుస్తోంది. పట్టణీకరణ ఎరుగుతుండటం, విద్యావృద్ధి పెరుగుతుండటం వంటి కారణాలతో భారత్‌తోపాటు అనేక ఆసియా పసిఫిక్ దేశాలుసైతం అభివృద్ధి బాటలో నడుస్తున్నట్లు స్టాండర్డ్ ఛార్టర్డ్‌పిఎల్‌సి అంచనావేసింది.

పాతికేళ్ల తర్వాత మళ్లీ షేక్‌హ్యాండ్

≫ ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్-బిఎస్‌పి మధ్య పొత్తు కుదిరింది. అప్పటి కాంగ్రెస్ అధ్యక్షులు పివి నర్సింహారావు, బిఎస్‌పి నేత కాన్షీరాంతో మాట్లాడి పొత్తు కుదుర్చుకున్నారు. 1993ఎన్నికల్లో ఎస్‌పి-బిఎస్‌పి పొత్తుతో ప్రభుత్వ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 1996 ఎన్నికల్లో బిఎస్‌పి 296స్థానాల్లో పోటీ చేయగా 67 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ 126 సీట్లకు పోటీచేసి 33 సీట్లను గెలిచింది. భారతీయ జనతా పార్టీ 174 సీట్లతో మొదటి స్థానంలో నిలవగా, 110 సీట్లతో ఎస్‌పి రెండో స్థానంలో నిలిచింది. మొత్తానికి బిఎస్‌పి చివరికి బిజెపి మద్దతుతో మాయావతి రెండోసారి సిఎం పీఠంపై కూర్చుకున్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు కాంగ్రెస్‌తో బిఎస్‌పి పొత్తు పెట్టుకోలేదు. ఇక 1993లో ఎస్‌పి-బిఎస్‌పి కలిసి అసెంబ్లీ ఎన్నికల్ల పోటీ చేయగా, మరోసారి ఇప్పుడు ఒక్కటై లోక్‌సభ ఎని ్నకల్లో పోటీ చేస్తున్నారు.

అమెరికా షట్‌డౌన్ 22వ రోజు

≫ వ్యవహారానికి సంబంధంలేని శాఖలుసైతం ఇపుడు బిల్లులసమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఫలితంగా ఎఫ్‌బిఐ ఏజెంట్లు, ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోలర్లు, మ్యూజియం సిబ్బందికి సైతం జీతాలులేనిపరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పాక్షిక షట్‌డౌన్ అర్థరాత్రినుంచి అమలుకువచ్చింది. 21రోజులు పూర్తిచేసుకుంది. గతంలో 1995-1996లో కూడా అప్పటి అధ్యక్షుడు బిల్‌క్లింటన్ నేతృత్వంలో షట్‌డౌన్ జరిగింది. అంతేకాకుండా అవసరమైతే అత్యవసరపరిస్థితిని సైతం వజదిస్తామని ట్రంప్ హెచ్చరికలుజారీచేయడంతో మెక్సికో సరిహద్దు ఇపుడు అత్యంత తీవ్రస్థాయికి చేరినట్లు కనిపిస్తున్నది. ఇప్పటికే ట్రంప్ తాను సంక్లిష్టనిర్ణయాన్ని సైతం తీసుకునేందుకు వెనుకాడనని స్పష్టంచేయడంతో వివాదం మరింత ముదురుతోంది. రిపబ్లికన్ మిత్రుడు సెనేటర్ లిండ్సే గ్రాహమ్ మాట్లాడుతూ అధ్యక్షుడు వెంటనే జాతీయ అత్యవసరపరిస్థితిని ప్రకటించాలని సూచించారు. ప్రతిపక్షాలు మాత్రం ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు ప్రమాదకరమనే హెచ్చరిస్తున్నాయి. ఈ ప్రతిష్టంభన ఇపుడు రాజకీయంగా మారింది.ప్రత్యేకించి ట్రంప్‌కు సంక్లిష్టపరిస్థితి ఎదురవుతోంది. డెమొక్రాట్లు మాత్రం ప్రస్తుత ఆర్థికపరిస్థితిలో ఐదు బిలియన్ డాలర్లు అవసరం లేదనే వాదిస్తున్నారు. ఈవారంలోనే ట్రంప్ టెక్సాస్‌వద్ద మెక్సికో సరిహద్దును పరిశీలించారు. నేరస్తులు ఎక్కువగా చొరబడుతున్నారని, ఇందుకు పరిష్కారం కేవలం గోడనిర్మాణమేనని వాదిస్తున్నారు. మరికొందరు ప్రతినిధులైతే అమెరికాలో జన్మించినవారే ఎక్కువగా వలసవచ్చినవారికంటే నేరాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. మెక్సికోనుంచే ఎక్కువగా మాదకద్రవ్యాలు అమెరికాలోనికి ప్రవేశిస్తున్నాయని ట్రంప్ ప్రభుత్వం వాదిస్తోంది. చెక్‌పాయింట్లన్నింటినీ వాహనాలతో అత్యధికంగా తనిఖీలుచేస్తోంది. ట్రంప్‌మాత్రం డెమొక్రాట్లపైనే అభియోగాలుమోపుతున్నారు. 2020 అధ్యక్ష ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని డెమొక్రాట్లు అభ్యంతరాలు సృష్టిస్తోందని వెల్లడించారు.

ఆయిల్ ట్యాంకర్ పేలి 12 మంది సజీవ దహనం

≫ పడ్డారని శనివారం పోలీసులు ప్రత్యక్షసాక్ష్యులు తెలిపారు. సంఘటనా స్థలం నుంచి 12 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, తీవ్రంగా కాలిన గాయాలు అయిన 22 మందిని ఆస్పత్రికి తరలించారని పోలీసు అధికారిణి ఇరేనె ఉగ్బో తెలిపారు. ఆగ్నేయ ప్రాంతంలోని క్రాస్ రివర్ స్టేట్‌లోని ఒడుక్‌పనిలో శుక్రవారం సాయంత్రం ఈ పేలుడు సంభవించిందని ఆమె అన్నారు. కానీ, ఇక్కడికి సమీపంలోని కొంతమంది నివాసుల మాత్రం ఈ పేలుడులో మృతుల సంఖ్య 60కి చేరువలో ఉందన్నారు. 'కొద్దిమంది శవాలను మాత్రమే పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, కానీ ఇతరులు పూర్తిగా కాలిపోయి బూడిదయ్యారని ప్రత్యక్షసాక్షి రిచర్డ్ జాన్సన్ తెలిపారు. ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడటానికి అసలు కారణమేమిటీ వెంటనే తెలియరాలేదన్నారు. గత ఏడాది కూడా ఇదే ప్రాంతంలో ఆయిల్ ట్యాంకర్ కు జరిగిన ప్రమాదంలో చమురు పట్టుకెళ్తున్న 30 మందికిపైగా తీవ్రంగా కాలిపోయి మృతి చెందారు. 1998లో నైజీరియాలోని జెస్సే పట్టణంలో ఇటువంటిదే ఆయిల్ ట్యాంకర్ పేలుడు ఘటనలో వెయ్యిమందికిపైగా మృత్యువాత పడ్డారు.

మహాకూటమి విఫలం

≫ పరిస్థితి ఏర్పడుతుందని మోడీ పేర్కొన్నారు. బిఎస్‌పి సమాజ్‌వాది పార్టీలు లోక్‌సభ ఎన్నికలకు కూటమి పొత్తులనుప్రకటించినేపథ్యంలో మోడీచేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాజకీయంగా కీలకమైన అతిపెద్ద రాష్ట్రంగా నిలిచిన ఉత్తరప్రదేశ్‌లో గత పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి అత్యంత ఎక్కువస్థానాలు గెలుచుకున్నదని, 2014 లోక్‌సభ ఎన్నికలకంటే ఇపుడు ఎక్కువస్థానాలు గెలుచుకునేలక్ష్యంతో పార్టీ తన వ్యూహాలను అమలుచేస్తుందని ప్రధాని వెల్లడించారు. ప్రతిపక్షాలకు బలహీనప్రభుత్వం ఉంటేనే మేలని భావిస్తాయని, సుస్థిర ప్రభుత్వం అయితే వారి అవినీతికి అడ్డుపడుతుందని భావన అని అందువల్లనే వారు రాజకీయంగా కీలకమైన యుపిలో కూడా పొత్తులకు దిగుతున్నారనిపేర్కొన్నారు. ఈపొత్తులతోవారు తమ సన్నిహితులు,కుటుంబీకులు, బంధువులకు మాత్రమే మేలుచేసుకోగలుగుతారని అన్నారు. సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుద్వారా సబ్‌కాసాథ్, సబ్‌కావికాస్ అన్న నినాదంతో దేశాన్ని మరింత ముందుకు నడిపించేది బిజెపి ఒక్కటేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాలు తమతమ రాష్ట్రాల్లో సిబిఐ దర్యాప్తులకు అభిప్రాయం అనుమతిని ఉపసంహరించడాన్ని విమర్శించారు. వారు అవకతవకలకు పాల్పడకపోతే వారెందుకు భయపడాలన్నారు.

వారం - వర్జ్యం

13-1-2019 ఆదివారం

శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం, పుష్యమాసం, శుక్లపక్షం, కార్తి పూర్వాషాఢ

సప్తమి రా. 11.42

ఉత్తరాభాద్ర ఉ. 11.07

వ. రా. 12.00-1.43వ

రా. సా. 4.30-6.00

యమ మ. 12.00-1.30

ఉపసంహారణకు

≫ వుంది. అంటే నేటితో ఉపసంహారణ ముగియనుంది. నామినేషన్ల ఉపసంహారణ తరువాత పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తారు. అప్పుడే గుర్తుల కేటాయింపు చేస్తారు. ఎక్కడైనా పోటీలేక పోతే ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. సర్పంచ్ పదవితో పాటు వార్డు సభ్యుల పదవులన్ని ఏకగ్రీవమైతే ఉప సర్పంచ్ ఎన్నికలను ఆదివారం చేపట్టనున్నారు. ఏకగ్రీవాలు కాకపోతే 21న పోలింగ్ జరుగుతుంది. మరోవైపు సర్పంచ్‌లతోపాటు వార్డు సభ్యులకు ఎక్కువగా పోటీ ఉంది. ఈ నేపథ్యంలో సర్పంచ్‌లత పాటు వార్డు సభ్యులకు పోటీని తగ్గించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. పలు వార్డులలో కులం, సామాజికవర్గాలనుసైతం తెరపైకి తీసుకునివచ్చారు. నామినేషన్ల ఉపసంహారణకు ఆదివారం చివరిరోజు కావడంతో ఎంతమంది బరిలో నుంచి తప్పుకుంటారో వేచి చూడాల్సిందే.

వార్తాఫలం

మేషం: నూతన గృహ నిర్మాణాలు ప్రారంభించుటకు మంచిరోజులు. జాగ్రత్త అవసరం.

వృషభం: ఈ రోజు చేయు పనులు ఫలిస్తాయి. దూర సంచారములు చేస్తారు. ప్రభుత్వ అధికారుల కలయిక.

మిథునం: మీ అందాన్ని, ఆరోగ్యాన్ని పరిరక్షించు కొంటూ పెంపొందుతూ ఉంటారు. ముందడుగు వేస్తారు.

కర్కాటకం: నూతన గృహ నిర్మాణములు ప్రారంభించుటకు మంచిరోజులు వస్తాయి.

సింహం: మంచి యోగకాలం. మీ మాటలు చెలామణి అవుతాయి. క్రీడాకారులకు సంతోషం.

కన్య: నూతన గృహ నిర్మాణములు ప్రారంభించుటకు మంచిరోజులు. జాగ్రత్త అవసరం.

తుల: సాంఘిక సంబంధాలు పెరిగి గౌరవాలు పొందుతారు. ఆధ్యాత్మిక సభలు చూస్తారు.

వృశ్చిక: నూతన గృహ నిర్మాణములు ప్రారంభించుటకు మంచిరోజులు.

ధనస్సు: సాంఘిక సంబంధాలు పెరిగి గౌరవాలు పొందుతారు. ఆధ్యాత్మిక సభలు చూస్తారు.

మకరం: నూతన గృహ నిర్మాణాలు ప్రారంభించుటకు మంచిరోజులు. జాగ్రత్త అవసరం.

కుంభం: సాంఘిక సంబంధాలు పెరిగి గౌరవాలు పొందుతారు. ఆధ్యాత్మిక సభలు చూస్తారు.

మీనం: కొత్త వస్త్రములు, బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు అధికం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY : Draw No:187 DrawDate on:12/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 855077
2nd Prize Rs.7,000/- 40461
3rd Prize Rs.3,500/-
11708 15290 22508 30981 37521
39300 44214 46393 62236 78490
4th Prize Rs.200/-
0694 1141 1713 2472 2773 4242 4932
5080 6056 8750
5th Prize Rs.100/-
0738 2646 3007 3927 4481 4944 8086
8521 9094 9221
6th Prize Rs.50/-
0135 1997 3567 5670 6644 7677 9021
0191 2013 3590 5718 6677 7823 9054
0249 2108 3597 5761 6716 7872 9133
0368 2142 3628 5796 6789 7876 9151
0411 2214 3750 5941 6845 8083 9243
0541 2249 4099 6138 6941 8124 9292
0606 2335 4199 6167 7002 8140 9609
0642 2526 4203 6211 7022 8277 9746
1043 2622 4215 6229 7027 8346 9812
1172 2984 4490 6248 7268 8419 9986
1191 3060 4800 6262 7365 8423
1455 3082 4819 6306 7441 8546
1622 3102 5007 6473 7453 8679
1639 3121 5071 6577 7553 8901
1681 3393 5158 6625 7675 8993

KUIL SERIES
1st Prize Rs.50,000/- 373254
2nd Prize Rs.7,000/- 04274
3rd Prize Rs.3,500/-
00131 02693 20441 36990 44017
45278 59696 63231 75022 96482
4th Prize Rs.200/-
0044 0354 0562 1289 2618 2952 3981
4814 5175 5788
5th Prize Rs.100/-
0307 0623 1334 2069 2215 5437 7598
7852 8042 9127
6th Prize Rs.50/-
0067 1582 2939 4087 5277 6700 8472
0177 1597 3348 4189 5355 6955 8824
0187 1857 3479 4244 5441 7065 8831
0339 1970 3587 4287 5550 7143 9057
0688 1978 3717 4487 5658 7167 9368
0735 2079 3789 4548 5766 7238 9429
0828 2156 3802 4688 5769 7347 9431
0852 2396 3830 4741 5799 7437 9736
0870 2439 3910 4801 6045 7622 9773
0890 2500 3941 4816 6066 7746 9975
0894 2520 3954 4822 6391 7768
1065 2523 3957 4988 6437 8053
1073 2551 4031 5136 6439 8382
1331 2703 4054 5149 6609 8463
1449 2907 4069 5223 6622 8467

ROSA DEER DIAMOND SATURDAY : Draw No:187 DrawDate on:12/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 268811
2nd Prize Rs.7,000/- 37648
3rd Prize Rs.3,500/-
20502 40765 42849 57337 58225
62273 85541 85676 89546 90237
4th Prize Rs.200/-
0365 0611 1371 3019 3136 4823 5497
6681 8221 9941
5th Prize Rs.100/-
1508 3366 3429 3968 4577 5346 5562
6051 8326 9363
6th Prize Rs.50/-
0010 1031 3424 4257 6030 7493 8881
0019 1238 3433 4271 6095 7494 8896
0069 1700 3470 4290 6157 7545 9184
0274 1757 3613 4451 6648 7561 9215
0312 1939 3620 4584 6813 7623 9285
0317 2284 3679 4906 7000 7730 9313
0348 2310 3743 4929 7092 7928 9442
0409 2560 3907 5148 7103 7966 9479
0503 2688 3934 5176 7108 8177 9671
0682 2791 3952 5344 7185 8267 9844
0770 2987 4008 5553 7361 8299
0843 3065 4112 5716 7375 8440
0857 3160 4148 5779 7383 8443
0908 3301 4234 5928 7395 8575
1005 3328 4248 5968 7407 8668

DEER SERIES
1st Prize Rs.50,000/- 348835
2nd Prize Rs.7,000/- 48626
3rd Prize Rs.3,500/-
01633 09328 20944 37141 39326
60493 62066 80323 83581 90016
4th Prize Rs.200/-
3764 4171 4755 7571 8405 8911 9073
9205 9612 9949
5th Prize Rs.100/-
1441 3042 3812 4752 5426 5570 5662
7085 7740 7769
6th Prize Rs.50/-
0169 1411 2280 3837 5965 7393 8959
0174 1454 2307 4129 6124 7412 9020
0196 1541 2330 4399 6216 7440 9136
0212 1580 2459 4410 6327 7609 9201
0445 1711 2488 4472 6353 7738 9358
0621 1718 2531 4538 6428 7800 9399
0741 1798 2552 4549 6723 7922 9611
0758 1850 2912 4623 6762 7943 9677
0771 1851 2923 4948 6802 8032 9905
1205 1895 3025 5134 7036 8118 9932
1263 2033 3183 5484 7073 8281
1327 2044 3578 5700 7130 8447
1328 2054 3646 5817 7222 8482
1339 2237 3657 5927 7314 8736
1375 2238 3720 5956 7353 8902

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:187 DrawDate on:12/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 429341
2nd Prize Rs.7,000/- 11500
3rd Prize Rs.3,500/-
05211 17812 32910 33847 36399
51486 66018 67279 70999 72305
4th Prize Rs.200/-
0382 1039 1437 2000 2105 2309 3201
7210 7942 8723
5th Prize Rs.100/-
0005 0164 1966 3071 3331 4587 7632
7709 7900 8912
6th Prize Rs.50/-
0099 1802 3472 4921 6691 7993 8968
0136 1855 3482 5001 6768 8026 8976
0521 1868 3545 5169 6868 8071 9039
0603 1886 3562 5244 7032 8128 9053
0768 1927 3588 5465 7114 8176 9074
0781 1992 3776 5816 7154 8182 9087
0867 2145 3867 5942 7176 8219 9168
0878 2159 4146 5949 7297 8506 9227
0924 2200 4310 6001 7466 8605 9419
0964 2288 4477 6040 7518 8644 9533
1038 2427 4590 6068 7547 8855
1076 2601 4668 6144 7556 8878
1701 2867 4731 6210 7702 8909
1789 2927 4767 6278 7782 8934
1800 3118 4853 6586 7982 8939

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 422578
2nd Prize Rs.7,000/- 14505
3rd Prize Rs.3,500/-
08067 16687 50302 52713 55115
68852 69542 74385 74551 94277
4th Prize Rs.200/-
0015 1456 2326 2804 2934 3106 3437
4371 6191 6280
5th Prize Rs.100/-
1751 2117 3322 3971 4791 5160 6819
7177 7842 8040
6th Prize Rs.50/-
0039 2080 3237 5146 6333 7560 8879
0110 2112 3250 5173 6436 7618 8936
0546 2242 3304 5292 6483 7686 8977
0667 2289 3422 5293 6551 7752 9005
0707 2293 3569 5304 6699 7797 9014
0810 2316 3877 5419 6849 7816 9389
0883 2403 3922 5581 6899 7833 9416
1018 2436 4172 5657 7005 7939 9627
1060 2458 4276 5875 7019 7964 9780
1140 2593 4312 5909 7052 7980 9959
1337 2691 4318 6010 7225 8074
1479 3014 4891 6032 7265 8099
1547 3148 4966 6077 7273 8166
2032 3174 5053 6215 7277 8606
2064 3193 5099 6289 7537 8704

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:187 DrawDate on:12/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 454491
2nd Prize Rs.7,000/- 95670
3rd Prize Rs.3,500/-
10356 32433 34013 42600 49483
50148 53376 66025 70770 71060
4th Prize Rs.200/-
0190 4879 5226 5382 5595 5803 6264
7343 8700 9359
5th Prize Rs.100/-
1278 1404 2070 2244 2464 3611 4362
5981 8247 9362
6th Prize Rs.50/-
0155 1442 3222 5180 6630 8254 9304
0188 1495 3340 5182 6665 8394 9437
0351 1595 3347 5362 6783 8418 9439
0400 1626 3735 5363 6872 8468 9646
0421 1648 3861 5489 6948 8520 9699
0516 1774 3961 5515 6987 8561 9838
0619 1867 4241 5728 7253 8875 9868
0644 1897 4282 5829 7307 8907 9885
0759 1969 4454 5869 7459 8961 9935
0793 2050 4882 6145 7520 9018 9968
0917 2060 4955 6147 7631 9029
0950 2136 4985 6237 7670 9088
0984 2201 4993 6249 7704 9147
1251 2663 5127 6503 7965 9222
1364 3173 5170 6517 8072 9266

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 428238
2nd Prize Rs.7,000/- 85713
3rd Prize Rs.3,500/-
22056 28719 34717 40447 45989
53523 54284 58842 82282 97461
4th Prize Rs.200/-
1638 2347 2470 4229 5757 6052 8486
8550 9144 9241
5th Prize Rs.100/-
1362 2668 2752 3033 3452 3651 5801
6154 6410 8092
6th Prize Rs.50/-
0158 1478 2885 4661 6342 7753 8485
0316 1497 2926 4770 6515 7847 8549
0387 1558 2935 4842 6647 7861 8661
0507 1609 3267 5140 6679 7863 8890
0553 1612 3278 5245 6827 7870 8913
0702 1833 3625 5316 6906 7901 8954
0760 1847 3656 5427 6965 7941 9249
0789 1889 3659 5494 7195 8037 9351
0875 2018 4091 5502 7219 8096 9398
0915 2182 4097 5548 7283 8168 9881
0921 2299 4309 5644 7423 8210
1007 2638 4366 5734 7432 8224
1114 2672 4369 5832 7538 8327
1204 2750 4417 5902 7654 8348
1288 2755 4532 6139 7665 8365

SWARNALAXMI GOLD SATURDAY
Draw No:187 DrawDate on:12/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 467463
2nd Prize Rs.7,000/- 86611
3rd Prize Rs.3,500/-
01144 03693 26958 29213 44128
54520 59314 74091 90561 94768
4th Prize Rs.200/-
1971 2188 2456 4620 5294
7579 7766 8591 8766 9842
5th Prize Rs.100/-
0685 1338 1586 2661 4846
7330 8645 8675 9427 9814
6th Prize Rs.50/-
0145 0446 0935 1589 2974 3372 3825 4483 5194 5645 6901 7809 8681 9454 9915
0211 0542 0952 1662 2993 3517 3840 4533 5274 5810 6943 7818 8840 9504 9972
0233 0676 1020 1885 3003 3526 4197 4625 5319 6061 7029 7950 8858 9639
0252 0802 1268 1914 3046 3614 4245 4718 5381 6369 7230 7960 8975 9808
0288 0903 1290 2277 3099 3752 4316 4806 5400 6589 7467 8081 9282 9810
0397 0907 1471 2361 3162 3775 4439 4975 5488 6697 7490 8367 9323 9858
0420 0934 1570 2406 3211 3800 4465 5144 5504 6811 7608 8609 9395 9904

జగన్ కేసు ఘటనపై ప్రధానికి లేఖ రాసిన బాబు

● ఎన్ఐఏ జోక్యంపై బాబు తీవ్ర ఆగ్రహం



అమరావతి,జనవరి12,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి జగన్ కోడికత్తి సంఘటనపై ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లిలోని ప్రజావేదికలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ మోడీపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ లేఖ రాసినట్లు పేర్కొన్నారు.కోడికత్తి దాడికేసును కేంద్రం ఎన్ఐఏకి అప్పగించడంపై విద్యారాని ఆయన పేర్కొన్నారు.విమానాశ్రయ భద్రత కేంద్రానిదని దర్యాప్తు అధికారం రాష్ట్రానిదేనని రాష్ట్రాధికారాలను ఎలా కేంద్రం దిక్కరిస్తుందని రాష్ట్ర పోలీసులకు జగన్ ఫిర్యాదు చేయకుండా కేంద్రాన్ని ఏలా ఆశ్రయిస్తారని వ్యవస్థలపై గౌరవం లేకపోతే పాకిస్తాన్,అమెరికాకు పోయి ఫిర్యాదు చేసే వస్తారా.. అని బాబు ప్రశ్నించారు.ప్రధాని నరేంద్ర మోడీపై అవినీతి ఆరోపణలు లేవా రాఫెల్ మాటేంటి అని ప్రశ్నిస్తూ మీతో ఉన్నంత వరకు (ఎన్డీఏతో పొత్తు) మాపై దాడులు చేయలేదని అప్పుడు తమ పాలనపై పొగడ్తలతో ముంచెత్తిన మీరు ఇప్పుడు మేము అవినీతి పరుల మైయ్యామా అని మోడీని సూటిగా ప్రశ్నించారు. అవినీతిలో పీకలదాక కూరుకుపోయిన జగన్ను మీరు రక్షించడానికి ఆయన మీకు నచ్చినట్లేనని ఆయన ప్రశ్నించారు. విభజన చట్టం హామీలను అమలు చేయకుండా కేంద్రం నుంచి తమకు రూ.75వేల కోట్లు విడుదల చేయాల్సి ఉండగా ఆ మాటను మరిచి చివరికి పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తు రాష్ట్రమే నిధులు వెచ్చిస్తుంటే ఆ ప్రాజెక్టును కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా తాము ఖర్చు చేసిన నిధుల్లో ఇంకా రూ.3000 కోట్లు విడుదల చేయాల్సి ఉందని అయితే తమకు నిధులు ఇవ్వకుండా జాప్యం చేయడంలో అర్థమేంటని ఆయన ప్రశ్నించారు.రైతు రుణమాఫీ, పింఛన్లుఇవ్వడమని ఏపికి రావాల్సిన లోటును ఇవ్వదలచలేదని బాబు ఆరోపించారు. విభజన రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు ఆగమ్య గోచరంగా ఉంటే తాము అష్టకష్టాలోడ్చి అభివృద్ధి చేస్తుంటే మోడీ, కేసీఆర్, జగన్లు కలిసి అడుగడుగునా అడ్డుతగులుతున్నారని ఆయన ఆరోపించారు. ఆర్థిక పరిపుష్టి కల్గిన రాష్ట్రాలకంటే మిన్నగా తాము రాష్ట్రాభి వృద్ధిని చేస్తున్నట్లు ఆయన గుర్తుచేశారు.గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను కూడా ఈ సందర్భంగా బాబు గుర్తు చేశారు.

ఎన్ఐఏ లాంటి సంస్థ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే ఉగ్రవాద సంస్థలు, మావోయిస్టుల కార్యకలాపాల తదితరలాంటి దర్యాప్తులను వినియోగిస్తారని మోడీ జగన్ కేసును ఎన్ఐఏకు అప్పగించడం మేంటని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలోని పోలీసు అధికారులు జగన్ సంఘటనపై నిష్పక్షపాతంగా విచారణ చేయడం చివరికి సిట్ బృందాన్ని కూడా ఏర్పాటుచేసి విచారణ చేశామని రాష్ట్రస్థాయిని కోరినవిధంగా దర్యాప్తు నివేదికను పేర్కొన్నారు. కేవలం రాష్ట్రంపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా జగన్ కేసును ఎన్ఐఏకు అప్పగించారని ఆయన ఆరోపించారు. తమకు అన్ని రంగాలపై నమ్మకం ఉందని జగన్ విషయంలో ఎన్ఐఏ జోక్యంపై అన్ని అనుమానాలేనని బాబు ఆరోపించారు. మోడీ కేవలం ఏపిని అణచివేసే చర్యల్లో భాగంగానే కేంద్ర సంస్థలను తమపై పురికొల్పుతున్నారని తాము దేనికీ భయ పడాల్సిన పనిలేదని ప్రజలు తమవెంట ఉన్నారని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

అస్సాం ఒప్పందం అమలు ప్యానెల్ నుంచి ఎంపి బెజ్బారువా నిష్క్రమణ

న్యూఢిల్లీ, జనవరి 12: అస్సాం ఒప్పందంలోని ఆరవ సెక్షన్ అమలుకు కేంద్ర ప్రభుత్వంప్రతిపాదించిన ప్యానెల్కమిటీనుంచి మాజీ అధికారి ఎంపి బెజ్బారువా వైదొలిగారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన తొమ్మిదిమంది సభ్యుల ప్యానెల్లో భాగస్వామి అయ్యేందుకు ఆయన అంగీకరించలేదు. బెజ్బారువా సారధ్యానికి ఈ కమిటీకి నేతృత్వం వహించాల్సి ఉంది. ఇప్పటికే తొమ్మిది మందిలో నలుగురుసభ్యులు కేంద్ర ప్రభుత్వం నామినేట్చేసిన కమిటీనుండి వైదొలిగారు. బెజ్బారువా ఈమేరకు ప్రభుత్వానికి లేఖరాశారు. ప్రస్తుతం నలుగురు సభ్యులున్న కమిటీలో పనిచేయలేదమని అంతేకాకుండా ఈ ప్యానెల్కు ఛైర్పర్సన్గా తాను కొనసాగడం సుతరామ ఇష్టంలేదని, ఆచరణయోగ్యం కనుక కాదని ఆయన పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం అస్సాం ఉద్యమం నడిపినసంఘాల ప్రతినిధులమధ్య జరిగిన పరిష్కార ఒడంబడికగా అస్సాం ఒప్పందాన్ని చెప్తారు. 1985 ఆగస్టు 15వ తేదీ న్యూఢిల్లీలో ఈ ఒప్పందంపై సంతకాలుజరిగాయి. అప్పటి ప్రధాని మంత్రి రాజీవ్గాంధీ సమక్షంలోనే సంతకాలుజరిగాయి. ఈ ఒప్పందంప్రకారం అక్రమ వలసదారులను తిరిగి వారి స్వదేశాలకు అప్పగించడం ముఖ్యకారం. ఒప్పందంలోని ఆరవ క్లాజుప్రకారంమొత్తం అస్సామీల సంస్కృతి సాంప్రదాయాలు,వారసత్వం, సామాజిక భాషాపరిరక్షణను పరిరక్షించాలన్నది నిర్దేశించింది. ఇందుకోసం కేంద్రం తొమ్మిదిమంది సభ్యులతో కమిటీని ఏర్పాటుచేసింది. అస్సాం శాసనసభ, ఇతర స్థానిక సంస్థలనుంచి ఈ కమిటీలోప్రాతినిధ్యం వహించారు. ఈప్యానెల్ అస్సాం ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు, గుర్తింపు వంటివాటిని పరిరక్షించేందుకు సూచనలుచేస్తుంది. 2016నాటి పౌరసత్వం సవరణ బిల్లుకు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్న దశలో బెజ్బారువా నిష్క్రమణం తీవ్ర చర్చనీయాంశం అయింది. బెజ్బారువా నిష్క్రమణానికి ముందు నగేన్ సైకియా కూడా వైదొలిగారు. ఆయన అసోమ్ సాహిత్య సభ అధ్యక్షుడుగా ఉన్నారు. అలాగే సాహిత్యసభ మాజీ అధ్యక్షుడు రాంగ్బాంగ్ తెరాంగ్కూడా కమిటీ నుంచి వైదొలిగారు. వీరిద్దరి తర్వాత ప్రముఖ సాహితీవేత్త ముకుంద రాజ్భోంగ్షి, అఖిల అస్సాం విద్యార్ధి యూనియన్లు కూడా వైదొలిగాయి. ముందు కేంద్రం పౌరపత్రం సవరణ బిల్లును రద్దుచేస్తేనే కమిటీలో కొనసాగుతామని ఆసు వెల్లడించింది.


మలేసియా సుల్తాన్గా తెంగ్కు అబ్దుల్లాషా



కౌలాలంపూర్, జనవరి 12: మలేసియాకు కొత్త సుల్తాన్ను ఎన్నుకుంటున్నారు. తెంగ్కు అబ్దుల్లాషా కొత్తరాజుగా ప్రమాణస్వీకారంచేస్తున ఆనరు. మలేసియా కు రాజ్యాంగపరంగా రాజ్యసంస్థానాలు ఏర్పాటుకు వెసులుబాటు ఉంది. ప్రతి ఐదేళ్లకోసారి రాజ్యాంగ పరంగా సంక్రమించిన సింహాసనంనుంచి మారుతుంటారు. దేశంలోని తొమ్మిదిరాష్ట్రాల పాలకులనుంచి ఈ రాజును ఎంపిక చేసుకుంటుంటారు. అంతకుముం దున్న రాజు రష్యా మాజీ సుందరిని వివాహం ఆడటంతో పదవీత్యాగం చేసారు. తెంగ్కు అబ్దుల్లా షా తన తండ్రి సుల్తాన్ అహ్మద్షా స్థానంలో వస్తున్నారు. పహంగ్ రాష్ట్రానికి రాజుగా వ్యవహరించారని అధికారిక బెర్నామా న్యూస్ ఏజెన్సీ ధృవీకరించింది. స్థానికుల కథనం ప్రకారం సుల్దాన్ అబ్దుల్లాను కొత్త మలేసియా రాజుగా నిర్ణయించారని తేలింది. ఈ నెల 24వ తేదీ కొత్త రాజుగా ఆయన సింహాసనం అధిష్టిస్తారు. తొమ్మిది రాష్ట్రాల పాలకుల మధ్య ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకపర్యాయం రాజ్యా సనానికి ఎంపిక అవుతుంటారు. వచ్చే రాజు పహంగ్ రాష్ట్రంనుంచే ఎంపిక కావాల్సి ఉంటుంది. అంతకు ముందున్న రాజు సుల్తాన్ ముహ్మద్ రెండేళ్ల పాలన తర్వాత వెంటనే పదవినుంచి స్వయంగా దిగిపోయారు. ఆయన మాజీ రష్యాసుందరిని గడచిన నవంబరులో వివాహమాడారు. ఇలా వివాహకారణంపై పదవీ త్యాగం చేయడం ఆదేశంలో ఇదే మొదటిసారి. 1957 నుంచి మలేసియా బ్రిటిష్ పాలనలోనే అత్యధిక కాలం కొనసాగింది. అయితే రాయల్ అధికారగణం మాత్రం ఈ వివాహంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. 59 ఏళ్ల సుల్దాన్అబ్దుల్లా షా క్రీడల్లో నిష్ణాతుడని పేరు. ప్రస్తుతం ఆసియా హాకీ సమాఖ్యకు అధ్యక్షునిగాను, ఫిఫాకు పాలకవర్గసభ్యునిగాను వ్యవహరిస్తున్నారు. మలేసియాలో అత్యధికంగా మాలాయ్ ముస్లిం జనా భాయే ఎక్కువ. ఆయన సింహాసనం అధిరోహించడం లాంఛనప్రాయమనే చెపుతున్నారు. దేశం మొత్తం కొత్తరాజ దంపతుల పోటీలతో భారీ హోర్డింగ్లు చిత్రాలు వేలాడుతూ కనిపించాయి. దేశంలో ఇస్లామ్కు అధిపతిగా నిలుస్తారని నమ్మకం. మిలిటరీకిసైతం చీఫ్గా వ్యవహరిస్తారు. 15వ శతాబ్దం మాలాయ్ సుల్తానేట్ల నుంచి ఈ నియామకాలు జరుగుతున్నాయి.

వ్యవసాయ రంగంలో సమూల మార్పులు రావాలి

◆ **ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**



ముంబయి, జనవరి 12: వ్యవసాయ రంగాన్ని దీర్ఘకాలిక దృక్పథంతో ఎదుర్కొనే సవాళ్లను రైతాంగం ఎదుర్కొనే విధంగా పటిష్టం చేయాలని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. జనాభాలో 60 శాతం మందికి వ్యవసాయ రంగమే ఉపాధిని కల్పిస్తోందని, వ్యవసాయం లాభదాయకంగా, సుస్థిరమైన దీర్ఘకాలిక ప్రయోజనాలు సమకూర్చేదిగా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లోకూడా ప్రోత్సాహం పెరగాలని, పౌల్ట్రీ, ఉద్యానవనశాఖ, మత్స్యశాఖ వంటి వాటిలో మరింత వృద్ధి కనిపించాలనికోరారు. ఈ రంగాల్లో సుస్థిర జీవనోపాధి లభిస్తుందని, దేశీయంగా ఆహారభద్రతను పెంచుతుందని అన్నారు. దేశంలో ఇప్పుడు వ్యవసాయ రంగంపై ఎక్కువ శ్రద్ధచూపించాల్సిన అవసరం ఉందని, ఆర్థికవ్యవస్థకు వ్యవసాయరంగం వెన్నెముక వంటిదని పేర్కొన్నారు. మనదేశంలో వ్యవసాయం మూలసంస్కృతి గా మారిందని నాయుడు పేర్కొన్నారు. సివిల నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయరంగంలో నెలకొన్న సంక్షోభంపై ఆయన మాట్లాడారు. ధరలు పడిపోవడం, ఉత్పత్తి వ్యయం పెరగడం, సాగు పెట్టుబడులు భారం కావడం, రైతుల్లో రుణభారం పెరిగిపోవడం వంటి వాటితో వందలాదిమంది రైతులు దేశ వ్యాప్తంగా ఆత్మహత్యల పాలవుతున్నారన్నారు. ఇటీవలి మూడు రాష్ట్రాలెన్నికల్లో ఇదే స్పష్టం అయిందని, అధికారంలోని బిజెపిని ఎంపి, రాజస్థాన్, ఛత్తీస్ఘర్ రాష్ట్రాల నుంచి బైటికి పంపించి వేసారని అన్నారు. తెలంగాణలో కూడా వందలది మంది రైతులు ఉపశమనం పొందుతున్నారని ఫలితంగా అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యాచరణ వల్లనే ప్రజలు టిఆర్ఎస్కు తీర్పుచెప్పారని అన్నారు. అక్కడి ప్రభుత్వం అందుబాటులో రైతులకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్న దన్నారు. భారతీయ ఆహారశుద్ధి రంగం ఉద్యానవన శాఖలు మరింత విస్తరించేందుకు అవకాశాలున్నాయన్నారు. దేశంలో సేంద్రియ సాగును ప్రోత్సహించాలని, సాగునీరు, ఇతర ఇన్పుట్స్ను సహేతుకమైన పద్ధతిలో వినియోగించాలని కోరారు.

అలాగే పరిశోధన అభివృద్ధి రంగాల్లోనూ మరింత ఖర్చు అవసరం అవుతున్న దని, సామాన్య మానవులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం చూపించాల్సిన తరుణం ఇదేనన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మానవాళి అభివృద్ధికి దోహదంచేయాలని కోరారు. ప్రైవేటు రంగం వృత్తినైపుణ్య కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని, దీనివల్ల యువతకు మరింత ఉపాధి కలుగుతుందన్నారు. ప్రైవేటురంగం సైతం ప్రభుత్వ రంగంతో పాటుగా సమాన అవకాశాలు కల్పించాలని లింగవివక్ష లేకుండా ఏర్పాటులో ఆయనా పురుషులతో సమానంగా మహిళలకు సైతం ఉపాధిని అందించాలని సూచించారు. మహిళా సాధికారతను ప్రోత్సహించాలని, లింగ వివక్షను వ్యాపార సంస్థల్లో నిర్మూలించాలని ఆయన కోరారు.

జాతీయ ఫిలింక్రిటిక్ అవార్డు విజేతలు

నాంపల్లి, జనవరి 12 ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా మన కళలు, సంస్కృతిని ప్రోత్సహించే ఉద్దేశంతో టి.సుబ్బరామిరెడ్డి లలితకళ పరిషత్ను 2010వ సంవత్సరంలో డా. టి.సుబ్బరామిరెడ్డి ఛైర్మన్గా ప్రారంభింపబడింది. ఇదే సందర్భంలో 2010 సంవత్సరంలోనే టిఎస్ఆర్-టీవి9 జాతీయ ఫిలిం అవార్డ్సను ఏర్పాటుచేసి ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి చొప్పున 2011-12, 2013-14, 2015-16గాను జాతీయ ఫిలిం అవార్డులను వివిధ కేటగిరీల్లో న్యాయనిర్ణేతలచే విజేతలుగా ఎంపికైన వారికి ప్రదానం చేయడం జరిగిందని శనివారం మధ్యాహ్నం హైదరాబాద్లోని పార్క్ హయ్యత్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా. టి.సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ వివరించారు. విజేతల నిర్ణయం కోసం ప్రజల నుండి ఎస్ఎంఎస్లు, టీవి9 ఛానల్కు ఉత్తరాల ద్వారా వారి అభిప్రాయాలను సేకరించి, వాటిని నియమింపబడ్డ న్యాయనిర్ణేతలకు అందజేసి, ఎంతో పారదర్శకంగా వారిచే విజేతలుగా ఎంపికైన అవార్డులను అందజేస్తూ వస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని రెండుసార్లు హైదరాబాద్ నగరంలో నిర్వహించగా, గత విడత విశాఖపట్నంలో లక్షమంది ప్రజల సమక్షంలో విజేతలకు ఈ జాతీయ ఫిలిం అవార్డులను ప్రధానం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 2017-2018 సంవత్సరాలకుగాను న్యాయనిర్ణేతలచే విజేతలుగా ఎంపికైన వారికి ఫిబ్రవరి 17న సాయంత్రం 5గంటల నుండి విశాఖపట్నంలో టి.సుబ్బరామిరెడ్డి లలితకళ పరిషత్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా ఏర్పాటు చేస్తున్న జాతీయ ఫిలిం అవార్డ్స్ ప్రదానోత్సవ కార్యక్రమంలో విజేతలకు అవార్డులను ప్రదానం చేయడం జరుగుతుందని టి.సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 7న విశాఖపట్నంలో జరిగే అవార్డుల ప్రదానోత్సవ వేడుకల్లో జాతీయ ఫిలిం అవార్డులతోపాటు ప్రఖ్యాత బాలీవుడ్ నటి శ్రీదేవి స్మారక పురస్కారాన్ని విద్యాబాలన్కు ప్రదానం చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాల్లో దక్షిణ భారతదేశం నుండి ప్రఖ్యాత నటులు రజనీకాంత్, సూర్య, విక్రమ్లు, ప్రఖ్యాత తెలుగు నటులు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ తదితరులు పాల్గొంటారని డా. టి.సుబ్బరామిరెడ్డి విలేకరులకు తెలియజేశారు.



శనివారం హైదరాబాద్లోని లలితకళాపరిషత్లో అవార్డు విజేతలతో సుబ్బరామిరెడ్డి

2017, 2018 జాతీయ ఫిలిం అవార్డ్స్ వివరాలు కేటగిరీల వారీగా :

2017, 2018 సంవత్సరాలకుగాను ప్రతీ సంవత్సరం బెస్ట్ హీరోగా ఏడుగురికి, ఒకరికి స్పెషల్ జూరీ అవార్డ్, బెస్ట్ యాక్టర్ మేల్గా ఏడుగురికి, ఒకరు బెస్ట్ డెప్ట్ హీరోగా, బెస్ట్ హీరోయిన్గా 8మందికి, ఒకరికి స్పెషల్ జూరీ అవార్డు, బెస్ట్ యాక్టర్ ఫిమేల్గా 2017లో 5గురికి, 2018లో 6గురికి, బెస్ట్ ఫిలింగా రెండు సంవత్సరాల్లో 7సినిమాలకు, బెస్ట్ డైరెక్టర్గా 8మందికి, ఒకరికి స్పెషల్ జూరీ అవార్డు, బెస్ట్ క్యారెక్టర్ ఆర్టిస్టుగా 5గురికి, బెస్ట్ క్యారెక్టర్ ఆర్టిస్టు ఫిమేల్గా 2017లో 5గురికి, 2018లో 6గురికి, ఒకరికి స్పెషల్ జూరీ అవార్డు, బెస్ట్ కమేడియన్గా 6గురికి, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్గా 6గురికి, ఒకరికి స్పెషల్ జూరీ అవార్డు, బెస్ట్ సింగర్ మేల్ 7గురికి, ఒకరికి స్పెషల్ జూరీ అవార్డు, బెస్ట్ సింగర్ ఫిమేల్గా 2017లో 6గురికి, 2018లో 7గురికి, వీటితోపాటు ఇతర కేటగిరీలు బెస్ట్ హీరోయిన్ డెప్ట్, బెస్ట్ లైరిక్స్, బెస్ట్ కమేడియన్ ఫిమేల్, బెస్ట్ యాక్షన్, బెస్ట్ ఎడిటర్, బెస్ట్ డైలాగ్స్లలో కూడా అవార్డులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో టి.సుబ్బరామిరెడ్డి లలితకళ పరిషత్ ఛైర్మన్ డా. టి.సుబ్బరామిరెడ్డితోపాటు డా. శోభనా కామినేని, పింకీరెడ్డి, సినీనటి నగ్మ తదితరులు పాల్గొన్నారు.

'సంక్రాంతి సంప్రదాయాలను గుర్తు చేసుకోవాలి'

జంగారెడ్డిగూడెం, జనవరి 12, ప్రభాతవార్త: మన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తుచేసుకొనే విధంగా మిషన్హోప్ వ్యవస్థాపకులు సొంగా రోషన్కుమార్ సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్నుందులకు చింతలపూడి ఏఎంసీ ఛైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు అభినందించారు. చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శనివారం మిషన్హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సావానికి మిషన్హోప్ వ్యవస్థాపకులు సొంగా రాజారత్నం అధ్యక్షత వహించారు. విశిష్ఠ అతిథి కోనేరు సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంస్థ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాల నిర్వహణకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న చింతలపూడి మాజీ ఏఎంసీ ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గుల పోటీలను చూస్తుంటే సంక్రాంతి పండుగను చేసుకున్నంత ఆనందం కలుగుతోందని అన్నారు. మిషన్హోప్ సంస్థ క్యాన్సర్ వ్యాధిని గుర్తించడానికి ప్రత్యేకమైన బస్సును తీసుకువచ్చి రోగులకు అందించిన సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. సంక్రాంతి సంప్రదాయాలను మనం మరువకూడదని అన్నారు.

అడ్మిషన్ల సెట్స్ పరీక్షల షెడ్యూల్ విడుదల

విజయవాడ, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాంకేతిక, వివిధ వృత్తి, విద్యాకోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే 2019 ప్రవేశపరీక్షల (సెట్ల) తేదీల షెడ్యూల్ విడుదలైంది. శనివారం ఉదయం విజయవాడలో మంత్రి గంటా శ్రీనివాసరావు షెడ్యూల్ను విడుదల చేశారు. మే 6న ఏపి ఎడ్సెట్, ఏప్రిల్ 26న ఐసెట్, మే 1 నుండి ఏపి పిజిసెట్ నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. అలాగే ఏప్రిల్ 19న ఏపి ఈసెట్, ఏప్రిల్ 20 నుండి ఏపి ఎంసెట్, మే 1 నుండి ఏపి పిజి సెట్, ఆన్లైన్లో ఏదు కామన్ ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

టోల్ ప్లాజాల వద్ద రద్దీ

◗ **గంటల తరబడి నిరీక్షించిన వాహనదారులు**



పంతంగి టోల్ప్లాజా వద్ద శనివారం ఉదయం వాహనాల రద్దీ ఇలా

ప్రభాతవార్త ప్రతినిధి: సంక్రాంతి పండుగ నేపథ్యంలో పట్టణ వాసులందరు పల్లెలకు పయనమయ్యారు.ముఖ్యంగా హైద్రాబాద్ మహానగరంలో నివసించే తెలంగాణ,ఏపి రాష్ట్ర ప్రజలు పండుగ నేపథ్యంలో గ్రామాల బాట పట్టారు.దీంతో పంతంగి,కొర్లపాడు టోల్ప్లాజాల వద్ద కిలో మీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి.హైద్రాబాద్ - విజయవాడ రహదారిలో ప్రతిరోజు 25 వేల వాహనాలు ప్రయాణిస్తాయని అధికారులు చెపుతున్నారు. కాని పండుగ నేపథ్యంలో శనివారం ఒకరోజే 45 వేల వాహనాలు ఈ మార్గంలో వెళ్ళినట్లు తెలిపారు.

జగన్ కేసులో నిందితుని కస్టడీకి తీసుకున్న ఎన్ఐఎ అధికారులు

◗ **ఉత్తర్వుల ప్రకారం వైద్య చికిత్సలు**

◗ **రహస్య ప్రాంతంలో విచారణ జరుపుతున్నారని వదంతులు?**

విజయవాడ క్రైం,జనవరి 12,ప్రభాతవార్త : జగన్పై హత్యాయత్నం కేసులో నిందితుడైన శ్రీనివాస్ను విజయవాడ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం 7 రోజుల పాటు విచారించేందుకు గాను జిల్లా జైలు నుండి శనివారం ఎన్ఐఎ అధికారులు తమ కస్టడీకి తీసుకున్నారు. అనంతరం ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వాసుపత్రిలో వైద్య చికిత్సలను శ్రీనివాస్కు నిర్వహింపచేశారు. హైదరాబాద్కు చెందిన ఎన్ఐఎ అధికారులు శ్రీనివాస్ను విచారణ నిమిత్తం తరలించారు. అయితే వారు ఎక్కడికి తరలించారో, ఎక్కడ శ్రీనివాస్ను విచారిస్తున్నారో అనే దానిపై సందిగ్ధత నెలకొంది. కొంత సేపు ఎన్ఐఎ అధికారులు శ్రీనివాస్ను హైదరాబాద్ తీసుకెళ్ళారని, మరి కొంత సేపు విశాఖకు తీసుకెళ్ళారని పుకార్లు షికార్లు చేశాయి. ఈ నేపథ్యంలో విశాఖలో శ్రీనివాస్ తరపున కేసు చేసిన న్యాయ వాది ఎన్ఐఎ అధికారులు న్యాయస్థానం ఉత్తర్వుల ప్రకారం శ్రీనివాస్ ను అతని న్యాయవాది సమక్షంలోనే విచారించాలని, కాని ఎన్ఐఎ అధికారులు శ్రీనివాస్ను ఎక్కడికి తీసుకెళ్ళారో తనకు సమాచారం లేదని, వారొక రహస్య ప్రదేశంలో శ్రీనివాస్ను విచారణ జరుపుతున్నారని కావున ఉత్తర్వుల ప్రకారం శ్రీనివాస్ న్యాయవాదినైన తన సమక్షంలో విచారణ జరపాలని పేర్కొంటూ పిటీషన్ను వేసినట్లు కొన్ని ప్రసార మాధ్యమాలలో వార్తలు వెలువడ్డాయి. నేటి నుండి న్యాయస్థానాలకు సెలవుదినాలు కావడంతో దీనిపై స్పష్టమైన సమాచారం మాత్రం కరువైంది.ఏది ఏమైనప్పటికి ఎన్ఐఎ అధికారులు శ్రీనివాస్ విచారణలో గోప్యం పాటిస్తున్నారనేది నిస్సందేహమని పలు న్యాయవాద వర్గాలు పేర్కొంటున్నాయి. న్యాయ వాది సమక్షంలో నిందితుడైన శ్రీనివాస్ను విచారించాలని న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఎన్ఐఎ అధికారులు ఉల్లంఘించారని పలువురు న్యాయవాదులు పేర్కొంటున్నారు. న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులు ఉల్లంఘించారని పేర్కొంటూ న్యాయవాదులు రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానంలో సోమవారం ఎన్ఐఎ అధికారులకు వ్యతిరేకంగా పిటీషన్ను వేయనున్నట్లు సమాచారం.

యుపిలో కాంగ్రెస్ ఒంటరిగానే అన్నిస్థానాలకు పోటీ



లక్నో,జనవరి 12: సార్వత్రిక ఎన్నికలకు అత్యంత కీలక రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్లో బిజెపికి వ్యతిరేకంగా ఎస్పిబిఎస్పిలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్న తరుణంలో మహాకూటమికి ఆస్కారం లేనందున కాంగ్రెస్పార్టీ ఒంటరిగానే యుపి ఎన్నికల్లో పోటీచేసేందుకు నిర్ణయించింది. కాంగ్రెస్ కూటమి కమిటీ పార్టీ నాయకులు రాజ్బబ్బర్, పిఎల్పూనియా, ప్రమోద్ తివారి, గులామ్నబీ ఆజాద్లు ఇప్పటికే రాష్ట్రంలో కసరత్తులు ప్రారంభించారు. కమిటీ తూర్పు ఉత్తరప్రదేశ్లోని ఎనిమిది జిల్లాల్లో ఎన్నికల కసరత్తులను పూర్తిచేసింది. ఇక పశ్చిమ ప్రాంతంలో కసరత్తులను సైతం మరికొన్ని రోజుల్లో పూర్తి చేస్తుందని తేలింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ దుబాయినుంచి వచ్చిన వెంటనే లాంఛనంగా పోటీవిషయమై ప్రకటన చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. యుపిసిసి అధ్యక్షుడు రాజ్ బబ్బర్ మాట్లాడుతూ సీనియర్ నాయకులు మొత్తం లక్నోకు ఆదివారం వస్తారని వెల్లడించారు. మొత్తం అన్ని జిల్లాల్లోను కలిపి పార్టీ 11 సమావేశాలు నిర్వహిస్తుందని అన్నారు. సమాజ్వాది పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీలు శనివారం పొత్తులతో పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. చెరి 38 సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించాయి. కలిసివచ్చే చిన్నపార్టీలను సైతం కలుపుకుంటామని ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్పార్టీ ఇక ఉత్తరప్రదేశ్లో రాన్నున సార్వత్రిక ఎన్నికలకు ఒంటరిగానే అన్ని స్థానాలకు పోటీచేయాలని నిర్ణయించింది. లోక్సభలోని మొత్తం 543 స్థానాల్లో ఉత్తరప్రదేశ్ లోనే అత్యధిక సీట్లు ఉన్నాయి. 80 స్థానాలకు లోక్సభ ఎన్నికలు జరుగుతాయి.

వైద్య ఆరోగ్య శాఖలో త్వరలో 3,400 పోస్టులు భర్తీ

● ఏలూరులో కేన్సర్ ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ మాలకొండయ్య

ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో త్వరలో 3,400 ఉద్యోగాలను భర్తీ చేయడానికి 15 రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని జిల్లా కేం ద్ర ప్రభుత్వాసుపత్రిలో రూ. 80 కోట్లతో నిర్మించే కార్యన్సర్, కార్డియాలజిస్ట్ భవన నిర్మాణ పనులకు శనివారం ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలతో పాటు ప్రాథమికంగా ఆధునిక వైద్యం అందించడానికి 1200 పిహెచ్సిల్లో వైద్యులను నియమిస్తామని, 300 మంది వివిధ విభాగాల్లో స్పెషలిస్ట్ వైద్యులను నియమిస్తామని, 1900 ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేస్తామన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి త్వరలోనే మెంటల్ హెల్త్పై కూడా దృష్టి సారిస్తామని చెప్పారు. ఎటువంటి అనారోగ్యం లేకపోయినా శరీరంలో ఏ విధమైన వ్యాధి లక్షణాలు వున్నాయో ప్రాథమిక దశలోనే గుర్తించడానికి ప్రతి పిహెచ్సిలో మాస్టల్ హెల్త్ చెకప్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. బిసి, షుగర్, ఇతర వ్యాధులకు సంబంధించి అవసరమైన వైద్య పరీక్షలను చేయడానికి క్షేత్రస్థాయిలో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిచామన్నారు. అన్ని పిహెచ్సిలను టీచింగ్ ఆసుపత్రులుగా తీర్చిదిద్ది, మంచి ఆరోగ్యంతో పాటు వైద్య సేవలు అందిస్తామన్నారు. గతంలో పోలిస్తే రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో పరిశుభ్రత పెరిగిందని ఆసుపత్రుల్లో మరుగుదొడ్లను కూడా ఆధునిక వసతులు తీర్చిదిద్దామన్నారు.



ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో నిర్మించే కేన్సర్ ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తున్న పూనం మాలకొండయ్య, ఏలూరు ఎంపి మాగంటి బాబు, కలెక్టర్ కె.భాస్కర్

-ఏలూరుకు మెడికల్ కళాశాల మంజూరు : పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన ఏలూరు ప్రభుతా వ్యసుపత్రిలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ప్రతి వారం కలెక్టర్ కాటంనేని భాస్కర్ తనను కలిసి కోరుతున్నారని, ఈ విషయంపై ప్రభుత్వం కళాశాల ఏర్పాటుకు అనుమతి మంజూరు చేసిందన్నారు. త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశానికి ఏలూరుకు మెడికల్ కళాశాల ప్రతిపాదనలను తీసుకురావాలని సిఎం చంద్రబాబు ఆదేశించారని కావున పశ్చిమగోదావరికి సంక్రాంతి కానుకగా మెడికల్ కళాశాలకు అనుమతి లభించినట్లేనని మాలకొండయ్య చెప్పారు. రాష్ట్రంలోనే బెస్ట్ కలెక్టర్గా కాటంనేని భాస్కర్ పేరుపొందారని అత్యధిక కాలం కలెక్టర్గా చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని చెప్పారు. క్యాన్సర్, కార్డియాలజి భవన నిర్మాణానికి రూ.40 కోట్లు విరాళంగా ఇచ్చిన వెలమాటి జనార్ధనరావును మాలకొండయ్య ప్రత్యేకంగా అభినందించి దుశ్శాలువాతో ఘనంగా జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎంఆర్ఐ, సిటి స్కానింగ్ కేంద్రాన్ని కలెక్టర్ కాటంనేని భాస్కర్ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో నూతనంగా 29 పడకలతో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఇంటెన్సివ్ కేర్ యూనిట్ను ఎంపి మాగంటి బాబు ప్రారంభించారు. కార్పొరేట్కు ధీటుగా ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఏర్పాటుపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంత మెరుగైన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించాలని, అక్కడ నర్సింగ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ దుర్గా ప్రసాద్, జిల్లా ఆసు పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రాము సూర్యారావు, డిసిహెచ్ఎస్ కె.శంకరరావు, డిఎంహెచ్ఓ సుబ్రహ్మ ణ్యేశ్వరి, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏవిఆర్.మోహన్, విశ్రాంత సూపరిం టెండెంట్ రావి గోపాల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టిఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించాలి

◗ **18 నుండి 23 వరకు జరపాలని పార్టీ నేతలకు సిఎం ఆదేశం**

◗ **ఎన్టిఆర్ బయోపిక్ ఒక చరిత్ర : సిఎం చంద్రబాబు**

విజయవాడ, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి: ఈనెల 18 నుండి 23 వరకు ఎన్టిఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నాలుగేళ్ళుగా లెజండరీ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని రెండు తెలుగు రాష్ట్రాల్లో లెజండరీ రక్తదాన శిబిరాలను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు. దంతవైద్య శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు జరుపుతున్నామన్నారు. ఈ ఏడాది ఎన్టిఆర్ బయోపిక్ రావడం మరో మైల్స్టోన్ అన్నారు .ఎన్టిఆర్ బయోపిక్ అందరికి స్ఫూర్తినిచ్చిందన్నారు. మిగిలిన వాళ్ళది అందరి మాదిరిగా ఒక కథ. కానీ ఎన్టిఆర్ది మాత్రం ఒక చరిత్ర అన్నారు. ఎన్టిఆర్ వర్ధంతిని చారిత్రాత్మకంగా జరపాలన్నారు. దీనిని పేదల పండుగగా చేయాలన్నారు. పేదల సంక్షేమమానికి ఆధ్యుడు ఎన్టిఆరే నన్నారు. అతి గొప్ప మానవతావాది ఎన్టిఆర్ తనది మానవతా ధర్మమని గర్వంగా చెప్పారన్నారు. ఎన్టిఆర్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. పేదల సంక్షేమాన్ని తరువాత దశకు చేర్చామన్నారు. ఒకవైపు సంపద సృష్టిస్తునే పేదలకు మరోవంక పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి నెలకు రు.10వేలు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరుపేదలకు ఎన్టిఆర్ భరోసాగా చేసామన్నారు. వికలాంగులకు రు.3వేల పెన్షన్, డయాలసిస్ పేషంట్లకు రు.3500ల పెన్షన్ ఇస్తామన్నారు. రైతులకు 9గంటల కరెంటు సరఫరా ప్రకటించామన్నారు. అందరికి స్మార్ట్ఫోన్లిచ్చామన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టిస్తున్నాం. అవినీతి రహిత రాష్ట్రాల్లో 3వ స్థానం సాధించామన్నారు.

తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. తెలంగాణలో కొత్త పంచాయతీ చట్టం అమలులోకి రావడంతో పాటు గ్రామాల సంఖ్య పెరిగింది. స్థానిక సంస్థలు అత్యంత క్రియాశీలకంగా పనిచేయాలన్న ఆలోచనతో కొత్తగా చట్టాన్ని రూపొందించారు. కొత్త నిబంధనలు కూడా ఏర్పాటు చేశారు. అధికారాలు ఇచ్చారు, ఆదాయం పెంచుకునేందుకు అవకాశాలు ఇచ్చారు. దీంతో రానున్న రోజుల్లో తెలంగాణ పంచాయతీలో స్వయం పాలన దిశగా అడుగులు ముందుకుపడటంతో పాటు అభివృద్ధి కీలక కానుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఈ నెలలో పూర్తికానున్నాయి. పల్లెల్లో పాలన వచ్చేనెల నుంచి



పల్లె ప్రగతి స్థానిక నేతల చేతుల్లో సాగనుంది. గ్రామపంచాయతీలు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికయ్యే స్థానిక ప్రభుత్వాలకు స్వాగతం పలుకుతాయన్నమాట. ప్రజల అవసరాలను తీర్చే విషయంలో కీలకపాత్ర వహించను న్నాయి. ప్రధానంగా ఈ సారి తెలంగాణ జరుగుతున్న ఎన్నికలు మహిళాభివృద్ధితో పాటు ఎస్సీ, ఎస్టీలకు సైతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. తండాలు సైతం పంచాయతీలుగా మారి ఎన్నికలు జరుగుతున్నాయి. మారుమూల తండాలు ఈ సారి వెలుగులోకి రావడమే కాదు, తమ పాలనను తాము చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. తమ గ్రామాభివృద్ధిలో తండా వాసులు సైతం కీలక పాత్ర పోషించనున్నారు.

పల్లె ప్రగతే దేశ ప్రగతి

తిరుమలరావు

పల్లె ప్రగతే దేశ ప్రగతి. గ్రామాభివృద్ధి జరిగితేనే దేశాభివృద్ధి జరుగుతుందన్న నానుడి. పంచాయతీలకు సకాలంలో ఎన్నికలను నిర్వహించడం, వాటి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను కేటాయించడం ద్వారా గ్రామాభివృద్ధి త్వరగా జరుగుతుంది. స్వయం పాలనలో ఉండే అభివృద్ధి అంతాఇంతా కాదు. స్థానికంగా పాలనాధికారాలు కూడా వారి చేతుల్లో అప్పగించడం ద్వారా వేగంగా అభివృద్ధి జరుగుతుంది. అందుకే దేశ వ్యాప్తంగా రాష్ట్రాలు పంచాయతీ ఎన్నికలకు ఇచ్చిన ప్రాధాన్యత అంతాఇంతా కాదు. గ్రామాలను పాలించిన నాయకులు అంటే స్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఇప్పుడు ఎంఎల్‌ఏలు, ఎంపిలుగా ఉన్నారని చెప్పొచ్చు. అందుకే పంచాయతీ ఎన్నికలు అంటే చాలు ఎంఎల్‌ఏలు, ఎంపిలు గ్రామాలకు చేరుకుంటుంటారు. ఇక ఉమ్మడి రాష్ట్రాలలో ఉన్నప్పుడు జరిగిన ఎన్నికలు, ఇప్పుడు రెండు రాష్ట్రాలు విడిపోయిన తరువాత జరుగుతున్నాయి. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయి. అయితే ఈ సారి తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. తెలంగాణలో కొత్త పంచాయతీ చట్టం అమలులోకి రావడంతో పాటు గ్రామాల సంఖ్య పెరిగింది. స్థానిక సంస్థలు అత్యంత క్రియాశీలకంగా పనిచేయాలన్న ఆలోచనతో కొత్తగా చట్టాన్ని రూపొందించారు. కొత్త నిబంధనలు కూడా ఏర్పాటు చేశారు. అధికారాలు ఇచ్చారు, ఆదాయం పెంచుకునేందుకు అవకాశాలు ఇచ్చారు. దీంతో రానున్న రోజుల్లో తెలంగాణ పంచాయతీలో స్వయం పాలన దిశగా అడుగులు ముందుకుపడటంతో పాటు అభివృద్ధి కీలక కానుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఈ నెలలో పూర్తికానున్నాయి. పల్లెల్లో పాలన వచ్చేనెల నుంచి పల్లె ప్రగతి స్థానిక నేతల చేతుల్లో సాగనుంది. గ్రామపంచాయతీలు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికయ్యే స్థానిక ప్రభుత్వాలకు స్వాగతం పలుకుతాయన్నమాట. ప్రజల అవసరాలను తీర్చే విషయంలో కీలకపాత్ర వహించను న్నాయి. ప్రధానంగా ఈ సారి తెలంగాణ జరుగుతున్న ఎన్నికలు మహిళాభివృద్ధితో పాటు ఎస్సీ, ఎస్టీలకు సైతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. తండాలు సైతం పంచాయతీలుగా మారి ఎన్నికలు జరుగుతున్నాయి. మారుమూల తండాలు ఈ సారి వెలుగులోకి రావడమే కాదు, తమ పాలనను తాము చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. తమ గ్రామాభివృద్ధిలో తండా వాసులు సైతం కీలక పాత్ర పోషించనున్నారు. ఉమ్మడి పాలనతో పోలిస్తే మహిళలకు రిజర్వేషన్ల సంఖ్యతో పాటు రిజర్వేషన్ల విషయంలో కూడా ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించింది. మహిళలకు 50శాతం మేర రిజర్వేషన్‌లు కేటాయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంచాయతీలకు 2013 సంవత్సరంలో ఎన్నికలు జరగాయి. అప్పటి లెక్కల ప్రకారం తెలంగాణాలో




8,685 గ్రామపంచాయతీలకు 1,03,468 మంది వార్డు సభ్యులు ఉండగా, వారిలో 46,702 మహిళలు ఎన్నికయ్యారు. ఇందులో మహిళా సర్పంచ్‌లు 4600 మంది ఉన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 12918 గ్రామపంచాయతీలకు 1,56,049 మంది సభ్యులు ఎన్నికవ్వగా, అందులో 78205 మహిళా సభ్యులు ఉన్నారు. వీరిలో మహిళా సర్పంచ్‌ల సంఖ్య 6584 మాత్రమే ఉన్నారు. కానీ ఈ సారి తెలంగాణ పంచాయతీలను పరిశీలిస్తే గ్రామల సంఖ్య పెరగడంతో పాటు, మహిళల కేటాయించిన స్థానాలు కూడా భారీగా పెరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 31 జిల్లాలుండగా హైదరాబాద్ పరిధిలో గ్రామాలు లేవు. మిగిలిన 30 జిల్లాల్లో మొత్తం 12,751 గ్రామపంచాయతీల ఉన్నాయి. గతంలో 8685 గ్రామాలతో పోలిస్తే ఈ సారి 4066 కొత్తగా గ్రామాలు వచ్చాయి. వీటితో రిజర్వేషన్ల ప్రక్రియను పరిశీలిస్తే షెడ్యూల్ గ్రామపంచాయతీలు 1281 ఉన్నాయి. 100శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామపంచాయతీలు 1177 ఉన్నాయి. నాన్ షెడ్యూల్ గ్రామపంచాయతీలు 10,293 ఉన్నాయి. షెడ్యూల్ ఏరియాలో మొత్తం 1281 గ్రామపంచాయతీలు ఉండగా, మహిళలకు సంబంధించి ప్రత్యేకంగా 641 గ్రామపంచాయతీలను కేటాయించారు. పురుషులు/ మహిళలకు కలిపి 640 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 100 శాతం ఎస్సీలు ఉన్న గ్రామాలు మొత్తం 1177 ఉండగా, వాటిలో మహిళలకు ప్రత్యేకంగా 589 కేటాయించగా, పురుషులు/మహిళలు 588 గ్రామాలను కేటాయించారు. నాన్ షెడ్యూల్డ్ గ్రామాలను పరిశీలిస్తే ఎస్టీ విభాగంలో మొత్తం 688 గ్రామాలు ఉండగా, వాటిలో మహిళలకు ప్రత్యేకంగా 344 కేటాయించారు. మిలిగిన వాటిలో మహిళలు/పురుషులు 344 గ్రామాలు ఉన్నాయి. ఎస్సీ విభాగంలో మొత్తం 2113లో మహిళలకు ప్రత్యేకంగా 1057 కేటాయించగా, మహిళలు/ పురుషులు 1056 ఉన్నాయి. బిసిలు మొత్తం 2345 ఉండగా వాటిలో మహిళలకు ప్రత్యేకంగా 1173 కేటాయించగా, పురుషులు/మహిళలు 1175, రిజర్వేషన్ లేని గ్రామాలను పరిశీలిస్తే 5147 ఉండగా, మహిళలకు 2574 కేటాయించారు. మహిళలు/పురుషులు 2573గా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12,751 గ్రామ పంచాయతీలలో మహిళలకు సంబంధించి ప్రత్యేకంగా రిజర్వు చేసిన గ్రామాలు 6378 ఉండగా, మహిళలు/పురుషులకు కలిపి 6373లకు కేటాయించారు. అంటే సగం గ్రామపంచాయతీలు మహిళలకు కేటాయించారన్నమాట. ప్రధానంగా ఈ సారి ఎన్నికలలో మహిళల పాత్రం కీలకం కానుంది. మహిళల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించడంతో పాటు వారికి అత్యధికంగా ప్రాధాన్యత ఇచ్చారు. వీటితో పాటు ఉపసర్పంచ్ పదవికి రిజర్వేషన్ లేదు. ఎన్నికైన వార్డు సభ్యులు వారిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకునే అవకాశం ఉంది. మొత్తం ఈ సారి గ్రామాల్లో మహిళల రాజ్యం రానుంది. తెలంగాణాలో కొత్తగా వచ్చిన పంచాయతీరాజ్ చట్టం ద్వారా సర్పంచులకు కీలక అధికారులను ఇచ్చారు. వార్డు సభ్యులకు సైతం అభివృద్ధిలో కీలక బాధ్యతలు వహించే విధంగా చట్టాన్ని రూపొందించారు. జిల్లా పంచాయతీ అధికారుల సమక్షంలో స్టాండింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకోనున్నారు. యువతీ, యవకులతో పాటు మహిళలు, మహిళా సంఘాలకు కీలక బాధ్యతలు అప్పగించారు. మంచినీరు, డ్రైనేజీ, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆరోగ్యం తదితర వాటి బాధ్యతల్లో పంచాయతీలకు కీలక బాధ్యతలు అప్పగించారు. సర్పంచ్‌లకు సైతం కీలక అధికారాలు కట్టబెట్టారు. గతంలో ఉన్న పంచాయతీ చెక్‌పవర్‌ను ఉపసర్పంచ్‌కు కూడా అప్పగించారు. అంటే గ్రామాల్లో అభివృద్ధిపనులకు సంబంధించి మొత్తాలను చెల్లించే సమయంలో సర్పంచ్ సంతకంతో పాటు ఉపసర్పంచ్‌లు సంతకం పెట్టాలి. అలా సంతకాలు చేస్తేనే ఆ మొత్తాన్ని అధికారులు ఖజానా నుంచి విడుదల చేస్తారన్నమాట. గ్రామసభలకు ఖచ్చితంగా నిర్వహించాలన్న నిబంధనలను కూడా విధించారు. గతంలో ఇష్టం వచ్చినప్పుడు గ్రామ సభలు పెట్టేవారు, మూడు నెలలకు, ఆరునెలలకు ఏర్పాటు చేసేవారు. కానీ కొత్త చట్టంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామసభలు విధిగా నిర్వహించాలన్న నిబంధన పెట్టారు. ఇక పాలక వర్గాల సమావేశాలు ప్రతినెల నిర్వహించాలన్న నిబంధనలను విధించారు. ఇలా ప్రతి నెల పాలక వర్గాల సమావేశాలు, గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నమాట. పట్టణాలకు ధీటుగా పల్లెలు సైతం పోటీ పడే అవకాశం ఉంటుంది. కొత్తగా ఏర్పడిన చట్టంతో పాటు, ఈసారి చదువుకున్న వారు చాలా మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీ పడుతున్నారు. మరికొన్ని పంచాయతీలలో అందరు కలిసి ఏకగ్రీవంగా అభ్యర్థులను ఎన్నుకుంటున్నారు. ఏకగ్రీవాలు చేయడం ద్వారా ప్రభుత్వం నుంచి ఏకగ్రీవం అయితే వచ్చే నిధులు గ్రామాలకు ఇస్తున్నారు. మొత్తం మీద ఈ సారి జరుగుతున్న ఎన్నికలలో కొత్తదనం చోటు చేసుకుందన్నమాట. రానున్న రోజుల్లో గ్రామపంచాయతీలకు అవసరమైన నిధులు, అవకాశాలు కల్పిస్తే గ్రామాలు సత్తాచాటేందుకు సిద్ధంగా ఉండనున్నాయి. అయితే దీనికి ప్రభుత్వం ప్రోత్సాహం చాలా అవసరం. గ్రామాలలో ఉన్న వనరులను పూర్తిగా సద్వినియోగం చేయడంతో పాటు గ్రామాలలో కొత్త అవకాశాలు, ఆలోచనలకు ప్రోత్సాహకం ఇస్తే గ్రామాభివృద్ధి దేశాభివృద్ధికి దిక్సూచీలుగా మారే అవకాశముంది. ●

ఒడిశా రైతు బంధు బెస్ట్

ఒడిశా

కోనేటి రంగయ్య

దేశంలోనే ఒడిసా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రైతు బంధు పథకం అత్యుత్తమమైనదిగా చర్చ జరుగుతున్నది. నిజమైన, అర్హులైన రైతులకు మేలు జరిగేలా ఒడిసాప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించి, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నందున ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ప్రసంశలు అందుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా దేశంలోనే రైతుబంధును అమలు చేసినప్పటికీ ఒడిసా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కు ఎక్కువ మార్కులు వస్తుండటం గమనార్హం. ప్రభుత్వం ప్రజాధనానికి ధర్మకర్తగా ఉండాలని, ప్రతిపైసా వ్యయంలోనూ పాలకులు హేతుబద్ధంగా వ్యవహరించాలని, ఈ స్థాయిలో నిర్ణయం తీసుకున్నందుకే నవీన్‌కు ప్రసంశల పరంపర పెరుగుతున్నది. రైతులకు మేలు జరగాలంటే దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఒడిసా మోడల్‌నే అనుసరించాలనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. డిసెంబర్ 21 వ తేదీన ఒడిసా ప్రభుత్వం రైతాంగానికి ఆదాయ మద్దతు పథకం వల్ల రాష్ట్రంలోని 90 శాతం రైతులకు నేరుగా ప్రయోజనం కలుగనుంది. దాదాపు 45 లక్షల కుటుంబాలు లబ్ధి పొందే ఈ పథకం అమలు కోసం ఏటా రూ.5,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా ఒడిసా అంచనా వేసింది. తెలంగాణలో టిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణంగా రైతు బంధు పథకంతోపాటు రుణాల మాఫీని ప్రస్తావిస్తున్న ప్పటికీ ఈ రెండు పథకాలు కూడా తెలంగాణ ప్రభుత్వానికి ఆర్థికంగా చిక్కులు తెస్తున్నాయి. దాదాపు 17,000 కోట్ల రూపాయలు రుణమాఫీ కోసం తెలంగాణ వ్యయం చేయాల్సి వచ్చింది. ఇక రైతుబంధు కింద గత ఏడాది ఖరీఫ్ కింద మొదటి విడతలో 5,256 కోట్లను చెక్కుల ద్వారా నేరుగా పంపిణీ చేయగా రబీలో ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో పంట పెట్టుబడి సహాయాన్ని జమ చేసింది. కాగామహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతోపాటు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో రుణమాఫీని ప్రకటించి, ఇదే భారాన్ని మోస్తున్నాయి. ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ కూడా రుణమాఫీ విష యానికి అధిక ప్రాధాన్యతఇస్తుండగా దీనిని ప్రధాని నరేంద్రమోడి వ్యతిరేకిస్తున్నారు. రైతుల మేలుకు రుణమాఫీయే ప్రధానంగా చెప్పడాన్నిప్రధాని అంగీ రించడం లేదు. గిట్టుబాటు ధరలను రైతుల పంటకు అందిసే అదే ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మోడీ అభిప్రాయపడుతున్నారు. అయితే ఒడిసా మోడల్‌ను దేశం లోని అన్ని రాష్ట్రాలతో పాటు కేంద్రంలోపే పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఈ విధానం రైతాంగంతో పాటు భూమిలేని వారికి కూడా మేలు చేసేలా ఉన్నందున ఇదిఆదర్శంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. తెలంగాణ, ఒడిసా రాష్ట్రాలు కూడా రైతుల కోసమే ఈ కార్యక్రమాలు చేపట్టినప్పటికీ తెలంగాణ విధానంలో పెద్ద రైతులకు కూడా భారీగా మేలు జరుగుతుండటం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా చిల్లిపడుతున్నది. పైగా ధనిక రైతులకు ప్రభుత్వ సహాయం ఏమిటనే ప్రశ్న కూడా ముందుకు వస్తున్నది. తెలంగాణలో అమలు జరుగుతున్న రైతుబంధు పథకంతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ అమలులో ఉన్నఅన్నిరైతుసంక్షేమ పథకాల కంటే ఒడిసా ప్రభుత్వం చేసిన ప్రతిపాదన కెఎఎల్ఐఎ (క్రుషక్ అసిస్టెన్స్ ఫర్ లైవ్లీహుడ్ అండ్ ఇనకం అసిస్టెన్స్) అనేపథకం ఎంతో మెరుగ్గా ఉంది. ఇతర రాష్ట్రాల్లో కొనసాగుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలలో ఉన్న లోటుపాట్లను పరిశీలించిన తర్వాతనే సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునేందుకు నవీన్‌పట్నాయక్ ఈ పథకానికి శ్రీకారం చుడుతున్నారు. బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పాలిత రాష్ట్రాలకంటే ఈ పథకం వల్ల అటు చిన్న,సన్నకారురైతులతోపాటు ఇటువ్యవసాయ కార్మికులకు కూడా ఎంతోప్రయోజనం కలుగుతుంది. అత్యధిక భూమి ఉన్నవారికి అధికడబ్బు వచ్చేవిధంగా ఉన్న తెలంగాణ రైతుబంధును ఒడిసా ముఖ్యమంత్రి తిరస్కరించి, నూతన విధానాన్ని అమలు చేయాలని సంకల్పించారు. ఈ మేరకు ఒక ఎకరావిస్తీర్ణం ఉన్న రైతుకు ఖరీఫ్‌కు ఐదువేలు, రబీకి అయిదే వేలు అంటే ప్రతి సంవత్సరం రైతుకు పది వేల రూపాయలు గ్రాంట్‌ను అందిస్తారు. దీంతో ఒడిసాలో 30లక్షల చిన్నకారు, సన్నకారు రైతులకు మేలు జరుగుతుంది. ఎక్కువ విస్తీర్ణం ఉన్న రెండు లక్షల పెద్ద రైతులకు ఈ నగదు సహాయంలభించదు. కాగా కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు కూడా ప్రయోజనం కలుగుతున్నది. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 10 లక్షల మంది భూమిలేని నిరుపేదలకుకూడా ప్రతి కుటుంబానికి ఏటా రూ.12,500 అందుతుంది. మేకలు, గొర్రెల పెంపకం, కోళ్ల పరిశ్రమను ప్రోత్సహించడంతోపాటు మత్స్యకారులకు వలలు, ఇతర పరికరాలకు సహాయం అందించేందుకు, తేనే, ముష్రూమ్స్ పంటకు ఈ సహాయం అందుతుంది. దళిత, గిరిజనకుటుంబాలకు ఈ సహాయం లభిస్తుంది.



నవీన్ పట్నాయక్

రైతుల రుణమాఫీకి నో


రైతుల ప్రయోజనానికి రుణమాఫీని తారక మంత్రంగా పలు రాష్ట్రాల్లో నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తుండగా దీన్ని ఒడిసా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తిరస్కరించారు. తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకుండా బ్యాంకింగ్ రంగంలో క్రమశిక్షణను ఉల్లఘించే రుణాల మాఫీ మంచి పద్ధతికాదని నవీన్ భావిస్తున్నారు. పైగా రుణాల మాఫీ అనేది ఎప్పటికప్పుడు రుణాలు తీసుకొని పంట చేతికిరాగానే చెల్లించే క్రమ పద్ధతిని అవలంభిస్తున్న రైతులకు ఇది జరిమానాగా ఉంటుంది. రుణమాఫీ అది పెద్ద రైతులకే ప్రయోజనకరంగా మారుతుందనేది ఒడిసా ప్రభుత్వ పరిశీలనగా ఉంది. ●

అధ్యక్ష పదవికి సై అంటున్న మహిళానేతలు!

అమెరికా

గన్ని మోహన్

అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ఇప్పటినుంచే వ్యూహాలు మొదలయ్యాయి. ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో హిందూ సంతతికిచెందిన ఇద్దరు మహిళలు పోటీ పడుతున్నట్లు కనిపిస్తోంది. డెమొక్రటిక్ పార్టీ నాయకురాలు, కాంగ్రెస్ సభ్యులు తులసిగబ్బర్డ్ 2020 అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తానని తాజాగా ప్రకటించారు. వాతావరణ మార్పులు, ఆరోగ్యపథకాలు, క్రిమినల్‌జస్టిస్ తదితర అంశాల్లో నెలకొన్న చిరకాల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, శాంతిని పెంపొందించేందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణకు కట్టుబడి ఉంటానని ఆమె చెపుతున్నారు. ఇక మరో మహిళ కమలా హ్యారిస్ పేరుసైతం అందరికంటే ముందు అధ్యక్షపదవి రేసులోనికి ప్రచారం జరిగింది. వాస్తవానికి తులసిగబ్బర్డ్ శ్వేతజాతి అమెరికన్ అయితే హిందూ అమెరికన్లకు ఆమె ప్రతినిధిగా నిలిచారు. ఇక హ్యారిస్ పరంగాచూస్తే ఆమె భారతీయ సంతతికిచెందిన అమెరికా జాతీయురాలు. ఆమె తల్లివైపునుంచి భారతీయత, తండ్రివైపునుంచి ఆఫ్రికన్ అమెరికన్ వారసత్వం ఉంది. అయితే డెమొక్రటిక్‌పార్టీ మాత్రం ఇప్పటివరకూ వీరిద్దరిలో ఎవ్వరిపేర్లను ప్రకటించలేదు. మరో 15 మందికిపైగా డెమొక్రాట్లు అధ్యక్షపదవివైపు దృష్టిసారించి ఇప్పటినుంచే వ్యూహాలకు పదునుపెడుతున్నారు. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు, ప్రత్యేకించి వీసా, ట్రేడ్‌వార్, ఉత్తరకొరియా, రష్యా సంబంధాలు వంటివాటిపైనా అలాగే శ్వేతసౌధంలో ఒక్కొక్కరినీ తనవారిని నియమించుకుంటూ ఏకపక్ష విధానాలతో ముందుకుపోతున్నారన్న అపవాదులు మూటగట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కూడా ట్రంప్ వైఖరికినిరసన ఎదురైన సంగతి తెలిసిందే. ఇదే అదునుగా భావించిన ఔత్సాహికులు 2020 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌పై పోటీచేసేందుకు ఉద్యుక్తులవుతున్నారు. వీరిలో మహిళల పరంగా ఇపుడు తులసిగబ్బర్డ్ తాను పోటీచేస్తానని ప్రకటించారు. అమెరికన్ భారతీయులు అందులోనూ మహిళలు ఈసారి ఎక్కువగా శ్వేతసౌధం పగ్గాలకోసం పట్టుబడుతుండటం అమెరికా జాతీయ ఎన్నికల్లో కొత్త శకానికి తెరతీసింది. కమలాహ్యారిస్‌పేరు అందరికంటే ముందు ప్రచారంలోనికి వచ్చినా అమెరికా భారతీయుల్లో ఆమెపేరుపట్ల అంతగా ఆసక్తి చూపించడంలేదని వినవస్తోంది. ఆమె ఆఫ్రికన్ అమెరికన్ కావడమే ఇందుకు కీలకమని భావన. దేశం మరోఆఫ్రికన్ అమెరికన్‌కు సిద్ధంగాలేదని ఇండియన్ అమెరికన్ రిపబ్లికన్ వ్యూహకర్త ఒకరు పేర్కొన్నారు. హ్యారిస్ పోటీలోనికి రావాలంటే ముందు ఆమె భారతీయ అమెరికన్‌గా మరింత గుర్తింపును సాధించుకోవాల్సి ఉంటుంది. ఇక గబ్బర్డ్ పేరుకు వస్తే అధ్యక్ష ఎన్నికల్లో మొట్టమొదటి హిందూ మహిళగా ఆమె పేరు నిలుస్తుంది. ఆమె వచ్చే వారమే తాను అధికారికంగా ప్రకటిస్తానని చెపుతున్నారు. హిందూ మతంవైపు ఎక్కువ అధ్యయనం చేసిన గబ్బర్డ్ మేరి ల్యాండ్, వర్జీనియా ప్రాంతాల్లోను, వాషింగ్టన్‌లలోను ఎక్కువ హిందూ దేవాలయాల ప్రతినిధులు 2012లో ఆమె ప్రమాణస్వీకారం సందర్భంగా దేవా లయాల్లోని గంటలు మోగించారని చెపుతుంటారు. గబ్బర్డ్ వాస్తవానికి భారతీయ అమెరికన్ కాకపోయినా హిందూ మతంపై ఎక్కువ ఆసక్తిని చూపించిన మహిళగా ఆమె ప్రచారంలోనికి వచ్చింది. మెడలో హారం, చేతిలో భగవద్గీతతో కనిపించే గబ్బర్డ్ అంటే అమెరికన్ భారతీయులకు విపరీతమైన అభిమానం. అదేజరిగితే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో చరిత్ర సృష్టిస్తారని, మొట్టమొదటి హిందూమహిళగా నిలు స్తారని చెపుతున్నారు. 2016 సైకిల్‌లో లూసియానాకు చెందిన మాజీ రిపబ్లికన్ గవర్నర్ బాబిజిందాల్ పేరు అప్పట్లో ప్రచారానికి వచ్చింది. అయితే అనూహ్యంగా ఆయన నష్టపోయారు. ఆయన క్రైస్తవమతం వైపు మళ్లడాని అప్పట్లో భారతీయ అమెరికన్‌లకు అంతగా రుచించలేదు. ప్రచారంపరంగా ఆయన వెనక్కు తగ్గాలనే అనుకున్నారో ఏమోకాని ఈసారి ఆయన పేరులేదు. 37ఏళ్ల తులసిగబ్బర్డ్ మాత్రం అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే మొట్టమొదటి హిందూ మహిళగా రికార్డుకెక్కుతారు. అమెరికన్ సమోవా సంతతికిచెందిన తులసి 2002లో హవాయి రాష్ట్ర ప్రతినిధిగా ఎన్నికయ్యారు. 21ఏళ్ల వయసులోనే ఆమె ఎన్నికయ్యారు. అమెరికా ఇరాక్‌పై యుద్ధం ప్రకటించేనాటికే ఆమె సైన్యంలో చేరారు. కువైట్‌లో యుద్ధం జరిగినపుడు హవాయి నేషనల్ గార్డుగా ఆర్మీ కెప్టెన్‌గా సేవలందించారు. ఉగ్రవాదాన్ని వ్యతిరేకించే తులిస 201ఒలో సిరియా అధ్యక్షుడు అల్ అసద్‌ను రహస్యంగా కలవడం వివాదాస్పదం అయింది. అల్‌ఖైదా, ఐసిస్ వంటి ఉగ్రసంస్థలకు ప్రత్యక్షపరోక్షంగా మద్దతు తెలిపేదేశాలకు అమెరికా సహకరించకూడదని చెపుతారు. ఉగ్రవాదానికి ఏరూపంలో సహకరించినా వారికి తప్పకుండా శిక్షపడాలి. వారిని జైళ్లలో పెట్టితీరాలని ఈ నిబంధనలు అమెరికా ఎందుకోకాని అమలుకు తీసుకురావడంలేదని ఆమె వాదిస్తారు. తులసికి భారత్ అంటే ప్రత్యేక అభిమానం. ప్రధాని మోడీ గుజరాత్ సీఎంగా ఉన్నపుడు అమెరికా పర్యటనకు వీసా నిరాకరించడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. ప్రధాని హోదాలో మోడీ న్యూయార్క్‌లోని మేడిసన్‌స్క్వేర్‌లో ప్రసంగించిన సమయంలో ఆయన్ను కలిసి అభినందించారు. మోడీ అనుసరించే విదేశాంగ విధానం, ఉగ్రవాదం నిర్మూలనకు చేపట్టే కార్యాచరణ, ఆర్థిక స్వయం సమృద్ధివైపు నడిపించే తత్వం, పర్యావరణ పరిరక్షణకు విశ్వవ్యాప్తంగా చేపట్టిన కార్యాచరణ వంటివి ఆమెకు ఎంతో ఇష్టమని చెపుతుంటారు. ఈ నేపథ్యంలో ఆమె కనుక అమెరికా అధ్యక్షపదవిలో ఉంటే అమెరికాలో నివసించే ప్రవాస భారతీయులు ఎక్కువగా మద్దతిస్తారన్న అంచనాలున్నాయి. మొత్తం మీద రానున్న అధ్యక్ష ఎన్నికలకు అమెరికాపరంగా డొనాల్డ్‌ట్రంప్‌పై పోటీకి ఇద్దరు మహిళలు సంసిద్ధులవుతున్నారన్నది స్పష్టం అవుతోంది. అదే జరిగితే శ్వేతసౌధంపై మొట్టమొదట హిందూ మహిళ అధ్యక్షపగ్గాలు చేపడుతుందనే చెప్పవచు. ●



మహిళా నేతలు

వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి



ఆర్‌విఎం సత్యం

దశాబ్దాలుగా పారిశ్రామికీకరణ జరిగిన తరువాత కూడా భారత దేశం వ్యవసాయ దేశంగానే మిగిలిపోయింది. దేశంలోని మొత్తం శ్రామిక శక్తిలో సగం వ్యవసాయరంగానిదే. జనాభాలో మూడింట రెండువంతులమందికి ఉపాధి కల్పిస్తోంది. రైతాంగం సంక్షేమానికి, వ్యవసాయ రంగానికి, రైతులకు వారి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత యివ్వాలి. జనాభాలో దాదాపు 80 శాతం వ్యవసాయం దాని అనుబంధరంగాలపై ఆధారపడుతున్నారు. రైతుల ప్రయోజనార్థం వారి సాగు ఖర్చు తగ్గించి, ఆదాయం పెంచడానికి వ్యవసాయం, ఉద్యాన, పశు సంవర్ధక, నీటిపారుదల, అటవీ, పట్టు, మత్స్య మార్కెటింగ్, గ్రామీణాభివృద్ధి శాఖలన్నింటినీ సమన్వయపరచడంపై శ్రద్ధ కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయం ఉమ్మడి జాబితాలో ఉంది. పరిశోధన అభివృద్ధి విభాగాన్ని మాత్రమే కేంద్రం తన వద్ద పెట్టుకొని వ్యవసాయానికి సంబంధించి మిగతా అంశాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది. ప్రస్తుతం వ్యవసాయానికి కేటాయిస్తున్న బడ్జెట్ రెండు శాతం లేదా అంతకన్నా లోపే. దాన్ని కనీసం నాలుగు శాతానికి పెంచాలి. దేశవ్యాప్తంగా ఏకీకృత మార్కెట్ వ్యవస్థను ఏర్పాటుచేయాలనే ఆలోచన మంచిదే. దీన్ని అమలుచేసే ముందు విధి విధానాలనుసక్రమంగా నిర్వహించలేకపోతే రైతులకు తీవ్ర నష్టం కలుగుతుంది. మన దేశంలోని మొత్తం సాగు యోగ్యమైన భూమిలో 70 శాతం క్షామ పీడిత ప్రాంతం, 12 శాతం వరదలకు, 8 శాతం తుఫానులకు బలవుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయి. రైతులకు వ్యవసాయం లాభసాటిగా లేని కారణంగా వ్యవసాయాన్ని వదులుకుంటున్నారు. వ్యవసాయాన్ని వదులు కున్న రైతులంతా పట్టణాలలో సెక్యూరిటీ గార్డులుగాపనిచేస్తుంటే వ్యవసాయ కూలీలుగా ఉన్న ప్రజలందరూ కూడా పట్టణ ప్రాంతాలను ఆశ్రయించి పట్టణాలలోని నిర్మాణ రంగంలో నిర్మాణ కూలీలుగా పనిచేస్తున్నారు. విస్తరణ కార్యక్రమాలు, సకాలంలో తగిన స్థాయిలో ఉత్పాదకాల సరఫరా, మార్కెట్ పరమైన మద్దతు వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత యివ్వాలి. ఉత్పత్తి వ్యయానికి యాభై శాతం అదనంగా పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలి. సమగ్ర రుణ మాఫీ పథకాన్ని అమలుచేయాలని, రైతులకు నెలవారీ ఫించను ఇవ్వాలని, పశువుల వ్యాపారంపై, రవాణాపై అనవసర పరిమితులు ఎత్తివేయాలని, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన అమలులో తలెత్తుతున్న ఇబ్బందులను తొలగించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించకపో వడం రైతులను అప్పుల ఊబిలోకి లాగుతుంది. నిరంతర రుణ వలయంలో రైతు విలవిలలాడుతున్నాడు. గత పదేళ్లలో దాదాపు మూడున్నర లక్షలమంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. మార్కెట్‌లో లాభాలు పండించుకునేవారిపై చూపే శ్రద్ధ పంటలు పండించే రైతులపై చూపించకపోవడం మన పాలకులకు చిరకాలంగా అలవాటయిపోయింది. పెరిగిన ఎరువులు, విత్తనాలు, డీజిలు ధరల ప్రామాణికరించడంతోనే రైతులకు న్యాయం జరగడం లేదు. వ్యవసాయానికి ఆయకట్టు నీటిని తిరిగి వినియోగించేందుకు, దాన్ని శుద్ధిచేసే టెక్నాలజీలపై పెట్టుబడులు పెట్టాలి. మైక్రోబయోలాజికల్ పద్ధతులు వాడాలి. మైక్రో న్యూట్రియెంట్లు, బయోమోస్‌ను వినియోగించడం వంటి చర్యలతో బంజరు భూములు సాగుచేయాలి. సమగ్ర, ఆధారపడ దగ్గ వ్యవసాయ వ్యూహాన్ని రూపొందించడానికి రాష్ట్రవ్యవసాయాభివృద్ధి అథారిటీని ఏర్పాటుచేయాలి. అధిక దిగుబడినిచ్చే వంగడాలను అందుబాటులోకి తేవాలి. నీటిపారుదల సౌకర్యాలను విస్తృతంచేయాలి. భూసార పరిరక్షణకు సేంద్రీయ సాగును ప్రోత్సహించడానికి విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టాలి. రైతులకు మరింత అండగా నిలవడానికి వ్యవసాయోత్పత్తుల శుద్ధికి తోడ్పడే విధానాలను రూపొందించాలి. విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని పటిష్టం చేయడానికి తగిన చర్యలు గైకొనాలి. తెగుళ్ల



సోకని, వరదలకు, కరవుకు తట్టుకోగలిగిన, అన్ని రకాల వాతావరణాలకు సరిపోయే విధంగా అధిక దిగుబడు లిచ్చే వరి, వేరుశనగ, పప్పుధాన్యాలు ఇతర పంటల వంగడాల అభివృద్ధిపై శ్రద్ధ చూపించాలి. రైతుల ఆత్మహత్యలకు తావులేని విధంగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దే బాధ్యతను రాష్ట్ర ప్రభు త్వాలకు అప్పగించాలి. ఫుడ్ ప్రోసెసింగ్ రంగంలో నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడంతో మార్కెట్‌పైకార్పొరేట్ గుత్తాధిపత్యానికి తెరలేచింది. దేశంలోని 14.5 కోట్ల మంది రైతుల్లో ఏడున్నర కోట్ల మందికికైనా బ్యాంకు రుణాలు అందడం లేదు. సాగుచేస్తున్నవారిలో 25 శాతం రైతులకు పంట రుణాలు అందడం లేదు. పంట ప్రణాళిక, కనీస మద్దతుధరలు, పంట, వాతావరణ భీమా వంటి అంశాల్ని రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి చేర్చాలి. వివిధ రాష్ట్రాలనంటే ఎన్నో నదులు ప్రవహిస్తాయి. నీటి హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తగిన చట్టం చేయాలి. కర్షకులు జీవితాలు మెరుగుపడే విధంగా రుణ మాఫీ, గిట్టుబాటు ధర, ధరల స్థిరీకరణ, స్వామినాథన్ కమిటీ సిఫార్సులను ఖచ్చితంగా అమలుచేయాలి. ప్రకృతి వైపరీత్యాలసమయంలో రైతులకు రుణ మాఫీ చేయాలి. నష్టపోయిన రైతులకుభరోసా కల్పించి వారిలో మనోధైర్యాన్ని నింపేవిధంగా ఆర్థిక సహాయం అందించాలి. అగ్రికల్చర్‌లోనే కల్చర్ ఉంది. రైతుల జీవితంలో కన్నీరు తప్ప సుఖం లేదు. వ్యవసాయంలోనే సాయం ఉంది. రైతులు తలెత్తుకొని జీవించే విధంగా ప్రభుత్వాలు సత్వరచర్యలు గైకొనాలి. కర్షకుల ఆదాయాలను, జీవన ప్రమాణాలను పెంచడానికి చర్యలు తీసుకోవాలి. దేశంలో 58 శాతం ప్రజలు వ్యవసాయరంగంపై ఆధారపడి ఉన్నారు. స్థూల జాతీయోత్పత్తిలో సుమారు 14 శాతం వాటా కలిగిన వ్యవసాయరంగానికి ఆ మేరకు సముచిత కేటాయింపులు అవ సరం. నేటికీ 80 శాతానికిపైగా గ్రామీణ భారతం వ్యవసాయం, అనుబంధ రంగాలలోనే ఉన్నారు. వ్యవసాయాన్నే నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలకు వ్యవసాయం లాభసాటిగా ఉండేవిధంగా ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. అందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని, మార్కెట్ రవాణా, గిడ్డంగులు, మద్దతు ధర, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, రుణ సౌకర్యం మొదలైనవి కల్పించడం మూలంగా వ్యవసాయం లాభ సాటిగా జరుగుతుంది. తద్వారా వ్యవసాయ కూలీలు, చిన్న, సన్న కారు రైతులు స్థానికంగా ఉండి ఉపాధి పొందే అవకాశం ఉం టుంది. గ్రామాలలో ఉంటున్న వ్యవసాయ అనుబంధ కుల వృత్తు లు, ఇతర కుల వృత్తులవారికి సూక్ష్మ, లఘు, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేయడం ద్వారా స్థానిక ముడిసరకును వినియోగించుకుని ఉత్పత్తిని భాగస్వామిని చేస్తే వారికి లాభసాటి గా ఉంటుంది. ధరల స్థిరీకరణ చర్యలు చేపట్టాలి. ఆహార శుద్ధి రంగంపై ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధపెట్టాలి. మార్కెటింగ్‌లో పార దర్శకతకు ఈ టెండరింగ్ విధానాన్నిఅమలుపరచాలి. ఉత్పాదక పెంచి, సాగు ఖర్చును తగ్గించే చర్యలు చేపట్టాలి. క్షేత్ర స్థాయిలో యాంత్రీకరణ పెంచాలి. కస్టమ్ హైరింగ్ సెంటర్లు, తుంపర్ల సేద్యంలో పిపిపి పద్ధతి అవలంభించాలి. ఉద్యాన యాంత్రీకరణ, నాణ్యతా పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేయాలి. కమ్యూనిటీ మొబైల్ స్ప్రింకర్ల పథకాన్నిఅమలు చేయాలి. వ్యవసాయ యాంత్రీకరణకు ప్రాధాన్యతఇవ్వాలి. పండ్ల తోటల రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని పెంచాలి. సన్న, చిన్నకారు రైతులు, కౌలు రైతులకు, రైతుమిత్ర గ్రూపులకు విరివిగా రుణాలను అందివ్వాలి. కొత్త రకం విత్తనాలు ప్రవేశపెట్టడం ద్వారా ప్రస్తుత వ్యవస్థలను బలోపేతం చేస్తూ వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులను పెంచే విధంగా చర్యలు చేపట్టాలి. ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించడం ద్వారా రైతులు ఆర్థిక భారాన్ని తగ్గించుకుంటూ వ్యవసాయ పంటల దిగుబడిని హెచ్చించుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. సాగు వ్యయాన్ని తగ్గించేందుకు వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉద్యానవనం, పశు సంవర్ధక, సాగునీటి, సెరికల్చర్, మత్స్యశాఖలను సమీకృతం చేయాలి. రైతులకు అందుబాటు ధరల్లో విత్తనాలు లభించేలా సీడ్ విలేజ్ ప్రోగ్రామ్ ఏర్పాటుచేయాలి. మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతోపాటు ధరల సమాచారాన్ని తెలిపే కిమోస్క్‌లను ఏర్పాటుచేయాలి. సూక్ష్మ నీటి సాగు పద్ధతులు, భూగర్భ జలాలతోపాటు ఉపరితల జలాల రీసైక్లింగ్, తక్కువ నీటి వాడకంలో ఎక్కువ ప్రయోజనం పొందే పద్ధతులు పంటలకు ప్రచారం కల్పించడం, కౌలు రైతులకు పంట రుణాలు అందించడానికి, ఇతర రైతు కార్యక్రమాలను సమన్వయపరచడానికి రైతుమిత్ర బృందాలను పటిష్టం చేయాలి. ●

యాబైలో చెదరని అందం



వయసు పెరిగేకొద్దీ మహిళల్లో ఆందోళన కూడా పెరుగుతుంటుంది. కొంతమంది అయితే వయసుతోపాటు తమ భావాలను కూడా పెంచుకుంటూ, మరింత చురుగ్గా, ఉత్సాహంగా, తమ వయసు పది సంవత్సరాలు తగ్గిపోయిందా అనంత ఆనందంగా పనిచేస్తుంటారు. మరికొందరైతే నిరాశతో మా పని అయిపోయింది అనుకుంటారు. కానీ యాభై సంవత్సరాలకే వయసు అయిపోయిందని అనుకోవడం సరైంది కాదు. కాలం మారిపోతున్నది. ఆహారనియమాలు, వ్యాయామం వంటివాటితో ఆయుష్షును పెంచుకోవచ్చు.

యాభై ఏళ్ల తరువాత చర్మంలో జిడ్డు తగ్గిపోయి, ఎండిపోయినట్లుగా అవుతుంది. ఇలాంటి చర్మం గలవారు బ్యూటీపార్లర్లలో వాక్సింగ్, థ్రెడ్డింగ్ చేయించుకుంటే, చర్మం వాచి, వికారంగా కనిపిస్తుంది. అలాకాకుండా ఇంటిలోని కొన్ని సౌందర్య చిట్కాలు పాటిస్తే ఆ వయసులో కూడా అందం మీ సొంతమవుతుంది. అవేమిటో చూద్దాం.

- దోసపళ్ల రసం, ఖీరాలరసం ఒక్కొక్క టీ స్పూన్ చొప్పున తీసుకుని కలిపి చర్మానికి రాసుకుంటే ఈ వాపు తగ్గి, చర్మం మెత్తబడుతుంది.
- పావుకిలో చొప్పున పెసరపప్పు, శీకాకాయపొడి 100గ్రా దోసగింజలు కలిపి పిండి చేసుకోవాలి. వారానికోసారి ఈ పిండిని తలకు పట్టించుకుని తలస్నానం చేస్తే, జుట్టు చెప్పలేనంత శుభ్రపడుతుంది. జుట్టుకు మెరుపూ కలుగుతుంది.
- దోసగింజలను ఎండబెట్టి పొడిచేసుకోవాలి. 100గ్రా. దోసగింజల పొడికి అంతే ఓట్స్‌పొడి తీసుకుని, ఖీరాల రసం సాయంతో పేస్ట్‌లా చేయాలి. ఈ స్టఫ్‌ను ఆపాదమస్తకమూ రాసుకుని రుద్దుకుని స్నానం చేయాలి. తైలమర్దనం చేసుకుని అభ్యంగన స్నానం చేసినంతనే తాజాగానూ, చల్లగానూ ఉంటుంది. సువాసనలు వీస్తాయి.
- ఓట్స్, చర్మంలో నల్లదనాన్ని పోగొట్టి తెల్లబడేలా చేస్తుంది. చర్మంలోని నల్లనిమచ్చలు కనిపించకుండా పోతాయి. దోసగింజల పొడి జుట్టుకు చక్కని కండీషనర్‌గా పనిచేస్తుంది. కొందరికి చెమటపోసి ముఖం డల్‌గా కనిపిస్తుంది. అలాంటివారు, దోసపండు ముక్కను చేత్తో ముద్ద చేసి, ఆ ముద్దను ముఖానికి రాసుకోవాలి. ఆరిపోయాక కడిగేస్తే ముఖం కాంతివంతమవుతుంది.
- రెండు టీస్పూన్ల చొప్పున ఖీరారసం, దోసపండు గుజ్జు తీసుకుని, వీటికి ఐదు చుక్కలు నిమ్మరసం చేర్చి స్ప్రే బాటిల్‌లో పోసి బాగా కుదుపి, ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవాలి. మూడు నెలల వరకూ ఇది చెడిపోకుండా నిల్వ ఉంటుంది. ఎక్కడైనా బయటికి పోవాలనుకుంటే, ఆ ప్రాకృతిక సుగంధాన్ని అంటే సెంట్‌ను ఉపయోగించుకోండి. చర్మానికి హానిచేయదు. నచ్చితే పన్నీరు కలుపుకోవచ్చు.
- వియోగబాధ కళ్లలోనే ఎక్కువగా కనిపిస్తుంటుంది. అందుకని అటువంటి ఇబ్బందులలో ఉండేవారు పాలపొడి, దోసగింజల పొడిని సమానంగా తీసుకుని, నీటిలో కలిపి, కళ్ల చుట్టూ పూసుకోవాలి. ఐదు నిమిషాల తరువాత కడిగేయాలి. కళ్ల చుట్టూ ఉండే ముడతలు, నల్లని వలయాలు, అలసట పోయి, కళ్లు ప్రకాశవంతం అవుతాయి.
- ఆవనూనెతో దోసగింజల పొడిని కలిపి, పాదాలకు పూసుకుంటే, పాదాలు దూదిలా మెత్తబడతాయి. ఈ మోడ్రన్ కాలంలో ఫ్యాషనబుల్‌గా కనబడటం అవసరమే.

అందానికి ఎప్పటికప్పుడు మెరుగులు దిద్దుకోవాలంటే అతివలు తేలిగ్గా ఎంచుకునేది బ్యూటీపార్లర్‌లనే. అక్కడైతే నిపుణులు క్షణాల్లో మనల్ని అందంగా తయారుచేస్తారు. కానీ వాటితో పాటు మనకు కొన్ని ఇన్‌ఫెక్షన్‌లను పాస్ చేస్తుంటారు. పార్లర్‌కి వెళ్తున్నప్పుడు మీ ప్రత్యేకమైన కిట్‌ని మీ వెంట తీసుకెళితే ఎలాంటి సమస్యా ఉండదు.



- మెనిక్యూర్, పెడిక్యూర్ చేయించుకోవల్సి వస్తే అందరూ వాడిన వాటినే కాకుండా మీ కిట్‌లో ఉన్న వస్తువులను ఉపయోగించండి.
- ఉపయోగించడం పూర్తయిన వెంటనే వాటిని తిరిగి శుభ్రపరచి తేమ ఆరిన తరువాత జాగ్రత్తగా భద్రపరచాలి.
- చర్మంపైన తడిని తొలగించుకోవడానికి మీ హ్యాంకీనే వాడాలి. తీసుకెళ్లడానికి వీలుకాకపోతే టిష్యూపేపర్‌లని ఉపయోగించండి.
- హెయిర్ వాషింగ్‌కి మీరు రెగ్యులర్‌గా వాడే షాంపూ బ్రాండ్‌నే ఎంచుకోండి.
- ఆయిల్ మసాజ్‌కి వెళ్లేప్పుడు మరో జత దుస్తులు ప్రత్యేకంగా ఉండి తీరాల్సిందే.
- నెయిల్ ఆర్ట్‌కి వెళితే నచ్చిన స్టార్స్, భిన్న రకాల నెయిల్ పాలిష్‌ని ఉంచుకోండి.
- హెయిర్ కోంబింగ్‌కి ప్రత్యేకమైన దువ్వెననే ఎంచుకోండి. మీ హెయిర్‌కు సరిపోయే దువ్వెన్నే ఎప్పుడూ వాడుతుండాలి.
- పార్లర్‌లో మీకోసం వాడుతున్న వస్తువులను స్టెరిలైజ్ చేయించండి. వానాకాలంలో ఇన్‌ఫెక్షన్‌లు తేలికగా మిమ్మల్ని అంటుకునే అవకాశం ఉంటుంది. చుండ్రు, పేలు అంటుకోకుండా జాగ్రత్తలు వహించండి.
- పెడిక్యూర్ చేయించుకునే ముందు అక్కడ ఎలాంటి నీటిని వాడుతున్నారో గమనించండి. ఇవన్నీ కాకుండా అక్కడ వాతావరణం మీకు సరిపడుతుందో లేదో గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది తిరిగి ఇంటికి వచ్చిన తరువాత హాట్‌వాష్ తప్పనిసరి.
- పూర్తిగా మేకప్ చేయించుకోవాల్సి వస్తే పౌడర్, లిప్‌స్టిక్, కాజల్, ఫౌండేషన్ అన్నీ మీవే ఉపయోగించండి. పౌడర్‌లో తరచూ పఫ్స్‌ని మారుస్తూ ఉండాలి. ఇలాంటి జాగ్రత్తలు పాటిస్తే ఇక భవిష్యత్తులో అందమంతా మీదే మరి. ❐



29వ పాశురం

ప్రాతః కాలమున లేచి పరమాత్మ నినుచేరి,
నీ పాద పద్మముల నీరాజనంబిచ్చి
చేయు మా విన్నపముల చెవియొగ్గి వినవలయు
మా అంతరంగముల అరయవలయు
గొల్లవాడివి నీవు గోవులము మేము
తల్లి, తండ్రివి నీవు తనయులము మేము
గురువు దైవము నీవు ప్రాణహితుడవు నీవు
"చెలికాడ" అని పిలువ చెంత చేరగవలయు



తిరుప్పావై

వైకుంఠమందైన వద్ద నుండగవలయు
ఏడేడు జన్మలా ఎడబాయగాలేము
నీ పాదపద్మముల వీడలేము
మా మీద దయ ఉంచి మన్నించి నీవు
దుష్కామ భావముల దూరముంచు
నీ పాద సన్నిధికి కావలుంచు.

భావం: బాగా తెలవారకముందే వచ్చి మిమ్ములను సేవించాలి. తామరపూల వంటి సుందరము లైనట్టి పాదములకు వందనములు. మేము వచ్చిన కారణము తెలుపుతాము. పశువులను మేపుతూ జీవనం సాగించు గోపకుల వనములో పుట్టిన మీరు అంతరంగ కైంకర్యములు మాచే స్వీకరించుట తగదు. నేడు 'పర' తీసుకొని వెళ్లుటకు రాలేదు. ఓ గోవిందా ఏడేడు జన్మలు మీతో విడిపోని బంధము మాకు కావలెను. ధ్యానము చేయదలచాము. మా ఇతర కోరికలను పోగొట్టుము.


ఫలం: సంపూర్ణ శరణాగతి ❐

అభిరుచికి తగిన బ్యాగ్



నలుగురూ మెచ్చుకునేలా ఉండాలంటే దుస్తులే కాదు హ్యాండ్‌బ్యాగులు ఎంచుకోవడం తప్పనిసరి. అవి ఇప్పుడు ఫ్యాషన్ యాక్సరీస్‌లో ప్రత్యేకస్థానం పొందాయి. ఈతరం స్త్రీల అభిరుచి, ఆసక్తికి తగినట్టుగా పలురకాల డిజైన్లలో లభిస్తున్నాయి. అయితే వాటిని ఎంచుకునే ముందు కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు సౌకర్యం, రంగు, శరీరాకృతికి తగినట్టుగా ఈ ట్రెండ్‌కు తగ్గట్టుగా ఉండేలా చూసుకోవాలి.

- విధులకు కాస్త పెద్దగా ఉండే లెదర్ నలుపు, గోధుమ రంగుల్లో ఎంచుకుంటే అవసరమైన వస్తువులన్నిటినీ వేసుకుని వెళ్ళవచ్చు.
- కాస్త ఎత్తు ఎక్కువగా లావుగా కనిపించే వారు సన్నని రకాల్ని ప్రయత్నిస్తే బావుంటుంది. సన్నగా పొడుగ్గా ఉన్నవారు గుండ్రని ఆకృతి పెద్దగా ఉండే బ్యాగుల్ని వెంటతీసుకుని వెళితే చూడముచ్చటగా ఉంటుంది.
- పార్టీలకు **'టోటెల్లా'** వంటివి చాలా బాగుంటాయి.
- పెళ్లిళ్ల వంటి వాటికి **'బ్రొకెడ్ క్లచ్'** సరైన ఎంపికవుతుంది.
- సాయంత్రాలైతే 'క్లచ్'ను మించిన సొగసు లేదు. క్లచ్‌లు కూడా ఇప్పుడు పలు డిజైన్లలో లభిస్తున్నాయి. ప్రముఖుల స్థాయి నుంచి సామాన్య మహిళల దాకా అందరి మనసూ దోచేస్తున్నాయి. దుస్తులకు తగిన రంగుల్లో కూడా అందుబాటులో ఉంటున్నాయి. ❐



ఆకట్టుకునే కురులు



- తేలికపాటి షాంపూలు కొద్దిగా మాత్రమే ఉపయోగించాలి. కఠినమైన షాంపూలు శిరోజాల్లోని సహజమైన నూనెల్ని హరించి వేస్తాయి.
- అలాగే బాగా వేడి నీటిని తలపై పోసుకోకూడదు. షాంపూ చేసుకున్న తర్వాత కండీషనర్ అప్లయి చేయాలి. లేదా కండీషనర్ కలిసి ఉన్న షాంపూను ఎంచుకోవాలి.
- హెయిర్ డ్రయర్‌ను జుట్టుకు కనీసం పది అంగుళాల దూరంలో ఉంచాలి. అసలు వాడకుండా ఉంటే ఇంకా మంచిది. వారానికి రెండుసార్లు తలకు నూనె పెట్టుకుని, ఆ నూనెను రాత్రంతా అలా ఉంచి పొద్దునే షాంపూ చేసుకుంటే జుట్టు నల్లగా, మృదువుగా ఉంటుంది.
- వారానికి రెండు సార్లు పెరుగు లేదా గుడ్డులోని పచ్చసొన పొడి జుట్టుకు అప్లయి చేస్తే కేశాలు మృదువుగా ఉంటాయి. కొబ్బరినూనె, నువ్వులు లేదా ఆలివ్ ఆయిల్ కలిపి వేడిచేసి మాడుకు, శిరోజాలకు పట్టించి వేడినీటిలో ముంచిన టవల్ తలకు చుట్టుకోవాలి. ఐదు నిమిషాలుంచి, మరోమారు టవల్‌ను వేడినీటిలో ముంచి చుట్టుకుని కొద్దినిమిషాలు ఉంచుకోవాలి. ఇలా చేయడం ద్వారా మాడు నూనెను బాగా గ్రహిస్తుంది.
- పొడిగా, పేలవంగా జుట్టు ఉన్నట్లయితే ఒక కప్పు తేనె, అరకప్పు ఆలివ్ ఆయిల్ లేదా నువ్వుల నూనె, రెండు టేబుల్ స్పూన్లు నిమ్మరసం కలిపి తీసుకుని తలకు మసాజ్ చేయాలి.
- వేడిటవల్ చుట్టుకుని కొద్దిసేపు షాంపూ చేసుకోవాలి. జుట్టు పొడిగా దెబ్బతిని ఉన్నట్లయితే ఒక టీ స్పూన్ ఆముదం, రెండు స్పూన్లు స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరి నూనెను కలిపి మసాజ్ చేసుకుని వేడినీటి టవల్ చుట్టి ఆ పై స్నానం చేయాలి.
- ఆరోగ్యవంతమైన జుట్టు కోసం ప్రతిరోజు ఆహారంలో తాజా కూరగాయలు, పండ్లు ఉండేలా చూసుకోండి. వీటిలో విటమిన్ సి, ఐరన్‌లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మీ జుట్టు కుదుళ్లను బలంగా చేసి, జుట్టు చివర్లు చిట్లకుండా ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.
- మానసిక ప్రశాంతతను చేకూర్చే ఎక్సర్‌సైజులు, యోగా లాంటివి చేయడం వల్ల ఒత్తిడి నుండి దూరంగా ఉండి జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చు.
- చేపలలాంటి సముద్రము ఆహారం, పాల ఉత్పత్తులు, గుమ్మడి విత్తనాలులాంటివి ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరానికి కావలసినంత జింక్ దొరికి తలలో చుండ్రును నివారిస్తుంది. తద్వారా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు.
- హఠాత్తుగా మీ శరీర బరువు తగ్గిపోయేలా మీ ఆహారంలో ఎలాంటి మార్పులు రాకుండా చూసు కోండి. దీనివల్ల శరీరానికి కావలసిన పోషకాలు అందక జుట్టు రాలిపోయే అవకాశం ఎక్కువగా ఉంది.
- తలకు కొబ్బరిపాలను బాగా పట్టించి గంట ఆగి స్నానం చేయాలి.
- ఉల్లిపాయ తొక్కల్ని నీళ్లలో మరిగించి చల్లారబెట్టి ఆ నీళ్లతో తల తడుపుతుంటే జుట్టుకు మంచిది.
- కోడిగుడ్డు తెల్లసొనలో మెంతిపొడి కలిపి బాగా గిలక్కొట్టి తలకి రాసుకొని అరగంట తర్వాత తలంటుకుంటే చుండ్రు, దురద ఉండవు.
- తలకి క్యాబేజీ ఆకుల రసం బాగా పట్టించి గంటసేపాగి తలస్నానం చేస్తే చలవ. జుట్టు పెరుగుదల కూడా బాగుంటుంది.
- మందార ఆకుల్ని బాగా రుబ్బి తలకు పట్టించుకొని కొంచెంసేపు ఆగి తలంటుకుంటే జుట్టు నల్లగా, మృదువుగా తయారవుతుంది. ఈ సూచనలు పాటించి మీ కేశాలనూ అందంగా, మృదువుగా మార్చుకోండి మరి. ❐


ముత్యాల ముగ్గులు



టి.యం.దమయంతి, సనత్‌నగర్, హైదరాబాద్

22 చుక్కలు 20 వరకు సరిచుక్కలు

చూడూరు తన్మయి, ఎ.ఎస్.రావ్‌నగర్, హైదరాబాద్



17 చుక్కలు 7 వరుసలు, 7 వరకు, సరిచుక్కలు



12 చుక్కలు, 3 వచ్చేవరకు సరిచుక్క

డి.కె.జమున, కోస్గి మహబూబ్‌నగర్

విటమిన్ల దోసకాయ



అతి చౌకగా లభించే కాయగూరలలో దోసకాయ ఒకటి. కూరగాను, పప్పుగాను, పచ్చడిగాను, ఇంకా చాలా విధాలుగా ఉపయోగపడే దోసకాయ సర్వకాల సర్వావస్థలయందు లభిస్తుంది. రుచికి కొంచెం పుల్లగా ఉంటుంది. దోసకాయను ముక్కలుగా కోసి అల్పాహారంగా తీసుకోవచ్చు. ఇది రుచిగా ఉంటుంది కర్కటి, త్రపుష అనునవి సంస్కృత నామాంతరములు. 100గ్రా. దోసకాయలో పోషకవిలువలు ఈవిధంగా ఉంటాయి. పిండిపదార్థాలు–2.8గ్రా, క్రొవ్వు పదార్థాలు–0.1గ్రా, మాంసకృత్తులు–0.4గ్రా, సున్నం (కాల్షియం)–10మి.గ్రా, భాస్వరం–30 మి.గ్రా, మేగ్నీషియం–11మి.గ్రా, ఇనుము–1.5మి.గ్రా, ఉప్పు–7.మి.గ్రా, పొటాషియం–149మి.గ్రా, పీచుపదార్థం–0.4మి.గ్రా. దోసకాయలో ఎ విటమిన్లు కొద్దిగా ఉన్నప్పటికి 'బి' విటమిన్ అధికముగా ఉంటుంది. 95శాతం నీరు ఉంటుంది.

ప్రయోజనాలు: దోసకాయ చలువ చేయు స్వభావము కలది. అందువలన వేడిని ఉపశమింపచేస్తుంది.

- మూత్రాన్ని జారీచేస్తుంది., విరేచనాన్ని సాఫీగా చేస్తుంది.
- పలువిధాలైన మూత్రాశయ వ్యాధులను నయం చేస్తుంది.
- ముఖంపై ముడతలను నివారిస్తుంది. అందువలన ఈ మధ్యకాలంలో బ్యూటీషియన్లచే ఎక్కువగా ఉపయోగించబడుతున్నది (చర్మకాంతి, నిగారింపుకోసం).
- ఉడకబెట్టిన దోసకాయ మధుమేహ రోగులకు మేలు చేస్తుంది.
- స్థూలకాయాన్ని తగ్గిస్తుంది. బాగా సన్నగా ఉన్నవారు దోసకాయ గింజలను ప్రతి నిత్యం తీసుకుంటే ఒళ్లు చేసి బరువు పెరుగుతారు. ❐



మార్చి 1న
కళ్యాణ్‌రామ్ '118'



డైనమిక్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న స్టైలిష్ యాక్షన్ సస్పెన్స్ చిత్రం 118.. నివేదా థామస్,షాలిని పాండే హీరోయిన్లుగా నటించారు.. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కెవి గుహన్ ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈస్ట్‌కోస్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మహేష్ కోనేరు నిర్మిస్తున్న ఈచిత్రం మార్చి 1న విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్టు నిర్మాత మహేశ్ కోనేరు తెలిపారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నందమూరి కళ్యాణ్‌రామ్ గారి 118 టైటిల్ లోగో, ఫస్ట్‌లుక్‌ను ఇప్పటికే విడుదల చేశామని, చాలా మంచి స్పందన వస్తోందన్నారు. చిత్రం షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కళ్యాణ్‌రామ్‌గారి పాత్ర లుక్ ఎలా ఉంటుందనే విషయంతోపాటు అసలు సినిమా ఏజోనర్‌లో తెరకెక్కిందనే విషయాన్ని టీజర్ ద్వారా చూపించామన్నారు. సీట్ ఎడ్జింట్ థ్రిల్లర్ అని అన్నారు. కళ్యాణ్ ఇప్పటివరకు చేయని జోనర్ అన్నారు.. యాక్షన్‌పార్ట్ సినిమాలో చాలా కీలకంగా ఉంటుందన్నారు. నివేదాథామస్, షాలినీపాండే హీరోయిన్లుగా నటిస్తున్నారని, బ్యూటిఫుల్ విజువల్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిన ప్రముఖ చాయాగ్రహకులు కెవి గుహన్‌గారుఈచిత్రంతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారని తెలిపారు. శేఖర్ చంద్ర సంగీత సారథ్యం వహిస్తున్నారన్నారు.



ఎన్టీఆర్ జీవితకథను ఎన్టీఆర్ బయోపిక్ రూపంలో తెరకెక్కించారు.. బాలకృష్ణ టైటిల్ పాత్రలో ఈచిత్రాన్ని నిర్మించారు.. తొలిభాగం కథానాయకుడుపై ప్రశంసల వర్షం

ఒక లైఫ్ చూస్తున్నట్టు అన్పించింది

కురుస్తోంది.. ఈచిత్రాన్ని సూపర్‌స్టార్ కృష్ణ, విజయనిర్మల, ప్రత్యేకంగా వీక్షించారు.. చాలా బావుంది..సినిమా చూసినట్టుగా కాకుండా ఒకలైఫ్ చూసినట్టుగా అన్పించిందని ఆయన పేర్కొన్నారు.. బాలకృష్ణ ఎన్టీఆర్‌లా వందశాతం కన్పించారు.. ఆయనవేసిన అన్నీ గెటప్స్‌లోనూ బాగున్నారు. డెఫనెట్‌గా సినిమా పెద్దహిట్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు.. విజయనిర్మల మాట్లాడుతూ, బయోపిక్‌ను చూస్తుంటే ఎన్టీఆర్‌గారిని చూస్తున్నట్టు ఉండేలా బాలకృష్ణ నటించారని అన్నారు.. చాలా సంతోషం అన్నారు.
సీనియర్ నటుడు నరేష్ మాట్లాడుతూ, ఈచిత్రంలో అవకాశం వస్తుందా అని ఎదురుచూశానని అన్నారు. మా అమ్మగారి తొలిసినిమా ఆయనతోనేనటించారన్నారు.. తాను ప్రేమ సంకెళ్ల సినిమా సమయంలోఆయన ఆశీర్వాదం తీసుకున్నానని చెప్పారు

నాని నిర్మాణంలో స్టార్ హీరోయిన్



ఆ సినిమాతో ప్రొడ్యూసర్‌గా మారిన నాని.. హీరోగా వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఆ తర్వాత మళ్లీ ప్రొడక్షన్ వైపు పెద్దగా ఫోకస్ పెట్ట లేదు.. ఎట్టకేలకు మళ్లీ ఓ సినిమాకు నిర్మాతగా వ్యవహరించ బోతున్నాడు.. సీనియర్ అండ్ స్టార్ రైటర్ విజయేంద్రప్రసాద్ చెప్పిన లేడీ ఓరియెంటెడ్ కథ ఒకటి నానికి బాగా నచ్చిందట.. దాంతో ఆసినిమాను తనే నిర్మించాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది.. కాగా ఆ కథలో సమంత మెయిన్ లీడ్‌గా నటించనున్నారని, అయితే ఈచిత్రానికి ఎవరు దర్శకత్వం వహిస్తారనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది.. ప్రస్తుతం నాని జెర్సీ షూటింగ్‌లో బిజీగా ఉండగా, సమంత మజిలీ షూటింగ్‌లో ఉన్నారు.



హైదరాబాద్‌లో 'పింక్' రీమేక్ షూటింగ్



అజిత్ బాలీవుడ్ సూపర్‌హిట్ మూవీ పింక్ రీమేక్‌లో నటించనున్నారని తెలిసిందే.. హెచ్ వినోత్ తెరకెక్కించనున్న ఈచిత్రం షూటింగ్ ఫిబ్రవరిలో మొదలుకానుంది.. ఈచిత్రం షూటింగ్ ఎక్కువభాగం హైదరాబాద్‌లో జరగనుంది.. ఇంతకుముందు అజిత్ నటించిన విశ్వాస కూడ ఎక్కువభాగం షూటింగ్ ఇక్కడే జరుపుకుంది.. ఇక పింక్‌లో తాప్సీ చేసిన పాత్రను కన్నడ నటి శ్రద్ధ శ్రీనాథ్ చేస్తున్నారు..అలాగే బాలీవుడ్ నటి విద్యాబాలన్ కూడ ఈచిత్రంలో ఒకముఖ్యపాత్రలో నటించనున్నారు.. బోనీకపూర్ నిర్మించనున్న ఈచిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. మే 1న చిత్రం విడుదల కానుంది..

'రావే నా చెలియా'



సూర్య చంద్ర ప్రొడక్షన్‌లో నెమలి సురేష్ సమర్పణలో నెమలి అనీల్, నెమలి శ్రవణ్ నిర్మాతలుగా నెమలి అనీల్, సుభాంగిపంథ్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కుతున్న చిత్రం 'రావే నా చెలియా'... ఎన్ .మహేశ్వరరెడ్డి దర్శకత్వం వహించారు. ఈచిత్రం లోగో ను ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి విడుదల చేశారు.. ఆనంతరం ఆయన మాట్లాడారు.. చిన్న సినిమాల పరంపరం కొనసాగుతున్న నేపథ్యంలో ఈసినిమాకూడ చేరిందన్నారు. ఈచిత్రం టైటిల్ అట్రాక్టివ్‌గా ఉందన్నారు. కంటెంట్ కూడ బాగుంటుందని అనుకుంటున్నానని తెలిపారు. హీరో నెమలి అనీల్ మాట్లాడుతూ, ఇది తొలి చిత్రమని, మా బ్యానర్‌లో కూడ ఇదే తొలి చిత్రమన్నారు.. చిన్న సినిమా అయినా మంచిచిత్రం కనుక ఆదరిస్తారని భావిస్తున్నానని అన్నారు.. నెమలి సురేష్ మాట్లాడుతూ, కథ బాగుంటే ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారని తెలుసునని అన్నారు.. అందుకే మంచి కథతో వస్తున్నా మన్నారు.. దర్శకుడు మాట్లా డుతూ, విరాజ్ వల్లే ఈసినిమా మొదలైం దన్నారు.. నిర్మాతలు, హీరో తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని చెప్పారు.



త్వరలో పెళ్లి కబురు



యాక్షన్ హీరో విశాల్ తన పెళ్లి గురించి వస్తున్న వ్యాఖ్యలపై స్పందించారు. 'నా పెళ్లి గురించి కొన్ని ఆర్టికల్స్ చూసి ఆశ్చర్యం వేసింది.. ఇలా చేయటం కరెక్ట్ కాదు..నా వ్యక్తిగత విషయం.. నా పెళ్లి గురించి త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తా.. గాడ్ బ్లెస్ అంటూ విశాల్ తన ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. విశాల్ ప్రస్తుతం తెలుగు సూపర్ హిట్ మూవీ టెంపర రీమేక్‌లో నటిస్తూ బిజీగా ఉన్నారు.. అయోగ్య అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రం ఫిబ్రవరిలో విడుదల కాబోతోంది.

ఫ్యాన్స్‌కు కొత్త ఏడాది ట్రీట్



శృంగార తారం షకీలా జీవితం వెండితెరకెక్కుతున్న సంగతి తెలిసిందే.. షకీలా అనేది టైటిల్ బాలీవుడ్ బోల్డ్ బ్యూటీ రిచా చద్దా టైటిల్ పాత్ర పోషిస్తోంది.. ఇటీవలే ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్లు రిలీజై నెటిజన్లలో జోరుగా వైరల్ అయ్యాయి.. త్వరలోనే ఈసినిమాను రిలీజ్ కు రెడీ చేస్తున్న సందర్భంగా ఈ వేడి ఇంకా పెంచేందుకు యూనిట్ సన్నాహాల్లో ఉంది. ప్రమోషన్ల వేగం కూడ పెంచింది.. తాజాగా షకీలా ప్రమోషన్ కార్యక్రమాలోల పాల్గొన్న టైటిల్ పాత్రధారి రిచా ఆసక్తికర సంగతు లను రివీల్ చేసింది. షకీలా అభిమానులకు కొత్త ఏడాది ట్రీట్ అదిరిపోయేలా ఉంటుందని తెలిపింది..
1990లో షకీలా రూపాన్ని నాడు వెండితెరపై బాగా పాపులర్ అయిన క్యారెక్టర్లు 12 టంగ్ ఇన్ చీక్ అవతార్స్.. పేరుతో ఓ క్యాలెండగా తేనున్నారట.. క్యాలెండర్‌లో 12 నెలలకు సరిపడా ప్రతి పేజీపైనా షకీలా ఐకానిక్ సినిమాల లుక్‌తో పోస్టర్‌ను ముద్రిస్తారట.. అవన్నీ బోలెడంత ఫన్‌ను ఎలివేట్ చేస్తాయని రిచా తెలిపింది..

ఈవెంట్ బ్యూటీ సుభాంగి పంథ్







కుటుంబం

వార్త, ఖమ్మం, ఆదివారం జనవరి 13 2019


పిల్లలకు చెప్పే విధానం

పిల్లలకు మంచి మాటలు చెపుతున్నామని తల్లిదండ్రులు అనుకుంటారు. చాలా సార్లు పిల్లలపై ఆ మాటలేవీ పెద్దగా ప్రభావం చూపించవు దానికి కారణం కొంతమంది పిల్లలు తల్లిదండ్రుల మాటల్ని కాకుండా, అస్తమానం వాళ్లు చేస్తున్న పనుల్ని పసిగడుతూ ఉంటారు. నిజం చెప్పాలంటే తల్లిదండ్రులు చెప్పే మాటల కన్నా వాళ్ల పనితనం వల్లే ఎక్కువగా ప్రభావితం అవుతుంటారు. మిగతా విషయాలు ఏం తెలిసినా తెలియకపోయినా, మాటలు చెప్పడం చాలా సులువని, వాటిని ఆచరణలో పెట్టడం కష్టమనే విషయం వారికి బాగా తెలుసు. ఎప్పుడైనా పిల్లలు తమ స్నేహితులతో ఉన్నప్పుడు వాళ్ల మాటల్ని గమనిస్తే ఆ విషయం తెలుస్తుంది. మాటలకేం బాగా చెపుతావు కానీ చేతలకైతే పనికిరావు అంటూ విరుచుకుపడుతుంటారు. అలాగని పెద్ద పెద్దవాళ్ల మాటలను పిల్లలు పెడచెవిన పెడతారని కాదు.

వాళ్ల మాటల్ని కూడా వింటారు. కాకపోతే ఆ మాటల్లో కొంత నిజాయితీ ఉండాలి. అదెలాగంటే నిజానికి ఈ రోజున మీకు మేము చూపుతున్న మార్గంలో ఎలా నడవాలో చెప్పిన వారు గానీ, అలా నడుస్తున్నప్పుడు ఎదురయ్యే అడ్డంకుల్ని ఎలా అధిగమించాలో చెప్పిన వారు గానీ ఆ రోజుల్లో మాకు తారసపడలేదు. మమ్మల్ని మేమే ఉత్సాహపరుచుకుని, మాకు మేముగా వెళ్లాలనుకున్నా, ఆ మార్గంలో నడవడానికి అవసరమైన కనీస వసతులు కూడా మాకు ఆ రోజుల్లో లేవు. ఆ కారణంగా మేము బాగా నష్టపోయాం. అందువల్ల మాకు జరిగిన కష్టాలు, నష్టాలు మీకు ఎదురుకాకూడదని, ఉన్నంతలో మీకు అవసరమైన ఏర్పాట్లను అందించేందుకు మేము ప్రయత్నిస్తుంటాము వాటిని మీరు అందిపుచ్చుకుని మీరైనా కాస్త శ్రమిస్తే మా కన్నా ఎంతో కొంత మెరుగైన జీవితాన్ని అందుకోగలుగుతారు. అలా కాకుండా మీరే చేయలేనివి మాకెందుకు చెబుతారు? అంటే మేమింక ఏమీ మాట్లాడలేం. కాకపోతే అంతిమంగా మీరు నష్టపోవడం ఖాయం లాంటి మాటలు వారికి చెప్పగలగాలి. ఆ మాటల్లోని వాస్తవికత, నిజాయితీ వారి మనసుకు తాకుతాయి. వాళ్లను ఒకింత మెరుగైన స్థితికి చేరుస్తాయి.







ఆఫీసులో అలరించే మొక్కలు

స్థలం ఎక్కువగా ఆక్రమించకుండా.. తక్కువ స్థలంలో ఎత్తు ఎక్కువగా పెరగని మొక్కను ఎంపిక చేసుకోవాలి. ఎడారి మొక్కలు, హెర్బల్ ప్లాంట్లు, సక్యులెంట్లు బాగుంటాయి.

ఈ మధ్య మట్టి అవసరం లేకుండా నీళ్లు లేదంటే గాలితో బతికే మొక్కలు అందుబాటులోకి వస్తున్నాయి. వాటిని ప్రయత్నించొచ్చు.

గాజు సీసాలోనో, చిన్న స్టాండ్‌లోనో పెట్టవచ్చు.

ఒకవేళ కుండీ అయితే తరచూ నీళ్లు పోయాలి. అలాగని పనిచేసే చోట నీళ్లు పోయడం, అవి కారడం.. చిరాకే. అందుకే ఫోమ్‌ని తడిపి మొక్క మొదట్లో ఉంచాలి. దీనివల్ల తేమ సరిపడా ఉంటుంది.

అప్పుడప్పుడూ మట్టి మార్చుకుంటే చాలు.

ఈ మొక్కలు ఎప్పటికప్పుడు ఎత్తు పెరగకుండా కత్తిరించుకోవాలి.

చీడ, ఎండిపోయిన కొమ్మలు ఉంటే వెంటనే తీసివేయాలి. అప్పుడప్పుడూ కొమ్మల మీద నీళ్లు స్ప్రే చేయాలి.

ఆకులు తాజాగా ఉంటాయి. వాటిపైన పేరుకున్న దుమ్ము ధూళీ తొలగిపోతాయి.



ఒత్తిడి ప్రభావం..

'చాలా టెన్షన్‌గా ఉంది' అని అనేయడం సులువే కానీ.. దానికి మరో పదమే ఒత్తిడి. విశ్రాంతి లేకుండా పనులు చేయడం, ఏదయినా సమస్య వచ్చినప్పుడు నిరంతరాయంగా ఆలోచించడం, అనుకోని పనులు లేదా సమస్యలు వచ్చిపడటం. ఇలాంటి అంశాలన్నీ ఒత్తిడికి దారితీస్తాయి. దాంతో భావోద్వేగాలను నియంత్రించుకోలేని పరిస్థితికి చేరుకుంటాం. ఏడుపు, కోపం, విసుగు, చిరాకు వంటి ఉద్వేగాలన్నింటినీ ఎదురుగా ఉన్న వారిపై వ్యక్తం చేస్తుంటాం. ఒత్తిడికి కారణాలు ఎనో ్న ఉంటాయని గుర్తించి నియంత్రించుకోలేకపోతే ఉద్వేగాలపరంగానే కాదు, శారీరకంగానూ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అధిక రక్తపోటు సమస్య మొదలవుతుంది. కండరానొప్పులు బాధిస్తాయి. తలనొప్పి, ఏ పని చేయకపోయినా అలసట, నిద్రలేమి, ఏ పనీ చేయాలని అనిపించకపోవడం.. ఇవన్నీ ఒత్తిడికి సంకేతాలు. జీర్ణశక్తి, వ్యాధినిరోధక శక్తిపై కూడా తీవ్ర ప్రభావం పడుతుంది. వ్యాధి నిరోధక శక్తిపై ఒత్తిడి ప్రభావం ఉంటే గనుక మధుమేహం, క్యానర్స్ర ్ల బారిన పడే ప్రమాదం ఉండవచ్చు. దురదలు, దద్దుర్లు, అధిక చెమట, పీడకలలు, నిద్రలేమి కూడా ఒత్తిడికి సంకేతాలు. మానసికంగా చెప్పాలంటే ఆందోళన, సరైన నిర్ణయం తీసుకోలేకపోవడం, ఆలోచనాశక్తిని కోల్పోవడం, కోపం, మతిమరుపు, ఉదాసీనత, ఇతరులపై ఆధారపడడం జరుగుతుంది. అతిగా తినడం, లేదా పూర్తిగా మానేయడం, ఇంకా కొందరైతే చెడు అలవాట్లకు బానిసలవుతుంటారు కూడా.

ఒత్తిడి ప్రాథమిక స్థాయిలో ఉంటే వ్యాయామంతో అధిగమించే ప్రయత్నం చేయవచ్చు. వ్యాయామం చేయడం వల్ల ఎండార్ఫిన్లులాంటి ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదల అవుతాయి. గేమ్స్, డాన్స్, వాకింగ్, రన్నింగ్, స్విమ్మింగ్, యోగా వంటి అభిరుచులపై దృష్టిపెడితే కొంతవరకూ ప్రయోజనం ఉంటుంది. ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు కుటుంబసభ్యులతో గడపడం, స్నేహితులతో మాట్లాడటం వల్ల కొంతవరకూ మార్పు ఉంటుంది. గట్టిగా శ్వాస తీసుకుని వదిలే ఎక్స్‌ర్‌సైజ్‌లు చేసినా కొంత ప్రయోజనం ఉంటుంది.



ఆనందమైన అనుబంధం

మనిషి జీవితంలో అన్ని బంధాల్లోకి వివాహ బంధానిదే ప్రథమ స్థానం. భాగస్వామిదే తొలి ప్రాధాన్యం. పిల్లలు పెద్దవాళ్లై వాళ్ల దారిన వాళ్లు వెళ్లిపోతారు. చివరికి మిగిలేది మళ్లీ ఇద్దరే. అప్పుడు ఒకరికొకరు అపరిచితుల్లా మిగలకూడదనుకుంటే మొదటి నుంచీ అనుబంధాన్ని పెంచి పోషించుకోవాలి. ఉద్యోగాలూ పిల్లలూ పెద్దల బాధ్యతలూ జీవితంలో క్షణం తీరికలేని పరిస్థితి వస్తుంది. అయినా కాసేపు భార్యాభర్తలు మనసువిప్పి మాట్లాడుకుంటే ఒత్తిళ్లన్నీ పరారవుతాయి. జీవితం రొటీన్‌గా ఉంటే ఎవరికీ నచ్చదు. చిన్న చిన్న సరదాలు తుళ్లింతలే బంధంలో ఉత్తేజాన్ని నింపుతాయి. దాంపత్యజీవితం ఆనందంగా గడిపేవారి జోలికి రావడానికి అనారోగ్యాలు కూడా భయపడతాయంటున్నారు పరిశోధకులు. సంతృప్తికరమైన వైవాహిక జీవితం గడిపేవారు దీర్ఘాయుష్మంతులవుతారని, గుండె జబ్బులు వంటివి వచ్చే అవకాశాలు తగ్గుతాయంటున్నారు. ఒకరిపట్ల ఒకరికి జీవితం పట్ల బాధ్యతాయుతంగా ప్రవర్తించేలా చేస్తుందంటున్నారు. మానసికంగా కుంగుబాటుకు లోనయ్యే అవకాశం చాలావరకు తగ్గిపోతుంది. వ్యసనాలు దురలవాట్లు తగ్గుతాయి. కొన్ని అలవాట్లు, పద్ధతులూ కూడా భాగస్వాముల మధ్య ప్రేమపై ప్రభావం చూపుతాయంటోంది ఇటీవల వెలువడిన ఓ అధ్యయనం. ఏడుగంటల నాణ్యమైన నిద్ర ఉంటే మనసుకు తగ్గిన విశ్రాంతి లభించి భావోద్వేగాలను చక్కగా నియంత్రించుకోగలుగుతారట. ఆలస్యంగా నిద్రపోవడం, రోజంతా ఏ విషయంలోనూ ఖచ్చితమైన వేళాపాళా పాటించకపోవడం వంటి అలవాట్లు భార్యాభర్తల జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతాయంటున్నారు. ఈ పద్ధతుల వల్ల భాగస్వాముల్లో మానసిక ఆందోళన ఎక్కువవుతుందంటున్నారు. కలిసి వాకింగ్‌కి వెళ్లడం, వ్యాయామం, యోగాలాంటివి చేసేవాళ్లలో సమస్యలను సానుకూలంగా ఎదుర్కొనే స్వభావం, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతాయంటున్నారు.





ఇంటికి దూరంగా

ఆ కుటుంబానికి దూరమైతే గుండెబరువెక్కుతుంది. ఏ పని తోచదు. ఈ పరిస్థితి ఎప్పుడో ఒకప్పుడు ప్రతివారిలో తొలిచివేస్తుంది. ముఖ్యంగా చదుకునే రోజుల్లో కుటంబానికి దూరంగా హాస్టళ్లలో ఉన ్నప్పుడు ఒక్కొక్కరికి ఒక్కో అనుభూతి. భోజనం చేసే ప్రతిముద్దలో అమ్మ జ్ఞాపకం వస్తుంది. అక్కడికి ఎవరూ పలుకరించడానికి వచ్చినా నాన్నే గుర్తుకు వస్తాడు. ఆదివారం ఎప్పుడు వస్తుందో అని ప్రతిక్షణం ఎదురు చూపే. ఎందుకంటే అమ్మ,నాన్నలను అనుమతించే ఆ ఒక్క రోజే అయితే అప్పుడప్పుడు వారికి వేరే పనుల ఒత్తిడి వలన రాలేకపోవచ్చు. అ సమయంలో కనీసం ఫోన్‌లో ఐనా వారి గొంతు వినిపిస్తుందన్న చిగురాశ. ఒక్కోసారి ఆ భాగ్యం కూడా కలగదు. ఎందుకంటే వారి పనుల్లో పడి అది కూడా మరిచిపోతుంటారు. అలా అని మాపై ప్రేమ లేదని కాదు. కానీ, మాకు మాత్రం బాధగా చిరుకోపంగా ఉంటుంది. ఆ సమయంలో ఎవరూ పలకరించినా కన్నీరు ఉబికి వస్తుంది. వారిని బిగ్గరగా పట్టుకోని ఏడవాలనిపిస్తుంది. కానీ, పరిస్థితులు అర్థం చేసుకుంటే ఆ కోపం మాయమై పోతుంది. మళ్లీ పాఠశాలల్లో తరగతి గదులు, పుస్తకాలు, పరీక్షల పనుల్లో తలమునకలైతే ఇక ఏది గుర్తుకు రాదు. దీనికి ఎప్పుడైనా పండుగలు వస్తే ఆ ఆనందం వేరు. ఎలాగైనా ఇంటికి వెళ్లొచ్చన్న సంబరం వెంటాడుతుంది. చిన్న పండుగలైతే ఇంటికి వెళ్లకుండా హాస్టళ్లలోనే ఉంటూ ఇంట్లో గడిపిన పాతరోజులను జ్ఞాపకం చేసుకుంటూ ఉండిపోవాల్సి వస్తుంది. ఆ సమయంలో కుటుంబాన్ని వదిలి ఇంత దూరంలో ఎలా ఉన్నామా? అని తమపై తమకే జాలి కలుగుతుంది. ఇవన్నీ అధిగమించి ఏకాగ్రతతో చదివితే మంచి మార్కులు వస్తాయన్నా ఆశ ఆ బాధల నుంచి గట్టెక్కిస్తుంది. అమ్మ,నాన్నలకు కూడా మనల్ని విడిచి ఉండాలన్న ఉద్దేశం ఉండదు కానీ, మన పురోగతి, మన శ్రేయస్సును తమ బాధలను పక్కన పెట్టి హాస్టళ్లలో ఉంచుతున్నారు. ఒక్కోసారి హాస్టల్ వార్డెన్‌ను చూస్తే మహాచెడ్డ కోపం వస్తుంది. మమ్ముల్ని కాపలా కాసే రాక్షసుడిగా కనిపిస్తారు. కానీ, ఆ అవసరాలు మనలోని కోపాన్ని దిగమింగి ఒక్కోసారి అతడికి కాకాపట్టాల్సి వస్తుంది. సినిమా చూడా లన్నా, పుస్తకాలు, తినుబండారాలు కోనుగోలు చేయాలన్నా అతడు అనుమతి సంపాదించాలి గదా. అయితే, హాస్టల్ జీవితం నుంచి బయటపడ్డాకా అక్కడి స్నేహితులు ఆటకు పొట్లాటలు, గుర్తుకు వస్తుంటే ఒక కొత్త అనుభూతి కలుగుతుంది.



2019లో ఇవి బెస్ట్ అంటున్న స్టాక్‌బ్రోకర్లు!



ముంబై, జనవరి 12: గత ఏడాది దేశీయ మార్కెట్లకు ఏ మాత్రం కలిసి రాలేదు. మరి ఈ సంవత్సరం మార్కెట్లు ఎలా ఉండబోతున్నాయి. అమెరికా, చైనా వివాదాలు ఒకవైపు, దేశంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు మరోవైపు మార్కెట్లను వెనక్కి నెట్టేస్తున్నాయి. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు ఏ షేర్లను ఎంపిక చేసుకోవాలి? ఎలాంటి రంగాల్లో పెట్టుబడులు పెడితే మంచిది అనే దానిపై దేశంలోని నాలుగో అతిపెద్ద పోర్ట్ ఫోలియో మేనేజర్ ఆస్క్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్లు సంస్థ కొన్ని సూచనలను చేస్తుంది. ప్రస్తుతం ఉన్న మార్కెట్ల స్థితిగతుల కారణంగా రానున్న రోజుల్లో కస్టమర్ల ఆధారిత షేర్ల మీద పెట్టుబడులు పెడితే మంచిదని ఆస్క్ తెలిపింది. దేశంలోనే 4వ అతిపెద్ద పోర్ట్‌ఫోలియో మేనేజర్ అయిన ఆస్క్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ అసెట్స్ విలువ రూ.12,610.6 కోట్లుగా ఉంది. ఈ కంపెనీ అంచనా ప్రకారం కన్జంప్షన్ బిజినెస్, కన్జ్యూమర్ ఫైనాన్షియల్ షేర్లు 2019లో ప్రభావం చూపనున్నాయని, వాటి మీద



పెట్టుబడులు లాభాలను సాధిస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ రంగాలు భవిష్యత్తు మార్కెట్ల స్పందనను అధిగమించి మరీ ప్రాఫిట్ ఎర్నింగ్స్ తీసుకువస్తాయని ఆస్క్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ లిమిటెడ్ భావిస్తుంది. ఈ సంస్థ మార్కెట్‌పై వెల్లడించిన అభిప్రాయలు మరికొన్ని ఉన్నాయి. గ్లోబల్ వృద్ధి గత సంవత్సరం కంటే తగ్గుతుంది. అమెరికా, చైనా వంటి ఆర్థిక వ్యవస్థల్లో కూడా ఆర్థిక వృద్ధి తగ్గవచ్చు. పెద్ద పరిశ్రమలు స్ట్రెస్‌డ్ ఎసెట్స్ మీద పెట్టుబడులు పెట్టడం, ప్రభుత్వం రుణమాఫీలు చేయడం వంటి వాటి వల్ల కేపిటలైజేషన్ వ్యయాల మీద ప్రభావం చూపనుంది. కంపెనీల సామర్థ్య వినియోగం పెరుగుతుంది. క్యాపెక్స్ మీద ఇండియన్ కార్పొరేట్ కంపెనీలు ఎలాంటి పెద్ద నిర్ణయాలు తీసుకోకపోవచ్చు. ఆటో మోబైల్స్ రంగం డిసెంబర్‌లో గడ్డుకాలాన్ని ఎదుర్కొంది. ఇది కొనసాగితే కనుక ఆటో రంగం కోలుకోవడానికి చాలా సమయం తీసుకోవచ్చు. రియల్టీ రంగం ఈ సంవత్సరం అసెట్ మేనేజర్స్ ఛాయిస్ కాబోదు. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, డిబి కార్ప్, హెచ్‌డిఎఫ్‌సి, ఇమామీ, జిఎస్‌కె కన్జ్యూమర్, క్రాంప్టన్ కన్జ్యూమర్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ వంటి కన్జ్యూమర్, కన్జ్యూమర్ ఫైనాన్షియర్స్, స్టాక్స్ 2019లో మంచి లాభాలను సాధిస్తాయని ఆస్క్ కంపెనీ తెలిపింది.

పుణెమార్కెట్‌కు అల్ఫాన్సో మామిడి

జిఐ గుర్తింపును ఉల్లంఘిస్తున్న కర్ణాటక

ముంబయి, జనవరి 12: కర్ణాటక రైతులు అల్ఫాన్సో మామిడిఅని చెప్పి తమ బ్రాండ్‌ను కాపీకొట్టి అమ్మకాలు జరుపుతున్నారని మహారాష్ట్ర రైతులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఆల్ఫాన్సో మామిడికి జియోటాగ్ పరంగా మహారాష్ట్రలో పండించిన వాటికి మాత్రమే ఉందని, ఇపుడు కర్ణాటక రైతులు తమది కూడా అల్ఫాన్సో మామిడి అని విక్రయాలుచేస్తున్నట్లు రైతులు చెపుతున్నారు. అంతేకాకుండా జిఐ ఉల్లంఘన కింద కర్ణాటక రైతు సంఘాలపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నారు. మహారాష్ట్రలోని మామిడిరైతులు ఇప్పటికే న్యాయపరంగా సలహాలుతీసుకుంటున్నారు. ఈతరహా మామిడి పుణె మార్కెట్‌కు వున్నాయి. డజనుకు 1200గా ధరలుసైతం పలుకుతున్నాయి. అల్ఫాన్సో లేదా హాపుస్ మామిడిగా ఎక్కువ మహారాష్ట్రలోని నాలుగుజిల్లాల్లో పండిస్తారు. వీటికి సంబంధించి ఈ రకానికి భౌగోళిక గుర్తింపు కూడా లభించింది. జియోగ్రాఫిక్ ఇండియేషన్ రిజిస్ట్రీ ఈమేరకు గుర్తింపు ఇచ్చింది. భారత కంట్రోలర్ ఆఫ్ జనరల్ పేటెంట్స్, డిజైన్స్, ట్రేడ్‌మార్క్స్‌కు సంబంధించి గుర్తింపు లభించింది. ఇపుడు కర్ణాటక రైతులు తమకకు లభించిన జిఐట్యాగ్‌ను దుర్వినియోగం చేస్తున్నారని, అల్ఫాన్సో పేరిట కర్ణాటకలో పండించిన మామిడిని విక్రయిస్తున్నట్లు చెపుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో పండించిన మామిడికూడా ఇదే తరహాలో ఉన్నాయి. ఇలా మిస్‌లేబుల్‌చేసినవాటికి జిఐ చట్టం 1999 ప్రకారం రూ.50వేల జరిమానా కూడా ఉంటుంది. అంతేకాకుండా మరో ఆరునెలలు జైలుశిక్షనుసైతం విధించే అవకాశం ఉంది. మేధోహక్కుల నిపుణుడు గణేష్ హింగ్‌మైర్ మాట్లాడుతూ జియోట్యాగ్‌ను దుర్వినియోగంచేస్తే చట్టపరంగా కస్టమర్లను మోసంచేసిన నేరం కింద కూడా విచారణ జరుగుతుందని చెపుతున్నారు. ఒకనిర్దిష్టమైన ప్రాంతంలో పండిచే పంటలకు మాత్రమే జియోటాగ్ లభిస్తుంది. ఇవి దేశంలో మరెక్కడా పండవని దీనితో రూఢి అవుతుంది. అంతర్జాతీయ ట్రేడ్‌లో ప్యారిస్ కన్వెన్షన్ ఒప్పందాలప్రకారం చూస్తే పారిశ్రామిక హక్కులను, జియోగ్రాఫికల్ సూచీలను గుర్తింపును మేధోసంపత్తి హక్కుల కింద పరిగణించాలనినిర్ణయించారు. ఇపుడు తాజాగా పుణె మార్కెట్‌కు కర్ణాటక ఇతర దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యవసాయ మార్కెట్‌కు మామిడి వస్తోందని, సీజన్‌కు ముందు హాపుస్ మామిడి చిన్న మొత్తంలో వచ్చేదని, ఇపుడు పుణెమార్కెట్‌కు అల్ఫాన్సో పేరిట కూడా వస్తున్నట్లు వెల్లడించారు. 20 డజన్ల మామిడిని



తాజాగా ఒక కంపెనీ తెచ్చింది. అయితే కర్ణాటక రైతులు మాత్రం కర్ణాటక వెరైటీలను విక్రయించడం ఎంతమాత్రం చట్టాన్ని ఉల్లంఘించినట్లు కాదని, స్థానికక రైతులు కర్ణాటకలో కొన్ని దశాబ్దాలుగా ఈ వెరైటీలను పండిస్తున్నట్లు ఎగుమతిరంగ ప్రముఖులు చెపుతున్నారు.

బులియన్ ధరలు

	12 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

ఒడిదుడుకుల్లో ముగిసిన వారం

ముంబై, జనవరి 12: గడచిన వారం దేశీయ స్టాక్ మార్కెట్లు మొదటి మూడు రోజులూ జోరందుకున్నాయి. అయితే చివరి రెండు రోజుల్లోనూ ట్రేడర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో వెనకడుగు వేశాయి. వెరసి శుక్రవారంతో ముగిసిన గత వారం చివరికి మార్కెట్లు లాభాలతో నిలిచాయి. ప్రామాణిక ఇండెక్స్ సెన్సెక్స్ పలుమార్లు ఊగిసలాటకు లోనైనప్పటికీ 36,000 ఎగువనే ముగిసాయి. సెన్సెక్స్ నికరంగా 315 పాయింట్లు పెరిగి 36010 వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 68పాయింట్లు పెరిగి 10,795వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ దిగ్గజాలలో టాటా మోటార్స్ 5.6శాతం పెరగ్గా, ఐటి బ్లూచిప్ ఇన్ఫోసిస్ 3.5శాతం పెరిగింది. ఇతర కౌంటర్లలో మూడవ త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన



ఇండస్ ఇండ్, టిసిఎస్ రెండు శాతం చొప్పున నీరసించాయి. కాగా, యాక్సిస్ బ్యాంకు 7.5 శాతం పెరిగింది. ఇన్ఫోసిస్ వారాంతాన మార్కెట్లు ముగిశాక ఫలితాలను వెల్లడించింది. నవంబర్‌లో ఐఐపి 0.5శాతం వృద్ధికి పరిమితమైంది. దీంతో సోమవారం ఈ రెండు అంశాలూ మార్కెట్లపై ప్రభావాన్ని చూపనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. మార్కెట్లు లాభాలతో ముగిసినప్పటికీ బిఎస్ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్సులు నామమాత్ర లాభాలతో నిలిచాయి. అయితే కొన్ని కౌంటర్లు లాభాల ర్యాలీ చేశాయి. వాటెక్, హెచ్ఎఫ్‌సిఎల్, లిండే ఇండియా, కేఆర్‌బిఎల్, వక్రంగీ, అదానీ ట్రాన్స్, రెప్కో హోమ్, ఐసిఐసిఐ ప్రూడెన్షియల్, చంబల్, సెంచరీ ప్లై, గోద్రెజ్ ప్రాపర్టీస్, అబాట్, ముత్తూట్, ట్రైడెంట్ 20నుంచి 7శాతం మధ్య పెరిగాయి. అయితే మరోవైపు గృహ ఫైనాన్స్ 24శాతం క్షీణించగా, ఓరియంట్ సిమెంట్, చెన్నై పెట్రో, గుజరాత్ పిపావవ్, లక్ష్మీ విలాస్, జెకె లక్ష్మీ, ఇండిగో, టిఐ పెర్సిస్టెంట్ 11నుంచి 6శాతం మధ్య క్షీణించాయి.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు (13 - 1 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ.5.00		(Retail Price Rs.5.00)
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

పసిడి ధర పెరగొచ్చు..

గోల్డ్‌మన్ శాక్స్ అంచనా

న్యూఢిల్లీ, జనవరి 12: రానున్న కొద్ది రోజుల్లో పసిడి ధర మరింత పెరగొచ్చని గోల్డ్‌మన్ శాక్స్ బ్యాంకు అంచనా వేస్తోంది. సంస్థ అంచనా ప్రకారం మరికొద్ది రోజుల్లో బంగారం ఔన్స్ ధర 1425డాలర్లుగా ఉండొచ్చని అంచనా వేస్తోంది. ఈ స్థాయి ధరలు గత 5 సంవత్సరాల్లో రాలేదని, ఇదే అత్యంత గరిష్టమని గోల్డ్‌మన్ శాక్స్ అంటోంది. సెంట్రల్ బ్యాంకు ఆర్థిక మాంద్యం భయాల వల్ల బంగారం కొనుగోళ్లు జరపడంతో ఇన్వెస్టర్ల నుంచి గోల్డ్ డిమాండ్ అధికమైంది. బంగారం మీద పెట్టుడులు సురక్షితమైని ఇన్వెస్టర్లు భావిస్తుండడమే ధర పెరగడానికి కారణంగా ఎనలిస్టులు భావిస్తున్నారు. గత సంవత్సరం మే నెల నుంచి బులియన్ మార్కెట్లలో పెట్టుబడులు విస్తారంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లు మందగమనంతో ఉండటం, పలుస్టాక్స్ రేటింగ్స్ పడిపోవడం, ముడి చమురు అస్థిరత వంటివి ఇన్వెస్టర్లను గోల్డ్ కొనుగోళ్లకు పరిగొల్పాయి. కామెక్స్ ఇండెక్స్‌లో, ఫ్యూచర్స్‌లో కూడా ఈ శుక్రవారం నాటికి బంగారం ధర పెరిగి ఒక ఔన్స్ 1290.70డాలర్లుగా ఉంది. అమెరికా ఫెడరల్ బ్యాంకు వడ్డీ రేట్లను పెంచకపోవడం, మెటల్ రంగ ంలో మందగమనాలు వంటివి గోల్డ్‌స్టాక్స్ ఊపందుకోవడానికి దోహదపడ్డాయి. బంగారం మీద పెట్టుబడులు మంచిదని హెవెన్ బిడ్ల లాంటివని, తక్కువ నష్టాలు ఉన్న రంగం ప్రస్తుతానికి బులియన్ మార్కెట్లేనని ప్రముఖ బ్రేకరేజ్ సంస్థలు భావిస్తున్నాయి. 2019లో పసిడి, వెండి



వంటి లోహాల మీద ఇన్వెస్ట్‌మెంట్ లాభాలను తీసుకొస్తుందని గోల్డ్‌మన్ శాక్స్ తెలిపింది. దేశీయ మార్కెట్లలో పసిడి ధర 10గ్రాములకు రూ.3283.5గా ఉంది. ఇది రానున్న వారంలో మరింత పెరగొచ్చని ఎనలిస్టులు భావిస్తున్నారు.

ఇది వాట్సాప్ బ్యాడ్ న్యూస్!

న్యూఢిల్లీ, జనవరి 12: ఈ రోజుల్లో వాట్సాప్ అంటే తెలియని వారు ఉండరు. అలాగే వాడని వారు కూడా ఉండరు. కానీ దీనిని అలుసుగా తీసుకొని సైబర్ నేరగాళ్లు మాల్ వైరస్ యాప్‌ని వాట్సాప్ గోల్డ్ పేరుతో షేరు చేసి సైబర్ దాడులకు పాల్పడుతున్నారు. అయితే వాట్సాప్ గోల్డ్ పేరుతో 2016లో ఫేక్ మెసేజీలే వైరల్ కావడం జరిగింది. ఇప్పుడు మళ్లీ వాట్సాప్ గోల్డెన్ యాప్ వైరల్ అవుతుంది అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం ఈ లింక్ క్లిక్ చేస్తే చాలా మీ డేటా మొత్తం ఫేసక్ అవుతుంది అని చెబుతున్నారు. డబ్బు ఉన్నవారి కోసం ఈ యాప్ ముఖ్యంగా రూపొందించబడింది అని వచ్చిన లింక్ ఆపి క్లిక్ చేయండి. ఉచితంగా సేవలు పొందండి. యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి ఇలా ఇన్‌స్టాల్ చేస్తే మీ యాప్ గోల్డ్ కలర్లోకి మారుతింది అని మెసేజ్‌లో ఉంటుంది. అలా సేవలకు ఆశించిన కస్టమరు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారు. కొద్దీసేపు తర్వాత తమ డేటా మొత్తం పోయింది అని లబోదిబో అంటున్నారు. అని కావున అందరు జాగ్రత్తగా ఉందరు అని సైబర్ నిపుణులు అంటున్నారు. నిజానికి ఇది ఒక యాప్ కాదు ఇది ఒక మాల్ వేర్ వైరస్ అని అత్యంత ప్రభాతవంతమైన వైరస్ అని వారు చెప్పుకొచ్చారు. దీని పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలి. అని లేకపోతే భారీగానష్టపోతారు అని



చెబుతున్నారు నిపుణు. ఇలాంటి మెసేజీలు వచ్చినప్పుడు క్లిక్ చేయకుండా డిలీట్ చేయాలి. ఒక్కసారి ఈ వైరస్ మీ ఫోన్‌లో చేరితే మీ వ్యక్తిగా వివరాలు, బ్యాంకింగ్ వివరాలు, ఫోటోలు, క్రెడిట్ కార్డు వివరాలు ఇలా మీ ఫోన్‌లో ఉన్న డేటా అంతా సైబర్ నేరగాల్ల చేతికి వెళ్లిపోతుంది. ఇప్పటికే తమ వాట్సాప్ గోల్డ్ కలర్‌లోకి మారింది అని చాలా మంది సంతోషిస్తున్నారు. అది భయంకరమైన వైరస్ అని అది ఇన్‌స్టాల్ చేసుకుంటే బుక్ అయ్యారు అనే సంగతి గ్రహించుకొనే లోపే జరగరాని నష్టం జరిగిపోతుంది. అందుకే మీకు వాట్సాప్ గోల్డ్ మెసేజ్ వస్తే క్లిక్ చేయకుండా డిలీట్ చేయండి. ఇక మీరు గమనించాల్సిన విషయం ఏమిటి అంటే వాట్సాప్ నుంచి ఏ అప్ డేట్ అయినా సరే నేరునా ప్లే స్టోర్ నుంచి వస్తుంది కానీ ఇలాంటి బయట నుంచి రావు అని గమనించుకోవాలి. ఇక మీ స్మార్ట్‌ఫోన్‌లో యాంటీ వైరస్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఈ విషయాన్ని షేరు చూస్తూ అందరిని హెచ్చరించాల్సిన అవసరము ఉంది. స్మార్ట్‌యుగంలో స్మార్ట్‌గా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోండి అని నిపుణులు చెబుతున్నారు.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	79
డ్రెస్సేడ్	(Dressed)	101
విత్ స్కిన్	(with skin)	146
స్కిన్‌లెస్	(Skinless)	167

కార్డునంబరు లేకుండానే పేమెంట్స్..



న్యూఢిల్లీ, జనవరి 11: మీరు ఆఫీసుకి వెళ్లగానే కంప్యూటర్ ఆన్‌చేస్తారు. ఇంపార్టెంట్ మెయిల్స్ ఉన్నాయేమోనని చెక్ చేస్తారు. ఇంతలో షాపింగ్ వెబ్‌సైట్ నుంచి వచ్చిన మెయిల్ కనిపిస్తుంది. కొత్త వస్తువులకు సంబంధించిన యాడ్ అది. మీరు ఆ యాడ్ క్లిక్ చేస్తారు. ఆ వస్తువు నచ్చేసరికి కొందామని అనుకుంటారు. డబ్బుకట్టేటప్పుడు తికమక అవుతుంటారు. క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ ఎంచుకోవాలా? లేక కార్డుతో పేమెంట్ చేయాలి ఉన్న ఆలోచనలో పడతారు. కార్డు వివరాలు వెబ్‌సైట్‌లో ఎంటర్ చేస్తే సేఫ్ కాదన్న భయం చాలా మందిలో ఉంటుంది. అందుకే ఎక్కువ మంది క్యాష్ ఆన్ డెలివరీ ఎంచుకుంటారు. అయితే కొన్ని వెబ్‌సైట్లు మాత్రం అసలు క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ పెట్టవు. అయితే ఇప్పుడు ఆ భయం అవసరం లేదు. మీరు దర్జాగా కార్డుతో ట్రాన్సాక్షన్స్ చేసుకోవచ్చు. అది కూడా మీ కార్డు నంబర్, సివివి లాంటి వివరాలేవీ చెప్పకుండా ట్రాన్సక్షన్స్ చేసుకోవచ్చు. కార్డు కస్టమర్లలో ఉన్న భయాలను గుర్తించిన రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) క్రెడిట్, డెబిట్‌కార్డుల లావాదేవీల కోసం కొత్త నియమనిబంధనల్ని రూపొందించింది. టోకెనైజేషన్ అనే కొత్త విధానాన్ని తీసుకొస్తుంది. ఇందులో యూజర్ ప్రత్యామ్నాయంగా ఓ యూనిక్ కోడ్ క్రియేట్ చేసుకోవచ్చు. ప్రతీ క్రెడిట్,డెబిట్ కార్డుకు 16 అంకెల కోడ్ వస్తుంది. క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాల వద్ద ఈ యూనిక్ కోడ్ టైప్ చేస్తే సరిపోతుంది. పేమెంట్ పూర్తవుతుంది. ఇక మీరు మీ కార్డు నంబర్, ఎక్స్‌పైరీ డేట్, సివివిఎంటర్ చేయాల్సిన అవసరం లేదు. ఇక మీ కార్డు వివరాలు వెబ్‌సైట్‌లోకి వెళ్తాయన్న భయం కూడా లేదు. కార్డు డేటా స్కిమ్మింగ్, మోసపూరిత లావాదేవీలకు అవకాశం ఉండదు. ఈ టోకెన్లను ఆన్‌లైన్ లావాదేవీలు, యాప్‌లో ట్రాన్సాక్షన్స్, షాపుల్లో ఉండే పిఒఎస్ మెషీన్లు, క్యూఆర్ కోడ్ ట్రాన్సాక్షనసలకు ఉపయోగించుకోవచ్చు. ఆన్‌లైన్ అయినా, ఆఫ్‌లైన్ అయినా మీరు ఏ లావాదేవీలకైనా ఈ టోకెన్ ఉపయోగపడుతుంది. మీరు జెనరేట్ చేసిన టోకెన్ మాత్రమే పేమెంట్ సిస్టమ్లోఓ సేవ్ అవుతుంది తప్ప మీ కార్డు వివరాలకు వచ్చే ప్రమాదమేమీ లేదు. వెబ్‌సైట్లు, యాప్స్, షాపుల దగ్గర మీ కార్డు వివరాలను వెల్లడించనవసరం లేదు. మొదట్లో మీ స్మార్ట్‌ఫోన్, టాబ్లెట్ ద్వారా మీ క్రెడిట్, డెబిట్ కార్డులకు యూనిక్ టోకెన్ జెనరేట్ చేయొచ్చు. ఆ తర్వాత ఇతర డివైజ్‌లకూ ఈ సేవలు అందుతాయి. మీరు క్రెడిట్, డెబిట్ కార్డుల్లో జెనరేట్ చేసే ఈ టోకెన్ల కోసం అదనంగా ఏమీ చెల్లించనక్కర్లేదని ఆర్‌బిఐ స్పష్టంచేసింది. ఇది ఉచిత సేవల కిందకు వస్తుంది. మాస్టర్ కార్డు, వీసా లాంటి కార్డు నెట్‌వర్క్ నుంచి మీకు ఈ టోకెన్లు అందుతాయి. వీటి ద్వారా థర్డ్ పార్టీకి మీ కార్డు వివరాలు తెలుసుకునే అవకాశం ఉండదు.

భారత్ మార్కెట్‌లో విదేశీ ఫండ్ కంపెనీల జోరు!

న్యూఢిల్లీ, జనవరి 12: సాధారణంగా సంవత్సరం చివరిలో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు యాక్టివ్‌గా ఉండకుండా నిశబ్దంగా ఉంటారు. కానీ ఒక పురాతన విశ్వవిద్యాలయం పేరు పెట్టుకున్న ఓ అఫ్‌షోర్ ఫండ్ సంస్థ మాత్రం దేశీయ మార్కెట్లలో కొన్ని షేర్లను విక్రయించి కలకలం రేపుతుందని మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ ఆఫ్‌షోర్ ఫండ్ మేనేజర్ పేజ్ ఇండస్ట్రీస్, మైండ్‌ట్రీ, సుప్రీం ఇండస్ట్రీస్, వీగార్డ్, కేపల్ కిరణ్ క్లోతింగ్ వంటి షేర్లను విక్రయిస్తున్నట్లు ఒక పత్రిక పేర్కొంది. కాగా ఈ షేర్లు గత వారం వరకూ 7నుంచి 9 శాతం పడిపోయినవే కావడం విశేషం. అయితే, ఈ విక్రయాలకు కారణాలు మాత్రం తెలియలేదు. బేరిష్ వ్యూతో వీటిని అమ్ముతున్నారా, లేక స్కీం మెచ్యూరిటీ కోసం సెల్లింగ్ పెట్టారా అన్నది నిర్ధారణ కాలేదని ఆ పత్రిక తెలిపింది. నిన్న, మొన్నటి దాకా పడిపోయిన ఈ షేరును ఆఫ్‌షోర్ ఫండ్ సంస్థ అమ్మడంతో శుక్రవారం నాటి మార్కెట్లలో ఈ షేర్లు పెరిగాయి.

రూ.8260 కోట్లతో ఇన్ఫోసిస్ షేర్ బైబాక్!



న్యూఢిల్లీ, జనవరి 12: ఐటిసేవలరంగంలో రెండో అతిపెద్ద కంపెనీ ఇన్ఫోసిస్ షేర్‌బైబాక్‌ను ప్రకటించింది. రూ.8260 కోట్లవ ఇలువైన షేర్లను బైబాక్ చేస్తామని, వాటాదారులకు ప్రత్యేక డివిడెండ్‌కింద వాటాకు రూ.4చొప్పున అందచేస్తామని ప్రకటించింది. కంపెనీ రూ.13వేల కోట్ల మూలధన కేటాయింపు ప్రణాళికలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. అలాగే కంపెనీ బోర్డు పారిశ్రామికవేత్త కిరణ్‌మజుందార్‌షాను స్వతంత్ర డైరెక్టర్‌గా రెండోసారి ఎంపికచేసింది. ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 2023 మార్చి 22వ తేదీ వరకూ ఆమె కొనసాగుతారు. స్టాక్ ఎక్ఛేంజిలకు ఇచ్చిన నివేదికలో బోర్డు 10,32,50 వేల కోట్ల ఈక్విటీ వాటాలను బైబాక్‌చేస్తామని వెల్లడించింది. మొత్తం మూలధన వాటాల్లో 2.36శాతం ఉంటుందని అంచనా. ఇందుకు రూ.8260 కోట్లు ఖర్చు చేయనున్నది. ఓపెన్ మార్కెట్ రూట్‌లో భారత్ స్టాక్ ఎక్ఛేంజీల నుంచి కొనుగోలు చేస్తుంది. ఒక్కొక్క వాటాధర సుమారు రూ.800కిపైబడి ఉంటుందని అంచనా. అమెరికా డిపాజిటరీ వాటాను చూస్తే వారి వాటాలను తదనుగుణంగా మార్పునకు వీలుంటుందని అంచనా. గత ఏడాది డిసెంబరులో ఇన్ఫోసిస్ తన 13వేల కోట్ల బైబాక్‌ను పూర్తిచేసింది. ఒక్కొక్క వాటాకు రూ.1150 చొప్పున మొత్తం 11.3 కోట్ల ఈక్విటీ వాటాలను వాటాదారుల నుంచి తిరిగి కొనుగోలుచేసింది. కంపెనీ మూడు దశాబ్దాల చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఈ కొనుగోలు చేపట్టింది. సుధాగోపాల కృష్ణన్, రోహన్‌మూర్తి, ఎల్ఐసి వంటిసంస్థలు సైతం ఇందులో పాల్గొన్నాయి. శుక్రవారం త్రైమాసిక ఫలితాలు వెల్లడించిన తర్వాత ఇన్ఫోసిస్ బైబాక్‌కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసింది. సిఎఫ్ఒ, డిప్యూటి సిఎఫ్ఒ, జనరల్ కౌన్సెల్, కంపెనీ సెక్రటరీలతో కూడిన కమిటీని నియమించింది. ఈ బైబాక్ కంపెనీ సభ్యుల ఆమోదం మేరకు ఆధారపడి ఉంటుంది. ఇందుకోసం పోస్టల్ బ్యాలెట్‌ద్వారా ప్రత్యేక తీర్మానం చేయాల్సి ఉంటుంది. అతి తొందరలోనే మొత్తం వివరాలు వెల్లడిస్తామని వెల్లడించింది. అలాగే ప్రత్యేక డివిడెండ్ చెల్లింపులకు 2019 జనవరి 25వ తేదీ రికార్డు తేదీగా నిర్ణయించారు. ప్రత్యేక డివిడెండ్ పంపిణీ పన్ను కింద రూ.2633 కోట్లు చెల్లించింది. కంపెనీ మొత్తం రూ.13వేల కోట్లు పంపిణీచేసింది. ఈనెల 9వ తేదీనాటికి ప్రమోటర్, ప్రమోటర్‌గ్రూప్ వాటాలు 12.82 శాతంగా ఉన్నాయి. భారతీయ ఆర్థికసంస్థలు, బ్యాంకులు, మ్యూచువల్‌ఫండ్స్ వాటాలు 12.88 శాతం వాటాలతో ఉన్నాయి. 52శాతం వాటాలు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు, పోర్టుఫోలియో కంపెనీలు, అమెరికన్ డిపాజిరీ కంపెనీలు, విదేశీయులు, ఒసిబిలు కలిగి ఉంటే 22.21శాతం వాటా భారతపౌరులు, కార్పొరేట్లు, ఇతరులు కలిగి ఉన్నారు.

ఎంఎస్ఎంఇ రంగానికి ప్రమాదబీమా కవరేజి

న్యూఢిల్లీ, జనవరి 12: సార్వత్రిక ఎన్నికలకు ముందు నరేంద్రమోడీప్రభుత్వం అటు వ్యాపారులు, రైతులు, ఎంఎస్ఎంఇ రంగానికి పలు వనరులు చేకూరుస్తూ ఓటుబ్యాంకును పటిష్టంచేసుకుంటున్నది. ఇందులో భాగంగా ఇపుడు కొత్తగా జిఎస్‌టిపరిధిలో రిజిస్టరుచేసుకున్న ఎంఎస్ఎంఇ రంగ పరిశ్రమలు లక్షలాదిగా ఉన్నాయి. వీటన్నింటికీ బీమా సౌకర్యం కల్పించాలని చూస్తోంది. సంస్థలకు ప్రమాదబీమా కవరేజిని ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద కల్పించేందుకు నిర్ణయించింది. అంతేకాకుండా అందుబాటులో తక్కువ ప్రీమియంతోనే ఈ బీమా కల్పించాలని నిర్ణయించింది. బీమా కవరేజి సంస్థ టర్నోవర్‌ను పరిగణనలోకి తీసుకుని గరిష్టంగా రూ.10లక్షల కవరేజి ఉంటుంది. ఈనెలాఖరులోనే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తుందని, బడ్జెట్ సమావేశాలకు ముందుగానే ప్రకటించే అవకాశం ఉందని అధికారవర్గాలు చెపుతున్నాయి.



పిఎంఎస్‌బివై ప్రస్తుతం రెండులక్షల ప్రమాదబీమా కవరేజిని అందుబాటుధరల్లో అందిస్తోంది సాలీనా రూ.12 రూపాయలకే అందిస్తోంది. 18 నుంచి 70 ఏళ్ల వయసువారికి ఈస్కీంను అందుబాటులోకి తెచ్చింది. బ్యాంకు పొదుపుఖాతా ఉన్నవారికి అమలుచేసింది. ఇక ప్రభుత్వం కొనుగోళ్ల విధానంలో కొంత భాగాన్ని మహిళా పారిశ్రామికవేత్తలకుసైతం ఇయర్‌మార్క్ చేసింది. గత ఏడాది ప్రభుత్వం 59 నిమిషాల రుణాలను ప్రకటించింది. కార్మిక చట్టాలను సవరించింది. పర్యావరణ అనుమతులు సడలించింది. కంపెనీ చట్టాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలకు అనుగుణంగా మార్పులు చేసింది. దేశంలో అతిపెద్ద ఉపాధిరంగంగా ఉన్న ఎంఎస్ఎంఇ రంగానికి మరింత మద్దతునిచ్చేందుకు వీలుగా మోడీప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలకు ముందే వ్యూహాలు మారుస్తోంది. మరీముఖ్యంగా బడ్జెట్ సమావేశాలకు ముందుగానే అటు పారిశ్రామికరంగం, రిజర్వేషన్లు, ఉపాధిపరంగా కొత్తకొత్త పథకాలను అమలుచేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఎంఎస్ఎంఇ రంగానికి బీమా సదుపాయాన్ని కల్పించింది.

పసిడిబాండ్లకు బంగారంధర రూ.3214

ముంబయి, జనవరి 12: ప్రభుత్వం మలివిడత పసిడిబాండ్ల స్కీంకోసం గ్రాము బంగారంధర రూ.3214గా నిర్ణయించింది. సోమవారం నుంచి సావరిన్ గోల్డ్‌బాండ్ల వేలాన్ని ప్రకటిస్తున్నది. ఐదో విడత సిరీస్‌గా జనవరి 14-18 మధ్యకాలంలో ఆర్‌బిఐ ఈ బాండ్లను వేలం వేస్తుంది. కేంద్రం, ఆర్‌బిఐలతో చర్చించిన తర్వాత గ్రాముకు రూ.50 డిస్కౌంట్ ఇవ్వాలని నిర్ణయించింది. డిజిటల్ విధానంలో దరఖాస్తులకు ఈ సౌకర్యం వర్తింప చేస్తోంది. ఎక్కువ మంది ఇలాంటి ఇన్వెస్టర్లకు పసిడి బాండ్లధరలు గ్రాముకు 3164గా



నిర్ణయించింది. ఈ బాండ్లను బ్యాంకులద్వారాను, స్టాక్‌హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అధీకృత పోస్టాఫీసులు, స్టాక్‌ఎక్ఛేంజీలు, ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లో వీటిని విక్రయిస్తారు. 2015లో ప్రారంభించిన ఈ బాండ్ల స్కీంకు ఇన్వెస్టర్ల నుంచి స్పందన క్రమేపీ పెరిగింది. బంగారాన్ని పొదుపుపథకాల్లో ఉంచేందుకువీలుగా ఈ స్కీం కింద బాండ్లను ఒక గ్రామునుంచి ఆపై గుణిజాల్లో నిర్ణయిస్తారు. కనీస ఎట్టుబడి ఒక గ్రాము కాగా, గరిష్టంగా 500 గ్రాముల వరకూ పెట్టుబడులుపెట్టే వీలుంటుంది. గరిష్టంగా నాలుగు కిలోల బంగారాన్ని ఒక వ్యక్తి లేదా హిందూ అవిభక్త కుటుంబం 20 కిలోలవరకూ ట్రస్టులు, అదేతరహా సంస్థలు ఒక ఏడాదికాలంలో కొనుగోలు చేసుకునే వీలుంటుంది.

ఒకటి నుంచే డిటిహెచ్ కొత్తధరల విధానం!

న్యూఢిల్లీ, జనవరి 12: టివిఛానళ్లకు ఇపుడు గిరాకీ ఏర్పడింది. టీవి ప్రేక్షకులు ఇకపై ఫిబ్రవరి నుంచి ఎయిర్‌టెల్ డిటిహెచ్, డిష్‌టివి, హాథ్‌వే కంపెనీలు ఛానళ్లకు కొత్త ధరలను ప్రకటించాయి. డిటిహెచ్ ఆపరేటర్లు మొత్తం అందరూ కూడా ఒక్కొక్క ఛానెల్‌కు ఒక్కొక్కధరను నిర్ణయించారు. ట్రాయ్ ఉత్తర్వులతో వినియోగదారులు ఏ ఒక్కగ్రూప్‌ను అయినా ఎంచుకోవచ్చు. తదనుగునంగా చెల్లించాలి. టాటాస్కై, ఎయిర్‌టెల్ బేస్‌ప్యాక్‌లు రూ.99 నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఈనెల 31వ తేదీతో ట్రాయ్ విధించిన గడువు పూర్తవుతోంది. కొత్తచట్టపరమైన విధానంలోకి మారాల్సిందే. ఇప్పటికే కొన్ని సంస్థలు తమ వ్యక్తిగత ధరల విధానాన్ని ప్రకటించాయి. కస్టమర్లకు మరికొంత వ్యవధిని ఇవ్వాలని ట్రాయ్ 2019 జనవరి వరకూ పొడిగించింది. ప్రేక్షకులు తమకు నచ్చిన 100 ఎస్‌డి ఛానళ్లను బేస్‌ప్యాక్‌లో ఎంచుకోవచ్చని వెల్లడించింది. గరిష్టంగా వీటిధర రూ.130వరకకూ వెళుతుంది. ఆపై ప్రతిఛానెల్‌కు సైతం ధరలు చెల్లించాల్సి ఉంటుంది. ఫ్రీటు ఎయిర్‌ఛానెళ్లు, పేఛానెళ్లు, బాంక్వెట్ పేఛానళ్లుగా వర్గీకరించి గరిష్టంగా 150కి మించకూడదన్న నిబంధనలు విధించింది. టాటాస్కై, ఎయిర్టఎల్ బేస్‌ప్యాక్‌లు రూ.99నెలసరి ప్యాకేజీలతో వచ్చాయి. ఇతర అన్ని చానళ్లు వాటివాటి ప్యాకేజీలను వెబ్‌సైట్లలోపెట్టాయి. ప్రస్తుతం టీవీస్క్రీన్‌లపై కూడా స్క్రోలింగ్ ఇస్తున్నాయి. ఇక ఒక్కొక్కఛానెల్ తరహాలో అయితే ప్రీమియం ఛానెళ్ల జీసినిమా, సోని, స్టార్‌ప్లస్, సోనిటెన్, స్టార్‌స్పోర్ట్స్ వంటి వాటికి రూ.20చొప్పున చెల్లించుకవోఆలి. అలాగే ఇక ఫ్రీటు ఎయిర్‌ఛానెళ్ల డిడి, 9ఎక్స్‌ఎం, బి4యు మ్యూజిక్ ఛానెళ్లుకొన్ని ఉన్నాయి. ఒక్కొక్కఛానెల్ ధరతో పాటు టిడిహెచ్‌సంస్థలు, టివిఛానళ్ల బాంక్వెట్స్ ప్యాకేజి అంటే బహుళ ఛానెళ్లప్యాక్‌లను సైతం అందిస్తున్నాయి. ప్రతి కేబుల్



ఆపరేటర్ లేదా డిటిహెచ్ సంస్థ వినియోగదారునికి సమాచారం అందించాలి. ఛానెల్ నెం 999 కింద వినియోగదారునికి సంబంధించిన సమాచారాన్ని ఛానెళ్ల ధరల వివరాలను అందించాలి. కస్టమర్లు ఇష్టమైన ఛానెళ్లను ఒక ప్యాక్‌గా ఎంచుకుని తదనుగుణంగా చెల్లించుకునే సౌకర్యం కూడా ఉంది.


సౌరశక్తిని, ఇంధన వనరులను ప్రోత్సహించాలి

హైదరాబాద్, జనవరి 12: సౌరశక్తిని, సాంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించాలని రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్ నర్సింహన్ సూచించారు. భవనాల అనుమతుల విషయంలో సౌరశక్తి, సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని తప్పనిసరి చేసేలా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు తీసుకోవాలన్నారు. జిహెచ్ఎంసి తరువాత రాష్ట్రంలోని ఇతర మెట్రో పాలిటన్ నగరాలకు ఇదే విధానాన్ని అనుసరించేందుకు మార్గదర్శకులుగా ఉండాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణ ఇంధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని విశ్వేశ్వరావు భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఇంధన పరిరక్షణ అవార్డుల కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా హాజరైన గవర్నర్ ఇంధన పరిరక్షణ, సౌర, సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంలోప్రభుత్వ తదితర వివిధ కేటగిరీల్లోని సంస్థలకు అవార్డులను అందచేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చులు ఇప్పుడు తగ్గాయన్నారు. బహుళ అంతస్తులు, మల్టీ స్టోరీడ్ కాంప్లెక్సుల విషయంలో కనీసం సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉందని, లేకుంటే అనుమతులు ఇవ్వకుండా ఉండడం మంచిదని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఉన్నత స్థాయి సముదాయాలు కూడా సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంధన శక్తిని కాపాడుకునేందుకు, అభివృద్ధి ప్రయోజనాల కోసం సోలార్‌ను ఉపయోగించుకునేలా తీవ్ర చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంలో కూడా రైతులు చిన్న చిన్న సౌర శక్తితో నడిచే మోటారు పంపులను ఏర్పాటు చేసుకునే దిశగా రైతులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో సౌర శక్తిని ప్రారంభించిన మొదటి సంస్థల్లో రాజభవన్ ఒకటని ఆయన వెల్లడించారు. సోలార్ విద్యుత్ విషయంలో రాజ్‌భవన్ ఒక నమూనాగా నిలిచిందని చెప్పారు. విద్యుత్‌చ్ఛక్తి, హైడల్ ఎనర్జీని శాశ్వతంగా కొనసగించ లేమని, సౌరశక్తికి మారిపోయే సమయం ఆసన్నమైందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కారణంగా డబ్బు ఆదా అవుతుందని, దీన్ని ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చుని తెలియచేశారు. విద్యుత్ పరిరక్షణ విషయంలో అత్యంత ముందున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని వ్యాఖ్యానించారు. కాగా ఇంధన సామర్థ్య కార్యక్రమాలను అమలు చేయడం, ఇంధన పరిరక్షణ విషయంలో ప్రభుత్వ భవనాల కేటగిరిలో రాజ్‌భవన్‌కు అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, తెలంగాణ రాష్ట్ర జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

ముంబయి, జనవరి 12: భారత్ విదేశీ కరెన్సీ నిల్వలు ఒక్కసారిగా 2.68 బిలియన్ డాలర్లు పెరిగాయి. జనవరి నాల్గవ తేదీతో ముగిసిన వారంలో దేశం విదేశీ కరెన్సీ నిల్వలు మొత్తం 396.084 బిలియన్ డారల్లుగా నిలిచాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు పెరగడం, బంగారం నిల్వలు గరిష్టంగాపెరగడం వల్లనే నిల్వలుపెరిగాయని అంచనా. మొత్తంగా రిజర్వులు అంతకుముందు వారంలో చూస్తే 116.4 మిలియన్ డాలర్లుపెరిగి 393.404 బిలియన్ డాలర్లకు చేరాయి. ప్రస్తుత వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 2.215 బిలియన్ డాలర్లు పెరిగి 370.292 బిలియన్ డాలర్లకు చేరాయి. అమెరికా డాలర్లపరంగాచూస్తే విదేశ ఈ కరెన్సీ ఆస్తులు అంతే డాలరేతర కరెన్సీల హెచ్చుతగ్గులను అంటే యూరో, పౌండ్, యెన్ వంటి కరెన్సీల మారకం విలువల్లో వచ్చే మార్పులను కరెన్సీ ఆస్తులుగా పరిగణిస్తారు. 2018 ఏప్రిల్‌లో 426.028 బిలియన్ డాలర్లకు చేరినట్లు రికార్డు నమోదయింది. అప్పటినుంచి కొంత క్షీణిస్తూ వచ్చిన కరెన్సీ నిల్వలు మళ్లీ పెరిగాయి. కేంద్ర బ్యాంకు రూపాయి కట్టడికోసం మార్కెట్లలో బ్యాంకుల



ద్వారా డాలర్లను విక్రయించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో మొదటి ఐదునెలల్లోను ఇదే జరిగింది. సుమారు 34 బిలియన్ డాలర్లను విక్రయించి రూపాయి క్షీణతను కట్టడిచేసింది. ఒకదశలో రూపాయి మారకం విలువలు 74కు సైతం పెరగడంతో ఆర్‌బిఐ వెంటనే డాలర్లను విక్రయించింది. ఇక బంగారం నిల్వలను పరిశీలిస్తే 21.689 బిలియన్ డాలర్లకు చేరాయి. 465.5 మిలియన్ డాలర్లుపెరిగి నట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. దశాబ్దకాలం దర్వాత బంగారం నిల్వలు పెరిగినట్లు అంచనా. ఆర్‌బిఐ 8.46 మెట్రిక్ టన్నుల పసిడి నిల్వలను అదనంగా సాధించింది. ప్రస్తుత కేంద్ర బ్యాంకు వద్ద 566.23 టన్నుల బంగారం నిల్వలున్నట్లు అంచనా. అలాగే ఐఎంఎఫ్ వద్ద స్పెషల్ డ్రాయింగ్ హక్కులు 0.1 మిలియన్ డాలర్లు తగ్గి 1.462.6 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే ఐఎంఎఫ్ వద్ద దేశ రిజర్వు స్థాయి 0.1 మిలియన్ డాలర్లు తగ్గి 2.639 బిలియన్ డాలర్లకు చేరింది.

రుణవిముక్తి దారిలో ఎస్సార్ గ్రూప్

ముంబై, జనవరి 12: ఎస్సార్ గ్రూప్ కంపెనీలకు హోల్డింగ్ కంపెనీ అయిన ఎస్ఆర్ గ్లోబల్ తన బ్యాలెన్స్ షీట్‌ను మెరుగుపరుచుకునేందుకు దేశంలోనూ, విదేశాలలోనూ తాను బాకీ పడిన కంపెనీలకు 12వేల కోట్ల మేరకు రుణాలను చెల్లించి వేసింది. ఎస్సార్ స్టీల్ కంపెనీని అప్పుల బాధ నుంచి తొలగించేందుకు నడుంకట్టింది. గత ఆగస్ట్ నెలలో ఎస్ఆర్ గ్లోబల్ ఫండ్ వివిధ కంపెనీలకు 30వేల కోట్లను జమచేసింది. ఇప్పుడు చెల్లించిన ఈ మొత్తం గతంలో చిల్లించిన మొత్తానికి అదనంగా చెల్లించింది అవుతుంది. గత రెండు సంవత్సరాల కాలంలో ఎస్సార్ గ్రూప్ మొత్తంగా 1.30వేల కోట్ల రూపాయలను బాకీలకు జమకట్టింది. ఈ బాకీలు తీర్చడం వలన మొత్తం 80శాతం అప్పులు తీరినట్లు అవుతుంది. ఇప్పుడు ఎస్సార్ గ్లోబల్ ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, స్టాండర్డ్ చార్టెర్డ్ బ్యాంకులకు



6,300కోట్లు చెల్లించింది. ఈ మొత్తం చెల్లించడం వల్ల 31,500 కోట్ల మేరకు ఇది వరకు వున్న కేపిటల్ ఎక్స్పెండీచర్ మొత్తం అందుబాటులోకి వచ్చింది. ఐసిఐసిఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ తదితర భారతీయ బ్యాంకుల కాన్‌సార్టియమ్‌కు మొత్తం రుణాలను చెల్లించే పథకాన్ని పూర్తిచేసింది. ఈ చెల్లింపుల వల్ల ఎస్సార్ గ్లోబల్ కులో కాస్టా ఐరన్ ఒర్ మైనింగ్‌లోనూ, పెల్లట్ ఉత్పత్తి ప్రాజెక్టులోనూ పాల్గొనేందుకు అవకాశం లభించింది. ఇప్పుడు ఎస్సార్ గ్లోబల్‌లో రష్యాకు చెందిన విఐబి మాత్రయే బాకీదారుగా వుంది. గత 3సంవత్సరాల నుంచి ఈ కంపెనీతో ఎస్ఆర్ గ్లోబల్ లావాదేవీలు జరుపుతుంది.

స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్‌ల మంచి మార్జిన్లు..!



ముంబై, జనవరి 12: మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ రంగాలు 2018లో ఇన్వెస్టర్లకు తీవ్ర నష్టాలనే మిగిల్చాయి. అయినప్పటికీ బ్రోకరేజ్ సంస్థల వారు ఈ 2019 సంవత్సరం మాత్రం అవి లాభాలను తీసుకొస్తాయని అంటున్నారు. దీనికి వారు చరిత్రను సాక్ష్యంగా చూపిస్తున్నారు. 2005ఏప్రిల్‌లో బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌కాప్, సెక్టార్లను ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటివరకూ ఈ 13ఏళ్ల చరిత్రను ఒకసారి పరిశీలిస్తే, స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ పడినప్పుడల్లా, ఆ తర్వాత సంవత్సరం అవి రెట్టింపు వేగంతో పైకి ఎగిరాయి. ప్రస్తుతం ఎనలిస్టులు కూడా ఇదే చెబుతున్నారు. 2018 ఈ రెండు రంగాలు నష్టాలపాలైనప్పటికీ, ఈ సంవత్సరంలో అవి కచ్చితంగా పెరుగుతాయని ఆశాభావాన్ని వ్యక్తంచేస్తున్నారు. గత 2013 సంవత్సరంలో స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ రంగాలు పూర్తిగా క్షీణించాయి. ఆ మరుసటి ఏడాది 2014లో ఈ రెండూ పెరిగాయని ఎనలిస్టులు చెబుతున్నారు. 54.7నుంచి 69.2శాతం ర్యాలీచేశాయి. 2014లో బిఎస్ఇ ఇండెక్స్ 29.9శాతం వృద్ధిని సాధించాయి. 2013లో ఈ రెండు రంగాలు దాదాపు 6నుంచి 11.2శాతం క్షీణించాయి. 2012లో స్మాల్, మిడ్‌క్యాప్ రంగాలు గణనీయంగా లాభాలను సాధించాయి. ఈ 13 సంవత్సరాల చరిత్రలో కేవలం 2010,2011 సంవత్సరాలు మాత్రమే వరుసగా సెన్సెక్స్‌ను నిరాశపరిచాయని చెప్పొచ్చు. ఇక 2009లో ఈ సెక్టార్లు దాదాపు 127శాతం వృద్ధిని సాధించాయి. ఇన్వెస్టర్ల సంపదను రెట్టింపు చేశాయి. 2008లో గ్లోబల్ ఆర్థిక సంక్షోభాలు, మార్కెట్లు నెమ్మదించడంతో ఓవరాల్ ఇండెక్స్‌లు నష్టాలనే నమోదు చేశాయి. ఈ చరిత్రను దృష్టిలో పెట్టుకునే ఎనలిస్టులు, ప్రముఖ ఫండ్ మేనేజర్లు ఈ సంవత్సరం స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ రంగాలు ఆకర్షణీయంగా మారొచ్చని అంచనావేస్తున్నారు. 2019 సంవత్సరం తొలి వారంలో ఈ రంగాలు 2 శాతం క్షీణించగా, రానున్న రోజుల్లో ఇవి ఆశాజనకంగా మారుతాయని వారు అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఈ సంవత్సరం మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోలో 40నుంచి 60నిష్పత్తి చొప్పున లార్డ్ క్యాప్ మిడ్ క్యాప్ షేర్లు ఎంపిక చేసుకోవడం ఉత్తతమమని ఎనలిస్టులు సూచిసున్నారు. 50నుంచి 60 శాతం లార్జ్ క్యాప్ షేర్లు, 40శాతం మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లను ఎంచుకోవడం బెస్ట్ ఛాయిస్ అని ప్రముఖ బ్రేకరేజ్

ఎస్‌పి, బిఎస్‌పి అవినీతి కూటమి: యోగి

❑ వచ్చే ఎన్నికల్లో బిజెపికి అధిక స్థానాలు ❑ కాంగ్రెస్ కేవలం కుటుంబ పార్టీ : యుపి సిఎం



లక్నో,జనవరి 12: మహాకూటమి,ఎస్‌పిబిఎస్‌పిల కూటమి ఒక అరాచక వాదుల కూటమి అని రాజకీయ అస్థిరతతో కూడుకున్నదని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. రాన్నున లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి గతం కంటే మెరుగైన స్థానాలు గెలుచుకుం టుందని, మోడీ నాయకత్వం పటిష్టంగాను, సమర్ధ వంతంగా ఉంటుందని ప్రకటించారు. ఎవరైతే ఒకరికి ఒకరు సరిపడదో వారంతా ఇపుడు కూటమిగా ఏర్పడ్డా రని యోగి ఎద్దేవా చేసారు. ఇదొక అవినీత ఇకూటమి అని, అరాచకం, రాజకీయ అస్థిరతతో కూడుకున్న కూటమి అని యోగి విమర్శించారు. సమాజ్‌వాదిపార్టీ, బహుజన్‌సమాజ్‌పార్టీలు సంయుక్తంగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సిద్ధం అయినతరుణంలో యోగి వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టించాయి. బిజెపి రామ్, రోటికి అత్యంత గౌరవం ఇస్తుందని, సమాజంలోని అన్ని సెక్షన్లు సైతం ప్రజల విశ్వాసాలను తమ పార్టీ గౌరవి స్తుందని సిఎం యోగి పేర్కొన్నారు. పార్టీ జాతీయ మండలి సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని దుయ్యబట్టారు. పార్టీ కేవలం కుటుంబ శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని, కులతత్వం, ప్రాంతీయ వాదాన్ని రెచ్చగొట్టి దేశాన్ని 50 ఏళ్లపాటు అస్థిరతకు గురిచేసిందని దుయ్యబట్టారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ఈ పరిస్థితినుంచి దేశాన్ని బైటపడేసిందని, సమాజంలోని అన్ని వర్గాలు సుపరిపాలన అందుకుంటున్నాయని అన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 2014 కంటే ఎక్కువ పనితీరు చూపిస్తుందని, పటిష్టమైన సమర్థవంతమైన ప్రభుత్వాన్ని మోడీ నాయకత్వంలో అందిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేసారు. ఎవరైనా నిజాయితీ వ్యక్తిని అడిగినా వచ్చే ఎన్నికల్లో మళ్లీ మోడీయే వస్తారని చెపుతారని, ఒక గ్రామీణ మహిళ అయినా, రైతు, సైనికుడు, యువజనులు ఎవరిని అడిగినా మోడీయే గెలుస్తారని చెపుతారని అన్నారు. మోడీ ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరిస్తూ ఆదిత్యనాథ్ దేశం ఎంతో గుర్తింపును పొందిందని, అభివృద్ధిపై విశ్వాసం పెరిగిందని జాతీయత, అభివృద్ధి, సుపరిపాలన వంటివాటితో మోడీ ప్రభుత్వం ఎంతో ముందుకు పోతున్నదని పేర్కొన్నారు. గడచిన నాలుగేళ్లలో ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత ఎన్‌డిఎ ప్రభుత్వానిదేనని యోగి పేర్కొన్నారు. అలాగే ఎస్‌పి బిఎస్‌పి కూటమి అవినీతి, అరాచకం, రాజకీయ అస్థిరత్వంతో కూడుకున్నదని అన్నారు.

మురళీధర్‌రావు ప్రపంచానికే ఇష్టమైన జననేతగా అభివర్ణించిన మోడీ!



న్యూఢిల్లీ, జనవరి 12: ఢిల్లీలోని రాంలీలా మైదానంలో శుక్రవారం నిర్వహించిన బీజేపీ జాతీయ మండలి సమావేశాల్లో వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఆ పార్టీ తెలంగాణ నేత మురళీధర్ రావుపై ప్రధాని మోడీ ప్రశంసల వర్షం కురి పించారు. ప్రపంచానికే ఇష్టమైన జననేత (విశ్వ లోకప్రియ జననేత)గా అభివర్ణించారు. మరోవైపు, సమావేశం మొత్తం మోడీ నామస్మరణతో హోరెత్తింది. 'భారత్ మాతాకీ జయ్' నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. సభకు మొత్తం 12వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. మోడీ సర్కారును మళ్లీ తీసుకొచ్చేందుకు సంకల్పం తీసుకోవాలంటూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ.. పార్టీ చీఫ్ అమిత్‌షాను ప్రశంసల్లో ముంచెత్తారు. అమిత్‌షా మాట్లాడుతూ.. వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) తగ్గించి కోట్లాది మంది చిన్న వ్యాపారులను మోడీ ఆదుకున్నారని ప్రశంసించారు. ఈ ఇద్దరి జోడీ అపూర్వమంటూ మురళీధర్ కొనియాడారు. ఇక ఆ తర్వాత మాట్లాడిన మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, సుష్మాస్వరాజ్‌లు కూడా మోడీని పొగడ్తల్లో ముంచెత్తారు. ఇలా.. సమావేశం మొత్తం మీద నామస్మరణకే పరిమితమైంది.

దోశతో ప్రపంచ రికార్డ్ సృష్టించిన చెన్నై చెఫ్‌లు



చెన్నై,జనవరి 12: ప్రపంచంలోనే అత్యంత పొడవైన దోశను తయారు చేశారు చెన్నైలో దీని పొడవు 105 అడుగులు. దీంతో ఇంతకు ముందు ఉన్న రికార్డ్‌ను బద్దలు కొట్టారు. దోశలకు ప్రసిద్ధి చెందిన చెన్నై నగరంలో 105 అడుగుల పొడవైన దోశను వేసి ప్రపంచ రికార్డు సృష్టించారు. నగరంలో ఐఐటీ మద్రాస్ ప్రాంగణంలో శుక్రవారం మధ్యాహ్నం ఈ రికార్డ్ నెలకోల్పారు. ప్రఖ్యాత చెఫ్ వినోద్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో శరవణ భవన్‌కు చెందిన 60 మంది చెఫ్‌లు కలిసి ఈ 105 అడుగుల పొడవైన దోశను తయారు చేశారు. అయితే ఈ రికార్డ్ ఇంతక ముందు ఈ రికార్డు అహ్మదాబాద్‌లోని హోటల్ దసపల్లా పేరిట ఉంది. 2014 లో అక్కడ 54 అడుగుల దోశ రికార్డును చెన్నై చెఫ్‌లు 105 అడుగుల దోశతో బద్దలుకొట్టారు.

30ఏళ్లుగా తేనీరుతో జీవిస్తున్న మహిళ...

కోరియా: టీ అంటే దాదాపుగా ఇష్ట పడేవారు. చల్లటి వాతావరణంలో వేడి వేడిగా టీ తాగితే ఆ మజానే వేరు. అదే టీని బ్రేక్ ఫాస్ట్‌గా, లంచ్‌గా, డిన్నర్‌గా తీసుకోవడం కష్టమే. మరి అలా అతిగా సేవించడం కూడా ఆరోగ్యపరంగా మంచిదికాదు. కానీ ఛత్తీస్‌గడ్ కు చెందిన ఓ మహిళ ఇందుకు పూర్తిగా భిన్నం. ఆమె 30ఏళ్లుగా తీనీరునే ఆహారంగా తీసుకొని జీవిస్తుంది. టీ తప్ప మరే ఇతర ఆహార పానీయాలు తీసుకోదు. అలా అని ఆమె అనారోగ్యంగా లేదు. పూర్తి ఆరోగ్యవం తురాలిగా ఉంది. స్థానికంగా ఆమెను అందరూ ఛాయ్ వాలీ చాచీ అని పిలుస్తుంటారు. ఛత్తీస్ గడ్ రాష్ట్రం కొరియా జిల్లా బరాదియా గ్రామ నికి చెందిన పిల్లైదేవి (44) ... 11ఏళ్ల వయసున్నప్పుడు ఆహారం తీసుకోవడం బంద్ చేసింది. అప్పటి నుంచి తీమాత్రమే తీసుకుంటూ జీవిస్తుంది. ఏదైనా జబ్బు కారణంగా ఆమె అలా చేస్తుందేమోనని కుటుంబ సభ్యులు ఎంతో మంది వైద్యులకు చూపిం చారు. కానీ ఆమె పరిస్థితి చూసిన వైద్యులే ఆశ్చర్యపోయారు. 30ఏళ్లుగా కేవలం టీమాత్రమే తాగుతూ ఎంతో ఆరోగ్యం ఉండటం నిజంగా ఆశ్చర్యకరమైన విషయమే. బరాడియా గ్రామానికి చెందిన పిల్లైదేవి తన 11వ ఏట నుంచి తాగడం మొదలుపెట్టింది. పిల్లైదేవి గురించి ఆమె తండ్రి మాట్లాడుతూ...ఆరో తరగతి చదువుతున్నప్పటి నుంచి తన కూతురు అన్నం తినడం మానేసిం దన్నారు. 'నా కూతురు ఒకసారి జిల్లా స్థాయి టోర్న మెంట్‌లో పాల్గొని ఇంటికి వచ్చింది. వేగంగా అన్నం తిని, మంచినీళ్లు తాగింది. ఆతర్వాత అన్నం తినడం మానేసింది. టీ, బ్రెడ్, బిస్కెట్లు తీసుకుంది. మొదట్లో పాలతో తయారు చేసి న టీలో బిస్కెట్లు, బ్రెడ్ కలుపుకొని తినేది. క్రమంగా అది కూడా మానేసింది. కొద్ది రోజుల తర్వాత ఆమె కేవలం బ్లాక్‌టీ మాత్రమే తాగడం ప్రారంభించింది.ప్రతిరోజు సూర్యాస్తమయం తర్వాత బ్లాక్‌టీ సేవిస్తుంది. ఆహారం ఏమీ తీసుకోకుండా కేవలం టీని మాత్రమే తీసుకోవ డంతో మేం ఆందోళన చెందాం. ఎంతోమంది వైద్యుల దగ్గరికి తీసుకెళ్లి చూపించాం. అన్నీ పరీక్షలు చేసిన వైద్యులు ఆమె ఎటువంటి అనారోగ్యం సమస్యతో బాధపడటం లేదని చెప్పా రని ఆమె తండ్రి రతిరాం చెప్పుకొచ్చారు. ఇలా పలువురు డాక్టర్లకు చూపిం చినా వారు ఇలానే చెప్పేవారు. పిల్లైదేవి పరిస్థితిని చూసి ఆశ్చర్యపోయినట్లు జిల్లా హాస్పిటల్‌లో పనిచేసే వైద్యులు ఎస్‌కె గుప్తా తెలిపారు కేవలం టీమాత్రమే తాగుతూ జీవించి ఉండటం నిజంగా సాధ్యమయ్యే విషయం కాదు. కానీ ఇది ఆశ్చర్యం అని ఆయన పేర్కొన్నారు. ఆమె ఇంట్లో నుంచి చాలా తక్కువసార్లు బయటకు వస్తుందట. రోజు మొత్తం శివనామస్మరణతో గడుపుతోందని ఆమె సోదరుడు చెప్పుకొచ్చాడు.



పుట్టిన బిడ్డకు కాళ్లు విరిగాయి, లివర్ నలిగింది, ఇందుకు కారణం ఎవరో తెలుసా?

రాజస్థాన్, జనవరి 12: రాజస్థాన్‌లో దారుణం చోటు చేసుకుంది. అనుభవం లేని ఇద్దరు వ్యక్తులు మహిళకు డెలివరీ చేయడంతో పుట్టిన బిడ్డకు కాళ్లు విరిగిపోయాయి. అంతేకాదు లివర్ నలిగిపోయింది. మొత్తానికి శరీరం రెండు భాగాలుగా అయ్యింది. ఇంతకంటే దారుణం ఏమిటంటే డెలివరీ చేసే సమయంలో ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి ఉన్నారు. ఇక వివరాల్లోకి వెళితే జైసల్మీర్‌లోని రామ్‌గఢ్‌లో



జనవరి 6న తన భార్య దీక్షకన్వార్ నొప్పులు పడుతుండటంతో హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లాడు భర్త. అక్కడే అమృతలాల్, జున్జార్ సింగ్ అనే ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. మహిళ నొప్పులు పడుతుండటంతో ఆమెకు డెలివరి చేశారు. అయితే వారికి అనుభవం లేకపోవడం వల్ల బిడ్డ ప్రాణాలకే ప్రమాదం జరిగింది. ప్రసవం సమయంలో బిడ్డను బయటకు తీసేందుకు బలం ఎక్కువగా పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో శరీరం రెండు భాగాలుగా విడిపోవడమే కాదు, కాళ్లు విరిగిపోయి లివర్ నలిగిపోవడం జరిగింది. దీంతో అప్పుడే పుట్టిన బిడ్డ లోకం చూకుండానే కానరాని లోకాలకు వెళ్లి పోయాడు.

బిఎస్పీ ,ఎస్పీ కలిసే అవకాశాన్ని బిజెపినే కల్పించింది: అఖిలేష్

లక్నో, జనవరి 12: జమాజ్‌వాదీ పార్టీ, బిఎస్పీలు కలిసే అవకాశాన్ని బిజెపిఏ కల్పిం చిందని ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ అన్నారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి, అఖిలేష్‌లు లక్నోలోని ఓ ఫైవ్ స్టార్ హోటల్‌లో రేపు మీడియా సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావే శానికి ఒకరోజు ముందే పొత్తు వ్యవహారంపై అఖిలేష్ స్పందించారు.తన భార్య డింపుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న కన్నౌజ్‌లో ఓ కార్య క్ర మంలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాది జరిగిన ఉపఎన్నికల్లో బిజెపి మూడు స్థానా ల్లో ఓడిపోయిందని చెప్పారు. ఈ మూడింట్లో ముఖ్యమంత్రి యోగి, ఆయన డిప్యూటి ప్రాతినిధ్యం వహించిన స్థానాలు (లోక్‌సభ) కూడా ఉన్నాయని అన్నారు. ఈ ఊపును ఇలా గే ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఎస్పీ, బీఎస్పీ కలిసే అవ కాశం రాలేదని.. ఈ అవకాశాన్ని బీజేపీనే కల్పించిందని చెప్పారు. బీజేపీ చేస్తున్న కుట్రల వల్ల ఇప్పటికే ఏపీలో టీడీపీ, అసోం గణపరిషత్ పార్టీ, బిహార్‌లో రాష్ట్రీయ లోక్ సమతా పార్టీలు ఎన్డీయే నుంచి బయటకు వచ్చాయని తెలిపారు.గత కొన్ని ఎన్నికల నుంచి వివిధ పార్టీలు ఒక్కటై పోటీ చేయడం జరుగు



తోందని అఖిలేష్ అన్నారు. బీజేపీ ఎంత మందితో ఎన్ని రకాల పొత్తులు పెట్టుకుందో ప్రజలు గుర్తించలేదని చెప్పారు. ప్రాంతీయ పార్టీలకు చెందిన పలువురు నేతలు అండగా ఉండటంతో.. ఇప్ప టికీ తామే బలమైన పార్టీ అని బీజేపీ భావిస్తోందని అన్నారు. అయితే, ఈ పార్టీలన్నీ ఇప్పుడిప్పుడే బీజేపీకి దూరమవుతున్నాయని చెప్పారు.

దేశంలో అసహనం పెరిగింది రాహుల్ గాంధీ...

దుబాయి: త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్ల గెలుపు కంటే మరో ముఖ్యమైన సవాలును ఎదుర్కో బోతున్నట్లు కాంగ్రెస్ ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ తెలిపారు. దుబాయ్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ శనివారం అక్కడ ఐఎంటి దుబాయ్ యూనివర్సిటీ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ...2019 లోక్‌సభ ఎన్నికల్లో మా పార్టీ గెలు పుకంటే మరో ముఖ్యమైన సవాలును ఎదుర్కో బోతున్నామని తెలిపారు. జర్నలిస్టుల మీద కాల్పులు... వేర్వేరు కారణాల పేరు చెప్పి జనాల మీద జరిగే దాడు లను ఆపడమే నా ముందున్న అతిపెద్ద సవాల్ అని పేర్కొన్నారు. మనక్కావాల్సింది ఇలాంటి భారత దేశం కాదు. ఓర్పు అనేది మన సంస్కృతిలో భాగం. కానీ ప్రస్తుత ప్రభుత్వం వల్ల దేశంలో అసహనం పెరిగిపోయిందన్నారు రాహుల్‌గాంధీ. ఒక అంశాన్ని వేర్వేరు కోణాల్లో ఎలా చూడాలనే విషయం భారతదేశమే తనకు నేర్పిందన్నారు. అంతేకాక భారతదేశంలో మెరుగైన ఉపాధి అవ కాశాలు కల్పిస్తే ఇక్కడి వారు విదేశాలకు వెళ్లరన్నారు. విదేశాలకు వెళ్లినవారంతా తిరిగి వస్తారన్నారు.

ఇంట్లోనే నకిలీ యూనివర్సిటీ.. 1,000 మందికి మెడికల్ డిగ్రీల జారీ!



తమిళనాడు, జనవరి 12: సాధారణంగా కొందరు మోసగాళ్లు ప్రింటింగ్ ప్రెస్సులు, టెక్నాలజీ సాయంతో నకిలీ విద్యాసంస్థలు ఏర్పాటు చేసి దొంగ సర్టిఫికేట్లు జారీచేస్తూ ఉంటారు. వీటివల్ల చాలా మంది సామాన్యు లు నష్ట పోతూ ఉంటారు. కానీ తమిళనాడుకు చెందిన ఓ ప్రబుద్ధుడు మాత్రం ఏకంగా నకిలీ విశ్వ విద్యాలయాన్నే ఏర్పాటు చేశాడు. దండిగా నగదు వసూలు చేయడంతో పాటూ వేలాది మంది విద్యార్థులకు సర్టిఫికేట్లు జారీ చేశాడు. చివరకు ఈ వ్యవహారంపై అనుమానం వచ్చిన అధికారులు తనిఖీలు చేయడంతో అసలు విషయం బయట పడింది. తమిళ నాడలోని నాగపట్నంలో సెల్వరాజ్ అనేవ్యక్తి 'నేషనల్ బోర్డ్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్స్' పేరుతో ఇంట్లోనే ఓ యూనివర్సిటీని స్థాపించాడు. ఇదే పేరుతో గత ఏడేళ్లుగా దాదాపు వెయ్యి మందికి పైగా విద్యార్థులకు మెడికల్ డిగ్రీ పట్టాలు జారీ చేశాడు. అయి తే, ఈ వ్యవహారంపై విద్యార్థులతో సైతం అధికారులకు ఎలాంటి అనుమానం రాలేదు. అయితే, ఇటీవల తనిఖీల సందర్భంగా ఈ విశ్వవిద్యాలయం జారీ చేస్తున్న సర్టి ఫికె ట్లపై వైద్యశాఖ ఉన్నతా ధికారులకు అనుమానం వచ్చిం ది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు యూని వర్సిటీ అడ్రెస్‌కు పోయి విస్తు పోయారు. ఎందుకంటే ఓ ఇంటి అడ్రెస్‌తో సెల్వరాజ్ ఈ దొంగ విశ్వవిద్యాలయాన్ని నిర్వ హిస్తు న్నాడు. ఈ నేపథ్యంలో ఆ ఇంటిపై దాడి చేసిన అధికారులు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకు న్నారు. కాగా, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ నకిలీ సర్టిఫికేట్ల వ్యవహారం ఏడేళ్లపాటు నడిచిందని బాధితులు ఆరోపిస్తున్నారు.

గుజరాత్ ఎన్‌కౌంటర్స్‌పై కీలక నివేదిక: 17 ఎన్‌కౌంటర్లలో 3ఫేక్!

గాంధీనగర్,జనవరి 12: గుజరాత్‌లో గో ద్రా అల్లర్లు చెలరేగిన 2002లో సాయుధ బలగాల అడిషనల్ డీజీపీతో పాటు ఇంటలిజెన్స్ డీజీపీగా శ్రీకుమార్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ముస్లింల హత్యలపై సుప్రీం నియమించిన కమిటీలకి ఆయన రెండు నివేదికలు సమర్పించారు. 2002-2006 మధ్య కాలంలో గుజరాత్‌లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లపై సు ప్రీం కోర్టు నియమించిన జస్టిస్ హెచ్‌ఎస్ బేదీ కమిటీ తుది నివేదిక సమర్పించింది. ఉద్దేశపూర్వకంగా కొంతమంది ముస్లిం అతివాదులను ఎన్‌కౌంటర్ల పేరుతో ప్రత్యేకంగా టార్గెట్ చేశారన్న ఆరోపణలను కమిటీ కొట్టిపారేసింది. గుజారాత్‌లో కొంతమంది ముస్లిం అతివాదులను కావాలని టార్గెట్ చేసి ఫేక్ ఎన్‌కౌంటర్స్ చేశారని గుజరాత్ డీజీపీ ఆర్‌బి శ్రీకుమార్ గతంలో ఇచ్చిన నివేదికను బేడి కమిటీ తప్పు పట్టింది. ముస్లింల ఫేక్ ఎన్‌కౌంటర్ల పేరుతో హతమార్చడం వెనుక రాష్ట్ర ప్రభుత్వం ఉందన్న ఆరోపణలను కూడా తిరస్కరించింది. కాగా, గుజరాత్‌లో గోద్రా అల్లర్లు చెలరేగిన 2001లో సాయుధ బలగాల అడిషనల్ డీజీపితోపాటు ఇంటలిజెన్స్ డీజిపిగా శ్రీకుమార్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ముస్లిం హత్యలపై సుప్రీం నియమించిన కమిటీకి ఆయన రెండు నివేదికలు సమర్పించారు. కమిటీ ముందు వ్యక్తిగతంగా హాజరై తన వాంగ్మూలం కూడా వినిపించారు. ముస్లింల హత్యాకాండ వెనుక ప్రభుత్వమే ఉందని, అందుకు తాను సహకరించాని కారణంగా తన పదోన్నతి కూడా కల్పించలేదని ఆ సందర్భంలో శ్రీకుమార్ కమిటీకి తెలిపారు. అయితే తాజా కమిటీ నివేదిక మాత్రం ఆయన వాదనలకు ఎలాంటి ఆధారాలు లేవని తెలిపింది. ఎన్‌కౌంటర్ కేసులకు సంబంధించి ఫిబ్రవరి, 2018లోనే సుప్రీం కోర్టుకు జస్టిస్ బేదీ తుది నివేదిక సమర్పించారు. ఆ నివేదికకు సంబంధించిన ఆర్డర్ కాపీలను పిటిషనర్లకు అందజేయాల్సిందిగా సీజేఐ రంజన్ గోగొయ్ తాజాగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో పిటిషన్ దాఖలు చేసిన జర్న లిస్ట్ బీజీ వర్గెసెతో పాటు గీత రచయిత జావెద్ అక్తర్‌లకు ఆర్డర్ కాపీలు అందజేసినట్లు సమాచారం. గుజరాత్ ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాల్సిందిగా కోరుతూ వీరిద్దరు 2007 లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో న్యాయస్థానం దీనిపై కమిటీ వేయగా అప్పటి నుంచి విచారణ కొనసాగుతూ వస్తోంది.



కదిలే రైలులో బెర్తు ఖాళీగా ఉందా? ఇక ఈజీగా తెలుసుకోవచ్చు

న్యూఢిల్లీ: రైల్వే ప్రయాణికులకు శుభవార్త ఇకపై మీ టికెట్ రిజర్వేషన్ ఇంకా సులభం కానుంది. మరిన్ని బెర్తులు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. అయితే బెర్తుల సంఖ్య పెంచడం కాదు. ఖాళీగా ఉన్న బెర్తుల్ని గుర్తించే కొత్త విధానం అమలులోకి వచ్చేసింది. అదేంటో తెలుసుకోండి.కదులుతున్న రైలులో కూడా ఏఏ బెర్తులు ఖాళీగా ఉన్నాయో తెలుసుకొని, వాటిని ప్రయాణి



కులకు కేటాయించే విధానాన్ని ప్రవేశపెట్టింది భారతీయ రైల్వే. రైల్వే శాఖ కొత్తగా రూపొందించిన హ్యాండ్ హెల్డ్ టర్మినల్‌తో కదిలే రైలులో ఖాళీ బెర్తుల్ని గుర్తించొచ్చు. ఇన్నాళ్లూ ప్రయోగాత్మకంగా పరీక్షించిన హెచ్‌హెచ్‌టి విధానాన్ని ఇప్పుడు పలు రైళ్లలో అమలు చేస్తున్నారు. దీని ద్వారా వెయిట్ లిస్టెడ్, ఆర్‌ఏసీ టికెట్ హోల్డర్లకు బెర్తులు కన్‌ఫామ్ అయ్యే అవకాశాలు పెరిగాయి. ఇప్పటి వరకు ఒక్కసారి చార్ట్ ప్రిపేర్ అయ్యిందంటే మార్చే అవకాశం లేకపోయేది.రైలు ప్రయాణిస్తున్న సమయంలోనే హ్యాండ్ హెల్డ్ టర్మినల్ ద్వారా తనిఖీలు జరిపి ప్రయాణికుల వివరాలు తెలుసుకోవచ్చు. సోర్స్ ఛార్ట్స్, కరెంట్ బుకింగ్ లిస్ట్‌ని జీపీఆర్‌ఎస్ ద్వారా హ్యాండ్ హెల్డ్ టర్మినల్ లో డౌన్‌లోడ్ చేసుకుంటారు. దాంతో పాటు రైలు లోకేషన్స్‌లోని చార్ట్స్ కూడా డౌన్‌లోడ్ చేస్తారు.రైలు బయల్దేరిన తర్వాత ప్రతీ గంటకు క్యాన్సల్డ్ ప్యాసింజర్ల జాబితాను తీసుకుంటారు. హ్యాండ్ హెల్డ్ టర్మినల్‌లో ఏ కోచ్‌లో ప్రయాణించే ప్యాసింజర్ అటెండెన్స్‌ని మార్క్ చేయొచ్చు. ఏదైనా బెర్త్ ఖాళీగా ఉంటే ఆ తర్వాతి స్టేషన్ నుంచి బుకింగ్ చేసుకున్న వారికి బెర్త్ కేటాయిస్తారు. క్లాస్ అప్‌గ్రేడ్, డౌన్‌గ్రేడ్, ఆల్టర్నేట్ బెర్త్ అలాట్‌మెంట్ లాంటి వివరాలు హ్యాండ్ హెల్డ్ టర్మినల్‌లో ఉంటాయి. ఈ కొత్త డివైజ్‌లతో పేపర్ చార్టుల స్థానంలో ఇ-చార్టులుంటాయి.

కొడనాడు ఎస్టేట్ మిస్టరీ: హత్యల వెనక సిఎం పళని స్వామి హస్తం..?


తమిళనాడు, జనవరి 12: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కొడనాడు ఎస్టేట్‌తో సంబంధం ఉన్న పలువురు మృతి చెందిన విషయం సంగతి తెలిసిందే. అయితే ఈ కేసు మిస్టరీని చేధించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఇదే కేసులో నిందితుడిగా ఉన్న సయాన్. తెహల్కా మాజీ ఎడిటర్ మాథ్యూశామూ్యల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు సంచలన విషయాలను వెల్లడించారు. ఈ హత్యలన్నింటి వెనక తమిళనాడు సీఎం పళని స్వామి హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. జయలలిత మృతి తర్వాత కొడనాడ ఎస్టేట్‌పై సందిగ్ధత కొనసాగు తోంది. ఆ సమయంలోనే ఆ ఎస్టేట్ వాచ్ మెన్ మృతి చెందడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఈ కేసుకు సంబంధించి నాడు పోలీసులు జయలలిత మాజీ డ్రైవర్ కనకరాజ్ అరెస్టు అయ్యారు. అనంతరం ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఇక ఇదే కేసుకు సంబంధించి మరో నిందితుడిగా ఉన్న సయాన్ కేరళలో తనకుటుంబంతో కారులో వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన భార్య విష్ణుప్రియ తన ఐదేళ్లకూతురు మృతి చెందారు. తీవ్రంగా గాయ పడిన సయాన్ హాస్పిటల్‌లో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డారు. ఎస్టేట్‌కు సం బంధించి సీసీ కెమెరాలను పరిశీలించే వ్యక్తి కూడా ఉరివేసుకుని మర ణించడంతో కొడనాడులో ఏమి జరుగుతోందనే అనుమానాలు మరింత బలపడ్డాయి.



దళితులు ఎదురు వస్తే స్నానం చేసి బయటకు వస్తున్న సిఎం సోదరుడు: కాంగ్రెస్ లీడర్ ఎ. మంజు సంచలన వ్యాఖ్యలు

బెంగళూరు, జనవరి 12: కర్ణాటక ప్రభుత్వంలో కాం గ్రెస్- జేడీఎస్ పార్టీ నాయకుల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. కర్ణాటక ముఖ్యమంత్రి హెచ్.డి.కుమారస్వామి సోదరుడు, ఆ రాష్ట్ర ప్రజా వనరుల శాఖ మంత్రి హెచ్.డి.రేవణ్ణ దళితులు ఎదురు వస్తే ఇంటికి వెళ్లి స్నానం చేసి బయటకు వస్తారని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎ. మంజు సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి హెచ్.డి, కుమారస్వామి సోదరుడు, ప్రజా పనుల శాఖామంత్రి హెచ్.డి. రేవణ్ణ బయటకు వచ్చే సమయంలో ఎదురుగా ఎవరైనా దళితులు వెళితే ఆయన మళ్లీ ఇంటికి వెళ్లి స్నానం చేసి ప్రత్యేక పూజలు చేసి బయటకు వస్తారని ఆరోపించారు. మంత్రి అని కొంచెం కూడా బాధ్యత రేవణ్ణకు లేదని, ఆయన మూఢ నమ్మకాలు నమ్ముతున్నారని, దళితులను తీవ్ర స్థాయిలో అవమానిస్తున్నారని మాజీ మంత్రి ఎ. మంజు ఆరోపించారు. దళితులను చులకనగా, నీచంగా చూసే రేవణ్ణ వెంట నే వివరణ ఇవ్వాలని ఎ.మంజు డిమాండ్ చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్-జేడీఎస్ పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఉందని, అయితే ఈ సంకీర్ణ ప్రభుత్వం ఉన్నా, లేకున్నా తనకు ఎలాంటి సమస్య లేదని, ఎలాంటి పరిస్థితుల్లో మాజీ ప్రధాని హెచ్.డి. దేవేగౌడ కుటుంబ సభ్యులకు, ముఖ్యమంత్రి హెచ్.డి. కుమార స్వామి కి తన మద్దతు ఉండదని ఎ.మంజు తేల్చి చెప్పారు. భవనాలు నిర్మించినంత మాత్రాన అభివృద్ధి జరిగిపోదని, ప్రజల సమస్యలు పరిష్కరిం చాలని ఎ.మంజు అన్నారు. మంత్రి హెచ్.డి. రేవణ్ణ ఆయన ఇంటి నుంచి డబ్బులు తీసుకువచ్చి భవనాలు నిర్మిస్తున్నారా? అని ఎ.మంజు ప్రశ్నించారు. ఉపముఖ్య మంత్రి డాక్టర్ జీ.పరమేశ్వర్ నుంచి హోం శాఖను వేరు వారికి బదిలి చేసి దళితు లకు ఈ ప్రభుత్వం అన్యాయం చేసిందని ఎ.మంజు ఆరోపించారు. కర్ణా టకలోని కాంగ్రెస్-జేడీఎస్ పార్టీల సంకీర్ణ ప్రభుత్వంలో నిత్యం ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటున్న విషయం తెలిసింది.







Career
విద్య-ఉపాధి-వికాసం

దృఢదీక్ష ఉంటే..ఆటంకాలు విజయాన్ని ఆపలేవు



అవరోధాలు విజయానికి అడ్డంకులు కావుప్రతి మనిషికి తన గమ్య సాధనలో ఎన్నో అవరోధాలు ఎదురవుతాయి. అవరోధాలు అతి సహజం. అవరోధాలు ఎదుర్కోలేని వ్యక్తులు ఎన్నటికీ రాటుదేలలేరు.

చరిత్రని ఒకసారి పరికించి చూస్తే గొప్పవారంతా అవరోధాలను ఎదుర్కొన్నవారే! ప్రస్తుతం మనం ఎక్కి తిరుగుతున్న కారుని కనిపెట్టిన హెన్రీఫోర్ట్ ఎన్నోసార్లు కారు తయారీలో విఫలమయ్యారు. మనుషులు తిరిగే కారుని తయారుచేయాలన్న అతడి ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. ఇంజనీర్లంతా చేతులెత్తేశారు. అయినా అతడు మొండిగా ప్రయత్నాలు చేయసాగాడు. ఆఖరికి 'రోడ్డు మీద కదిలే గది'కి చిహ్నామైన కారుని కనిపెట్టడంలో సక్సెస్ అయ్యాడు. ఆనాడు అతడు కనుక నిరాశతో, నిస్పృహతో ప్రయత్నాలు మానేస్తే, నేడు ఇంత చక్కటి సౌకర్యంతో, సుఖంగా ప్రయాణించే కారు మన ముందు ఉండేది కాదు. అంతే కాదు! మన భారతీయ సినీరంగానికే మకుటం లేని మహారాణి అయిన ఐశ్వర్యరాయ్‌కి తన అందం, అభినయం మీద ప్రబలమైన నమ్మకం. ఆ నమ్మకంతోనే ఆమె మిస్ యూనివర్స్ పోటీలకు వెళ్లి గెలిచింది. అయితే సినిమాలలో నటించాలన్న ఆమె ఆశలకు నీళ్ళు జల్లాయి ఫ్లాపయిన ఆమె సినిమాలు. ఎప్పటికైనా సినీరంగంలో అత్యున్నత స్థానానికి వెళ్ళాలన్న కసితో ఆమె ఎన్నో ప్రయత్నాలు చేసింది. హీరో సల్మాన్‌ఖాన్ చేసిన అవమానాలు భరించింది. తుదకు భారతీయ సినీరంగంలో అత్యున్నత సింహాసనాన్ని అధిష్టించడమే కాక హాలివుడ్‌లో సైతం ప్రముఖ హీరోలతో నటించడానికి అవకాశాలు పొందింది. అదీ సక్సెస్ అంటే! ఎన్నో అవరోధాలు, అవమానాలు దాటి తుదకు సక్సెస్ శిఖరం మీద హుందాగా నిలబడిందామె.

అవరోధాలు అనేవి మనకు శక్తినిఇచ్చి ముందుకు నడిపిస్తాయి. ఉదాహరణకు మీరొక నదిలాంటివారు. గలగల పారే ఆ నదికి అవరోధాలు ఆనకట్టల్లాంటివి. అప్పుడు ఏమవుతుంది? తాత్కాలికంగా ఆనకట్ట ధాటికి నీళ్ళు ఆగినా కొంత కాలం తర్వాత రెట్టించిన వేగంతో ఆనకట్టని దాటి పొంగి పొరలుతాయి. అలాగే అవరోధాల వల్ల మనం మరింత శక్తిని పుంజుకొని విజయం సాధిస్తాం.



కాబట్టి ప్రతి పొరబాటుని ఒక పాఠంగా తీసుకోండి. అందువల్ల మీ గమ్య సాధనలో జాగ్రత్తగా ఉండటం అలవాటవుతుంది. పుల్లయ్య అనే యువకుడికి ఫోటోగ్రఫీ మీద చాలా నమ్మకం. అందువల్ల ఆ ఊర్లో ఫోలో స్టూడియో పెట్టాడు. అందుకోసం యాభైవేలు కెమెరాలకు, ఇతర సామానులకు పెట్టుబడి పెట్టాడు. ఫోటో స్టూడియో స్థాపించి రెండు నెలలవుతున్నా, ఒకరూ అరా తప్ప కష్టమర్లు రాలేదు. దాంతో మరో నాలుగు నెలలకు అతడు దివాళా తీశాడు.

ఆ యాభైవేల రూపాయల ఎక్విట్‌మెంట్ అమ్మేయగా పదివేలు వచ్చాయి. నికరంగా నలభై వేలు నష్టం. ఆ తర్వాత ఏం చేయాలో తోచక చాలా రోజులు తిరిగాడు. తర్వాత పొట్టకూటికోసం కూరగాయల బండి పెట్టాడు. దానిపై వచ్చే లాభం పొట్ట నింపడానికి బొటాబొటిగా సరిపోయేది. అతడు ఇంకొంత కష్టపడి కొద్దిగా వెనకవేయసాగాడు. అలా నాలుగేళ్ళ శ్రమ అనంతరం ఇరవై వేలు సంపాదించాడు. ఆ 20 వేలకు మరో 20 వేలు బ్యాంక్‌లో లోను తీసుకొని తిరిగి ఫోటోస్టూడియో తెరిచాడు. ఈసారి తను మొదట చేసిన తప్పులు ఎక్కడ చేశాడో ఆత్మవిమర్శ చేసుకొని మరికొద్ది మార్పులు చేశాడు. ఫోటో స్టూడియోలు ఎక్కువ లేనిచోట స్టూడియో తెరిచాడు. తను పర్సనల్‌గా ఇంటికి వచ్చి ఫంక్షన్స్ ఫోటోలు కూడా తీస్తానని, స్కూళ్ళకు, కాలేజీలకు, దుకాణాలకు, మ్యారేజి హాళ్ళకు విజిటింగ్ కార్డులు పంచాడు. అలా ప్రతి కోణంలోనూ జాగ్రత్తలు తీసుకున్నాడు. ఇప్పుడు సిటీలో ఉన్న ఫోటో స్టూడియోల్లోకెల్లా బిజీ స్టూడియో అయింది. అలా కూరగాయలు అమ్ముకునే అతడు ఐదు సంవత్సరాలలో ఐదు లక్షలు వెనకేశాడు.

ఇదంతా ఎలా జరిగింది? మొదటిసారి పరాజయం పొందటం వల్ల రెండోసారి పొరబాట్లు చేయలేదు. కాబట్టి ఒకోసారి పరాజయాలే మనకు మలి ప్రయత్నంలో విజయానికి మెట్లలా ఉపయోగపడతాయి.

తెలివైనవాడు ఎప్పుడూ తనకెదురైన ప్రతి అపజయం నుండి పాఠాలు నేర్చుకుంటాడు. ఆ అపజయాన్ని తిరిగి తన విజయంగా మార్చుకుంటాడు. ఈ విషయంలో చెప్పుకోదగ్గ వ్యక్తి అబ్రహం లింకన్. అతడు రాజకీయాల్లోకి రావాలని రెండుసార్లు సెనేట్‌కి ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయాడు. ఆఖరికి సర్వ ప్రయత్నాలు కూడదీసుకొని అంతకు ముందు తప్పు ఎక్కడ జరిగిందో విశ్లేషించి తిరిగి ఎన్నికల్లో నిలబడ్డాడు. దాని ఫలితమే అతడు అమెరికా సామ్రాజ్యానికి అధ్యక్షుడు కావడం.

అపజయం కలిగినప్పుడు మనం చేయాల్సిన పనులు

1. అసలు అపజయం ఎక్కడ కలిగింది? (ఉదాహరణకు ఫోటోగ్రఫీలో డబ్బులు పోయాయి.)
2. దానికి కారణాలు ఏమిటి? (మార్కెట్‌ని సరిగ్గా అంచనా వేయకపోవడం, అనుభవం లేకపోవడం)
3. వాటిని ఎలా నివారించాలి? (ప్రస్తుతం జరిగిన నష్టం నుండి ఎలాగో బయటపడి, కొన్నాళ్ళ తర్వాత డబ్బు సమకూర్చుకొని మార్కెట్‌ని అంచనా వేసి, వ్యూహాన్ని మార్చి మొదలుపెట్టడం).

కాబట్టి ప్రతి అపజయాన్ని ఒక పాఠంగా తీసుకొని తిరిగి ప్రయత్నించినప్పుడే మనం విజయం సాధించగలం.

పాఠకులకుసూచన :
ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.
చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.
Email: vaarthacareer@gmail.co

సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎలా?

సమాయానికి ఉన్న విలువ ఏమిటి? మీ సమయాన్ని మీరు ఎంత గొప్పగా, ఎంత ఎఫెక్ట్‌వ్‌గా ఉపయోగించుకునే వీలుంది? మీకున్న సమయాన్ని బట్టి.. మీజీవిత లక్ష్యాన్ని, మీ జీవిత లక్ష్యాన్ని బట్టి మీకున్న సమయాన్ని బ్యాలెన్స్ చేసుకోవడం ఎలా? గోల్ సెట్టింగ్, పర్సనల్ ప్లానింగ్,



సంక్షిష్టమైన సందర్భాలలో పథకం ప్రకారం టైమ్ మేనేజ్‌మెంట్ చేయడం ఎలా? వెయిట్ చేసే సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి? ప్రయాణాలలో కూడా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి? ప్రయాణాలలో కూడా సమయాన్ని సద్వినియోగం చేసుకోవటంలో మెళకువ లేమిటో?ఫాస్ట్‌రీడింగ్ ద్వారా సమయాన్ని సేవ్ చేసుకోవటం ఎలా? వృథాగా సమయాన్ని గడపకుండా ఎలా జాగ్రత్తపడాలి?జీవితమనే పరుగు పందేంలో అందరికన్నా ముందుండాలన్న తపన ఉన్నవారే.. ఓ గుర్తింపు తెచ్చుకోగల్గుతారు. ఇంతమందితో పోటీపడి నెంబర్‌వన్‌గా ఉండగలమా అన్న సందేహంతో కనీసం ప్రయత్నం కూడా చేయనివారు. బావిలో కప్పల్లా" అలానే ఉండిపోతారు ఎదుగూ బొదుగూ లేకుండా.. జీవితమంటే అదొకరణరంగం. ప్రతిక్షణం శతృవుల్ని ఛేదించుకుంటూ ముందడుగు వేయటమే రణనీతి. అలానే జీవితంలో అందర్నీ దాటుకుంటూ ముందడుగు వేసి నంబర్‌వన్‌గా నిలవటమే జీవితపరమావధి కావాలి. టైం మేనేజ్‌మెంట్‌కు కొన్ని సూచనలు నాకు టైంలేదు. అని ఎవరైనా అంటే.. వారికి సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం ఏమాత్రం తెలియదని, టైం మేనేజ్‌మెంట్ వారికసలు తెలియదని మనం గ్రహించాలి. చర్చిల్ రాజకీయ నాయకునిగా రాణిస్తూనే ఎన్నో గ్రంథాలు వ్రాశారు. ఎన్నో పెయింటింగ్స్ వేసేవారు. టైంతో పరుగెత్తగల సమర్థత ఉన్న వారిలో చరిత్రలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకో గలితారు. కేవలం తన రైలు ప్రయాణం సమయంలోనే ఓ అపురూప గ్రంథాన్నివ్రాశారు. మైకేల్ గిల్బర్ట్ అన్న న్యాయవాది ఆయనకు ఆ సమయాన్ని కూడా వృధా చేయటం ఇష్టం ఉండదు. చాలామంది ప్రముఖులు తమ ప్రయాణ సమయంలో కూడా ఫైల్స్ తిరగవేయటం, మంచి పుస్తకాలు చదువుకోవటం, భవిష్యత్ గురించి ఆలోచించడం చేస్తారే తప్ప ఆ సమయాన్ని కూడా వృధా చేయరు. మీకు మీరు..24 గంటల కాలంలో ఎంతకాలం పనిచేస్తున్నారో.. ఎంత కాలాన్ని ఏఏ వ్యాపకాలకు ఉపయోగిస్తున్నారో.. ఓ రెండు నెలలు డైరీ ఖచ్చితంగా నిమిషాలతో సహా వ్రాసుకోండి. రెండు నెలల తర్వాత..120 రోజుల్లో అంటే 2680 గంటల్లో.. ఏఏ పనికి ఎన్ని గంటలు ఉపయోగించాలో మొత్తం కూడండి. సగటున లెక్కిస్తే.. యావరేజిన 10 గంటలు మీరు మీ జీవన ప్రగతికోసం కష్టపడు తుంటే.. ఆ సమయాన్నిపెంచుకుని 12,14,16 గంటలు చేసే ప్రయ త్నం చేయండి. అంతకు తక్కువ కాలాన్ని మీ జీవితం కోసం మీరు వినియోగించుకుంటే టైం మేనేజ్‌మెంట్ సూత్రాలు తప్పక నేర్చుకుని ఆచరణలో పెట్టండి. ఒకరోజుకు ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకూ గంట గలటకూ ఏం చేయాలో ప్లాన్ చేసుకునే ప్రయత్నం చేస్తే.. మీకు మీరే విస్తుపోతారు. అయ్యో రోజులో నేనింత తక్కువ కాలాన్ని వినియోగించు కుంటున్నానా అని దుఃఖపడతారు. కావాలంటే ప్రయత్నించి చూడడి. ఏ రోజు కారోజు మీరు చేయవలసిన పనుల్లో మోస్ట్ ఇంపార్టెంట్, మోస్ట్ అర్జంట్, నార్మల్ ఇంపార్టెంట్, నార్మల్ అర్జంట్, ఇంపార్టెంట్ కానివి, అర్జంట్ కానివి, ఇలా మూడు రకాలు ఉంటాయి. వీటిని క్రమ పద్ధతిలో విభజన చేసి ముందుగా మోస్ట్ అర్జంట్, మోస్ట్ఇంపార్టెంట్, పనులు ఆపైన నార్మల్ అర్జెంట్, నార్మల్ ఇంపార్టెంట్ పనులు చేయాలి. ఇంపార్టెంట కానివి, అర్జంట్‌నివి.. అయిన పనుల్ని ఎంత వీలయితే అంత వాయిదా వేశారంటే.. రోజులో మీకు టైం చాలా ఉంటుంది. ఈ టైంను మరిన్ని పనులు చేయటానికి, చేసేపనుల్ని మరింత క్వాలిటీతో చేయటానికి ప్రయత్నించండి. టైమ్‌ను మీరు హండ్రెడ్ పర్సెంట్ సద్వినియోగపరచుకోవాలంటే.. ముందుగా మీరంటూ ఓ గోల్ సెట్ చేసుకోవాలి. కనీసం ఈ సారి పరీక్షలలో అయినా తొలి పది ర్యాంకులలో ఒకటి నాది కావాలి.. అని విద్యార్థి గోల్ సెట్ చేసుకోవాలి. ఈ సంవత్సరం ఒక చోటి టర్నోవర్ చేయగలిగా, నెక్స్ ఇయర్ ఒకటిన్నర కోటి టర్నోవర్ చేయగలిగా, నెక్స్ ఇయర్ ఒకటిన్నర కోటి టర్నోవర్ చేయగలిగా, అని ఓ వ్యాపారి గోల్‌సెట్ చేసుకోవాలి. మీదైన రంగంలో మిమ్మల్ని ముమ్ముందుకు నడిపించే విధంగా ముందుగా ఓ గోల్‌సెట్ చేసుకోండి. నవశకానికి నాందీ పలుకుతూ యువశంఖారావాన్ని మ్రోగించ తలచిన యువతీ యువకులందరికీ మిమ్మల్ని అందలమెక్కించే అంశాలే.. ఆకాశ వీధిలో కోట్లాది తారకల నడుమ వెలుగులు విరజిమ్మే చంద మామలా.. జీవితంలో మీరు కోటిమందిలో ఒక్కరుగా నిలిచేందుకు మీకు ఉపకరించే ఉపాయాలే.

ఇంటర్న్ షిప్‌కు సన్నద్ధంకండిలా..



డిగ్రీ చేతికొచ్చిన ప్రతి విద్యార్థి ఇంటర్ న్షిప్‌లను వెతుకుతున్నారంటే అతిశయోక్తి కాదేమో. ఎందుకంటే దీనివల్ల ఉద్యోగావకాశాలు మెరుగుపడుతున్నాయికాబట్టి. ఇంజినీరింగ్ విద్యర్థులకయితే ఇది తప్పనిసరి అనే నిబంధన కూడా ఉంది. ఇంటర్ న్షిప్ విద్యార్థులు సర్టిఫికెట్లకు అదనపు అర్హతగా నిలిచి,కొన్నిసార్లు ఉద్యోగం ఖాయమయ్యే అవకాశాలుండటంతో దీనివైపు ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. అయితే ఇది చేయడానికి ఎంచుకునే కంపెనీల విషయంలో విద్యార్థులు కొంచెం అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఇంటర్ న్షిప్‌లో తాము పుస్తకాల నుంచి నేర్చుకున్న విషయాలు ప్రత్యక్షంగా వాస్తవ పరిస్థితులకు ఎలా అన్వయించాలో తెలియజేస్తుంది. కొన్ని కోర్సులకు ఇది తప్పనిసరిచేయడానికి కారణంకూడా ఇదే. ఈ ఇంటర్ న్షిప్ చేసే సమయంలో వారివారి సమర్థతను, నైపుణ్యాలను బట్టిఆసంస్థలే వీరికి ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఎక్కువ సంస్థలు ఇంటర్ న్షిప్ లకు ఆహ్వానించి తమసంస్థకు కావల్సిన నైపుణ్యాలు గల అభ్యర్థులను ఎంచుకుంటున్నాయి. దీనివల్ల వారికి శ్రమ, డబ్బు రెండు కలిసొస్తాయని భావిస్తున్నాయి. అయితే కొన్ని సంస్థలలో ఇంటర్ న్షిప్‌ల కోసం విద్యార్థులే కొంత చెల్లించాల్సి వస్తుంది. దీనివల్ల కొంతమంది వెనకడుగు వేసే ప్రమాదముంది. దీనిని అధికమించడానికి విద్యార్థులు ఉచితంగ ఇంటర్న్‌షిప్‌లకు ఆహ్వానించే కంపెనీలు, స్టైఫండ్ ఇచ్చి ఇంటర్న్‌షిప్‌లకు అవకాశమిచ్చే కంపెనీలు చాలానే ఉన్నాయి. దీనికోసం చేయాల్సిందల్లా విద్యార్థులు దీనపై పూర్తి అవగాహను ఏర్పరచుకోవాలి. దానికోసం

1 ఇంటరె న్టెట్‌లో



వీటికోసమే ఉన్న వెబ్‌సైట్లను పరిశీలించి, నచ్చిన వాటికి దరఖాస్తు చేసుకోవచ్చు.

2. ప్రతీసంస్థకు అధికారికంగా ఉన్న వెబ్‌సైట్ ఉంటుంది. దాని సహా యంతో ఆ సంస్థకు మీ అబీ.ఛ్టాన్ని తెలియజేస్తూ మెయిల్ చేసికూడా ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.

3. స్నేహితులు, సీనియర్లు పని చేస్తున్న కంపె నీ లలో వాళ్ల రెఫరెన్స్‌ను కోరుకోవచ్చు. దీనద్వారా కూడా ఇంటర్న్‌షిప్‌లో చేరే అవకాశం ఉంటుంది.


4. ఆన్‌లైన్‌లో కూడా వెబ్‌సైట్లలో చూసి దరఖాస్తు చేసుకోవచ్చు.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌ల విధులు

మార్కెటింగ్‌పై ప్రభావం చూపే అంశాలన్నీ ప్రజలకి తెలియజేసేవారు.

సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం మీదే సమస్త ప్రపంచ లావాదేవీలు సాగుతుం టాయి. అలా అందించడానికైనా దాదాపు అన్ని సంస్థల్లోనూ అందరికి ఒక బంధువు అందుబాటులో ఉంటారు. వారే ప్రజాసంబందబాంధవ్యాల అధికారి. మల్టీనేషనల్ కంపెనీలైనా.. మనదేశంలోని సంస్థలైనా కస్టమర్లతో కనెక్ట్ కావడానికి వీరు సాయం చేస్తారు. వస్తువులు, సేవలు.. సంస్థల కార్యకలాపాలు ఏమైనా ప్రజల్లో బలమైన ప్రభావాన్ని కలిగిస్తారు. పాలసీ నిర్ణయాలను. ఉత్పత్తుల వివరాలను ఎప్పటికప్పుడు జనానికి తెలియజేసి సంస్థలకు అదనపు గుడ్‌విల్‌ను ఈ ఆధికారులు జోడిస్తారు. ఫలానా సంస్థలో మేనేజింగ్ డైరెక్టర్‌గా ఫలానా వారు ఎంపికయ్యారు . ఈ మెబైల్ సంస్థ కొత్త వెర్షన్ ఫోన్‌ను మార్కెట్‌లోకి తీసుకురానుంది.ఆ సంస్థ నుంచి కొత్త ఉత్పత్తి రానుంది. నిజానికి ఇవన్నీ ఆయా సంస్థల అంతర్గత విషయాలు. సంస్థల పనితీరు. మార్కెటింగ్‌పై ప్రభావం చూపే ఈ అంశాలన్నీ ప్రజలందరికీ ఎలా తెలుస్తున్నాయి. దీనికి సమాధానం-పబ్లిక్ రిలేషన్స్ విభాగం. వాటిలో విధులు నిర్వహించేవారు ప్రజాసంబంధ అధికారులు (పిఆర్‌ఒలు) వ్యాపార సంస్థ, లాభాపేక్ష లేని సంస్థ ఏదైని తమ కార్యకలాపాలు ప్రజల దృష్టిలో పడేలా చేయడానికి వీరు ఉపయో గపడతారు. అడ్వర్టైజింగ్ , మార్కె టింగ్‌లు సంస్థ తయారు చేసిన వస్తువునో, సేవలనో ఖరీదు చేసేలా చేసి ఆదాయాన్ని సమకు ఆరుస్తాయి. పబ్లిక్ రిలేషన్స్ మాత్రం కళ్లకు కనిపించని విలువను సంస్థలకు అందిస్తాయి.

తమ వినియో గదారులు. వాటా దారులు, భాగస్వాములు, ఉద్యోగులు మొదలైనవారి సంస్థకు సంబం ధించిన



ఉదాహరణకు సంస్థ నాయకత్వం , తీసుకునే నిర్ణయాలు, అందిచబోయే ఉత్పత్తులు మొదలైన అంశాలన్నింటి పై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తారు. మొత్తంగా సంస్థకు సంబంధించిన గుడ్ విల్‌కు కారణమవుతారు. మనదేశంలో పిఆర్ వ్యవస్థకు తగ రెండు దశాబ్దాలుగా గుర్తింపు పెరిగింది. కాలక్రమేణా ఆదరణను పెంచుకుంటోంది. దీనిలో ఎక్కవ పోటీ ఉండటంతోపాటు కెరియర్‌పరంగా మంచి ఎదుగుదల ఉంటుంది. అన్ని పరిశ్రమల్లోనూ ఈ రంగంలో గిరాకీకి తగ్గట్టుగా నిపుణుల/ అందుబాటులో లేరు. దీంతో కొత్తగా వచ్చేవారికి మంచి అవకాశాలున్నాయి. సంబంధిత నైపుణ్యాలను పెంచుకోవటానికి శిక్షణనిచ్చే ఎన్నో సంస్థలుఅందుబాటులో ఉన్నాయి.

పిఆర్‌ఒలు తమ సంస్థ బ్రాండ్ ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలియజేయగలగాలి. ప్రజలను ఒప్పించగలిగేలా చేయాలంటే అందుకు తగిన నైపుణ్యాలు తప్పకుండా ఉండాలి.అలాంటి నైపుణ్యాలున్నవారు ఈ రంగానికి సరిపోతారు.

పక్కా వ్యూహాలతో రెచ్చిపోతున్న స్నాచర్లు

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: దేశంలోనే అగ్రగామి పోలీసు విభాగంగా వున్న తెలంగాణ పోలీసు శాఖను స్నాచర్లు సవాల్ విసిరేస్థాయికి ఎదిగారు. ఇక్కడి నేరగాళ్లతో మిలాఖత్ అవుతున్న ఇతర ప్రాంతాల చోరులు పక్కా వ్యూహాలతో స్నాచింగ్‌లకు పాల్పడుతూ ఓవైపు ఆయా ప్రాంతాల ప్రజలను హడలెత్తిస్తుండగా మరోవైపు పోలీసులకు చుక్కలు చూపుతున్నారు. స్నాచర్లలో ఎక్కువగా జులాయిలు, పాతనేరగాళ్లే ఎక్కువగా వుండగా విద్యార్థులు కూడా పెద్ద సంఖ్య లో వుండడం గమనార్హం. స్నాచర్లు పోలీసులను ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్న తీరు గమనిస్తుంటే సింహాన్ని చిట్టెలుకలు సవాల్ చేస్తున్నట్లుగా వుందని నిపు ణులు అంటున్నారు. తెలంగాణలో అన్ని రకాల నేరాలు ఐదు శాతం తగ్గాయని ఓవైపు పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొం డ పరిధుల్లో పది శాతానికి పైగా నేరాలు తగ్గాయని ఆ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో ఆయా ప్రాంతాల ప్రజలకు నిత్యం సమస్యగా మారిన స్నాచింగ్ లు కూడా తగ్గాయని ఆ గణాంకాల్లో వున్నాయి. ఈ గణాంకాల వివరాలు ఎలావున్నా శివార్లలోని ఎల్‌బి నగర్ పరిధిలో పక్షం రోజుల క్రితం 15 గంటల వ్యవ ధిలో జరిగిన 11 స్నాచింగ్ ఘటనలు పోలీసులకు పెద్ద గణపాఠం చెప్పడంతో పాటు నేరగాళ్లు ఎంత తెలివి మీరారన్నది తేటతెల్లం చేసింది. ఇదే సమయంలో స్థానిక నేరగాళ్లతో మిలాఖత్ అవుతున్న ఇతర ప్రాంతాల నేరగాళ్లు ఇక్కడ కొద్దిరోజుల పాటు మకాం వేసి తాము అనుకున్నది సాధించిన తరువాత తాపీగా వె ళుతున్నారు. నేరగాళ్లంతా దర్జాగా విమానాల్లో రాకపోకలు సాగించడం, ఇక్కడ నేరాలు చేసేందుకు అద్దె వాహనాలను వాడడం గమనార్హం. తాజాగా జరిగిన 11 స్నాచింగ్‌ల వివరాలను పరిశీలిస్తే హైదరాబాద్‌కు చెందిన చింతమల్ల ప్రణీత్, నోయిడాకు చెందిన మోను, చోకా అనే నేరగాళ్లతో చాలా కాలంగా దోస్తీ చేస్తూ అ టు నోయిడాలో ఇటు హైదరాబాద్‌లో నేరాలు చేయసాగాడు. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, నోయిడాలో అనేక నేరాలు చేసిన ప్రణీత్ ఈసారి తెలివిగా తన అన చరులు మోను, చోకాలను హైదరాబాద్‌కు తీసుకువచ్చి వారిచేత అద్దె వాహనంపై స్నాచింగ్‌లు చేయించాడు. నగరంలో తనపై నేర చరిత్ర వుండడం, తన ఫోటో లు పోలీసుల వద్ద వుండడంతో తాను రంగంలో దిగకుండా ఇక్కడ ఎలాంటి రికార్డు లేని మోను, చోకాల చేత ప్రణీత్ తెలివిగా నేరాలు చేయించాడు. వీరిద్దరు ప్రణీత్ చెప్పినట్లే అద్దె వాహనాన్ని వాడి స్నాచింగ్‌లకు పాల్పడినా పలుచోట్ల సిసి కెమెరాలకు చిక్కడంతో ఫోటోలు వెలుగు చూశాయి. హెల్మెట్లు, టోపీలు వాడి నా కూడా కొన్ని కెమెరాలలో వీరి ఫోటోలు అస్పష్టంగా కనిపించాయి. ఇక స్నాచింగ్‌ల తరువాత అద్దె వాహనాన్ని పాతబస్తీలోని భవానినగర్‌లో పడవేసిన వీరిద్ద రు అనంతరం ప్రణీత్ అంతకు ముందే సిద్ధం చేసిన లాడ్జిలలో మకాం వేశారు. ఇక స్నాచర్ల కోసం వేట ప్రారంభించిన హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు సిసి కెమెరాలలో లభించిన అస్పష్టమైన ఫోటోల సహాయంతో ముందుకు వెళ్లారు. తమ వద్ద వున్న టెక్నాలజి సహాయంతో ఈ ఫోటోలను కొంత క్లారిటీగా వచ్చేలా చేశారు. అనంతరం ఈ ఫోటోలను తమ వద్ద వున్న నిందితుల ఫోటలతో పోల్చిచూడగా సరిపోలేదు. దీంతో స్నాచర్లు ఉత్తరాది నేరగాళ్లుగా నిర్ధారణకు వచ్చి వాట్సాప్, పోలీసు వెబ్‌సైట్‌లలో వీరి ఫోటోలను వుంచిన తెలంగాణ పోలీసులు వేట ప్రారంభించారు. తెలంగాణ పోలీసుల వేట ఫలించి స్నా చర్లు నోయిడాకు చెందిన వారుగా అక్కడి పోలీసులు సమాచారం అందించారు. స్నాచర్ల పేర్లు, ఇతర వివరాలు, వేలి ముద్రలు పంపడంతో తెలంగాణ పోలీసు లకు కొంత వెలుసుబాటు లభించింది. ఇక హైదరాబాద్‌లో స్నాచింగ్‌లకు పాల్పడి వారం రోజులు అలా షికారుకని ఇతర ప్రాంతాలకు విమానంలో వెళ్లిన మో ను, చోకా, ప్రణీత్‌లు పోలీసులు తమకోసం సాగిస్తున్న వేట కొలిక్కి వచ్చిన విషయం తెలుసుకోలేక మరోసారి హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడే మకాం వేశారు. గతంలో తమకు అన్ని విధాలుగా సహకరించిన ప్రణీత్‌తో జల్సా చేయసాగారు. ప్రణీత్ ఏర్పాటు చేసిన లాడ్జిలలో వుంటూ ఖుషీగా వుండసాగారు. ప్రణీత్ చిరు నామా ఆధారంగా రంగంలో దిగిన పోలీసులు కొంత సమాచారం సేకరించి దాని ఆధారంగా మోను, చోకాల వివరాలు తెలుసుకుని నేరగాళ్ల ఆటకట్టించారు. అ యితే ఈ తతంగమంతా అంత సులభంగా జరగలేదని చెప్పాలి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు విభాగాల నుంచి 120 ప్రత్యేక బృందాలు ప దిహేను రోజుల పాటు శ్రమించాల్సి వచ్చింది. ఇదే సమయంలో 600కు పైగా సిసి కెమెరాలలో గల ఫుటేజిలను పరిశీలించి వాటిలోని ఫోటోలను సేకరించారు. ఇందుకోసం టెక్నాలజి బృందం వందలాది గంటల పాటు శ్రమించింది. మొత్తం మీద శివార్లలో స్నాచింగ్‌లకు పాల్పడ్డ నేరగాళ్ల ముఠాను పట్టుకునేందుకు పో లీసులు చెమటోడాల్సి వచ్చింది. దేశంలోనే నంబర్ వన్‌గా వున్న తెలంగాణ పోలీసు విభాగాన్ని అందరు సింహంగా చెబుతుంటారు. కానీ ఈ సింహాన్ని చిట్టెలు కలు సవాల్ చేసి, ముప్పుతిప్పలు పెట్టాయని నిపుణులు అంటున్నారు. వ్యవస్థలో వున్న లోపాలే దీనికి కారణమని వారంటున్నారు.

❖ నేరగాళ్లను పట్టుకునేందుకు చెమటోడుస్తున్న పోలీసులు

❖ సింహానికి చిట్టెలుకలు సవాల్ చేస్తున్నట్లుందంటున్న నిపుణులు



స్నాచర్లపై దోపిడీ దొంగలపై నమోదు చేసిన కేసులను మోపడం సాధ్యం కాదా...?

ఇదిలావుండగా స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నేరగాళ్లపై దోపిడీ దొంగల మాదిరిగా కేసులను నమోదు చేయాలని పోలీసు శాఖ చాలా కాలం క్రితమే అనుకు న్నా ఆచరణలో అది అమలు కావడం లేదు. దినేష్ రెడ్డి హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా ఉమ్మడి ఎపి డిజిపిగా వున్న సమమయంలో దీనిపై కచ్చితమైన ని ర్ణయం తీసుకున్నా ఎందుకో ఆచరణకు నోచుకోలేదు. దీంతో స్నాచర్లు సులభంగా బెయిలు పొందుతూ మళ్లీ మళ్లీ అదే నేరాలు చేస్తూ పోలీసులకు కొరకురాని కొ య్యగా మారుతున్నారు. తాజాగా కొందరు స్నాచర్లపై పిడి నమోదు చేస్తున్నా ఏడాది తిరగగానే వీరు బయటకు వస్తూ మళ్లీ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ఈ తరహా కేసుల్లో నిందితులకు కనీసం ఆరు నెలల పాటు బెయిలు రాకుండా చేసి, ఈ లోపల ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్లో కేసుల విచారణ పూర్తి చేసి కనీసం ఐదారేళ్ల జైలు శిక్ష పడేలా చేయాలని నిపుణులు చెబుతున్నారు. ఈ దిశగా పోలీసు శాఖ చర్యలు చేబట్టాలని వారంటున్నారు.

జనరల్ స్థానాల్లో పోటాపోటీ

అధికార పార్టీదే ఆధిపత్యం, గెలుపుకోసం ఎవరి ప్రయత్నాలు వారివే

– నల్లగొండ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామ పంచాయితీ ఎన్నికల సంగ్రామం మరింత వేడెక్కింది. మూడు దశల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించాలని నిర్ణయించింది. మొదటి విడత ఎన్నికలకు గాను నామినేషన్ ప్రక్రియ పూర్తి కాగా రెండవ విడత ఎన్నికలకు శుక్రవారం నుంచి నామినేషన్ల స్వీకరణ చేపడుతున్నారు. ఈ క్రమంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయ రసవత్తరంగా మారింది. సొంత రాష్ట్రంలో పంచాయితీలకు మొట్టమొదటి సారిగా కొత్త పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం ఎన్నికలను నిర్వహిస్తుంది. రిజర్వ్‌డ్ స్థానాల కంటే జనరల్ స్థానాల్లో ఆశావహుల మధ్య తీవ్ర పోటీ ఉంది. తండాలను, 500జనాభా ఉన్న గ్రామాలను గ్రామ పంచాయితీలుగా మారడంతో ఎన్నో ఏళ్ళ నిరీక్షణ తర్వాత ఆ గ్రామాల ప్రజలకు పోటీ చేసే అవకాశం దక్కింది. దీంతో అనేక మంది ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని యోచిస్తున్నా రు. ఈ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కొత్త కోణం ఆవిష్కృతమవుతుంది. గతంలో పంచాయితీ ఎన్నికల తర్వాత శాసన సభ ఎన్నికలు జరిగేవి. ఇందు కోసం ఎమ్మెల్యే బరిలో నిలబడాలని భావించే పార్టీల నేతలు సర్పంచ్ అభ్యర్థులకు కూడా కొంత ఆర్థిక చేయూత ఇచ్చేవారు. కాని తెలంగాణలో ముందస్తు ఎన్నికలు రావడంతో పరిస్థితులు తారుమారు అయ్యాయి. అర్థిక భారం ఆశావహులపైనే పడుతుంది. కొన్ని చోట్ల అధికార పార్టీ నేతలు సహకరిస్తున్నారే తప్పా....ప్రతి పక్ష పార్టీల్లో మాత్రం ఆర్థిక సహకారం కనపడటం లేదు. పైగా ఆ నియోజకవర్గాలకు కూడా వెళ్ళి సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్న దాఖలాలు కన్పించడంలేదు. దీంతో ప్రతి పక్ష పార్టీల శ్రేణులు నిరాశలో ఉన్నాయి. గ్రామ పంచాయితీల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలని టిఆర్‌ఎస్ యోచనగా ఉంది. ఆ దిశగా ఆ పార్టీ నేతలు ముందడుగు వేస్తున్నారు. అదే సందర్భంలో ఆయా గ్రామాలను ఏకగ్రీవం చేసే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. ముఖ్యంగా జనరల్ స్థానాలలో పోటీ చేయాల్సి వస్తే అంగబలం, అర్థబలం, గెలుపుగుర్రాలనే నిలబెడుతున్నారు. ఒక్కోచోట ఎక్కువ మంది సర్పంచ్ బరిలో నిలవాలని పార్టీ శ్రేణులు ఆరాటపడుతుండటంతో నేతలకు ఇది తలనొప్పిగా మారింది. మొదటి విడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోనైతే ఆశావహులందరూ నామినేషన్‌లు దాఖలు చేశారు. ప్రస్తుతం వారిని బుజ్జగించే పర్వం కొనసాగుతుంది. ఆశావహులు కూడా ఒక పార్టీలో టిక్కెట్ దక్కపోతే మరో పార్టీలోకి జంప్ చేస్తున్నారు. దీంతో గ్రామ రాజకీయం ఆసక్తి కరంగా మారింది. రెండవ విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో కూడా నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. మొత్తం మీద ఏ గ్రామంలో చూసిన రాజకీయ చర్చే కొనసాగుతోంది.



జిల్లా	గ్రామ పంచాయితీల సంఖ్య	పోలింగ్ కేంద్రాల సంఖ్య	ఓటర్ల సంఖ్య
నల్లగొండ	844	7,340	9,31,319
సూర్యాపేట	475	4,322	6,18,551
యాదాద్రిభువనగిరి	401	3,484	4,38,685

మొదటి విడత ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఎన్నికల నిర్వహణ ఇలా..

నల్లగొండ జిల్లాలో గ్రామ పంచాయతీలు
చందంపేట - 28
చింతపల్లి - 34
దేవరకొండ - 39
గుండ్లపల్లి - 38
కొండమల్లేపల్లి - 26
నేరేడుగొమ్ము - 19
పిఏపల్లి - 31
మర్రిగూడ - 20
నాంపల్లి - 32

సూర్యాపేట జిల్లాలో
కోదాడ - 16
అనంతగిరి - 19
మునగాల - 22
నడిగూడెం - 15
మోతె - 29
చివ్వెంల - 31
పెన్‌పహాడ్ - 29

యాదాద్రిభువనగిరి జిల్లాలో
ఆలేరు - 14
బొమ్మలరామారం - 34
రాజాపేట - 23
తుర్కపల్లి - 31
యాదగిరిగుట్ట - 23

రెండవ విడత ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఎన్నికల నిర్వహణ ఇలా..

నల్లగొండ జిల్లా
అడవిదేవులపల్లి - 13
దామచర్ల - 35
మాడ్గులపల్లి - 28
మిర్యాలగూడ - 46
వేములపల్లి - 12
అనుముల - 21
నిడమనూర్ - 29
పెద్దవూర - 26
తిరుమలగిరి(సాగర్) - 34
తిప్పరారం - 32

సూర్యాపేట జిల్లా
హుజూర్‌నగర్ -11
మఠంపల్లి - 29
చిలుకూర్ - 17
తుంగతుర్తి -24
నాగారం - 14
నూతనకల్ - 17
తిరుమలగిరి -16
జాజిరెడ్డిగూడెం-17
మద్దిరాల - 15

యాదాద్రిభువనగిరి జిల్లా
మోటకొండూర్-18
ఆత్మకూర్ ఎం-23
అడ్డగూడురు-17
మోత్కూర్-10
రామన్నపేట-24

మూడవ విడత ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఎన్నికల నిర్వహణ ఇలా..

నల్లగొండ జిల్లా
చండూరు- 23
మునుగోడు-27
చిట్యాల- 18
కట్టంగూర్-22
కేతేపల్లి- 16
నకిరేకల్- 10
నార్కట్‌పల్లి-29
కనగల్- 31
నల్లగొండ-31
తిప్పర్తి-26
శాలిగౌరారం-24

సూర్యాపేట జిల్లా
మేళ్ళచెర్వు-14
చింతలపాలెం -16
గరిడేపల్లి-32
నేరేడుచర్ల-17
పాలకీడు-22
సూర్యాపేట-23
ఆత్మకూర్-30

యాదాద్రి భువనగిరి జిల్లా
బిబినగర్-34
పోచంపల్లి-22
చౌటుప్పల్-26
ఎస్ఎన్‌పూర్-31

పడిపోయిన వేరుసెనగ ధర

❖ క్వింటాలుకు తగ్గిన రూ.800

❖ మరోపక్క తగ్గిపోతున్న విస్తీర్ణం

❖ ఆందోళనలో తెలుగు రాష్ట్రాల రైతాంగం

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర లేక వేరుశెనగ రైతులు విలవిల్లాడుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధరను పట్టించుకోకుండా వ్యవసాయ మార్కెట్లలో వ్యాపారస్తులు అమాంతం ధరలు తగ్గించేస్తున్నారు. తెచ్చిన అప్పులు తీర్చడానికి ఎంతోకొంతకు అమ్ముకోవడం తప్ప చేసేదేమీ లేదంటున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వేరుశెనగకు ధరలు పడిపోవడంతో రైతులు భారీగా నష్టపోతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం వేరుశెనగ రైతులు మద్దతు ధర అందక విలవిల్లాడుతున్నారు. వేరుశెనగ పంటకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు 4,890 రూపాయలు ఉండగా, మూడు రోజుల క్రితం అత్యధికంగా 6,300 రూపాయల ధర పలికింది. దీంతో మార్కెట్‌లోకి ఎక్కువ మొత్తంలో వేరుశెనగ తీసుకొస్తున్నారు. దీంతో వ్యాపారులు ధరలను తగ్గించి వేశారు కేవలం మూడు రోజుల్లోనే మార్కెట్ ధర 4,200 రూపాయలకు పడిపోయింది. ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కర్నూలు తదితర జిల్లాల్లో సైతం వేరుశెనగ ధరలు పడిపోయాయి. ఆయా మార్కెట్లలో 4,100 రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు రైతాంగం ఆందోళన చెందుతోంది. వేరుశెనగ ధర తగ్గిపోవడానికి స్థానిక మార్కెట్ వ్యాపారస్తుల నిర్వాకమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ప్రభుత్వ విధానాలు, ప్రకృతి వైపరీత్యా కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వేరుశెనగ విస్తీర్ణం క్రమేపీ తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక రైతులు ప్రత్యమ్నాయ పంటల వైపు దృష్టి సారిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగాను, తెలంగాణ రాష్ట్రంలో ఒక మోస్తరుగా వేరుశెనగ పంట సాగవుతోంది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా సాగయ్యే వేరుశెనగ విస్తీర్ణం తగ్గుముఖం పట్టింది. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులకు, రికార్డుల్లో నమోదు చేస్తున్న లెక్కలకు ఎక్కడ పొంతన లేకుండా పోతోంది. కావాలని కొందరు అధికారులు వాస్తవంగా సాగైన విస్తీర్ణాన్ని పరిగణలోకి తీసుకోకుండా అత్యధికంగా సాగైనట్లు లెక్కలు చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ర్ష్టంలో 2014-15 సంవత్సరంలో 69.4 శాతం ఉన్న వేరుశెనగ సాగు 2017-18 నాటికి 3.64 శాతానికి తగ్గిపోయినట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. రాష్ట్రంలో వేరుశెనగ సాధారణ విస్తీర్ణం 10,74,483 హెక్టార్లు కాగా, 2013-14లో 8,77,112 హెక్టార్లు, 2014-15లో 7,46,776 హెక్టార్లకు, 2015-16లో 6,65,256 హెక్టార్లకు 2016-17లో 6,19,450 హెక్టార్లకు, 2017-18 ఖరీఫ్ సీజనులో అది 6,10,420 హెక్టార్లకు, 2018-19లో 6,03 లక్షల హెక్టార్లకు తగ్గినట్లు వ్యవసాయ అధికారవర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో అత్యధికంగా అనంతపురం, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలో అత్యధికంగా వేరుశెనగ పంటను సాగు చేస్తారు. మిగిలిన జిల్లాలు ప్రకాశం, శ్రీకాకుళం, విజయనగరం, విజశాఖపట్నం, పశ్చిమగోదావరిలో అంతంత మాత్రంగానే సాగైంది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వేరుశెనగ పంట సాధారణ సాగు విస్తీర్ణం 10.90 లక్షల హెక్టార్లుగా అధికారవర్గాల లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో ఒక్క రాయలసీమ జిల్లాల్లోనే 9.42 లక్షల హెక్టార్లు కాగా, అనంతపురం జిల్లాలో 6.95 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో వేరుశెనగ పంటను పండిస్తున్నారు. అయితే గత కొన్నేళ్లుగా వ్యవసాయం దెబ్బతినడంతో వేరుశెనగ పంట విస్తీర్ణం తగ్గుముఖం పట్టింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో 68 శాతం చొప్పున వేరుశెనగ సాగైంది. రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల హెక్టార్ల సాధారణ విస్తీర్ణానికిగాను 2018 ఖరీఫ్‌లో కేవలం 8,424 హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు. 2017లో 12 వేల హెక్టార్లలో సాగు చేశారు. అదే 2016 సంవత్సరంలో 15 వేల హెక్టార్ల విస్తీర్ణంలో వేరెశెనగ పంట సాగైంది. కేవలం రెండు సంవత్సరాల కాలానికి దాదాపు సగం విస్తీర్ణం తగ్గిపోయింది. రాష్ట్రంలోని గద్వేల్, వనపర్తి, వరంగల్ రూరల్, సూర్యాపేట్ జిల్లాల్లో ఎక్కువగాను, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, వరంగల్ అర్బన్, నాగర్‌కర్నూల్, నల్లగొండ, మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాల్లో అంతంత మాత్రంగా వేరుశెనగ పంటను సాగు చేశారు. కాగా వేరుశెనగ రైతులకు కష్టనష్టాలే మిగలడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ పంట వేసేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఏటా పెట్టుబడులు పెరుగుతుండగా, దానికి అనుగుణంగా మద్దతు ధరలు లేకపోవడం రైతాంగం భారీగా నష్టాల్లో కూరుకుపోతున్నారు. కనీస మద్దతు ధరల విషయంలో ప్రభుత్వం వేరుశెనగ రైతులపై కక్ష కట్టినట్లు విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని ప్రకటించినా, వాస్తవంగా రెండు సీజన్లలోనూ క్వింటాలుకు కేవలం 30 రూపాయలను అంటే 0.75 శాతం మాత్రమే పెంచి మిగిలిన అన్ని పంటల కంటే అత్యంత తక్కువగా మద్దతు ధరలను ప్రకటించింది. 2016లో కేంద్ర ప్రభుత్వం క్వింటాకు 4,220 రూపాయలు కనీస మద్దతు ధరను నిర్ణయించగా, 2017 సంవత్సరంలో దాన్ని 4,350 రూపాయలు, 2018లో 4,890 రూపాయలు చేసింది. దీంతో పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. దీనికితగినట్లుగా ప్రకృతి వైపరీత్యాలు వేరుశెనగ రైతులను నిట్టనిలువుగా ముంచుతున్నాయి. ఈనేపథ్యంలో వేరుశెనగ పంటను వేసేందుకు రైతులు అంతగా ఆసక్తి చూపడం లేదు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో వేరుశెనగ పంట విస్తీర్ణం తగ్గిపోగా, దిగుబడులు కూడా పడిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వరి పంట తరువాత అత్యధికంగా సాగు జరిగే పంటల్లో వేరుశెనగ ప్రధానమైనది. దక్షిణ భారత ధాన్యాగారం కృష్ణా, గోదావరి డెల్టాలయితే, దక్షిణ భారత దేశం మొత్తానికి ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాల నుండే వేరుశెనగ పంట నూనెను అందించే ప్రాంతాలుగా గుర్తింపు ఉంది. గత రెండేళ్లుగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వేరుశెనగ పంటపై దాని ప్రభావం తీవ్రంగా చూపించింది. సాగు జరిగిన ప్రాంతాల్లో కూడా అత్యధిక భాగం వర్షాభావంతో పూర్తిగా నష్టపోవడంతో అందుకు అనుగుణంగా ఉత్పత్తి పడిపోతోందని రైతులు చెబుతున్నారు. దీనికి తగినట్లుగా ఒక ఎకరం సాగుకు అత్యధికంగా విత్తనానికి ఖర్చు చేసేది వేరుశెనగ పంటకు మాత్రమే అని రైతులు అంటున్నారు. అంతేకాకుండా పూత దశ తరువాత నీరు అందకపోయినట్లయితే తాలు, తప్ప కాయలు తప్ప నాణ్యమైన దిగుబడి రాదని సంబంధిత రైతులు అంటున్నారు. అదే వరి, పత్తి, పప్పు ధాన్యాలు వంటి పంటల విషయంలో పూత దశ తరువాత నీరు లేకపోయినా కనీసం సగం పంట అయినా చేతికి అందివచ్చే అవకాశం ఉంది. కానీ వేరుశెనగ పంటకు మాత్రం అటువంటి అవకాశం లేదంటున్నారు. ఈవిధంగా రెండు రాష్ట్రాల్లోనూ వేరుశెనగ విస్తీర్ణం తగ్గిపోవడం పట్ల అధికారవర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.





లత్తవరంలోని వ్యవసాయ పొలంలో కూలీలు కోస్తున్న కర్బుజా పంట

కాసులు కురిపిస్తున్న కర్భూజా సాగు

-ఉరవకొండ ప్రాంతం నుండి మహానగరాలకు ఎగుమతులు

- ఔషధతయారీ, ఫ్రూట్ మార్కెట్లలో విక్రయించేందుకు మంచి డిమాండ్

- మొదటి రకం కర్భూజా క్వింటాల్ ధర రూ.11వేలు

- లాభపడ్డామంటున్న లత్తవరం గ్రామ రైతులు

ఉరవకొండ, జనవరి 12, ప్రభాతవార్త కర్బుజా సాగు రైతులకు కాసులు కురిపిస్తోంది. ఉరవకొండ మండలంలోని లత్తవరం, ఇంద్రావతి తదితర ప్రాంతాల్లో బోర్ల కింద సాగు చేసిన రైతులు పెట్టుబడులు పోనూ లాభాలు చవి చూస్తున్నారు. మండల పరిధిలోని లత్తవరం గ్రామానికి చెందిన బెల్లం నాగరాజు అనే రైతు బోరు కింద తన 4 ఎకరాల భూమిలో 2.1 లక్ష రూపాయలు పెట్టుబడిపెట్టి కర్బుజా పంట సాగుచేయగా మంచి దిగుబడి రావడంతో పెట్టుబడులు పోనూ దాదాపు 3 లక్షల రూపాయల వరకు లాభం వచ్చింది. మార్కెట్‌లో కర్భూజా పంటకు మంచి డిమాండ్ వుండటంతో రైతు ఊపిరి పీల్చుకున్నాడు. ఈ సందర్భంగా రైతు బెల్లం నాగరాజు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ గోల్డెన్ గ్లామర్ అనే రకానికి చెందిన విత్తనాన్ని కిలో 25వేల రూపాయల చొప్పున కొనగోలు చేసి సాగు చేయగా 62 రోజులకు మోదటి కాపు వచ్చిందన్నారు. 4 ఎకరాలకుగాను మోదటి కట్టింగ్‌లో 40 నుండి 45 టన్నుల మేర దిగుబడి రాగా 2వ కట్టింగ్‌లో 9 టన్నులు, 3వ కిట్టింగ్‌లో 8 టన్నుల మేర దిగుబడి వచ్చిందన్నారు. మోదటి కట్టింగ్‌లో వచ్చిన కర్బుజా టన్ను 10,750 రూపాయల ధర పలికిందని ఆ తరువాత రెండవ కట్టింగ్ నుండి టన్ను కాయలు 5వేల రూపాయలకు ధర పడిపోయిందన్నారు. మోదటి కట్టింగ్‌లోని మేలురకం కర్బుజా ఇక్కడి నుండి నేరుగా బొంబాయి, ఢిల్లీ, కలకత్తా లాంటి మహా నగరాలకు తరలిపోయిందని తెలిపారు. ఎప్పుడూ ఒకే తరహా పంటలు సాగుచేసి వాతావరణం అనుకూలించక, తెగుళ్లతో నష్టపోవడం కంటే కొత్తరకం పంట పెడదామని ఆలోచించి కర్బుజా సాగు చేయగా నష్టాల మాటే లేకుండా లాభపడటం జరిగిందని వివరించారు.

రామమందిర నిర్మాణం చేపట్టి తీరుతాం

- 30, 31 తేదీల్లో ప్రయాగలో కుంభమేళా: అంతర్జాతీయ కార్యదర్శి వై.రాఘవులు
- శ్రీకాళహస్తిలో బజరంగ్‌దళ్ శోభా యాత్ర

శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త : అయోధ్యలో రామమందిర నిర్మాణం చేపట్టి తీరుతామని ఇందుకు ఈనెల 30, 31న అయోధ్యలో కుంభమేళ నిర్వహిస్తామని విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి వై.రాఘవులు వివరించారు. శనివారం ఇక్కడి వివేకానంద జయంతి సందర్భంగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రామమందిర నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వాలు మీన మేషాలు లెక్కిస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఇక సహించేది లేదన్నారు. అందుకే దేశవ్యాప్తంగా ఉన్న స్వామీజీలతో కుంభమేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆకట్టుకున్న శోభాయాత్ర:
పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో విశ్వహిందూపరిషత్ సారథ్యంలో 'శోభా యాత్రను' నిర్వహించారు. ఈ శోభాయాత్రకు విశేష స్పందన వచ్చింది. వివేకానంద స్వామి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు యువత నుంచి చక్కటి స్పందన వచ్చింది. శనివారం ఉదయం పానగల్‌లోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వివేకానందస్వామి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని ప్రాధాన్యత ఈ సారి వివేకానందజయంతికి చోటు చేసుకుంది.



శ్రీకాళహస్తిలో వివేకానంద జయంతి సందర్భంగా మాట్లాడుతున్న అంతర్జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి రాఘవులు

విశ్వహిందూపరిషత్ అంతర్జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి వై.రాఘవులు పాల్గొని మార్గదర్శకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కల్గిన యువకుల వజ్ర సంకల్పం కల్గిన యువకుల శక్తి ఈ దేశానికి అవసరం అని పిలుపు నిచ్చారు. చికాగో సమావేశాలల్లో భారత దేశ సంస్కృతి హిందూ ధర్మ విశేషతను ప్రపంచానికి చాటి నాదేశం భారత మాత స్వరూపం అని కనకపు సింహాసనంపై అమ్మవారు నవ్వుతూ దర్శనం ఇచ్చారన్నారు. భారత్ జగద్గురువు స్థానాన్ని అధిరోహిస్తుదని వివేకుని కలలను సాకారం చేస్తూ ఆ దిశగా విశ్వ హిందూ పరిషత్‌లో యువత విభాగంగా భజరంగదళ్ దేశ వ్యాప్తంగా 'సేవా - సురక్ష- సంస్కార్' లను ధ్యేయమగా ప్రతి గ్రామంలో హిందూ సురక్షాసమితుల్ని ఏర్పాటు చేసి వాటి ద్వారా హిందువుల్ని చైతన్య పరుస్తూ దేశ వ్యాప్తంగా లక్షలాది గ్రామాల్లో సేవాకార్యక్రమాల్ని నిర్వహిస్తూ స్వామిజీల మార్గదర్శకంలో ఈ నెల 30,31 ప్రయాగలో జరిగే కుంభమేళాలో రామజన్మభూమి' మందిర నిర్మాణం కొరకు స్వామీజిల మార్గదర్శనంలో మందిరం నిర్మించి తీరుతామ న్నారు.

ఈ కార్యక్రమాల్లో జల్లా ఉపాధ్యక్షుడు శ్రీమతి మురళి, సహకార్యదర్శి మెరుం సురేష్, స్థానిక సైనికులు కార్తీక్, గిరిష్, సాయి, శశాంక్, శాండిల్య, మోహన్, వినయ్, స్థానికంగా సీనియర్లు సుబ్బరామిరెడ్డి, ప్రాంత గ్రామీణ వికాస్ ప్రముఖ్ అంజూరి బాలసుబ్రమణ్యం ఆర్ ఎస్ ఎస్ సురేష్‌జీ, మంగి రెడ్డి వెంకటేష్, సుబ్రమణ్యం రెడ్డి, చిలకా రంగయ్య పాల్గొన్నారు.

నాన్నా! నన్ను ఆశీర్వదించండి

- భారీ జనసందోహం మధ్య వైఎస్ఆర్‌కు ఘన నివాళులు
- హాజరైన ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు



వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పిస్తున్న జగన్, విజయమ్మ, కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు

వేంపల్లె, జనవరి 12, ప్రభాతవార్త: నాన్నా నన్ను ఆశీర్వదించండి అంటూ వైకాపా అధినేత రా ష్ట్ర ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి వైఎస్ఆర్ సమాధి వద్ద దీవెన కోరారు. శనివారం మండలంలోని ఇడుపులపాయలో ఉన్న దివంగత నేత వై.ఎస్.ఆర్ సమాధి వద్ద తన సంకల్పయాత్రను ముగించుకొని ఇడుపులపాయకు విచ్చేసి తన తండ్రి సమాధి వద్ద కుటుంబ సభ్యులు విజయమ్మ, భారతి, షర్మిల, తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడే కాసేపు మౌనం పాటించారు. తన తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేకప్రార్థనలు చేశారు. ఈయన వెంట జిల్లా ఎమ్మెల్యేలు అంజాద్‌బాషా, శ్రీకాంత్‌రెడ్డి, తదితర ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు గండికోట మోహన్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడి, గురునాథ్‌రెడ్డి, మాజీ ఎంపీ అవినాష్‌రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైకాపాలోకి: మండలంలోని ఇడుపులపాయలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గెస్ట్‌హౌస్ నందు టిడిపి నుంచి వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వేంపల్లె ఎంపీపీ రవికుమార్‌రెడ్డి వియ్యంకుడు సెట్టిపల్లె మాజీ జడ్పీటీసీ ఉపేంద్రరెడ్డితో పాటు మరో 150 మంది, అలాగే అనంతపురం గురునాథరెడ్డితో పాటు మరో 200 మంది, చెన్నూరు శివరామిరెడ్డితో పాటు మరో 100 మంది జగన్ సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఇడుపులపాయలో జనసందోహం భారీగా పాల్గొన్నారు. వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన సంకల్పయాత్రను పూర్తి చేసుకొని విచ్చేసిన సందర్భంగా రాష్ట్రాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వై.ఎస్.జగన్‌కు వీరన్నగట్టుపల్లె, తదితర ప్రాంతాల్లో ఆయనకు హారతులు, ఘన స్వాగతాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, జడ్పీటీసీ షబ్బీర్‌వలీ, మండల ప్రత్యేక కన్వీనర్ బాబాషరీఫ్, మైనార్టీ కన్వీనర్ మునీర్, వైకాపా నాయకులు ఆర్.శీను, ఆర్.వేణు, ఆదినారాయణరెడ్డి, ఆదికసిరెడ్డి, నిసార్ అహ్మద్, చంద్ర, నసీంబాషా, అల్లాబకాష్, ఎంపీటీసీలు రెడ్డయ్య, గంగరాజు, టోపీవలి, రాజ్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై హత్యాయత్నం కేసులో
చంద్రబాబు భయంతోనే కేంద్రానికి లేఖ: బొత్స

హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త : ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)కు బదిలీ చేయడంతో సిఎం చంద్రబాబు నాయుడికి భయం పట్టుకుందని వైఎస్సార్సీ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును ఎన్ఐఏకు అప్పగించడానికి వ్యతిరేకిస్తూ చంద్రబాబు నాయుడు లేఖ రాయడాన్ని తప్పుపట్టారు. భయంతోటే చంద్రబాబు నాయుడు లేఖ రాసారన్నారు. ఎన్ఐఏ విచారణ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఏపి పీలసుల నివేదికలో వైఎస్ జగన్‌పై హత్యాయత్నం జరిగిందని స్పష్టంగా ఉందన్నారు. ఈ హత్యాయత్నం కేసును ఎన్ఐఏకు ఇస్తే చంద్రబాబు నాయుడికి ఎందుకు భయమని ప్రశ్నించారు. చంద్రబాబుకు నాయుడు జీవితం అంతా హత్యారాజ కీయాలేనన్నారు. ప్రతిపక్ష నేతపై జరిగిన హత్యాయత్నం కేసును ఎన్ఐఏ విచారణ చేపట్టడంపై ఏపి ప్రభుత్వంపై అభ్యంతరాలు ఉన్నాయని సిఎం ప్రధాన మంత్రి నరేంద్రమోడికి లేఖ రాసారన్నారు. దాడిని ఎన్ఐఏకు అప్పగించడం సరికాదని, ఎన్ఐఏ విచారణను రీకాల్ చేయాలని కోరారన్నారు. ఎన్ఐఏ విచారణచేస్తే భయం ఎందుకని ఆయన ప్రశ్నించారు. హత్యాయత్నం జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు చంద్రబాబు ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు వ్యవస్థ పర్యవేక్షణలో ఘటనను తప్పుదోవ పటి ంచాలని, ఘటనను చిన్నదిగా చూపెడుతూ హేళ్న చేస్తూ మాట్లాడారన్నారు. 14 నెలల్లో వైఎస్ జగన్ పాదయాత్రకు వచ్చిన స్పందన చూసే జగన్ హామీలను అమలు చేస్తామని చంద్రబాబు ప్రకటించడం నిజం కాదా అంటూ ప్రశ్నించారు. ఇంత కాలం అమలు చేయాలన్న ఆలోచన ఎందుకు రాలేదని, ఈనెల రోజుల్లోనే శంకుస్థాపనలు ఎందుకు చేస్తున్నాం న్నారు. నాలుగున్న సంవత్సరాలలో శంకుస్థాపనలకు సమయం దొరకకపోవడానికి కారణాలు తెలుపాలన్నారు. చంద్రబాబు ఏ కార్యక్రమంలో చేసిన అవినీతే, బోగాపురం ఎయిర్ ఎందుకు చేయలేదని, ఎయిర్‌పోరు అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి లంచాలు రావని చేయలేదంటూ మండిపడ్డారు. రూ.2000 పింఛన్ ఇస్తామని నవ రత్నాల్లో వైఎస్ జగన్ చెప్పారని, ఈ ఒక్క నెల ఇస్తే పోలా అంటూ చంద్రబాబు చేశారు. ఇది 100 శాతం వైఎస్సాఆర్సీ పార్టీ విజయం అన్నారు. పవన్ కళ్యాణ్‌కు పొత్తులపై ఉబలాటంగా ఉందేమో అంటూ మండిపడ్డారు.

రాజ్యాంగ హక్కులను మోడీ కాలరాస్తున్నారు

- అలోక్‌వర్మను సీబీఐ డైరెక్టర్ నుంచి తప్పించారు
- మోదీ కనుసన్నల్లో జగన్, పవన్
- నేడు రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ విగ్రహాల ఆవిష్కరణ
- మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి సాకే శైలజానాథ్



మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి సాకే శైలజానాథ్

అనంతపురంటౌన్, జనవరి 12 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని, అధికారులను కూడా తమకు అనుకూలంగా పనిచేయాలన్న ఉద్దేశ్యంతో వారిని బదిలీలు చేస్తున్నారని నిజాయితీకి మారుపేరుగా నిలిచిన సిబిఐ డైరెక్టర్ అలోక్ వర్మను అగ్నిమాపక శాఖకు బదిలీ చేయడం సమంజసం కాదని ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ధ్వజ మెత్తారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర పార్టీ అధ్యక్షులు దాదాగాంధీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశాని ్న నిర్వహించారు. ఈ సందర్భంగా సాకే శైలజానాథ్ మా ట్లాడుతూ, మోదీ ప్రభుత్వంలో ఎన్నో కుంభకోణాలు జరుగుతున్నాయని అలాంటి పార్టీ కనుసన్నల్లో వైకాపా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నడుస్తున్నారన్నారు. నరేంద్రమోదీ దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో ఎన్నికలు జరిగే సమయంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులపై దాడులు చేయించారన్నారు. ప్రత్యేక హోదా ఒక్కకాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మిగతా ఏ పార్టీలతోనూ సాధ్యం కాదన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటికూడా నెరవేర్చలేదన్నారు. 2014 సమయంలో రాష్ట్ర విభజన సమయంలో నగరంలో కొందరు కుట్ర పూరితంగా ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ విగ్రహాలను ధ్వంసం చేశారన్నారు. ఆదివారం దివంగత నేతలైన ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య, రాష్ట్ర ఇన్‌చార్జ్ మేయప్పను, ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రఘువీరారెడ్డిలు హాజరవుతారన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కోటా సత్యం, అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ రాజీవ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసురాయల్, కొండారెడ్డి, కిషోర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై అమీతుమీ తేల్చుకుంటాం

- మందకృష్ణ మాదిగ స్పష్టీకరణ



మీడియాతో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఒంగోలు టౌన్, జనవరి 12, ప్రభాతవార్త : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ, మాదిగల ప్రజాప్రాతినిధ్యంపై రాజకీయ పార్టీలతో అమీతుమీ తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. శనివారం ఎన్ఎస్‌పి అతిథి గృహంలో ఆయన మీడియా తో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా దివంగత రాజశేఖర్‌రెడ్డి, వైసిపి, టిడిపి, ప్రజారాజ్యం, బిజెపి, సిపిఐ, సిపిఎం గతంలోనే కేంద్రానికి లేఖలు వ్రాశాయని, ఏళ్లతరబడి కార్యరూపం దాల్చక పోవడంతో అన్ని తావులా మాదిగలు ఆవేదన చెందారని, ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాటం చేస్తూ అందరిని అప్రమత్తం చేసిందన్నారు. మొన్నటి తెలంగాణ ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మ్యానిఫెస్టోలో పేర్కొన్నాయని, ఎపిలో అందుకు భిన్నంగా మౌనముద్ర దాల్చడం ఆగ్రహం తెప్పిస్తున్నదన్నారు. రెండు రాష్ట్రాల్లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ కోరుతున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఎపితో సహా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాలలో వేసిన కమిటీలు వర్గీకరణకు అనుకూలంగా నివేది కలు ఇచ్చాయని, తాజాగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి సైతం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి వున్నామని అసెంబ్లీలో ప్రకటన చేశాడన్నారు. బాపట్ల, తిరుపతి, చిత్తూరు, అమలాపురం పార్లమెంట్ స్థానాలను మాల సామాజిక వర్గానికి ఇవ్వడమేకాక రాజ్యసభలోను మాదిగలకు అవకాశం కల్పించకపోవడం కుట్రపూరితమేనన్నారు. అన్నివిధాలా అణచివేతకు గురిఅవుతున్నామన్న బాధ మాదిగలలో వచ్చేసిందన్నారు. రాష్ట్రంలో మాదిగల జనాభా తక్కువంటూ దుష్ప్రచారం సాగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణతో పాటు మాదిగల రాజకీయ ప్రాతినిధ్యం డిమాండ్లపై ఫిబ్రవరి 19న అమరావతిలో 10 లక్షల మందితో విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.నరేంద్ర, జిల్లా అధ్యక్షులు చిరంజీవి, కొమ్ము సుజన్, తొరటి ఆనంద్, దాసరి నాగేశ్వరరావు, వర్ల దేవదాస్, బొంతా ఏసుదాస్, జి.రవికుమార్, నరసింగరావు, శ్యామ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనసుల్లో నిలిచిపోయే అభివృద్ధి : మంత్రి అమరనాథరెడ్డి

పలమనేరు, జనవరి 12, ప్రభాతవార్త: టిడిపి ప్రభుత్వంలో ప్రజల మనసులో నిలిచిపోయే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పలమనేరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ఆయన ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్రలో ఇప్పటిదాకా జరగని అభివృద్ధి నేడు జరుగుతోందని తెలిపారు.

రాష్ట్ర విభజనానంతరం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్యమంత్రికి ఉన్న అపార అనుభవంతో అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమైందన్నారు. జన్మభూమి-మా ఊరు సభలు విజయవంతంగా సాగడానికి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలలో సంతృప్తి ఉందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాయకులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలను దరి చేరేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, టిడిపి జిల్లా కోశాధికారి ఆర్‌వి బాలాజీ, నాయకులు రామచంద్ర నాయుడు,

సంస్కృతి, సంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు

- పార్లమెంటు సభ్యుడు పూసపాటి అశోక్ గజపతిరాజు

ప్రభాతవార్త జిల్లాప్రతినిధి -విజయనగరం: సంస్కృతి సంప్ర దాయాలను పరిరక్షించి భావితరాలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విజయనగరం పార్లమెంటు సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు అన్నారు. శనివారం స్థానిక అయోధ్య మైదానంలో రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతో జిల్లా యంత్రాంగం నిర్వహించిన సంక్రాంతి వేడుకలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కారణాల చేతనైనా పండగ జరుపుకోలేని పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తుందన్నారు. ఈ రోజు నాకు చాలా సంతోషంగా, ఆనందంగా ఉందని ఈ సంక్రాంతి సంబరాలు పండగలా, ఎంతో వైభవంగా జరిగాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ ప్రజల సంతోష సూచికలు పెరగాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమన్నారు. జిల్లాలో జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని ఈ నెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యసాధనకు అంకితభావంతో కృషి చేస్తామని చెప్పారు. జిల్లాకు అవార్డుల పరంపర కొనసాగుతుందని ఆరు నెలల్లోనే మూడు జాతీయ అవార్డులు, ఒక అంతర్జాతీయ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తితో పని చేయడం జరుగుతుందని తెలిపారు. సంక్రాంతి సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తక్కువ సమయంలోనే ఇంత భారీఎత్తున ఏర్పాటు చేసిన జిల్లా అధికారులకు అభినందనలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు భోగబాగ్యా లతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. అందుకు సంక్రాంతి వేడుకలను జరుపుకోవాలన్నారు. సంక్రాంతి సంబరాల్లో నిర్వహించిన జానపద నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు ఆహుతులను అలరిం చాయి. నర్తనశాల డ్యాన్స్ అకాడమి విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. గజల్ వినోద్ పాటలు పాడి వినోదపర్చారు. అన్నమాచార్య కీర్తనను ఆలపిం చారు. కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. మహరాజా సంగీత నృత్య కళాశాల వారిచే నిర్వహించిన శాస్త్రీయ, సంగీతం, డప్పు గీతాలు అలరించాయి. ముందుగా ఆనందగజపతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అయోధ్య మైదానం ప్రాంగణంలో ఏర్పాటు చేసి గొబ్బెమ్మ పాటలు, పులివేషాలు, మహిళా కోలాటం, కత్తిసాము, కర్రసాము, కొమ్మదాసరి, బుడబుక్కలు, జంగమ్మ, దేవరలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గ్రామీణ క్రీడలు, తప్పెటగుళ్లు, కోటాలం, ఎండ్లబళ్లు, గాలిపటాలు, ముగ్గులు పోటీలు, సంగిడి ప్రదర్శనలు చెక్క భజనలను తిలకించారు. జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలు, ఆటలు, ముగ్గుల, పంటలు పోటీలు నిర్వహించి వీటిలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

అయోధ్య మైదానాన్ని పల్లె వాతావరణం, స్వచ్ఛమైన తెలుగుదనం కళ్లకు కట్టినట్లు తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొద్దల నర్సింగరావు, సంయుక్త కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, సంయుక్త కలెక్టర్ -2 జె.సీతారామారావు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమాధికారి పద్మావతి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు నర్సింహం, జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి, జిల్లా పర్యాటక అధికారి పి.ఎన్.వి.లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్, రెవెన్యూ డివిజనల్ అధికారి జె.వి మురళి, డిఎఫ్ఓ జి.లక్ష్మణ్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విజయనగరంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న అశోక్‌గజపతిరాజు

తిరుమలలో ఎంబిసి రోడ్డుకు మోక్షం!

- రూ.10 కోట్లతో విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

తిరుమల, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకోవడానికి చంద్రగిరి శ్రీనివాసమంగాపురం మార్గంలోని శ్రీవారిమెట్ల నుంచి తిరుమల ఎంబిసి వరకు నడచుకుని వచ్చే భక్తులు వైకుంఠం క్యూలైన్లలోనికి చేరుకోవడానికి వీలుగా రోడ్డువిస్తరణ పనులకు టిటిడి ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇక్కడ దాదాపు 1.5-2 కిలోమీటర్ల దూరం వున్న ఈ రోడ్డు మరీ తక్కువ వెడల్పుతో వుండటం,వాహనాలతోబాటు నడచివచ్చే భక్తులు క్యూలైన్లలోకి వెళ్ళేందుకు మరీ ఇబ్బందికరంగా వుండటంతో ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీనిపై గతంలోనే పలువురు భక్తులు టిటిడి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అంతేగాక ఈ మార్గంలో టిటిడి ఛైర్మన్ కార్యాలయానికి వెళ్లడం, జెఇవో నివాసం, విఐపిలు బసచేసే స్పెషల్‌టైపు అతిథి గృహాలు వుండటం, ఎంబిసి విచారణ కార్యాలయం, సేవాటిక్కెట్లు కేటాయించే కౌంటర్లు వుండటంతోబాటు అటు వైకుంఠం-1 కు వెళ్ళే మార్గాలు అనుసంధానంగా వుండటంతో ఈ రోడ్డుకు ప్రాధాన్యత వుంది. ఈ రోడ్డు మరీ ఇరుకుగా వుండటంతో చాలా ఏళ్ళనుంచి విస్తరణకు నోచుకోలేదు. ఎట్టకేలకు గత ధర్మకర్తల మండలి సమావేశంలో టిటిడి అధికారులు ఆళ్వారు ట్యాంకు అతిథి భవనం సర్కిల్ వద్దనుంచి ఎంబిసి సర్కిల్ వరకు రోడ్డు విస్తరణకు అనుమతి పొందారు. ఈ పనులు సకాలంలో ప్రారంభించి పూర్తిచేసేందుకు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు ప్రత్యేక దృష్టి సారించారు. ఏటిసి అతిథిగృహం వద్దనుంచి ఎంబిసి సర్కిల్ వరకు రెండుకిలోమీటర్లు రోడ్డువిస్తరణకు దాదాపు 10కోట్ల రూపాయలు అంచనావేశారు. ఈ రోడ్డును విస్తరించడంతోబాటు కాలినడకన తిరుమలకు వచ్చిన భక్తులు ప్రశాంతంగా వైకుంఠం -1వద్దవున్న దివ్యదర్శనం కాంప్లెక్స్‌వరకు నడచి వెళ్ళేందుకు వీలుగా ఫుట్‌పాత్‌లు, చుట్టూ గ్రిల్స్‌తో పచ్చనిమొక్కలు తదితర వాటిని ఏర్పాటు చేయనున్నారు. తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతుండటం, శ్రీవారిమెట్లు మార్గంలో వచ్చే రోజువారీగా సరాసరి 10 వేలమంది వరకు భక్తులు ఎంబిసి వద్దకుచేరి అక్కడ నుంచి దివ్యదర్శనం కాంప్లెక్స్‌కు చేరుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోడ్డును విస్తరిస్తే పెరుగుతున్న వాహనాల సంఖ్యకు తగ్గట్లు వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం వుండదు. అంతేగాక ప్రముఖ పర్వదినాల్లో భక్తుల రద్దీ పెరిగితే భక్తులు ఈ రోడ్డుపై నడచి వెళ్ళడానికి నానా తంటాలు పడుతున్నారు. వాహనాల మధ్యలో భక్తులు ప్రమాదకరంగా వెళ్ళాల్సివస్తోంది. ఈ నేపథ్యంలో టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఈ పనులను రానున్న వేసవిలోపు పూర్తిచేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ రోడ్డు విస్తరణజరిగితే వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు వీలుకలుగుతుంది.

సముద్రతీరంలో విద్యుత్ భూగర్భ లైన్లకు కృషి : విద్యుత్ మంత్రి కళా

నరసాపురం,జనవరి12, ప్రభాతవార్త : భారీ తుఫానులు ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు సముద్రతీరంలో విద్యుత్ భూగర్భ లైన్లను విస్తరింప చేసేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి తగిన చర్యలను చేపడతామని విద్యుత్‌శాఖా మంత్రి కిడిమి కళా వెంకట్రావు అన్నారు. నరసాపురంలో శనివారం డివిజనల్ విద్యుత్ కార్యాలయాన్ని ప్రారం భించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ 39 లక్షల వ్యయంతో నిర్మించిన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంఎల్ఏ బండారు మాధవ నాయుడు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్రా విద్యుత్ రంగంలో ముందున్నదని నాణ్యమైన కరెంటు, సేవలు అందిస్తూ విద్యుత్ లాస్‌లో దేశంలో 18 శాతం ఉండగా ఎపిలో ఇది 9 శాతం మాత్రమే ఉందన్నారు. ముఖ్యమంత్రితో మాట్లాడి నరసాపురం తీరప్రాంతంలో భూబర్భ లైన్లకు సిఫార్సు చేయగలనన్నారు. రైతులకు ఉచితంగా 9 గంటలు కరెంటు ఇవ్వగలమని చెప్పారు. రైతులకు విద్యుత్ సబ్సిడీగా 6వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు. రాష్టానికి ఆక్వా ద్వారా రూ 38 వేల కోట్లు ఆదాయం వస్తోందని రైతులు ఇబ్బంది పడుతున్నారని విద్యుత్ చార్జీలు తగ్గించి రూ 400 కోట్లు రాయితీ ఇచ్చామన్నారు. త్వరలో సెలూన్లకుకూడా తక్కువ ధరకు విద్యుత్ ఇచ్చే ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 10 ఇళ్లున్న చోట కూడా కరెంటు సరఫరా ఉన్నదన్నారు. భవాని ప్రసాద్ కృషివల్లే ఇక్కడ డివిజన్ కేంద్రం మంజూరు చేసామని జన్మస్తలాన్ని మరచిపోని గొప్ప వ్యక్తిత్వత్వం గలవ్యక్తి అన్నారు. ఆయన నేతృత్వంలో సంస్థ ఎంతో బాగా నడుస్తోందని అభినందించారు.



విద్యుత్ డివిజినల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న విద్యుత్‌శాఖ మంత్రి కళా వెంకట్రావు

రానున్న రోజుల్లో కూడా చార్జీలు పెరగవన్నారు. సంస్థ చైర్మన్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ మంత్రి కళా ఎంతో మానవతా విలువలుగల వ్యక్తని ఆయన మార్గదర్శకత్వంలో సంస్థ పురోభివృద్ధి సాధి స్తోందన్నారుస ఎంఎల్ఏ బండారు మాధవనాయుడు, కొత్తపల్లి సుబ్బా రాయుడు నిమ్మల రామా నాయుడు ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ సిఎండి హెచ్.వై.దొర నెడ్‌క్యాప్‌చైర్మన్ ఎం.కమలాకరబాబు చైర్మన్ రత్నమాల అంద్రాజు చల్లారావు తదితర నాయకులు మాట్లాడారు.

కొగటం విజయభాస్కర్‌రెడ్డి అక్రమ అరెస్టు

- విడుదల చేయాలంటూ అనంత వెంకటరామిరెడ్డి నిరసన

అనంతపురం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త : జన్మభూమి-మాఊరు ముగింపు కార్యక్రమం శుక్రవారం నాల్గవ డివిజన్‌లో జరిగింది. టీడీపీకి చెందిన కార్పోరేటర్ లక్ష్మిరెడ్డి, వైకాపా నాయకులు కొగటం విజయభాస్కర్‌రెడ్డి మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో పోలీసులు శుక్రవారం అర్థరాత్రి సమయంలో అక్రమంగా అరెస్టు చేశారు. టీడీపీ నేతలు వైసీపీ నేతలపై కుట్ర రాజకీయాలు పన్నుతున్నారని పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయిస్తున్నారని వైసీపీ నేతలు అంటున్నారు. అర్థరాత్రి సమయంలో అనంతపురం వైకాపా సమన్వయ కర్త, మాజీ ఎంపి అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డిలు 3టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. వైకాపా కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో ధర్నాలో పా ల్గొన్నారు. విజయ భాస్కర్‌రెడ్డిని విడుదల చేయాలంటూ వైసీపీ నేతలు ప ట్టుబట్టారు. ఈ కా ర్యక్రమంలో వైకాపా నాయకులు వెన్నపూస రవీంద్రరెడ్డి, పెన్నోహోబిళేసు పాల్గొన్నారు.



కొగటం విజయభాస్కర్‌రెడ్డితో ఎమ్మెల్సీ గోపాల్‌రెడ్డి

వివేకానందుడి బోధనలు యువతకు ఆదర్శం

వర్ధన్నపేట, జనవరి 12, ప్రభాతవార్త : నేటి యువతకు మార్గదర్శకుడిగా నిలిచిన స్వామి వివేకానందుని బోధనలు ప్రతి ఒకరికి ఆదర్శమని వర్ధన్నపేట సబ్ఇన్స్పెక్టర్ సంపత్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం, వివేకానందుడి జయంతిని పురష్కరించుకొని పట్టణ కేంద్రంలోని వివేకానందుడి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం ఎస్ఐ మాట్లాడుతూ స్వామి వివేకనంద ఆలోచనలు ఆయన స్పూర్తి భారతదేశంతో పాటు ఇతరదేశాలకు ఆదర్శప్రాయమంగా నిలిచాయన్నారు. ఇతరదేశాలలో భారతదేశ మతసంస్కృతిని, గొప్పదనాన్ని చాటిన మహానీయుడన్నారు. నేడు గ్రామీణ యువత విద్య, వినయం,గౌరవం, ఇతరులపట్ల సేవభావంను పెంపొదించుకోవాలని ఎస్ఐ పేర్కోన్నారు.జయంతి వేడుకలలో వివేకానంద యువజన సంఘం అద్యక్షుడు భోయినపెల్లి దేవేందర్‌రావు,సభ్యులు పెద్దూరి రాజు,బొజ్జ సురెందర్,ఐత రవి, నరెందర్, రాజు,సునిల్.బాబురావు తదితరులు పాల్గొన్నారు.



స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్ఐ

రాష్ట్రంలో ధాన్యం సేకరణ విధానం భేష్

- రైతులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడిన కేంద్ర ఆహార ప్రజాపంపిణీ కార్యదర్శి రవికాంత్

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ధాన్య సేకరణ విధానం చాలా బాగుందని కేంద్ర ఆహార ప్రజా పంపిణీ కార్యదర్శి రవికాంత్ అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర లభించేలా వారికి అందుబాటులో ప్రతి ఐదు కిలో మీటర్లకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపంపిణీ, ధాన్యం సేకరణ విధానాలనన్ని పరిశీలిచేందుకు రాష్ట్ర పర్యటనకు వచ్చిన రవికాంత్ శనివారం పౌరసరఫరాల శాఖ భవన్‌లో భారత ఆహార సంస్థ, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం, కొత్తగూడెం, సిద్దిపేట,మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తున్న రైతులతో వీడియోకాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయాలు, రేషన్‌షాపుల్లో లబ్ధిదారులు ఐరిస్ ద్వారా సరుకుల తీసుకుంటున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రవికాంత్ మాట్లాడుతూ గత యేడాది కంటే ధాన్యం దిగుబడి ఎందుకు ఎక్కువగా వచ్చింది, కనీస మద్దతు ధర లభిస్తుందా, కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయా, ధాన్యం విక్రయించిన తరువాత ఎన్ని రోజులకు డబ్బులు మీ ఖాతాల్లోకి వస్తున్నాయి, ధాన్యం విక్రయాల్లో ఏమైనా సమస్యలు ఏమైనా ఉన్నాయా, ధాన్యం విక్రయించిన తరువాత ఎన్ని రోజులకు డబ్బులు మీ ఖాతాల్లోకి వస్తున్నాయి. ధాన్యం విక్రయాల్లో ఏమైనా సమస్యలు ఎదురువతున్నాయా వంటి అంశాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న విధానాల వల్ల రైతులకు కనీస మద్దతు ధర లభించడంతో పాటు మద్యవర్తుల ప్రమేయం లేకుండా ధాన్యం డబ్బులు సకాలంలో రైతుల ఖాతాలో జమ కావడం, ఐరీస్ బయోమెట్రిక్, రేషన్ పోర్టబులిటీ వంటి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నాయని రవికాంత్ అన్నారు.

గత యేడాది ఖరీఫ్ కంటే ఈ యేడాది ఖరీఫ్‌లో తెలంగాణ పౌరసరఫరాలశాఖ 208 శాతం అధికంగా ధాన్యాన్ని కొనుగోలుకు గల కారణాలను అధికారులకు అడిగి తెలుసుకున్నార. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన ప్రాజెక్టులు, సకాలంలో వర్షాలు, 24 గంటలు విద్యుత్, రైతు బంధు వంటి పథకాలు రాష్ట్రంలో ధాన్యం దిగుబడికి ప్రధాన కారణాలని, గత యేడాది 16లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయగా, ఈ యేడాది ఇప్పటి వరకు 38లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని కమిషనర్ అకున్ సబర్వాల్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వివిధ బకాయిలు, అదేవిధంగా మార్కెట్ రుసుం, అర్‌డిసెస్ కమిషన్ ఇతర అంశాలకు సంబంధించి ఎఫ్‌సిఐ నుంచి రావాల్సిన బకాయిలను త్వరగా విడుదల అయ్యేలా చూడాలని కోరారు. పోర్టబులిటీ విధానాన్ని కూడా లబ్దిదారులు భారీ ఎత్తున ఉపయోగించుకుంటున్నారని, గడిచిన పది నెలల్లో ఒక కోటి 13లక్షలు, 74 వేల 658 పోర్టబిలిటీ లావాదేవీలు జరిగాయని కమిషనర్ రవికాంత్ దృష్టికి తీసుకుని వెళ్లారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ సరుకులు తీసుకోవడానికి కొంత మంది వృద్దులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకుని 16 జిల్లాల్లో 5186 రేషన్ ఐరిస్ విధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు.

మా పొలం వద్ద ప్రభుత్వం పెట్టిన కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని, అక్కడికి ధాన్యం తెచ్చి అమ్ముకుంటున్నామని, క్వింటాలుకు రూ.1870 కొన్నారని, నాలుగు రోజుల్లో మా బ్యాంకులోకి డబ్బులు వచ్చాయని భూపాలపల్లికి చెందిన రైతు పేర్కొన్నారు. తనకు మూడు ఎకరాలు పొలం ఉందని, నీళ్ల వచ్చాయని, కరెంటు, రైతు బందు వచ్చిందన్నారు. ఈ సారి పంట పడిందన్నారు. మాకు ఈ సారి ఖనాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా 29 క్వింటాళ్లు అమ్మితే రూ.51వేలు వచ్చాయన్నారు.



శనివారం పౌరసరఫరాల శాఖ భవన్‌లో భారత ఆహార సంస్థ, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశమైన కేంద్ర ఆహార ప్రజా పంపిణీ కార్యదర్శి రవికాంత్

పంచాయతీ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి: రమణ

హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త: పంచాయతీ ఎన్నికల్లో స్థానికంగా ఉండే పరిస్థితులకు అనుగుణంగా నాయకులు ఒకరినొకరు సమన్వయంతో ముందు కెళ్లాలని టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రమణ సూచించారు. శనివారం ఆయన పార్టీ నాయకులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత నాలుగున్నరేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించకుండా పంచాయతీలను నిర్వీర్యం చేసిందని రమణ మండిపడ్డారు. వృద్దాప్య ఫించన్ రూ.వెయ్యి నుంచి రూ.2016కు పెంచుతామని టిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినా ఇంతవరకు అమలు చేయలేదని దుయ్యబట్టారు. కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబూనాయుడు అక్కడ వృద్దాప్య ఫించన్‌ను రూ.1000 నుంచి రూ.2000కు పెంచడమే కాకుండా జనవరి నుండే అమలు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలు అనుమానాలున్నాయని వాటిని పార్టీ నివృత్తి చేస్తుందని రమణ పేర్కొన్నారు.



టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రమణ

పాడి రైతులకు ప్రోత్సాహం

63 కోట్లతో తిమ్మాపూర్ ప్లాంట్: ఎంపి వినోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి వినోద్

కరీంనగర్, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి: ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్న పాల ఉత్పత్తులను ఇక రాష్ట్రంలోని విక్రయాలకు సరిపడా ఉత్పత్తి పెంచి లక్ష్యంగా పాడి రైతులకు ప్రోత్సాహం అందిస్తామని ఎంపి బి. వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం కరీంనగర్ డైయిరీ అవరణలో ఆయన మట్లాడుతు జిల్లాలోని తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ గ్రామ శివారులో నూతనంగా డైయిరీ ఏర్పాటుకు కోసం రూ. 63 కోట్లు మంజూరి చేసింది. సబ్సిడి రూ. 10 కోట్లు బ్యాంక్ రూణం రూ. 53 కోట్లు కేటాయించారని తెలిపారు. వేములవాడ, ఆసిఫాబాద్, మంచిర్యాలలో డైయిరి యూనిట్లను మంజూరు చేయాలని కేంద్రానికి ప్రతిపాదనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈపాటికే ఇస్తున్న గెదేలు ఆవుల పంపిణీ రెట్టింపు చేసే యోచనలో సిఎం కేసిఆర్ వున్నారని యోచించారు. ఆయన వెంట డైయిరీ ఛైర్మన్ చలిమేడ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ యువజన నాయకత్వ సదస్సు

గవర్నర్‌ను ఆహ్వానించిన ఎంపి కవిత

టవ్హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త: హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ యువజన నాయకత్వ సదస్సు జరగనుంది. ఈనెల 18 నుంచి 20 వరకు యువజన నాయకత్వ సదస్సు జరగనుంది. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈనెల 19న అన్నా హాజరే సదస్సుకు హాజరుకానున్నారు. ఈనెల 20న ముగింపు సదస్సుకు గవర్నర్ నరసింహన్ హాజరు కానున్నారు. ఈమేరకు శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కవిత కలిసి ఆహ్వానించారు.



శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న నిజామాబాద్ ఎంపి కవిత

వార్డులు 1534, నామినేషన్లు 1227

- 'పంచాయతీ పోరు'పై రిజర్వేషన్ల ప్రభావం
- రాష్ట్రంలోనే అతితక్కువగా నామినేషన్లు

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త: అత్యధికంగా మన్యం ప్రాంతమైన భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఈ జిల్లాలో తొలి విడతగా ఎన్నికలు జరుగబోతున్న 174 గ్రామపంచాయతీలలో 1534 వార్డులుండగా, ఆ వార్డులకు దాఖలైన నామినేషన్లు కేవలం 1227మాత్రమే. అంటే ఒక్కొక్క వార్డుకు సగటున ఒక్కటంటే ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదన్న మాట. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గిరిజనేతరులకు నిరాశ తప్పడం లేదు. ఇక్కడ పంచాయతీ సర్పంచులతో పాటు వార్డుసభ్యుల స్థానాలలో ఎక్కువ భాగం గిరిజనులకే రిజర్వ్ చేయడంతో ఇతరులకు పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. జిల్లాలోని మొత్తం 479 గ్రామపంచాయతీలలో 454 ఏజెన్సీ ప్రాంతంలోనే ఉన్నాయి. అంటే గిరిజనేతరులు(ఎస్సీ, బీసీలతో సహా) పోటీచేసే అవకాశం ఉన్నది కేవలం 25 చోట్ల మాత్రమే. ఈ నేపథ్యంలో సర్పంచుల స్థానాలతోపాటు, వార్డుసభ్యులకు కూడా పోటీ తక్కువగా ఉంది. ఇక్కడ తొలివిడతలో ఎన్నికలు జరిగే 174 గ్రామపంచాయతీలలో సర్పంచి పదవులకు పోటీ చేస్తున్న వారి సంఖ్య కేవలం 276గా నమోదైంది. వార్డులలో కూడా మొత్తం 1534 వార్డులకు గాను కేవలం 1227 నామినేషన్లు మాత్రమే నమోదయ్యాయి. అంటే వార్డులలో అత్యధికం ఏకగ్రీవమయ్యాయని తెలుస్తోంది. సర్పంచుల స్థానాలలో కూడా కనీసం పలు చోట్ల ముఖాముఖి పోటీలే ఉన్నాయి. రాష్ట్రంలోనే నామినేషన్ల సంఖ్య పరంగా చూస్తే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోనే అతి తక్కువ శాతం నమోదయ్యాయి. తొలివిడతలో కేవలం 33 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్న మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో కూడా సర్పంచుల స్థానాల్లో 199 మంది పోటీ పడుతున్నారు. 49 సర్పంచుల స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న వరంగల్ అర్బన్ జిల్లాలో కూడా సర్పంచుల స్థానాలకు 280 మంది నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహారణకు ఇంకా గడువు ఉండటంతో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఏకగ్రీవాలకు ఇంకా అవకాశాలు చాలా ఉన్నాయి. సర్పంచుల స్థానాల్లో ఈసారి చదువుకున్న గిరిజనులు పోటీ చేస్తుండటంతో పరిపాలనలో తమ పాత్ర చాలా తక్కువగా ఉంటుందనే భావనతో వార్డుసభ్యుల స్థానాలలో కూడా పోటీ చేసేందుకు గిరిజనేతరులు అంతగా ముందుకు రావడం లేదు. ఏజెన్సీ రిజర్వేషన్ల కారణంగా ఈ జిల్లాలో ఇలాంటి విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది. తెలంగాణ రాష్ట్రంలోనే ఇలాంటి పరిస్థితి ఎక్కడా లేకపోవడంతో భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు ఇదో ప్రత్యేకతగా మారి పోయింది. ఈ జిల్లాలో అశ్వాపురం మండలంలో 24 గ్రామపంచాయతీలు, 214వార్డులకు, బూర్గంపాడు మండలంలో 17 గ్రామపంచాయతీలు, 164 వార్డులకు, చర్ల మండలంలో 26 గ్రామపంచాయతీలు, 232 వార్డులకు, దుమ్ముగూడెం మండలంలో 37 పంచాయతీలు, 324 వార్డులకు, మణుగూరు మండలంలో 14 గ్రామపంచాయతీలు, 132 వార్డులకు, పాల్వంచ మండలంలో 36 పంచాయతీలు, 222 వార్డులకు, ములకలపల్లి మండలంలో 20 గ్రామపంచాయతీలు, 186 వార్డులకు తొలివిడతలో ఎన్నికలు నిర్వహించనున్నారు. రెండు, మూడో విడతలలోనైనా ఈ పరిస్థితి మారి, తమకు అవకాశం ఉన్న ప్రాంతాల్లోనైనా గిరిజనేతరులు ఎక్కువ మంది పోటీ చేస్తారో, లేదో వేచి చూడాల్సిందే.

చట్టప్రకారం ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలి: విప్ పల్లా

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : పార్టీ ఫిరాయించి..కాంగ్రెస్ కండూవాలు కప్పుకున్న ఎమ్మెల్సీల వాదనలు ముగిశాయి. వీరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మండలి ఛైర్మన్‌ను కోరామని..నిర్ణయిం కోసం వేచి చూస్తున్నామని మండలిలో ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మరో విప్ బొడకుంటి వెంకటేశ్వర్లుతో కలిసి శనివారం మండలి మీడియా పాయింట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరిన నలుగురు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేఆయలని కౌన్సిల్ ఛైర్మన్‌కు ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. నెలరోజులుగా విచారణ జరుగుతోందని, సభ్యులు సమయం అడిగితే ఛైర్మన్ ఇచ్చారన్నారు. గురువారం వ్యక్తిగతంగా విచారణకు హాజరయ్యారన్నారు. రాములునాయక్ అడ్వకేట్ కూడా నిన్నడే వచ్చారనీ, వాదనలు వినిపించారనాన్రు. అందుకే నిర్ణయాన్ని రిజర్వే చేశారన్నారు. మిగతా ఇద్దరు ఎమ్మెల్సీలకు శుక్రవారం కూడా విచారణ చేశారని..తమ అడ్వకేట్ కూడా వాదనలను వినిపించారని పల్లా పేర్కొన్నారు.. ముగ్గురు ఎమ్మెల్సీల సాక్ష్యాలను ఛైర్మన్‌కు ఇచ్చామని అన్నారు.

వరంగల్‌లో ఆపరేషన్ యాంటీ టెర్రరిస్టు దాడి

- ఎంజిఎం చౌరస్తాలో కలకలం
- పొగల మధ్య టెర్రరిస్టుల అరెస్ట్
- భద్రకాళీ ఆలయంలోనూ ఆక్టోపస్ బృందాల తనిఖీ
- ఆక్టోపస్ కమెండోస్ బలగాల మాక్ డ్రిల్

ప్రభాతవార్త ప్రతినిధి - వరంగల్: త్రినగరిలో టెర్రరిస్టులు ప్రవేశిస్తే సమర్థవంతంగా ఎదుర్కోనేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందింది. నిత్యం జనంతో రద్దీగా ఉండే వరంగల్ ఎంజీఎం చౌరస్తాలో శనివారం టెర్రరిస్టుల ఉనికిని గుర్తించి వారిపై ఆకస్మిక దాడి చేయడంలో ఆక్టోపస్ యాంటీ టెర్రరిస్టు కమెండోలు సఫలీకృతమయ్యారు. ఓ కారులో వెళుతున్న టెర్రరిస్టులపై బాంబులతో దాడి చేసి దట్టమైన పొగల మధ్య కాల్పులు జరుపుతూ.. ఆ కారును చుట్టుముట్టి తప్పించుకుపోతున్న టెర్రరిస్టులను అణచివేయడంలో ఆక్టోపస్ కమెండోలు పైచేయి సాధించారు. పూర్తిగా సినీ ఫక్కీలో సాగిన ఈ దాడుల నేపథ్యంలో ఇటు హన్మకొండ.. అటు వరంగల్ ప్రధాన రహదారుల మధ్య ట్రాఫిక్‌ను నిలిపివేశారు. ఆ తరువాత ఇది మాక్ డ్రిల్‌గా వరంగల్ పోలీసు కమిషనరేట్ ప్రత్యేక నిఘా బృందం ప్రకటించడం విశేషం.

వరంగల్ ఎంజీఎం కూడలి వద్ద ఓ వైపు భద్రకాళి ఆలయం, మరోవైపు తెలంగాణ జిల్లాల కేంద్ర బిందువైన ఎంజీఎం ఆసుపత్రి, ఇంకొక వైపు గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ కార్యాలయాలు ఉన్నాయి. శనివారం కారులో టెర్రరిస్టులు వెళుతున్నారన్న సమాచారంతో ఆక్టోపస్ బృందాలు ఒక్కసారిగా పోలీసు జాగిలాలతో సహా విరుచుకుపడ్డాయి. కమెండోలు విసిరిన బాంబుల తాకిడికి ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలతో నిండిపోయింది. వెంటనే కారు డోరు తీసుకుని ఓ టెర్రరిస్టు భద్రకాళి ఆలయం వైపు దూసుకుపోతుండగా.. ఆక్టోపస్ కమెండోలు అతడిపై కాల్పులు జరుపుతూ ఆ టెర్రరిస్టును పట్టుకుని బంధించారు. ఇంకో టెర్రరిస్టు మరో డోరు తీసుకుని బయటకు దూకగానే పోలీసు జాగిలంతో కమెండోలు ఉక్కుపాదాన్ని మోపారు. అంతేకాకుండా కారులోపల మరికొంత మంది టెర్రరిస్టులు ఉండడంతో దానిని చుట్టు ముట్టి కాల్పులు జరుపుతూ లొంగిపోవాల్సిందిగా హెచ్చరికలు జారీ చేసి వారిని అదుపులోకి తసుకున్నారు. అనంతరం యాంటీ టెర్రరిస్టు ఆక్టోపస్ కమెండోల బృందం దీనిని మాక్ డ్రిల్‌గా స్పష్టం చేసింది.



మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఆక్టోపస్ కమెండోలు

వరంగల్ మహానగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇలాంటి చర్యలు ఉపయోగపడ తాయని.. పోలీసు బలగాలు నిరంతరం అప్రమత్తంగా ఉన్నట్లు కమెండోలు తెల్పి చెప్పారు. కాగా, అంతకు ముందు భద్రకాళి ఆలయంలో ప్రవేశించిన ఆక్టోపస్ కమెండోలు ఆక్కడ నక్కి ఉన్న టెర్రరిస్టులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఇలా కొత్తగా వరంగల్ పోలీసు కమీషనరేట్ అమ్ముల పొదిలో చేరిన ఆక్టోపస్ యాంటీ టెర్రరిస్టు బృందాలు నిత్యం డేగ కళ్ల నీడలో పహారా కాయనున్నాయని శనివారం నాటి పోలీసుల మాక్ డ్రిల్ స్పష్టం చేసింది.

వాహనాల రద్దీకి పరిష్కారం 'ఫాస్టాగ్'

- ఆయిల్ కంపెనీలతో ఎన్‌హెచ్ఎఐ ఒప్పందం

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త: పండుగల వేళ, ఇతర రద్దీ సమయాల్లో జాతీయ రహదారులపై టోల్‌గేట్ల వద్ద వాహనాలు బారులు తీరడం... ప్రయాణికులు ఇబ్బందులు పడటం... వంటి సంఘటనలకు 'ఫాస్టాగ్' విధానమే పరి ష్కార మార్గంగా కనిపిస్తోంది. దేశంలో జాతీయ రహదారులపై వాహనాలు ప్రయాణించేందుకు పలుచోట్ల టోల్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుందనే విషయం తెలిసిందే. దేశంలోని 29 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలలో వేగవంతమైన, సుఖవంతమైన ప్రయాణాల కోసం 1,15,435 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదా రులున్నాయి. ఈ జాతీయ రహదారులపై ఇప్పటివరకు 479చోట్ల 'టోల్‌ప్లాజా'లు పని చేస్తున్నాయి. నిత్యం లక్షల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఈ జాతీయ రహదారులపై వాహనదారుల నుంచి టోల్ ఫీజు వసూలు చేసేందుకు ఏర్పాటు చేసిన టోల్‌ప్లాజాల వద్ద జరుగుతున్న జాప్యంతో వాహనదారులు ఇబ్బంది పడటంతోపాటు పలు రకాల నష్టాలు సంభవిస్తున్నాయి. పండుగల వేళల్లోనైతే టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు ఏకంగా గంటలకొద్దీ నిలిచిపోతున్నాయి. ఒక్కొక్క వాహనం నుంచి టోల్‌ఫీజు వసూలు చేసేందుకు తక్కువలో తక్కువగా కనీసం 1నుంచి 2 నిమిషాల సమయం పడుతుంది. ఈ వ్యవధిలో వాహనాల సంఖ్య కాస్త ఎక్కువగా ఉన్న పుడు టోల్‌ప్లాజాను దాటేందుకు పలు వాహనాలకు దాదాపు 15 నిమిషాల నుంచి 30 నిమిషాల వరకు సమయం పడుతోంది. ఈ పరిస్థితులలో ప్రయాణికుల విలువైన సమయం వృథాగా పోతుండటంతోపాటు, ఇంధనం కూడా వృథా అవుతోంది. ఇదే సమయంలో టోల్‌ప్లాజాల వద్ద వాహనాల నుంచి వెలువడే పొగ వల్ల వాయుకాలుష్యం కూడా పెరిగిపోతోంది. దేశంలోని 479టోల్‌ప్లాజాల వద్ద అంచనా వేసుకుంటే ప్రతిరోజు వేల లీటర్ల ఇంధనం వృథా అవడంతోపాటు, విపరీతమైన కాలుష్యం కూడా వెలువడుతోంది. అత్యవసర పనులపై ప్రయాణించేవారి సమయం కూడా వృథా అవుతోంది. ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం 'ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్(ఇ.టి.సి)' విధానం ప్రవేశపెట్టింది. ఈ విధానాన్ని అమలు చేసే బాధ్యతను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్.హెచ్.ఎ.ఐ) ద్వారా ఏర్పాటైన 'ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్(ఐహెచ్‌ఎంసిఎల్)' సంస్థకు అప్పగించి 2016 ఏప్రిల్‌లో 'ఫాస్టాగ్' పేరుతో ప్రారంభించారు. ఈ విధానం సత్ఫలితాలనివ్వడంతో ప్రస్తుతం దేశంలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల్లో 450 టోల్‌ప్లాజాల్లో అమలు చేస్తున్నారు. టోల్‌ప్లాజాల దగ్గర టోల్‌ఫీజు చెల్లించేందుకు ఎలాంటి జాప్యం లేకుండా వాహన దారులు ఫాస్టాగ్ విధానంలో ముందస్తుగానే టోల్‌ఫీజును టోల్‌ప్లాజాల వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ ఆఫ్ సేల్ విధానంలో చెల్లించ డంతోపాటు ఆన్‌లైన్‌లో, ఎంపిక చేసిన బ్యాంకుల శాఖలలో చెల్లింపులకు అనుమతులిచ్చారు. ఈ ఫాస్టాగ్ చెల్లింపులను మరింత అందుబాటులోకి తెచ్చి, వాహనదారులకు సౌలభ్యంగా ఉండేందుకుగాను తాజాగా ఆయిల్ కంపెనీలతో 'ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్' సులభతరం చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, హిందూస్తాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ సంస్థలు తాజా ఒప్పందంలో భాగస్వాములుగా మారాయి. ఈ విధానంలో వాహన దారులకు మరింత చేంవయ్యేందుకు ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్, రెండు కొత్త 'యాప్'లను ప్రవేశపెడుతోంది. 'మై ఫాస్టాగ్', 'ఐహెచ్ ఎంసిఎల్‌పిఒఎస్' పేరుతో ప్రవేశపెడుతున్న ఈ యాప్‌లతో వినియోగదారులు తమ బ్యాంకుఖాతా, యుపిఎ విధానం ద్వారా టోల్‌ఫీజు చెల్లించేందుకు వీలవుతుందని ఆ సంస్థ ప్రకటించింది. జాతీయస్థాయిలో 'ఒన్ నేషన్-ఒన్ ట్యాగ్' నినాదంతో అన్ని రాష్ట్రాలను అనుసంధానించడం ద్వారా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని మరింతగా అందుబాటులోకి తేవాలని యోచిస్తున్నారు. ఇప్పటికే ఈ విధానాన్ని హైదరాబాదుతోపాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని 25 టోల్‌ప్లాజాలలో అమలు చేస్తుండగా, ఇతర అన్ని రాష్ట్రాల్లో కూడా అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ చర్యల ద్వారా దేశంలోని అన్ని ప్రాంతాల్లో టోల్‌ప్లాజాల దగ్గర ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం, ఇబ్బందులు, జాప్యం లేని సులభతరమైన ప్రయాణాలను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు చెప్తున్నారు.



ఓ టోల్‌ప్లాజాలో వాహనాల రద్దీ

సిటీ పోలీసులకు కీ అవార్డుల ప్రదానం

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 310 మంది సిటీ పోలీసు అధికారులు, సిబ్బందికి పోలీసు కమిషనర్ అంజనీకుమార్ శనివారం కీ అవార్డులు ప్రధానం చేశారు. బషీర్‌బాగ్‌లోని కొత్వాల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శాంతి భద్రతల విభాగం తరపున 108 మంది, ట్రాఫిక్ తరపున 80 మంది, సిసిఎస్ తరపున 27 మంది, ఎస్‌బి తరపున 22 మంది, టాస్క్‌ఫోర్స్ తరపున 10 మంది, సిఎస్‌డబ్ల్యు తరపున ఆరుగురు, సాయుధ బలగం తరపున 16 మంది, సిపిఎల్ అంబర్‌పేట్ నుంచి నలుగురు, ఐటి సెల్ నుంచి ఎనిమిది మంది, షీ బృందాల నుంచి నలుగురు, భరోసా నుంచి నలుగురు, కొత్వాల్ కార్యాలయం నుంచి ఏడుగురు, కంట్రోల్ రూం నుంచి ఆరుగురు, కమ్యూనికేషన్స్ విభాగం నుంచి ఎనిమిది మంది వున్నారు. 2018 నవంబర్, డిసెంబర్ నెలకు సంబంధించి వీరికి ఈ అవార్డులు అందజేశారు.

గాంధీభవన్‌లో పిజెఆర్ 71వ జయంతి వేడుకలు

హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త: తెలంగాణ ప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ పి.జనార్థన్‌రెడ్డి 71వ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ భవన్‌లో పి.జెఆర్. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పి.జె.ఆర్ తన జీవితం మొత్తం కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటు పడ్డారన్నారు. పేద, బడుగు, కార్మిక వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటాలు చేసారన్నారు. జంట నగరాలకు కృష్ణాజలాలను రప్పించడంలో ఆయన కీలక పాత్ర వహించడం జరిగిందన్నారు. మెట్రో రైలుకు అంకురార్పన చేసింది ఆయనేనన్నారు. జంటనగరాల శాసనసభ్యులను ఢిల్లీకి తీసుకుని వెళ్లి అక్కడి మెట్రో వ్యవస్థను పరిశీలించడమే కాకుండా ఢిల్లీ మెట్రో రైల్ ఎండి శ్రీధరన్‌ను హైదరాబాద్‌కు రప్పించి అధ్యయనం చేయించరన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు టి.కుమార్‌రావు, టిపిసిసి ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కన్వినర్ జి.నిరంజన్, ప్రధాన కార్యదర ఇశ హుజ్మషకీర్, కార్యదర్శులు అల్లం భాస్కర్, కన్నయ్యలాల్, అధికార ప్రతినిధి కాల్వ సుజాతలు పాల్గొన్నారు.

పంచాయతీలను ఏకగ్రీవం చేయడం సరికాదు

టిజెఎస్ అధ్యక్షుడు కోదండరామ్

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయని, ఎన్నికల ముందు ప్రధాన ఎన్నికల అధికారి రజత్ కుమార్ ఆస్తులు, ప్రస్తుత ఆస్తులపై విచారణ జరపాలని, ఈ విషయంలో సిఇసికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరాం అన్నారు. శనివారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌లకు శిక్షన ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం మంచి పరిణామం అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో మా పార్టీ తరుపున నామినేషన్లు వేస్తున్నారన్నారు. పూర్వం నమ్మకం విశ్వాసంతో పార్టీ సిద్ధాంతం కోసం పనిచేసేవారన్నారు. ప్రస్తుతం సిద్ధాంతాలను పక్కన పెట్టి పార్టీలు మారుతున్నారన్నారు. బట్టలు మార్చినంత తేలికగా ప్రస్తుత నేతలు పార్టీలుమారుతున్నారన్నారు. భారతదేశంలో స్పీకర్ వ్యవస్థ ఇంకా బాగా పటిష్టం కావాల్సిన అవసరం ఉందన్నార. సచివాలయాన్ని కాదని ఎక్కడి నుంచైనా పనిచేయవచ్చనే భావన నేటి పాలకుల్లోఏర్పడిందన్నారు. ఫిరాయింపులు మీద అధికార ప్రతిపక్ష అభ్యర్థుల విషయంలో స్పీకర్ సమాంతరరంరంగా వ్యవహరించాలన్నారు. గత అనుభవాల నుంచి కూటమి పాఠాలు నేర్వాలి అన్నారు. కూటమి భవిష్యత్తుపై ఇప్పటి వరకు చర్చలు జరగలేదన్నారు. మా భవిష్యత్తు ఇతర పార్టీల మీద ఆధారపడి ఉండదని, కూటమి వల్లే ఓటమి చెందామని కొందరు కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యలు అది వారి వ్యక్తిగతం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారంపై మేము స్పందించాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ ఎన్నికల్లో పోటీ విషయంపై ఇంకా ఎలాంటిచర్చలు జరగలేదన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గ్రామాభివృద్ధికి కట్టుబడిన వారికి మద్దతు ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు శిక్షణ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం మంచి పరిణామం అని, శిక్షణ కాదు, పంచాయతీలకు నిధులు ఇవ్వాలన్నారు.

స్వదేశంలో సనాతన ధర్మానికి సంకెళ్లా?

- ఫొటోలకే పరిమితమౌతున్న వివేకానంద జయంతి ఉత్సవాలు
- ఓ యువతా మేలుకో.. నీ కర్తవ్యం తెలుసుకో



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 12, ప్రభాతవార్త : స్వామి వివేకానందుని ఉపన్యాసాలు యువతకు భగవద్గీత. భారతదేశం బానిస సంకెళ్లలో మగ్గుతున్న తరుణంలో దేశ ప్రతినిధిగా స్వామి వివేకానందుడు పాల్గొని వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్న చికాగో పార్లమెంట్‌లో 1893 సంవత్సరంలో ప్రసంగించిన ఆయన ఉపన్యాసానికి ఆ సమావేశాల్లో పాల్గొన్న వారంతా ఫిదా అయ్యారు. ఆ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను గుక్కతిప్పుకోకుండా వారికి వివరించారు. ఆయన ఉపన్యాసం పూర్తయిన వెంటనే వారంతా కరతాళ ధ్వనులతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతటి మహానుభావుని స్ఫూర్తిని యువతలో నింపేందుకే దేశంలో చాలా ప్రాంతాల్లో స్వామి వివేకనంద విగ్రహాలను ఏర్పాటు చేసి వారి జయంతిని యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నారు. కాని ప్రభుత్వం వివేకానంద జయంతి ఉత్సవాలను మొక్కుబడిగా నిర్వహిస్తూ, తూతూ మంత్రంగా నిర్వహించడం జరపడం చూస్తుంటే మన జాతీయ నాయకులకు, మహాపురుషులకు ఎంతటి విలువ ఇస్తుందో అని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. వివికానందుని ఉపన్యాసాలకు, ఆయన వ్యక్తిత్వానికి ప్రభావితులైన చాలామంది ఆయన పేరుతో వివిధ సంస్థలను, యువజన సంఘాలు, సేవాసంస్థలను ఏర్పాటు చేసి స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు చేస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం జయంతి రోజు కేవలం విగ్రహాని పూలమాలలు వేసి చేతులు దులుపుకుంటుందన్న విమర్శలు లేకపోలేదు.

ఇక రాజకీయ నాయకుల గురించి చెప్పనక్కరలేదు. తాము ఎవరి విగ్రహానికి పూలమాల వేస్తున్నామో కూడా తెలియకుండా వేసేవారు కొందరు కాగా, మరికొందరు విగ్రహం ఎవరిది, వారి వ్యక్తిత్వం, ప్రాముఖ్యత, త్యాగం, దేశభక్తి ఇలా ఏమీ పట్టించుకోకుండా పూలమాలలు వేస్తూ ఫోటోలకు పోజులిచ్చి తమ అనుచరులతో ఫోటోలు తీయించుకొని పత్రికలకు, టివి ఛానళ్లకు పంపి తామేదో దేశాన్ని ఉద్ధరిస్తున్నట్లుగా మురిసిపోతుంటారు. భారతీయ సంస్కృతిని దేశవిదేశాల్లో చాటి చెప్పిన నరేంద్రునికి మనం ఇచ్చే నివాళి ఇదేనా... ఇనుపకండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువత దేశానికి కావాలని అలాంటి యువత తయారైతే దేశ ప్రగతినే మార్చివేస్తానంటూ ఆశించిన ఆయనకు మనం ఇచ్చే గౌరవం ఇదేనా...? నాడు నరేంద్రుని ఉపన్యాసాలతో ప్రభావితమై ఎంతో మంది యువత ఆయన వెంట నడిచారు. మరి నేడు ఎంతమంది వివేకానందుడు చూపించిన బాటలో నడుస్తున్నారు.. అని ఒక్కసారి అవలోకనం చేసుకుంటే చిమ్మ చీకటిలో చిరుదీపంలా కనిపిస్తుంది.

నేడు దేశం లౌకికవాదం ముసుగు కప్పుకొని కొందరు దేశాన్ని అందులో ఉన్న మనల్ని ముందుకు నడిపిస్తున్నారని అపోహలు చోటుచేసుకుంటున్నాయి. పొరపాటుగా భారతీయ సంస్కృతి గురించి ఎవరైనా మాట్లాడితే వెంటనే లౌకికవాదులమని చెప్పుకునే కుహనా లౌకిక వాదులు వెంటనే లౌకికవాదంపై దాడి జరిగిందని, దేశం నాశనమై పోతుందని పత్రికల్లో, టివిల్లో, సోషల్ మీడియాలో గగ్గోలు పెట్టి భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. వారికి లౌకికవాదం అంటే తెలియక కాదు... వారూ ఈ దేశంలోనే జీవిస్తూ, ఇక్కడి మట్టిలోనే పుట్టి, ఇక్కడి సంస్కృతి గురించి అన్ని తెలిసి కూడా లౌకికవాదం పేరుతో గల్లీలో గ్రామ సింహాలవలె లొల్లి పెడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. అసలు లౌకికవాదం అంటే ఈ దేశం, ఈ ధర్మం, ఈ సంస్కృతిగురించి నోరు విప్పకుండా ఉండడమేనా... లౌకికవాదమని దేశభక్తులు ప్రశ్నిస్తున్నారు. మన పెద్దలు చెప్పినట్లు ఏ జాతి అయితే తన గతాన్ని మర్చిపోతుందో దానికి మనుగడ ఉండదు అనేది ఎంత నిజమో వివేకానంద జయంతి ఉత్సవాలను తూతూమంత్రంగా నిర్వహించడం స్వామిని, వారు యువతకు ఇచ్చిన పిలుపును సైతం కనుమరుగు చేయడమే అనకతప్పదు. నేటి యువత సైతం నేడు టివిలు, పత్రికల్లో వచ్చే ప్రకటనలు, అంతర్జాలంలో కనిపించే అబద్దాల చిత్రాలను చూసి ప్రభావితమై తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని పలువురు మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువత స్వామి వివేకానందుడు చూపిన బాటలో నడిచి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆశిస్తున్నారు. ఈ దిశగా యువత, విద్యార్థులు ముందుకు నడవాలంటే స్వామి వివేకానందుని జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికి తెలిసేలా జయంతి ఉత్సవాల సందర్భంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో అవగాహన కల్పించే వేదికలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిన నాడే స్వామి వివేకానంద ఆశయాలకు అడుగులు వేసిన వారవుతారని పలువురు విద్యావేత్తలు, మేథావులు ఆశిస్తున్నారు. స్వేచ్ఛ ముసుగులో పత్రికారంగం, ప్రసారమాధ్యమాలు, సోషల్ మీడియా, ఇంటర్నెట్, వాట స్ప్, ట్విట్టర్, ఇన్‌స్టాగామ్ వివిధ సాధనలతోపాటు మానవ హక్కుల వేదికల్లో పనిచేస్తున్న మేథావులు అసలు సిసలైన భారతీయ సంస్కృతి పరిరక్షణకు ఆలోచించి మద్దతు తెలపాల్సిన తరుణం ఆసన్నమైందని దేశహితాన్ని కోరుతున్న వారు పేర్కొంటున్నారు.

ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, దేశభక్తులు కళ్లు తెరవకుంటే మళ్లీ బానిస బతుకుల్లోకి జారిపోతారని పలువురు హెచ్చరిస్తున్నారు. పరాయి పాలనలో ఎంతో గుండె ధైర్యంతో స్వామి వివేకానందుడు ఉద్యమించాడని, నాటి ప్రజలు జీవన విధానాల్లో సంస్కృతి సంప్రదాయాలు, కట్టుబాట్లను వదలనందునే నరేంద్రున్ని నాటి పరిస్థితులు ప్రేరేపించాయని అధ్యయనాలు తెటతెల్లం చేస్తున్నారు. నేటి పరిస్థితులు ఇందుకు భిన్నంగా కొనసాగడం అందరిని ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయనడంలో సందేహం లేదు.



శనివారం ఎగ్జిబిషన్‌లో పోలీస్ స్టాల్‌ను హైదరబాద్ కమిషనర్ అంజనీకుమార్ ప్రారంభించిన అనంతరం పిల్లలకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

22న హైదరాబాద్‌కు అమిత్‌షా

పార్లమెంటరీపార్టీ ఇన్‌ఛార్జీలతో భేటీ

హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త : బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్ షా ఈనెల 22న హైదరాబాద్ నగర పర్యటనకు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసిన నేపథ్యంలో రెండు నెలల్లో జరగబోయే పార్లమంటు ఎన్నికలపై సమాలోచనలు చేసేందుకు అమిత్‌షా రాష్ట్రానికి వస్తున్నట్లుగా తెలిసింది. పార్టీ సీనియర్ నేతలు, పార్లమెంటరీ పార్టీ ఇన్‌ఛార్జీలతో ఆయన ప్రత్యేకంగా భేటీ కానున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు డా.కె. లక్ష్మన్ తెలిపారు. ఇప్పటికే రాష్ర బిజెపి రానున్న పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధం అవుతున్నారు. గత రెండు మూడురోజులుగా ఢిల్లీకి వెళ్లి పలువురు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ ప్రాజెక్టులు..నిధులు విడుదలపై వినతులు అందజేశారు. ఇప్పటికే గత నాలుగున్నరేళ్ల కాలంలో తెలంగాణ కు 2 లక్షల కోట్లను వివిధ పథకాల గ్రాంట్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని రాష్ట్ర బిజెపి నాయకులు స్పష్టం చేస్తున్నారు. అయితే వీటిని చెప్పకుండా..టిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే విధంగా ఆరోపణలు చేస్తుందని వారు మండిపడుతున్నారు.

ఈ నేపథ్యంలో కేంద్రం ఈ నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రానికి విడుదల చేసిన రూ. 2 లక్షల కోట్ల వివరాలతో కూడిన ఒక పుస్తకాన్ని ముద్రించి ప్రజల్లో విస్తృతంగా పంపిణీ చేసి..ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన సన్నహాలను రాష్ట్ర నాయకులు చేస్తున్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఒంటరిగి 17 స్థానాల్లో పోటీ చేస్తామని ఇటీవలే కేంద్ర మాజీమంత్రి, సికింద్రాబాద్ ఎంపీ బండారు దత్తాత్రేయ ప్రకటించారు. ఇందుకు అనుగుణంగానే రాష్ట నాయకులు వచ్చే పార్లమెంటు ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్దం చేసేందుకు అవసరమైన రంగాన్ని సిద్దం చేస్తున్నారు.

రాష్ట్రంలో అమలవుతున్న కార్యక్రమాలు దేశానికే ఆదర్శం

100 దేశాల్లో టిఆర్ఎస్ శాఖలు ఏర్పాటు చేస్తాం: కవిత

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ నాయకత్వంలో అనేక కార్యక్రమాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎంపీ కవిత తెలిపారు. మన పారిశ్రామిక పాలసీ చూసి అమెరికాలో కూడా ఇంతమంఇచి పాలసీ లేదని అక్కడి వారు అంటున్నారన్నారు. తెలంగాణభవన్‌లో శనివారం జరిగిన లండన్ ఎన్ఆర్ఐ సంఘం 8వ వార్షికోత్సవ సమావేశం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై ఆమె ప్రసంగించారు. కేసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అద్బుతంగా పనిచేసి తెలంగాణ బిడ్డల అండతో రెండోసారి కూడా అధికారంలోకి వచ్చామన్నారు. తెలంగాణను చూసి ప్రభుత్వ పనితీరు..అభివృద్ధి చెందుతున్న విధానం చూసి మీరు గర్వపడేలా చేస్తామన్నారు. ఎన్ఐఆర్‌ల సంక్షేమం కోసం 100 కోట్ల ఇప్పటికే మంజూరు అయి ఉన్నాయని కవిత తెలిపారు. కేటిఆర్ నేతృత్వంలో ఎన్ఐఆర్ పాలసీ రూపొందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మీరందరూ తలెత్తుకుని నిలబడేలా..గర్వపడేలా టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్ఐఆర్‌ల టిఆర్ఎస్ సెల్ ఇక్కడ పార్టీకి..అక్కడ మన వారికి వారధిలా ఉండాలన్నారు. ఉద్యమస్ఫూర్తిని వీడకుండా ఎన్ఐఆర్‌లు పనిచేయాలన్నారు. మనమంతా కలిసి పనిచేస్తే దేశానికి ప్రపంచానికి తెలంగాణ ఆదర్శవంతంగా నిలుస్తుందని కవిత వెల్లడించారు.

33 దేశాల్లో టిఆర్ఎస్ ఎన్ఐఆర్ సెల్స్ ఉన్నాయని కవిత పేర్కొన్నారు. రానున్న రోజుల్లో 100 దేశాల్లో శాఖలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రో. జయశంకర్ సార్ స్ఫూర్తితో సూచనలతో విదేశాలతో విదేశాలోల తెలంగాణ కోసం వివిధ పేర్లతో ఎన్ఐఆర్‌లు సంఘాలు పెట్టి పనిచేశారన్నారు. నవి ్వన నాపచేను పండినట్టుగా అనేక అనుమానాలు ఎదుర్కొని తెలంగాణ సాధించామన్నారు. సాధించిన రాష్ట్రంలో గులాబీ జెండా ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని కవిత పేర్కొన్నారు.

యువత దృఢసంకల్పానికి ప్రతిబింబం వివేకానంద

- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: యువత దృఢ సంకల్పానికి స్వామి వివేకానంద ప్రతిబింబమని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. వివేకానందుని మాటలను ఆచరణలో పెట్టడం ద్వారా జీవితంలో యువత మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాక్షించారు. యువజనోత్సవం సందర్భంగా హైదరాబాద్ స్వర్ణభారత్ ట్రస్ట్‌లో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ వివేకానందుని బోధనలు అసాధారణమైనవన్నారు. అవి కాలదోషం పట్టనివని, అన్ని కాలాలకు వర్తించే నిరంతర గంగాప్రవాహాలు ఆయన బోధనలు అని వ్యాఖ్యానించారు. భారతీయ సంస్కృతిలో తాత్విక, సమీకృత, సార్వత్రికమైన లక్షణాలు ఉన్నాయని వివరించారు. ప్రపంచం ఎదుర్కొనే అనేక సమస్యలకు పరిష్కారాలు ఇందులో ఉన్నాయని వెల్లడించారు. వైవిధ్యమైన మతాలను, సాంస్కృతిక నమ్మకాలను, వివిధ అభిప్రాయాలను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చి వివిధ అభిప్రాయాల మధ్య చక్కని వారధిని నిర్మించిన ఘనత వివేకానందుని సొంతమని తెలియచేశారు. వారి బోధనలను జీవితంలో ఆచరించడం ద్వారా ప్రాజ జీవితాల్లో సానుకూలమైన మార్పులు సాధ్యమని పేర్కొన్నారు. 125 ఏళ్ల క్రితం చికాగో సర్వమత సమ్మేళనంలో వివేకానందుని ప్రసంగం యావత్ ప్రపంచానికి దిశానిర్దేశం చేసిందని, వారి వాక్పటిమ, నిజాయితీతో కూడిన సంభాషణ ప్రతీ ఒక్కరినీ సమ్మోహితులను చేసిందని చెపా ్రరు. మహిళా సాధికారత, ఆత్మ విశ్వాసం, ధైర్యం లాంటి అంశాల గురించి తెలియచేసిన సూక్తులు యువతకు ఆదర్శనీయమన్నారు. బాధలపై దృష్టిని కేంద్రీకరించకుండా వాటి పరిష్కారం మీద ఉంచాలని తెలిపారు. ఆధునిక యువత అద్భుతాలు సాధించగలరని వివేకానందుడు మనసా, వాచా, కర్మణగా నమ్మారన్నారు. యువశక్తిని ప్రపంచానికి తెలియచేసిన వారి జీవితం యువతకు ఆదర్శనీయమని వెల్లడించారు. వివేకానందుని సందేశాలు సూటిగా యువత హృదయాన్ని తాకుతాయని ఉపరాష్ట్రపతి చెప్పారు.

బడ్జెట్‌పై ఫ్రీజింగ్ ఎత్తివేయాలి

- హాస్టళ్ల కరెంటు బకాయిలు, మెస్ బిల్లులకు వెంటనే బడ్జెట్ విడుదల చేయాలి
- ముఖ్యమంత్రికి ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : రాష్ట్రంలోని బిసి హాస్టళ్లలోని గత 7 నెలలుగా బడ్జెట్ విడుదల చేయక పోవడంతో హాస్టళ్ల నిర్వహణ చాలా ఇబ్బందిగా తయరైందని, మూసివేసే పరిస్థితి ఏర్పడిందని వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య.. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు లేఖ రాశారు. ఆర్థిక శాఖవారు బడ్జెట్‌పై ఫ్రీజింగ్ పెట్టడం మూలంగా బిల్లులు పాస్ కావడం లేదని, వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేయాలని కోరారు. రాష్ట్రంలోని 700 బిసి హాస్టళ్ల మెస్‌ఛార్జీలు, కరెంటు బిల్లులు పాస్ కావడం లేదన్నారు. వడ్డీలకు అప్పులు తెచ్చి హాస్టళ్లు నడిపిస్తున్నారన్నారు.

లక్షల రూపాయల అప్పులు పెరగడం వల్ల హాస్టళ్ల నడపటం కష్టంగా మారిందన్నారు. వెంటనే బడ్జెట్ విడుదల చేయాలనీ కోరారు. హాస్టళ్ల బిల్లులు నెలనెల సక్రమంగా చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. 2009లోనే గ్రీన్‌ఛానల్ పెట్టారని కానీ అమలు చేయటం లేదన్నారు. హాస్టళ్ల కరెంటు బిల్లులు బకాయిలు గత 12 నెలలుగా చెల్లించడం లేదని, కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాని ఆయన పేర్కొన్నారు.

విద్యుత్ శాఖ అధికారులు పదేపదే హాస్టళ్లకుకరెంటు కట్ చేస్తున్నారన్నారు. ఒకవైపు విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయనీ, కరెంటు కట్‌చేస్తే విద్యార్థులు ఎలా చదువుతారని కృష్ణయ్య ప్రశ్నించారు. ఒకరోజు కరెంటు లేకపోతే విద్యార్థులకు భోజనాలు పెట్టే పరిస్థితి ఉండదని వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు గత 6నెలలు నుంచి కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించటం లేదన్నారు. సబ్బు, నూనెల పైసలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే 6నెలల బకాయిలు చెల్లించాలని కోరారు.

గత 10 నెలల నుండ పెండింగ్‌ఓ ఉన్న ట్యూటర్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, విద్యార్థులకు ఎస్సీ,ఎస్టీ వాళ్లకు ఇచ్చినట్లు బిసి విద్యార్థులకు కూడా మంజూరు చేయాలని, భవన మరమ్మత్తులు, సున్నం వేయడానికి నిధులు ఇవ్వాలని కృష్ణయ్య కోరారు. 10వ తరగతి విద్యార్థులకు 28 వేలు పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. సిబ్బంది లేక హాస్టళ్లలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వెంటనే ఖాళీపోస్టులు భర్తీ చేయాలని, కంటిజేంటు నిధులు ప్రతినెల భవన నిర్వహణకు సరిపోనూ మంజూరు చేయాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లకు కల్పిస్తున్న మాదిరిగా వాటర్‌ప్లాంట్, గేమ్స్, స్పోర్ట్స్ మెటిరీయల్, టివి సదుపాయాలు కల్పించాలని కృష్ణయ్య కోరారు.

కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 69 పాఠశాల బిసి హాస్టళ్లను విద్యార్థుల సంఖ్య లేదనే కారణంతో మూసివేశారని ఆయన మండిపడ్డారు.

పాఠశాల హాస్టళ్లలో సంఖ్య లేకపోతే కాలేజీ హాస్టళ్లుగా మార్చాలని ప్రభుత్వం జీవో జారీ చేసిందని కృష్ణయ్య పేర్కొన్నారు.

అయితే హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్ మూడు జిల్లాల్లో కాలేజీ హాస్టళ్లు ప్రారంభించారన్నారు. కానీ మిగతా జిల్లాల్లో ఇంతవరకు కాలేజీ హాస్టళ్లుగా మార్చలేదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సంఖ్యలేని పాఠశాల హాస్టళ్లను కాలేజీ హాస్టళ్లుగా మార్చాలని ఇందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

రాఫెల్ ఒప్పందంలో ప్రధానమంత్రే దళారి

సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : రాఫెల్ ఒప్పందంలో ప్రధానమంత్రే మధ్యదళారీ అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారయణ అన్నారు. రాఫెల్ ఒప్పందంలో దళారులు లేరని కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని, ప్రధాని మధ్యదళారీ అయినప్పుడు ఇక వారితో పనిఏముందన్నారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటనలో 10 శాతం అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్నా, మరి 33 శాతం మహిళా రిజర్వేషన్ల బిల్లును ఎందుకు పెండింగ్‌లో పెట్టారని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయడంలో, శబరిమలలో స్త్రీలకు సమాన హక్కులు ఇవ్వడానికి వ్యతిరేకిస్తున్న కేంద్రం మహిళా వ్యతిరేకులుగా మారిపోయిందని విమర్శించారు. పౌరసత్వ గుర్తింపు అంశంలో స్వయాన ప్రభుత్వమే మత విభజనకు పురికొల్పిందన్నారు. ఈనెలలో బాబ్రీ మసీదు కూల్చివేతపై సుప్రీంకోర్టులో విచారణ జరగబోతోందని, ఈ సమయంలో ఆయోధ్యలో రామాలయం కట్టి తీరుతామని బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా ప్రకటించడం ప్రత్యక్షంగా న్యాయ వ్యవస్థను బ్లాక్‌మెయిల్ చేయడమే అవుతుందని పేర్కొన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ అమలుకాలేదని, కేవలం 40 వేల మందికే ఇచ్చి మూడు లక్షల మందిని వీధులపాల్చేశారని విమర్శించారు. అవినీతి రహిత ప్రభుత్వమని పదే పదే చెబుతున్న కేంద్రం రాఫెల్ కుంభకోణంలో కూరుకుపోయిందని ఆరోపించారు. బిజోపి జాతీయ స్థాయి కార్యకర్తల సమావేశంలో మోదీ ఇచ్చిన ఉపన్యాసం అబద్దాలేనన్నారు. బ్లాక్‌మనీ మీద దాడిచేసి, ప్రతీ కుటుంబానికి 15 లక్షల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్న వాగ్దానం గాలిలో కలిసిపోయిందన్నారు. దొంగ డబ్బు ఒక్క పైగా పట్టుకోకపోగా, నల్లడబ్బంతా తెల్లగా మారిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు.

బిగ్ సిలో సెల్‌ఫోన్ల గజదొంగ అరెస్టు



బిగ్ సి షోరూం నుంచి చోరీకి గురైన సెల్‌ఫోన్లను మీడియాకు చూపుతున్న నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు కూడా వటన్నారు

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: నగర శివార్లలోని రామచంద్రపురంలో గల బిగ్ సి షోరూం నుంచి ఖరీదైన సెల్‌ఫోన్లను దొంగిలించిన ఓ గజదొంగను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి చోరీకి గురైన ఐదు లక్షల 54 వేల రూపాయలకు పైబడి విలువగల 35 సెల్ ఫోన్లను, ఆరు మెమెరీ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ శనివారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని కిషన్‌బాగ్‌కు చెందిన ఫయాజుల్లా ఖాన్ అలియాస్ ఫయాజ్ (38) ఓ గజదొంగ. చిన్నతనంలోనే ఇతని తల్లిదం డ్రులు చనిపోవడంతో చిన్నాచితక పనులు చేసుకుంటూ జీవనం సాగించినప్పటికీ వ్యసనాలకు లోనుకావడంతో దారితప్పాడు. మద్యానికి బానిసగా మారడం, పేకాట ఆడడం వంటి చెడు అలవాట్లకు లోనయి విచ్చలవిడిగా జీవించేందుకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలోనే పదేళ్లుగా నేరమయ జీవనం గడుపుతున్నాడు. పగటిపూట ఆటోలో తిరుగుతూ అల్లం, వెల్లుల్లి అమ్మడం, పాత దుస్తులు అమ్మడం వంటివి చేస్తూనే అదను చూసి తాళాలు వేసిన ఇళ్లు, షోరూంలకు కన్నాలు వేయడం, అందినం త దోచుకోవడం చేయసాగాడు. ఫయాజ్ చోరీలలో అతని మిత్రుడు షేక్ అహ్మద్ అలియాస్ లాలు కూడా సహకరించే వాడు. ఇద్దరు కలిసి జంట నగరాల, శి వారు ప్రాంతాలలో ఆరు చోట్ల నేరాలు చేసి జైలుకు కూడా వెళ్లారు. 2016 మార్చి నెలలో చాదర్‌ఘాట్ పోలీసులు వీరిద్దరిని అరెస్టు చేసి జైలుకు తరలించడం తో పాటు ఇద్దరిపై పిడి నమోదు చేశారు. 2017 జూన్ నెలలో జైలు నుంచి విడుదలయ్యాక ఇద్దరు మరోమారు చోరీలు చేయసాగారు. అనంతరం నల్లగొండ పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. 2018 ఏప్రిల్ నెలలో ఫయాజ్ జైలు నుంచి విడుద లయ్యాక ఆటోలో అల్లం, వెల్లుల్లి అమ్ముతూనే చోరీ కోసం అనువైన ప్రాంతాని ్న వెతికాడు. రామచంద్రపురంలో గల బిగ్ సి షో రూంలో చోరీకి ఫయాజ్ పక్కాగా వ్యూహం రచి ంచాడు. గత డిసెంబర్ 28వ తేదీన అర్థరాత్రి సమయంలో బిగ్ సి షోరూం గోడకు కన్నం వేసి లోపలికి ప్రవేశించిన ఫయాజ్ అందులోని 35 ఖరీదైన సెల్‌ఫోన్లను ఆరు మెమొరీ కార్డులను దొంగిలించాడు. దీనిపై షో రూం నిర్వాహకులు ఫిర్యాదు చేయగా సైబరాబాద్ పోలీసులు విచారణ చేబట్టారు. కాగా అక్కడ దొంగిలించిన సెల్‌ఫోన్లను ఫయాజ్ శనివారం నాడు అబిడ్స్‌లోని జగదీష్ మార్కెట్‌లో విక్రయించేందుకు రాగా దీనిపై సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి మొత్తం చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం రామచంద్రపురం పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో నిందితుడిని పట్టుకున్న పశ్చిమ మం డల టాస్క్‌ఫోర్స్ పోలీసులను కమిషనర్ అంజనీ కుమార్ అభినందించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

‘హాక్ ఐ’తో చోరీ వస్తువుల పట్టివేత

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: జంట నగరాలలో పోలీసు విభాగం ఆవిష్కరించిన హాక్ ఐ అప్లికేషన్ వినియోగం మరి ంత పెరుగుతోంది. ఈ అప్లికేషన్‌ను వినియోగించడం ద్వారా చాలా మంది చోరీకి గురైన లేదా పోగొట్టుకున్న వస్తువులను తిరిగి పొందుతున్న ఉదంతాలు ఎక్కువగా వున్నట్లు పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. 2015లో దీనిని ఆవిష్కరించగా నగర పోలీసు విభాగం గణాంకాల ప్రకారం ఎనిమిది లక్షల 96 వేల 30 వేల మంది వినియోగదారులు ఈ అప్లికేషన్‌ను వాడుతునా ్నరు. కాగా ఈ అప్లికేషన్ వాడడం వల్ల ఇప్పటివరకు రెండు లక్షల రూపాయల విలువచేసే 24 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగర ప్రజలు హాక్ ఐ అప్లికేషన్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ కోరారు. హాక్ ఐ అప్లికేషన్ వి నియోగదారులతో బషీర్‌బాగ్‌లోని కమిషనర్ కార్యాలయంలో ఆయన శనివారం భేటీ అయ్యారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లా డుతూ టెక్నాలజిని వాడడం ద్వారా నేరాల నివారణ చాలావరకు సాధ్యమయ్యిందని అన్నారు. ఈ విషయంలో పౌరులు ప్రజల కు సహకరించాలని ఆయన కోరారు.

తొలి వన్డేలో ఆసీస్ విజయం

ఆసిస్ 288, టీమిండియా 254/9
రోహిత్ శతకం వృథా



సిడ్నీ: ఆస్ట్రేలియాకి సొంతగడ్డపై టెస్టులో ఓటమి రుచిచూపిన భారత జట్టు...వన్డే సిరీస్‌ని మాత్రం ఓటమితో ఆరంభించింది. సిడ్నీ వేదికగా శనివారం జరిగిన తొలి వన్డే మ్యాచ్‌ఓల ఓపెనర్ రోహిత్ శర్మ (129బంతుల్లో 10ఫోర్లు, 6సిక్సర్లతో 133) శతకం బాదినా... టీమిండియాకి 34 పరుగుల తేడాతో కంగారుల చేతిలో ఓటమి తప్పలేదు. రోహిత్ సెంచరీ చేసినా జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. 289 పరుగుల లక్ష్యఛేదనలో రోహిత్‌శర్మతో పాటు మహేంద్రసింగ్ ధోని (96బంతుల్లో 3ఫోర్లు, ఒక సిక్సర్‌తో 51) నిలకడగా ఆడినా...కీలక సమయంలో వికెట్లు చేజార్చుకోవడంతో ఆఖరికి భారత్ 254/9కే పరిమితమైంది. దీంతో...మూడు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0తో ఆధిక్యంలో నిలిచింది.

ఆస్ట్రేలియా బ్యాటింగ్ సాగిందిలా....

టాస్ గెలిచిన తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు టీమిండియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంది. టీమిండియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఆసీస్ బ్యాట్స్‌మెన్ బౌండరీల వరద పారించి స్కోరుబోర్డును పరుగులు పెట్టించారు. ఆసీస్‌కు ఆదిలోనే భువి దెబ్బకొట్టాడు. మూడో ఓవర్‌లోనే సారథి ఆరోన్ ఫించ్ (6)ను భువి పెవిలియన్‌కు చేర్చాడు. మరో ఎండ్‌లో ఉన్న ఓపెనర్ కారే మాత్రం వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్‌కు తోడుగా నిలకడగా ఆడాడు. అయితే కుల్దీప్ ముందు కారే ఆటలు సాగలేదు. 10 ఓవర్‌లో కుల్దీప్ వేసిన ఐదో బంతిని ఆడిన కారే దాన్ని భారీ షాట్‌గా మలచబోయాడు. బౌండరీ వద్ద ఉన్న రోహిత్ శర్మ బంతిని అనూహ్యంగా క్యాచ్ పట్టడంతో కారే పెవిలియన్‌కు చేరాడు. ఖవాజా టీమిండియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ 69బంతుల్లో అర్థశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో ఉన్న షాన్ మార్ష్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయితే ఖవాజా దూకుడును జడేజా అడ్డుకున్నాడు. 29ఓవర్లో జడేజా వేసిన బంతికి ఉస్మాన్‌ఖవాజా (81బంతుల్లో 6ఫోర్లతో 59) ఎల్‌బిగా వెనుదిరిగాడు. అనంతరం మరో ఎండ్‌లో ఉన్న షాన్ మార్ష్ సైతం చెలరేగి ఆడాడు. 66బంతుల్లో అర్థశతకం పూర్తి చేసుకున్నాడు. కెరీర్‌లో 13వ అర్థశతకాన్ని పూర్తి చేసుకున్న షాన్ మార్ష్ (70బంతుల్లో 4ఫోర్లతో 54పరుగులు)ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్‌కు చేర్చాడు. అప్పటికి ఆసీస్ స్కోరు 191/4. నాలుగు వికెట్లు చేజార్చుకున్న తర్వాత ఫించ్ సేన దూకుడు పెంచింది. బౌండరీల మోత మోగించింది. హ్యాండ్స్‌కాంబ్ 50బంతుల్లో అర్థశతకం పూర్తి చేసుకున్నాడు. అనంతరం దూకుడు పెంచి టీమిండియా బౌలర్లను ఎదుర్కొన్నాడు. అయితే మరో రెండు ఓవర్లలో మ్యాచ్ పూర్తవుతుందనగా...హ్యాండ్ స్కాంబ్ (61బంతుల్లో 6ఫోర్లు, రెండు సిక్సలతో 73పరుగులు)ను భువనేశ్వర్ కుమార్ పెవిలియన్‌కు చేర్చాడు. మాక్స్‌వెల్ (11), స్టొయినిస్ (47 నాటౌట్)గా నిలిచారు. దీంతో ఆసీస్ గౌరవప్రదమైన స్కోరు సాధించింది. నిర్ణీత 50ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. భారత బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ (2/66), కుల్దీప్ యాదవ్ (2/54)ఫర్వాలేదనిపించారు. రవీంద్ర జడేజా ఒక వికెట్ తీశాడు.

రోహిత్ శర్మ శతకం వృథా....

289పరుగుల లక్ష్యఛేదనలో భారత్‌కి మెరుగైన ఆరంభం లభించలేదు. భారత్ వరుస వికెట్లు కోల్పోవడంతో ఆదిలోనే కష్టాల్లో పడింది. నాలుగు పరుగులకే మూడు ప్రధాన వికెట్లు కోల్పోవడంతో భారత్‌పై ఒత్తిడి పెరిగింది. ఓపెనర్ శిఖర్ ధావన్ (0) డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. ధావన్ ఎదుర్కొన్న తొలి బంతికే ఔటయ్యాడు. దాంతో గోల్డెన్ డక్‌గా ఔటైన అపప్రథను మూటగట్టుకున్నాడు. ఆసీస్ పేసర్ బెహ్రాన్‌డార్ఫ్ వేసిన తొలి ఓవర్ ఆఖరి బంతిని ఆడటంలో తడబడిన ధావన్ వికెట్ల ముందు దొరికిపోయాడు. అటు తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ విరాట్ కోహ్లీ (3)సైతం నిరాశపరచాడు. నాలుగో ఓవర్‌లో రిచర్డ్‌సన్ వేసిన మూడో బంతిని ఆడబోయిన కోహ్లీ స్టొయినిస్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో టీమిండియా నాలుగు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆపై వెంటనే అంబటి రాయుడు (0) డకౌట్ కావడంతో భారత్ మరింత కష్టాల్లో పడింది. ఈమ్యాచ్‌లో యువ పేసర్ రిచర్డ్‌సన్...కెప్టెన్ కోహ్లీ, అంబటి రాయుడు వికెట్లు తీసి ఆసీస్‌కు బ్రేక్ ఇచ్చాడు. ఈ దశలో ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యత తీసుకున్న రోహిత్ శర్మ-మహేంద్రసింగ్ ధోని జోడీ తీసుకున్నారు. వీరిద్దరూ భారత ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. నాలుగో వికెట్‌కి అభేద్యంగా 137 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. ఈ క్రమంలో ఇద్దరూ అర్థశతకాలు పూర్తి చేసుకోవడంతో భారత్ ఒకానొక దశలో 140/3తో మెరుగైన స్థితిలో నిలిచింది. అయితే డిసెంబర్ 2017 తర్వాత ధోని అర్థ సెంచరీ చేశాడు. కానీ...జట్టు స్కోరు 141 వద్ద ధోనీ....బెహ్రాండార్ఫ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. దీంతో వీరిద్దరి భాగస్వామ్యానికి తెరపడింది. ఆతర్వాత రోహిత్ దూకుడు పెంచాడు. 62బంతుల్లో అర్థసెంచరీ పూర్తి చేసిన రోహిత్ శర్మ 110బంతుల్లో సెంచరీ చేశాడు. వన్డే కెరీర్‌లో అతనికిది 22వ సెంచరీ. సాధించాల్సిన రన్‌రేట్ ఎక్కువగా ఉండటంతో మెరుపులు మెరిపించాడు.



మార్కస్ స్టొయినిస్ వేసిన 44వ ఓవర్లో వరుసగా సిక్స్, ఫోర్ బాది 12 పరుగులు రాబట్టాడు. అనంతరం వచ్చిన దినేశ్ కార్తీక్ (12), రవీంద్ర జడేజా (8) నిరాశపరిచారు. అయినప్పటికీ...ఒక ఎండ్‌లో 46వ ఓవర్ వరకూ పోరాడిన రోహిత్ శర్మ...జట్టు స్కోరు 221 వద్ద ఔటయ్యాడు. దీంతో...భారత్ ఓటమి ఖాయమైంది. అయితే...ఆఖర్లో భువనేశ్వర్ కుమార్ (23బంతుల్లో 4ఫోర్లతో 29నాటౌట్) బ్యాట్ ఝుళిపించి దాటిగా ఆడాడు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కాకపోతే భువనేశ్వర్ ఓటమి అంతరాన్ని కాస్త తగ్గించాడు. ఆసీస్ బౌలర్లలో యువ పేసర్ రిచర్డ్‌సన్ నాలుగు వికెట్లు సాధించగా, బెహ్రాన్‌డార్ఫ్, మార్కస్ స్టొనిస్ తలో రెండు వికెట్లు తీశారు. పీటర్ సిడిల్‌కు వికెట్ దకింది. ఇర జట్ల మధ్య రెండో వన్డే మంగళవారం జరగనుంది.



ఆస్ట్రేలియన్ ఓపెన్
నా ఆఖరి టోర్నీ
కన్నీటితో టెన్నిస్‌కు ముర్రే వీడ్కోలు
తుంటినొప్పితో కెరీర్‌కు ముగింపు

సిడ్నీ: బ్రిటన్ స్టార్ ఆండీ ముర్రే టెన్నిస్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయం తీసుకున్నాడు. దీంతో సుదీర్ఘ కాలంగా వేధిస్తున్న తుంటిగాయంతో ఈ మాజీ ప్రపంచ నంబర్‌వన్ టెన్నిస్ కెరీర్ అర్థాంతరంగా ముగిసిపోతోంది. సోమవారం ఆస్ట్రేలియన్ ఓపెన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో 31ఏళ్ల ముర్రే ఆస్ట్రేలియన్ ఓపెన్ తర్వాత తాను రిటైరవుతున్నట్లు ప్రకటించాడు. సొంతగడ్డపై ఈ ఏడాది వింబుల్డన్ ఆడిన తర్వాత గుడ్‌బై చెప్పాలనుకున్నానని, అయితే అప్పటివరకు తాను నొప్పితో ఆడలేనని ఈ సందర్భంగా అన్నాడు. రిటైర్మెంట్ ప్రకటన సందర్భంగా ముర్రే కన్నీళ్ల పర్యంతమయ్యాడు. ము ర్రే మాట్లాడుతూ 'నా పరిధుల మేరకే ఇన్నాళ్లూ ఆడుతూవస్తున్నా. కానీ గాయాల నొప్పిని భరించలేకపోతున్నా. తుంటి గాయం చాలా బాధపెడుతోందని అన్నాడు. అందుకే శిక్షణలో కానీ టోర్నీల్లో కానీ పాల్గొనలేకపోతున్నా. ఏదోలా ఓర్చుకుంటూ కొంత వరకు ఆడగలనేమో. కానీ అంత సహనంతో బాధను భరిస్తూ ప్రాక్టీస్‌లో గానీ పోటీల్లో గానీ శ్రద్ధ పెట్టలేకపోతున్నా. చివరగా వింబుల్డన్ టోర్నీలోనే ఆడా. ఆ టోర్నీతోనే కెరీర్ ముగిద్దామనుకున్నా. కానీ అక్కడ వరకు ఆటను కొనసాగించే పరిస్థితి లేదు. కాబట్టి ఇదే నా ఆఖరి టోర్నీ కావచ్చని ముర్రే ఉద్వేగంగా పేర్కొన్నాడు.

మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు నెగ్గిన ముర్రే..

ఆండీ ము ర్రే తన కెరీర్‌లో మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు నెగ్గాడు. 1936లో ఫ్రెడ్ పెర్రీ వింబుల్డన్ గెలిచిన తర్వాత బ్రిటన్ అభిమానులు మళ్లీ టైటిల్ సాధించే తమ దేశపు ఆటగాడి కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ఎట్టకేలకు 2013లో సొంతగడ్డపై వింబుల్డన్ గెలిచి ముర్రే 77ఏళ్ల కల నెరవేర్చాడు. 2012లో యూఎస్ ఓపెన్ గెలిచిన ము ర్రే...మరో మూడేళ్లకు 2016లో వింబుల్డన్‌తో పాటు ఫ్రెంచ్ ఓపెన్‌నూ కైవసం చేసుకున్నాడు. అంతేకాదు....వరుసగా రెండు ఒలింపిక్స్‌లలో (2012, 2016) అతను స్వర్ణ నెగ్గి ఈ ఘనత సాధించిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు. 2016 నవంబర్ 7 నుంచి వరుసగా 37 వారాల పాటు ప్రపంచ నంబర్‌వన్‌గా కొనసాగాడు. ఆతర్వాత గాయాలతో కనుమరుగైన ముర్రే....మళ్లీ గ్రాండ్ స్లామ్ టైటిళ్లు సాధించలేకపోయాడు. 2018లో యూఎస్ ఓపెన్‌లో మాత్రమే పాల్గొన్న ముర్రే... రెండో రౌండ్లోనే ఇంటిదారి పట్టాడు. ఇక, ఆస్ట్రేలియన్ ఓపెన్లో ఏకంగా ఐదుసార్లు ఫైనల్ చేరినా టైటిల్ గెలవలేకపోయాడు. ముర్రే ఖాతాలో మొత్తం 45 ఎటిపి టైటిల్స్ ఉన్నాయి.

రోహిత్‌కు అండ దొరకకనే ఓటమి : కోహ్లీ

సిడ్నీ: ఆరంభంలో వరుసగా వికెట్లు కోల్పోవడం...చివర్లో రోహిత్‌కు అండ దొరకకపోవడంతోనే ఓటమి



చవిచూశామని టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ అభిప్రాయపడ్డాడు. శనివారం ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో భారత్ 34 పరుగుల తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం కోహ్లీ మాట్లాడుతూ...ఈ రకమైన ఆటను మేం సమర్థించుకోం. ఈ మ్యాచ్‌లో బంతితో బాగానే రాణించామని అనుకుంటున్నా. ఎందుకంటే 300కిపైగా పరుగులు వచ్చే ఈ పిచ్‌లో ప్రత్యర్థిని 288కే పరిమితం చేశాం. కానీ ఆరంభంలోనే వరుసగా మూడు వికెట్లు కోల్పోవడం ఎప్పటికీ మంచిదికాదు. రోహిత్ అద్భుత ఆటకు ధోని మద్దతివ్వడంతో మాకు విజయావకాశాలపై ఆశలు చిగురించాయి. కానీ ధోని ఔట్ అవ్వడంతో రోహిత్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. రోహిత్‌కు అండగా మరో మంచి భాగస్వామ్యం నమోదైతే విజయం దక్కేది. కానీ ఆరంభంలోనే వరుసగా వికెట్లు కోల్పోవడం మా కొంపముంచింది. ఆసీస్ మాకంటే బాగా ఆడి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ ఫలితంతో మేం ఎలాంటి ఒత్తిడికి లోనవ్వడం లేదు. ఇలాంటి ఫలితాలు జట్టుగా ఇంకా మెరుగవ్వాల్సిన అవసరాన్ని గుర్తుస్తాయని చెప్పుకొచ్చాడు.

ఐపిఎల్ 2019 సీజన్‌కు స్టీవ్‌స్మిత్ దూరం?

న్యూఢిల్లీ : ఐపిఎల్ 2019 సీజన్‌కి ముందే రాజస్తాన్ రాయల్స్ జట్టుకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాట్స్‌మెన్, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ గాయం కారణంగా ఈ ఏడాది ఐపిఎల్‌కి దూరంకానున్నాడు. ప్రస్తుతం బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బిపిఎల్)లో ఆడుతున్న స్టీవ్‌స్మిత్ మోచేతికి తీవ్రగాయమైందని...అతను కోలుకోవడానికి కనీసం ఆరు వారాల సమయం పడుతుందని క్రికెట్ ఆస్ట్రేలియా (సిఏ) శనివారం ప్రకటించింది. గత ఏడాది బాల్ టాంపరింగ్ కారణంగా నిషేధం వేటు పడటంతో ఐపిఎల్ 2018 సీజన్‌కి స్టీవ్‌స్మిత్ దూరమైన విషయం తెలిసిందే. స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్‌లపై ఉన్న ఏడాది నిషేధం ఈ ఏడాది



మార్చి చివరి వారంతో ముగియనుంది. ఆ తర్వాత ఏప్రిల్‌లో ఈ ఇద్దరు స్టార్ క్రికెటర్లకి పునరాగమనం కోసం క్రికెట్ ఆస్ట్రేలియా ఏర్పాట్లు చేస్తుండగా...ఇంతలోనే స్మిత్ గాయపడ్డాడు. వాస్తవానికి స్టీవ్‌స్మిత్‌ని తొలుత వేలంలో విడిచిపెట్టాలని రాజస్థాన్ రాయల్స్ భావించింది. కానీ...సుదీర్ఘ చర్చల తర్వాత ఆ నిర్ణయాన్ని విరమించుకుని...అలానే టిమ్‌తో అట్టిపెట్టుకుంది. కానీ...తాజాగా గాయంతో ఆ ఫ్రాంచైజీకి స్మిత్ ఊహించని షాకిచ్చాడు. భారత్ వేదికగా మార్చి 23 నుంచి ఐపిఎల్ 2019 సీజన్ ప్రారంభంకానుండగా...ఆ తర్వాత మే 30 నుంచి ప్రపంచకప్ మొదలవనుంది. ఈ నేపథ్యంలో...ప్రపంచకప్‌లోపు స్మిత్ పూర్తిగా ఫిట్‌నెస్ సాధించేందుకు అతడ్ని ఐపిఎల్‌కి దూరంగా ఉంచాలని సిఏ భావిస్తోంది.

1000వ గెలుపుతో ఆస్ట్రేలియా జట్టు కొత్త చరిత్ర



సిడ్నీ: ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు చిరస్మరణీయ ఘనత అందుకుంది. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఆ జట్టు ఇప్పటివరకు 1000మ్యాచుల్లో గెలుపొంది సరికొత్త రికార్డు సృష్టించింది. సిడ్నీలో శనివారం భారత్‌తో జరిగిన వన్డేలో ఘన విజయం సాధించడంతో ఆసీస్ ఈ మైలురాయిని అందుకుంది. రిచర్డ్‌సన్ (4/26) సంచలన ప్రదర్శనతో కంగారులు 34పరుగుల తేడాతో భారత్‌ను ఓడించి సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. టెస్టు సిరీస్‌ను చేజార్చుకున్న సిడ్నీ మైదానంలోనే తిరిగి పుంజుకున్న ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో బోణీ కొట్టింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మట్లలో కలిపి 1000వ విజయాన్ని సాధించిన తొలిజట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. గతేడాది ఆడిన 13 వన్డేల్లో ఆసీస్ కేవలం రెండింటిలోనే విజయం సాధించింది. ఈ ఏడాది ఆరంభంలోనే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తొలి విజయాన్ని సాధించి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంది.

పదివేల పరుగుల క్లబ్‌లో ధోనీ

సిడ్నీ, జనవరి 12: భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ మరో రికార్డును నమోదు చేశాడు. వన్డేల్లో 10వేల పరుగుల క్లబ్‌లో మహీ చేరాడు. ఆస్ట్రేలియాతో తొలి వన్డేలో రిచర్డ్‌సన్ బౌలింగ్‌లో సింగిల్ తీయడం ద్వారా ఈ 10వేల మార్క్‌ను అందుకున్నారు. భారత్ తరుపున ఈ ఫీట్ అందుకున్న ఐదో బ్యాట్స్‌మెన్ ధోనీనే. మహీకన్నా ముందు భారత క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీ, రాహుల్ ద్రవిడ్, విరాట్ కోహ్లీ ఈ క్లబ్‌లో ఉన్నారు. ఓవరాల్‌గా వన్డే క్రికెట్ చరిత్రలో ఈ ఫీట్ అందుకున్న 12వ ఆటగాడిగా కెప్టెన్ కూల్ ధోని నిలిచాడు. శ్రీలంక క్రికెటర్ సంగక్కర తర్వాత ఈ ఘనత సాధించిన రెండో వికెట్



కీపర్-బ్యాట్స్‌మెన్‌గా ధోని నిలిచాడు. వన్డేల్లో ఇప్పటివరకు 333 మ్యాచ్‌లాడిన ధోని 10,224 పరుగులు సాధించగా...అందులో 10శతకాలు, 68 అర్థ శతకాలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 183. గతేడాది తిరువనంతపురం వేదికగా విండీస్‌తో ఐదో వన్డేకి ముందు ధోని 10వేల పరుగుల మార్కును చేరుకునేందుకు ఒక్క పరుగు దూరంలో నిలిచిన విషయం తెలిసిందే.

వివ్ రిచర్డ్స్ రికార్డు బద్దలుకొట్టిన రోహిత్‌శర్మ

సిడ్నీ, జనవరి 12: ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా హిట్ మ్యాన్ రోహిత్ శర్మ శతకంతో రాణించినా విజయానికి 34 పరుగుల దూరంలో భారతజట్టు ఆగిపోయింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0 ఆధిక్యంలో దూసుకెళ్లింది. అయితే, 110బంతుల్లో (7ఫోర్లు, 4సిక్సులతో 100పరుగులు) సాధించిన రోహిత్ శర్మ తన వన్డే కెరీర్‌లో 22వ శతకాన్ని నమోదు చేశాడు. అంతేకాదు, వెస్టిండీస్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ వివ్ రిచర్డ్స్ రికార్డును బద్దలు కొట్టాడు. ఆస్ట్రేలియా గడ్డపై రోహిత్‌శర్మ ఆడిన వన్డేల్లో అతడికిది నాలుగో శతకం. ఇప్పటివరకు ప్రపంచ క్రికెట్‌లో ఏ ఆటగాడు ఆస్ట్రేలియాలో అదీ వన్డేల్లో నాలుగు శతకాలు చేయలేదు. దీంతో విండీస్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ వివ్ రిచర్డ్స్ పేరిట ఉన్న మూడు శతకాల రికార్డును రోహిత్‌శర్మ



బద్దలు కొట్టాడు. కెప్టెన్ విరాట్‌కోహ్లీ ఆసీస్ గడ్డపై రెండు శతకాలు చేయగా, ఈ మ్యాచ్‌లో రాణించి ఉంటే, మూడు శతకాలు చేసిన వ్యక్తిగా నిలిచేవాడు. రెండో వన్డే ఈనెల 15న అడిలైడ్ వేదికగా జరగనుంది. ఈ ఏడాది జరగనున్న ఐసిసి ప్రపంచకప్ నేపథ్యంలో ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు చాలా ముఖ్యం. మానసికంగా మరింత బలంగా తయారవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని క్రికెట్ పండితుల విశ్లేషణ.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

- క్రీడలను ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్‌రావు
- పోటీలో 29 రాష్ట్రాల క్రీడాకారులు
- సిద్దిపేటలో పండగ వాతావరణం



హ్యాండ్ బాల్ పోటీలు ప్రారంభిస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో 5 రోజులు పాటు నిర్వహించే 64వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 హ్యాండ్ బాల్ బాలికల, బాలుర క్రీడా పోటీలు శనివారం పండగ వాతావరణంలో ప్రారంభమైనాయి. క్రీడా పోటీలను మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దేశంలోని 29 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. 25 బాలికల జట్లు, 28 బాలురుల జట్లు తలపడతున్నా యి. క్రీడల్లో 400 మంది బాలికలు, 451 మంది బాలురులు పాల్గొంట్టున్నారు. జమ్ముకాశ్మీర్ జార్ఖండ్, పాండిచ్చేరి, పుదుచేరి రాష్ట్రాల నుంచి బాలికల జట్లు మినహాయించి అన్ని రాష్ట్రాల జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయి. తమిళనాడు రాష్ట్రం మినహాయించి అన్ని రాష్ట్రాల నుంచి బాలురుల జట్లు పోటీల్లో తలపడుతున్నాయి. క్రీడా పోటీల నిర్వహణలో 120 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన అధికారులతో పాటు, తెలంగాణకు చెందిన 170 మంది అధికారులు పాల్గొంటున్నారు. అన్ని రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. గజ్వేల్ జిడిఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 29 రాష్ట్రాలకు సంబంధించిన సంస్కృతి సంప్రాదాయాలను తెలియజేస్తూ ప్రదర్శించిన నృత ప్రదర్శన చూపరులను ఎంతగానో అట్టుకున్నాయి. మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్సీలు ఫారుఖ్‌హుస్సేన్, పాతూరి సుధాకర్‌రెడ్డి, కలెక్టర్ కృష్ణభాస్కర్, రాష్ట్ర స్పోర్ట్సు అథారిటి చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఇండియన్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండే తదితరులు పాల్గొన్నారు.



తలపడుతున్న జట్లు

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.